తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
25-1-2018 గురువారం సంపుటి :23 సంచిక : 354 పేజీలు :16 వెల : 5.00

పాస్‌పోర్టు కన్నా భద్రం

బ్రౌన్ లేదా పింక్ కలర్‌లోనే పట్టాదార్ పుస్తకం
13 డిజిట్లతో జీవితకాలానికి యూనిక్ నెంబర్
60 లక్షల పుస్తకాలకు కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లు



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24: తెలంగాణ రాష్ట్రంలో భూ యజమానులకు ఇవ్వనున్న పట్టాదార్ పాస్ పుస్తకాలు పకడ్బందీగా తయారు కానున్నాయి.అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లతో వీటిని రూపొందిస్తున్నారు.రైతుల జీవిత కాలానికి ఉపయోగపడేలా భూ యాజమాన్య హక్కు, పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పాస్‌పోర్టు కంటే భద్రంగా పట్టాదార్ తరహాలో పాస్ పుస్తకాలు పక్కగా ఉండనున్నాయి. దీనిని మైనస్ 30 డిగ్రీల సెల్సియస్ నుంచి 100 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకునే విధంగా రూపొందిస్తున్నారు. అరగంట పాటు వంద డిగ్రీల వేడిలో కాల్చినా కాలదు. రెండు గంటల పాటు నీళ్లలో నానబెట్టినా చెక్కుచెదరదు. నీళ్లలో తడిసిన తర్వాత ఎండబెడితే ఒక్క అక్షరం కూడా చెడిపోకుండా ఉంటుంది. పాస్ పుస్తకంలో వాడే వాడే కాగితం 50 ఏండ్ల వరకు చినిగిపోదు.ఇంకు పడినా పీల్చుకుంటుంది. పాస్ పుస్తకం ముందు, వెనుక కవర్ పేపర్లకు రెండు వైపులా సెక్యూరిటీ లేయర్‌గా సిలికాన్ పేపర్ ఉంటుంది.పాస్ పుస్తకం 13.2 సెంటిమీటర్ల పొడవు, 18.8 సెంటిమీటర్ల వెడల్పు ఉంటుంది. పట్టాదార్ పాస్ పుస్తకాలను బ్రౌన్ లేదా పింక్ కలర్‌లో ఉండేలా రెండు మాడల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తుంది. పట్టాదార్ పుస్తకాల ప్రింటింగ్‌కు సంబంధించి పనులను ఎల్1,ఎల్2, ఎల్3 బిడ్డర్లకు అప్పగించే కసరత్తు ప్రారంభమైంది. నిర్దేశిత సమయంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రింట్‌చేసి ఫిబ్రవరి చివరిలోగా ప్రభుత్వానికి అందించాలని బిడ్డర్లను ప్రభుత్వం ఆదేశించనుంది. కాగా పట్టాదార్ పాస్ పుస్తకాలకు ఒక యూనిక్ నెంబర్ ఇవ్వనున్నారు. ఇది 13 డిజిట్లతో ఉంటుంది. ఈ ఐడీ నంబర్ పాస్ పుస్తకంలోని ప్రతి పేపర్ మీద ఉంటుంది. ఈ కోడ్‌లో మొదటి రెండు అక్షరాలు జిల్లా కోడ్‌తో ఉంటాయి. 3వ అక్షరంగా టీ ఉంటుంది. 4,5 అక్షరాలు మండల కోడ్‌లో ఉంటాయి. 6వ అక్షరం జిల్లా అల్ఫాబెటిక్‌లో 7,8,9 లో అక్షరాలు గ్రామ కోడ్‌లో ఉంటాయి.ఈ మూడు అక్షరాలు అత్యంత రహస్యంగా ఉంటాయి.

ఇప్పుడు ఇచ్చేయూనిక్ నంబర్ రైతు జీవిత కాలానికి ఉండేలా నిర్ణయించారు. పాస్ పుస్తకంలోనే భూక్రయ విక్రయాలు ఎంట్రీలు ఉండనున్నాయి. ఎంట్రీలతో పాస్ పుస్తకంలో పేజీలు నిండిపోతే అదే యునిక్ నంబర్‌తో మరో పాస్ పుస్తకం ఇస్తా రు. బ్యాంకుల తరహాలోనే పాస్ పుస్తకం ఇస్తారు. బ్యాంకుల తరహాలోనే పాస్ పుస్తకాల నిర్వహణ ఉంటుందని అధికారులు తెలిపారు. పాస్ పుస్తకాల తయారీలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సిద్ధం చేస్తున్నారు. అంతా కంప్యూటర్ల ద్వారానే నిర్వహిస్తారు.పాస్ పుస్తకంపై తహసీల్దార్ డిజిటల్ సంతకం ఉంటుంది. ఎక్కడా మాన్యువల్‌గా పెన్నులతో గీత కూడా ఉండదు. ఈ మేరకు పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణ కోసం ≫2

విత్తన కంపెనీల పన్ను ఎగవేత



రైతుల పేర్లతో ఛీటింగ్
రూ. 2,500 కోట్ల పన్ను ఎగవేత
తప్పుడు రికార్డులతో మాయాజాలం
కంపెనీలకు త్వరలో నోటీసులు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో బడావిత్తన కంపెనీలు ఆదాయపు పన్నును ఎగవేస్తున్నాయి. రైతుల పేర్లతో కోట్లాది రూపాయల మేర పన్నును చెల్లించకుండా పలు విత్తన కంపెనీలు పక్కదార్లు వెతుకుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, అనంతపురం, ప్రకాశం, చిత్తూరు తదితర జిల్లాల్లో వందలాది విత్తన కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీలు తామే రైతుల్లా వ్యవహరిస్తూ పన్ను ఎగవేస్తున్నట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారవర్గాలు గుర్తించాయి. అనుకూలమైన వాతావరణం, అనువైన పంట భూములు, విస్తృతమైన రవాణా సౌకర్యాలు ఉండడంతో విత్తన కంపెనీల వ్యవహారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్థిల్లుతోంది. తమకు అవసరమయ్యే వ్యవసాయ ఉత్పత్తులను రైతుల వద్దనుండి కొనుగోలు చేసి వాటి నుండి నాణ్యమైన విత్తనాలను తయారు చేస్తున్నాయి. ప్రయోగ దశలో కొన్ని ప్రాంతాల్లో కంపెనీలే రైతుల పొలాల్లో అవసరమైన పంట వేయించి విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు తదితర జిల్లాలు, తెలంగాణలోని పలు జిల్లాల్లో రైతులు, వ్యాపారుల నుండి బడా కంపెనీలు 2,500 కోట్ల రూపాయల నుండి 3,900 ≫2



కొత్త గ్రామాల సరిహద్దుల కసరత్తుపై
గడువు పెంపు?
పంచాయతీరాజ్ చట్టంలో మార్పులపై సిఎం కెసిఆర్ సమీక్ష 2లో



టిఆర్ఎస్‌కు 'కూలి' కష్టాలు

వసూళ్లపై విచారించాలని సిఇసికి ఢిల్లీ హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: గులాబీకూలి పేరుతో తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు స్వయంగా వసూలు చేసిన నిధులపై విచారించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశించింది. ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వం నుంచి జీతభత్యాలు తీసుకుంటున్న వారు ఇలాంటి లాభదాయకమైన పనులు చేయడం, విలువైన కానుకలు స్వీకరించడం అవినీతి నిరోధక చట్టం 1988, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951కి పూర్తివ్యతిరేకమని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢిల్లీహైకోర్టులో ఈ మేరకు పిటిషన్ దాఖలు చేస్తూ బహిరంగంగా కూలీల పేరిట కోట్ల రూపాయాలు వసూలు చేయడం, అవినీతి కిందకు వస్తుందని, అందుకే ఈ అంశాన్ని విచారించి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రేవంత్ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ప్రతివాదిగా చేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఈవిషయాన్ని విచారించిన తరువాత రాజకీయ పార్టీ నిధుల సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను వెల్లడిస్తుందని కోర్టు అభిప్రాయపడింది. కాగా ఆయ రాజకీయ పార్టీలు నిధుల సమీకరణకు సంబంధించి తగిన చట్టాలున్నాయని, అయినప్పటికీ రాజకీయ పార్టీలు ఇలాంటి ప్రక్రియలను అనుసరిస్తున్నాయంటే చట్టాల్లో ఉన్న లోపాలను దృష్టిసారించాలని ఢిల్లీకోర్టు ఎన్నికల కమిషన్‌ను సూచించింది. అదేవిధంగా రేవంత్‌రెడ్డి లేవనెత్తిన ఇతర అంశాలను పరిశీలించి, ఎన్నికల సంఘం ఒక అభిప్రాయానికి రావాలనికోర్టు ఆదేశించింది. గులాబీ కూలీ పనుల్లోభాగంగా పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూలీ పనులు చేశారు. అందులో భాగంగా కెటిఆర్ ఐస్‌క్రీంలు అమ్మి రూ.7లక్షలు కూలీ కింద తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. మరో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి జిన్నింగ్ మిల్లులో కొది నిమిషాలు పనిచేసి 8.5లక్షలు సంపాదించారు. ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు రైస్‌మిల్లులో పనిచేసి 6.27లక్షలు, హోంమంత్రి నాయిని బట్టలషాపు, ఇతర చోట్ల పనిచేసి రూ.20.52లక్షలు సంపాదించారు. ఎక్సైజ్ మంత్రి చేపలు, ఇతర పనుల ద్వారా రూ.38.50లక్షలు, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ రైస్‌మిల్లులో మూటలు మోసి రూ.11లక్షలు తీసుకున్నారు. రవాణాశాఖ మంత్రి నర్సరీలో పనిచేసి రూ.10లక్షలు సంపాదించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి బిపి చెక్ చేసి రూ.5లక్షలు, మొత్తం కలిసి 16లక్షలు, తలసాని శ్రీనివాసయాదవ్ స్వీటు షాపులో మిఠాయిలు, ఇతరాల రూ.18.50లక్షలు సంపాదించారు. ఈ వివరాలన్నింటిని ఢిల్లీ హైకోర్టుకు రేవంత్‌రెడ్డి అందించారు. గులాబి కూలీ పేరుతో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ భారీ నిధులు సమీకరించిందని రేవంత్ పిటిషన్‌పై హైకోర్టువిచారణకు ఆదేశించడంతో సర్వత్రా చర్చనీయాంశమైంది.


బుధవారం దావోస్‌లో పారిశ్రామిక వేత్తలతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

దావోస్‌లో రెండోరోజు ప్రముఖ కంపెనీలతో మంత్రి కెటిఆర్ సమావేశం
నగరంలో నోవార్టిస్ కార్యకలాపాల విస్తరణ
మిత్సుబుషి హెవీ ఇండస్ట్రీస్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కెన్ కావాయి భేటీ
ఎయిర్ ఏసియా గ్రూపుతో సిఇఒ అంతోనీ ఫెర్నాండెస్‌తో సమావేశం
హెచ్‌పి ఉపాధ్యక్షుడు అనా పిస్కుజుక్‌తో సమావేశం

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పలు ప్రముఖ కంపెనీల ప్రతినిధులను పరిశ్రమల మంత్రి కె.తారకరామారావు కోరారు. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొంటున్న మంత్రి రెండో రోజు పలు ప్రముఖ కంపెనీలతో సమావేశం అయ్యారు. ఆయా కంపెనీలను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక విధానం, తెలంగాణలోని పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని మంత్రి వారికి వివరించారు. ఉదయం ఎయిర్ ఏషియా గ్రూప్ సిఈఓ అంతోనీ ఫెర్నాండెస్, ఉప కార్యనిర్వాహణాధికారిని ఎయిరీన్ ఓమర్‌తో సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో విమానయాన రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్‌లోని విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు గెలుచుకుందని తెలిపారు. నోవార్టిస్ కంపెనీ ≫2



కృష్ణకుమారి ఇకలేరు
13లో



'పద్మావత్' మంటలు
10లో


2లో

పెట్రోల్ రూ. 80.30
డీజిల్ రూ. 68.. ఆగని బాదుడు



లాలూకు మళ్లీ జైలుశిక్ష
10లో



ఫిబ్రవరి 4న కోదండరామ్
కొత్త పార్టీ
ఆశావహుల చూపు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ఎప్పటి నుంచో ఊరిస్తున్న తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ కోదండరాం కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. ఫిబ్రవరి 4న పార్టీ ఏర్పాటును అధికారికంగా ప్రకటించనున్నట్లు ఆ పార్టీ నేతల ద్వారా తెలుస్తోంది. అదే రోజు జేఏసీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి పార్టీ పేరు, జెండా, ఎజెండాను సైతం ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. కొత్త రాజకీయ పార్టీపై ≫2

పిసిసిలో లుకలుకలు



అధ్యక్ష పీఠం కోసం మళ్లీ ప్రారంభమైన గొడవలు
సీనియర్లతో ఇరకాటంలో ఉత్తమ్.. స్వంత జిల్లా నేతల మధ్యనే లేని సమన్వయం
సంధికి చొరవ తీసుకునే వారే కరవు.. పెరుగుతున్న ఫిరాయింపు బెదిరింపులు

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల్లో పదవుల పోరాటం మరోసారి వెల్లడైంది. పిసిసి అధ్యక్షులను వచ్చే ఎన్నికల వరకు అదే విధంగా కొనసాగిస్తామని ఎఐసిసి అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత రాహుల్ గాంధీ ప్రకటించడంతో రాష్ట్రపార్టీ నేతల్లో సీనియర్లు కొందరు కినుక వహించారు. పిసిసి అధ్యక్షునిగా కొనసాగుతున్న ఉత్తం కుమార్ రెడ్డిని సాధారణ ఎన్నికల లోపుగానే తొలగించే అవకాశాలను అంచనా వేసిన పలువురు పార్టీ సీనియర్లకు ఈ నిర్ణయం అసంతృప్తిని పెంచింది. పార్టీ నేతలను కలుపుకొని పోవడంలో ఉత్తం విఫలమవుతున్నారని, పైగా ప్రభుత్వ వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ ఆయన ఆశించినస్థాయిలో పార్టీని కదలించలేకపోతున్నారని, ఇలాగా పార్టీ వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో తిరిగి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయనేది అసంతృపి నేతల అభి ప్రాయంగా ఉంది. ప్రధానంగా పాత నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల నేతలు ఉత్తంను వ్యతిరేకించేవారిలో ముందున్నారు. పాత నల్లగొండ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తంను అదే జిల్లాకు చెందిన కోమటి రెడ్డి బ్రదర్స్ తీవ్రంగా వ్యతిరేకించడంతోపాటు ఆ పదవికి ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. ఇక మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యురాలు డికె ఆరుణ కూడా పిసిసి రేసులో ఉండి పార్టీ అధిష్ఠాన వర్గానికి తన వాదన వినిపించేందుకు కూడా ప్రయత్నిస్తున్నది. పైగా కోమటి రెడ్డి బ్రదర్స్, డికె.ఆరుణల మధ్య కూడా పిసిసి విషయంలో ప్రత్యేకంగా చర్చలు జరిగాయని సమాచారం. ఎవరికి ఈ పదవి దక్కినా ఇతరులు మద్దతు తెలిపేలా గతంలో వారు మాట్లాడుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా పిసిసి నేత మార్పు లేదనే ప్రకటన రావడంతో ఈ రెండు జిల్లాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నది. దీనికి తోడు పలు జిల్లాలకు చెందిన కొందరు నేతల మధ్యఇంకా సమన్వయం సాధించలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఒకే పాత జిల్లా నల్లగొండ నుంచి పిసిసి నేత, శాసనసభా పక్షం నేత ఉండటం కూడా ఇతర జిల్లాలకు చెందిన నేతలు ప్రస్తావిస్తూ తమకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కొందరు వాదిస్తుండగా, ఒకే సామాజికవర్గానికే ఎందుకు పెద్దపీటలనే ఆరోపణలు కూడా ముందుకు వస్తున్నాయి. పార్టీలో సమన్వయ లోపం కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది. పార్టీలో ఎక్కువ మంది సీనియర్ నేతలున్నా, వారిలో వారికి పరస్పర సహకారం కూడా ≫2



వాయు కాలుష్యంలో భారత్ అధ్వాన్నం
దావోస్‌లో విడుదలైన ఇపిఐ నివేదిక
10లో

కోదండరామ్ కొత్త పార్టీ

ఇన్నాళ్లుగా చేస్తున్న కసరత్తు ఓ కొలిక్కి రావడంతో పాటు ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంతా భావిస్తున్నందున జేఏ సీపాత్రం ఆలస్యం చేయకుండా కొత్త పార్టీ పేరును ప్రకటించడమే మంచిదన్న ఆలోచనకు కోదండరాం వచ్చినట్లు ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. ఇతర పార్టీలలోని సీనియర్ నేతలను కలుపుకుని తనతో కలిసి వచ్చే నేతలతో ఇప్పటికే కొత్త పార్టీ ఏర్పాటుపై చర్చించిన కోదండరాం ఆ దిశగా అడుగులను వేగవంతం చేశారు. కాంగ్రెస్, టీడీపీలోని సీనియర్ నేతలతో ఈమేరకు పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే, కోదండరాం కొత్తగా రాజకీయ పార్టీని ప్రకటించిన పక్షంలో అది వచ్చే ఎన్నికలలో అధికార టీఆర్ఎస్‌పై ఏమేరకు ప్రభావం చూపనుందనే చర్చ రాజకీయ వర్గాలలో ఊపందుకుంది. ఫిబ్రవరి 4న జేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆ సమావేశానికి ముందు జేఏసీ నేతలతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు కూడా హాజరు కావాలని ఆహ్వానాలు పంపారు. ఇందులో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జేఏసీ చైర్మన్ పదవికి కోదండరాం రాజీనామా చేసిన పక్షంలో కీలక నేత లైన రఘు లేదా పురుషోత్తంలకు ఆ బాధ్యతలు అప్పగించను న్నట్లు సమాచారం. జేఏసీ పార్టీ కార్యాలయాన్ని కూడా ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే అంశంపై కూడా ఇప్పటికే ఆలోచనలు జరిగినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పా టైన తరువాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం లేదని, కేవలం కొద్ది మంది కాంట్రాక్టర్లకు ఆర్థిక లబ్ది కలిగించే విధ:గా పరిపాలన సాగిస్తున్నదని కోదండరాం విమర్శిస్తున్నారు. అలాగే, రైతు సమస్యల పరిష్కారానికి సైతం ఆయన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టారు. అలాగే, ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలను వదిలేసి సిఎం నియంతృత్వ పాల నను సాగిస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

కొత్త గ్రామాల సరిహద్దుల కసరత్తుపై గడువు పెంపు?

పంచాయతీరాజ్ చట్టంలో మార్పులపై కెసిఆర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24: పంచాయతీరాజ్ చట్టంలో తీసుకురావాల్సిన మార్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం సాయంత్రం ప్రగతి భవన్‌లో అధికారులతో సమీక్షించారు.జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్రామ పంచాయతీల భౌగోళిక సరిహద్దుల(పరిధి) నిర్ణయించి ప్రభుత్వానికి కలెక్టర్లు వివరాలు పంపాల్సిన గడువు గురువారం(జనవరి25)తో ముగియనుంది. అయితే పూర్తి వివరాలు పంపేందుకు సమయం సరిపోనందున గడువు పెంచాలని జిల్లా కలెక్టర్లు కోరుతున్న విషయాన్ని అధికారులు సిఎం కెసిఆర్ దృష్టి కి తీసుకురానున్నారు.గడువు పెంచేందుకు సిఎం సుముఖంగా ఉన్నా రని తెలుస్తోంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు కనీస జనాభా 500 ఉండాలని, విడిపోతున్న గ్రామ పంచాయతీకి కొత్తగా ఏర్పాటు కాబోయే పంచాయతీకి మధ్య కనీసం ఒకటిన్నర కిలోమీటరు నుంచి 2కిలోమీటర్ల దూరం ఉండాలని సిఎం స్పష్టం చేశారు. గ్రామాలు బాగుపడటానికి పంచాయతీ వ్యవస్థ ఎలా ఉండాలో అనేదాని మీద కలెక్టర్లు ఇచ్చేసూచనలు, సల హాలు ఆధారంగా కొత్త పంచాయతీరాజ్ చట్టం ముసాయిదా బిల్లును రూపొందించనున్నారు. ఫిబ్రవరిలోనే పంచాయతీరాజ్ ఎన్నికలు నిర్వహించాలనే యోచన కూడా సిఎం చేస్తున్నారు. సర్పంచ్‌లకు ముందస్తు శిక్షణ పూర్తయిన తర్వాతే విధుల్లోకి వెళ్లే విధంగా ప్రణాళిక సిద్ధమవు తోంది. ఎన్నికల విధివిధానాలను శాసనసభలో ప్రవేశపెట్టనున్న బిల్లులో పొందుపరుస్తారు. చిన్న గ్రామ పంచాయతీలకు (500 వరకు జనాభా) రూ.5లక్షలు, తర్వాత స్థాయి పంచాయతీలకి రూ.10 లక్షలు అలా స్థాయిని బట్టి రూ.15లక్షలు, రూ.20లక్షలు, రూ.25లక్షలను ప్రభుత్వం సమకూర్చనుంది. దీనికి తోడు ఎమ్మెల్యే,ఎంపీ,నిధులు కూడా గ్రామాభివృద్ధికి ఉపయోగించుకుంటారు.

తెలంగాణ అనుకూలం

పబ్లిక్ పాలసీ హెడ్ పెట్రాలెక్స్‌తో మంత్రి సమావేశం అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఫార్మాసిటీ గురించి వివరించారు. నగరం ఇప్పటికే భారతదేశం లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా ఉన్నదన్నారు. నగరంలో నోవార్టిస్ కార్యకలాపాల విస్తరణపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. నోవార్టిస్‌కు నగరంలో ఆర్అండ్‌డి డాటా సపోర్టు, అనాలిటిక్స్ కార్యకలాపాలు కొనసాగిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో సంస్థ అభివృద్ధి పట్ల తాము సంతృప్తిగా ఉన్నామని లక్స్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 90వేల చదరపు అడుగుల ల్యాబరోరేటరీని రెటింపు చేయనున్నట్లు, కొత్తగా సుమారు 150 మంది పరిశోధన సిబ్బందిని నియమించుకోనున్నట్లు తెలిపారు. కంపెనీ కార్యకలాపాల విస్తరణ ద్వారా నగరంలో జినోమ్ వ్యాలీ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పూర్తి వివరాలు నోవార్టిస్ త్వరలోనే అందిస్తుందని మంత్రి తెలిపారు. మిత్సుబుషి హెవీ ఇండస్ట్రీస్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షులు కెన్ కవాయి బృందంతో సమావేశం అయ్యారు. తమ కంపెనీలో భారీ ప్రాజెక్టుల అవకాశాల కోసం చూస్తుందని మంత్రి వారికి వివరించారు. ప్రధానంగా పారిశ్రామిక వాడలు, వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులు తదితర ప్రాజెక్టులపై మిత్సుబిషి ఆసక్తి ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణానికి తమ రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయని, కంపెనీ ప్రతినిధి బృందం స్వయంగా తెలంగాణాలో పర్యటించాలని మంత్రి కోరారు. మిత్సుబిషి ముందుకు వచ్చి జపనీస్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ పార్కును తెలంగాణాలో ఏర్పాటు చేయాలని కోరారు.

పాస్‌పోర్టు కన్నా భద్రం

టెండర్లు కూడా పిలిచారు. సిఎం కెసిఆర్ మార్చి 11వ తేదీన ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టాదార్ పాస్ పుస్తకాలు రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ముద్రణ షెడ్యూల్ తేదీలను ముందుకు జరిపారు.ముందు విడుదల చేసిన షెడ్యూల్‌లో 60 లక్షల పాస్ పుస్తకాల ముద్రణకు 90 రోజుల సమయం ఇచ్చారు.కానీ ఈ షెడ్యూల్ ప్రకారం లక్ష్యానికి చేరుకోవడం కష్టం.దీంతో షెడ్యూల్ తేదీలను సవరించ నున్నారు. సిఎం ఆదేశాల మేరకు 72లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాల ముద్రణ మార్చి 10వ తేదీ నాటికి పూర్తి చేసి, అదే రోజు రాత్రి గ్రామాలకు పంపాలని ప్రభుత్వం భావిస్తున్నది. భూ రికార్డుల డిజిటలైజేషన్,ఆన్‌లైన్ నిర్వహణ అంతా పక డ్బందీగా ఉండేలా ధరణి వెబ్‌సైట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నది. పక్కాగా రూపొందించే ధరణి వెబ్‌సైట్ మార్చి 12 నుంచి అమల్లోకి వస్తుంది. మార్చి మొదటి వారం కల్లా వెబ్‌సైట్ పూర్తి చేయాలని బిడ్డర్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చిన రోజు నుంచే రెవెన్యూ శాఖ కోర్ బ్యాంకింగ్ తరహా విధానాన్ని అమలు చేస్తుంది.



బుధవారం లక్నోలో జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య. చిత్రంలో గవర్నర్, సిఎం

పెట్రోలు రూ. 80.30
డీజిల్ రూ. 68

న్యూఢిల్లీ, జనవరి 24: పెట్రోలుధరలుమళ్లీ మండుతున్నాయి. మూడున్నరేళ్ల తర్వాత ముంబైలో పెట్రోలు ధరలు లీటరు 80 రూపాయలకు చేరాయి. బుధవారం పెట్రోలు లీటరుకు రూ.80.30గా నడిచింది. ఢిల్లీలో రూ.72.43, కోల్‌కత్తాలో 75.13, చెన్నైలలో రూ. 75.12 లుగా నడిచాయి. డీజిల్‌ధరలు కూడా ఆల్‌టైమ్ గరిష్టానికిచేరాయి. ఢిల్లీలో రూ.63.38, కోల్‌కత్తాలో రూ.66.04, ముంబైలో రూ.67.50, చెన్నైలో రూ.66.84గా నడిచాయి. గడచినమూడునెలల్లో ఇంధన ధరలు కనీసం మూడు రూపాయలు పెరిగింది. ముడిచమురు ధరలు పెరగడమే ఇందుకుకీలకం. పెట్రోలుధరలు రూ.80లకు రావడం సాధారణ మానవునిపై భారం పెంచడమే. బ్రెంట్‌ముడిచమురుధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు చేరుతుందన్న అంచనాలున్నాయి. గడచినమూడునెలల్లో బ్యారెల్‌కు 15 డాలర్లకుపైగాపెరిగిందని, ప్రస్తుతం బ్యారెల్‌కు 68 డాలర్ల చుట్టూ తిరుగుతున్నట్లునిపుణులు చెపుతున్నారు. మూడేళ్ల మందగమనం తర్వాత మార్కెట్‌నిపుణుల అంచనాలప్రకారం లీటరు 100కు చేరినా ఆశ్చర్యం లేదని చెపుతున్నారు. కొత్త ఉత్పత్తిలో మందగమనం అమెరికా బైట షేల్ ఇంధనం తగ్గడంతో బ్రెంట్ ముడిచమురు ధరలు వచ్చేఏడాది నాటికిబ్యారెల్‌కు 100డాలర్లకు సైతంపెరిగే అవకాశం ఉందని లండన్‌కేంద్రంగా ఉన్న కన్సల్టెన్సీ ఎనర్జీ యాస్పెక్ట్స్ వెల్లడించింది. ఇంధన ధరలు భారీగాపెరుగుతుండటంతో ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి కొంత ఊరట నిచ్చేందుకు కేంద్రంయోచిస్తోంది. చమురు మంత్రి ధర్మేంద్రప్రధాన్ జిఎస్‌టిపరిధిలోనికి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావాలని యోచిస్తున్నారు.ఎక్సైజ్ సుంకం కోత విధిస్తే వినియోగదారులకు భారీ ఊరట లభిస్తుందని అంచనా. ఆర్థికశాఖ వీటిపై ఒకనిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

విత్తన కంపెనీలు పన్ను ఎగవేత

కోట్ల రూపాయల వరకూ విలువైన పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రైతులు తమ భూముల్లో పండించే పంట ద్వారా వచ్చిన ఆదాయానికి ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది. కంపెనీల పెట్టుబడులు, రైతుల నుండి పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే వ్యాపారం ఆదాయపు పన్ను శాఖ పరిధిలోకి వస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా విత్తన కంపెనీలు సొంతంగా వేల ఎకరాల వ్యవసాయ భూములను లీజుకు తీసుకున్నట్లు తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నట్లు తెలియవచ్చింది. విత్తనాల తయారీకి తాము పెట్టిన పెట్టుబడి ఆదాయపు పన్ను పరిధిలోకి రాదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఓ బడా కంపెనీ రైతులు, వ్యాపారుల వద్ద నుండి దాదాపు 500 కోట్ల రూపాయల నుండి 1,500 కోట్ల రూపాయల వరకూ విలువైన పత్తిని కొనుగోలు చేస్తోంది. ఇటీవల ఈ కంపెనీ టర్నోవర్‌కు, పన్ను చెల్లింపునకు భారీ వ్యత్యాసం ఉండడంతో ఆదాయపు పన్ను శాఖకు ఆ కంపెనీపై అనుమానం వచ్చింది. ఈనేపథ్యంలో ఆ కంపెనీ కార్యకలాపాలపై నిఘా పెట్టింది. సమయం చూసి ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆ కంపెనీ రికార్డులను తనిఖీ చేయడంతో రైతుల పేరుతో పన్ను ఎగవేస్తున్నట్లు వెలుగు చూసింది. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా నగదు తీసుకుని దానికి లెక్క చూపించకుండా పన్ను ఎగవేతలోనూ విత్తన కంపెనీలు పోటీ పడుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌ల్లో ఇటీవల ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. రైతులు నగదు చెల్లించి డీలర్లు, వ్యాపారుల నుండి విత్తనాలుకొనుగోలు చేయడం సర్వసాధారణం. నగదు రూపంలో చెల్లిస్తే అందుకు ప్రోత్సాహకాలు, పారితోషికం కూడా ఇస్తూ ఆఫర్లు ఇవ్వడంతో అందుకు డీలర్లు సుముఖత కనపరుస్తున్నాయి. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని విత్తన వ్యాపారులు, అథరైజ్డ్ డీలర్లు దాదాపు 70 శాతం నుండి 80 శాతం లావాదేవీలను నగదురూపంలోనే నిర్వహిస్తున్నాయి. విత్తన ప్రయోగ క్షేత్రాలు 50 ఎకరాల్లో లేకున్నా వేలాది ఎకరాలు లీజుకు తీసుకున్నట్లు రికార్డులు చూపించిన విత్తన కంపెనీలు గడచిన ఐదేళ్లలో దాదాపు 1,100 కోట్ల రూపాయల మేర ఆదాయపు పన్నును ఎగవేసినట్లు గుర్తించారు.



భళిరా.. బాల

బుధవారం న్యూఢిల్లీలో సాహస అవార్డుల కార్యక్రమంలో మోడీ

వార్తాఫలం

మేషం: కొన్ని ఆరోగ్య సమస్యలకు అవకాశం. దూరదేశ ప్రయాణాలు చేసే అవకాశం. మనోవ్యధలకు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృషభం: నీచులతో దుర్మార్గులతో కలహానికి అవకాశం. అంతేకాకుండా వారితో కొన్ని నష్టాలకు అవకాశం.

మిథునం: ఇంటికోసం రుణాలు చేసే అవకాశం. రుణసమస్యలతో ఇబ్బందులకు అవకాశం. సామాన్య ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: సంతాన వివాహ విషయాలపై చర్చలు చేస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం. ప్రమాదాలకు అవకాశం. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోండి.

సింహం: కొన్ని వ్యతిరేకతలకు అవకాశం. ఆరోగ్య సమస్యలకు అవకాశం. స్థానచలనం ఉండవచ్చు. మానసిక ఆనందాన్ని పొందుతారు.

కన్య: కొన్ని వ్యతిరేకతలకు అవకాశం. ఆరోగ్య సమస్యలకు అవకాశం. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: కార్యసాధన, సామాన్య ధనలాభాలను పొందుతారు. ప్రమోషన్స్ పొందగలరు. దూరదేశప్రయాణాలు చేస్తారు.

వృశ్చికం: ఉద్యోగవృత్తిలో కొన్ని బాధలకు అవకాశం. రుణబాధలకు అవకాశం. ఆరోగ్యసమస్యలతో సతమతమవుతారు.

ధనుస్సు: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు.

మకరం: యాత్రాసందర్శనం చేస్తారు. దూరదేశాలకు ప్రయాణం చేసే అవకాశం. కొన్ని సమస్యలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

కుంభం: కీర్తిలాభాలను పొందుతారు. సన్మానాలు, ధార్మిక చింతనతో గడుపుతారు. ధనవ్యయం చేస్తారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు.

మీనం: కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. వస్తు, వస్త్ర భూషణాలను పొందుతారు. భార్యపుత్ర విరోధాలకు అవకాశం. బంధుదర్శనం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

వారం - వర్జ్యం

25-1-2018 గురువారం
హేవళంబి నామ సంవత్సరం
ఉత్తరాయణం
పుష్యమాసం శుక్లపక్షం
అష్టమి మ. 3.13
అశ్వని ఉ. 8.21
రా. మ. 1.30-3.00
యమ. ఉ. 6.00-7.30
వ. సా. 5.37-7.09

పాక్ హక్కానినెట్‌వర్క్‌పై అమెరికా డ్రోన్‌దాడులు
ఇద్దరు మిలిటెంట్ల ఖతం

ఇస్లామాబాద్,జనవరి 24: మిలిటరీడ్రోన్‌ల సాయంతో అమెరికా పాకిస్తాన్‌ప్రాంతంలోనికి ప్రవేశించి ఆఫ్ఘన్ తాలిబన్ మైత్రీబంధం ఉన్న హక్కానినెట్‌వర్క్ లోని ఇద్దరిని హతమార్చింది. మానవరహిత విమానంలోని క్షిపణులు ఆఫ్ఘన్ శరణార్థిశిబిరాన్నే లక్ష్యంగాచేసుకుని దాడులు నిర్వహించాయి. పాకిస్తాన్‌లోని వాయవ్య ప్రాంతంలోని కుర్రం ప్రాంతంలో ఏర్పాటుచేసిన ఈ శరణార్థిశిబిరంపై అమెరికా ఏకపక్షంగా దాడులు నిర్వహించిందని, ఎలాంటి సమాచారం లేకుండా తమభూప్రాంతంపై దాడులునిర్వహించడంపట్ల పాకిస్తాన్ నిరసన వ్యక్తంచేస్తూ రెండుదేశాల మధ్య సంబంధాల్లో విఘాతానికి కారణం అవుతున్నాయని పేర్కొంది. ఉగ్రవాదానికివ్యతిరేకంగా పోరాడాలన్న రెండుదేశాల సమిష్టి నిర్ణయానికి విఘాతం కలిగిస్తుందని పాక్ దౌత్యకార్యాలయం వెల్లడించింది. ఆఫ్ఘనిస్తాన్‌లోని అమెరికా ఆధ్వర్యంలోని మిలిటరీ బృందాలూదేశ రక్షణరంగ శక్తులకు శిక్షణ ఇస్తు తాలిబన్లపై దాడులుచేస్తున్నాయి. ఈసందర్భంగా అమెరికా మిలిటరీమిషన్‌ప్రతినిధులు మాట్లాడుతూ ఇదొకనిరంతరాయమైన శిక్షణ కార్యక్రమమని, అఫ్గనిస్తాన్ సరిహద్దుల్లోనే ఈ శిక్షన కార్యకలాపాలు నిర్వహిస్తామని, కేవలం ఆఫ్ఘనిస్తాన్‌కే కాకుండా మొత్తం ఈ ప్రాంతానికి రక్షణ వలయాన్ని కట్టుదిట్టంచేసేందుకే ఈ కార్యకలాపాలు నిర్వహిస్తామని వెల్లడించింది. డ్రోన్‌లద్వారా దాడులపట్ల తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. డ్రోన్లు విడుదలచేసిన రెండు క్షిపణులకారణంగా హక్కాని నెట్‌వర్క్‌మిలిటెంట్లు ఆషన్ ఖోరాయ్, నాసిర్ మెహ్మద్‌లుచనిపోయారని పాక్ ప్రభుత్వం ప్రకటించింది. ఖుర్రం ప్రాంతంలోని దాపా మాంజాయ్‌గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లుపాక్ నిఘా వర్గాలు వెల్లడించాయి.హక్కానినెట్‌వర్క్‌కు చెందిన ఇద్దరు మిలిటెంట్లు డ్రోన్‌దాడుల్లోచనిపోయారని ఇంటిలిజెన్స్ వెల్లడించింది. పర్వతశ్రేణుల సరిహద్దుల్లో అమెరికా డ్రోన్ దాడులను పురిగొలుపుతోందని అధ్యక్షునిగా డొనాల్డ్‌ట్రంప్‌బాధ్యతలు స్వీకరించిన తర్వాతనుంచి ఈదాడులు జరుగుతున్నాయని, 2010నాటి గరిష్టస్థాయిలో ఈ దాడులున్నట్లు పాకిస్తాన్ అభిప్రాయపడుతోంది. ఫాటాలో జరిగిన ఇటీవలి దాడులో ఒకరు తీవ్రంగా గాయపడినట్లు చెపుతోంది. మరో హక్కాని మిలిటెంట్ గతేడాది 26వ తేదీ అమెరికా డ్రోన్ దాడుల్లోనే చనిపోయినట్లుచెపుతున్నారు. పాకిస్తాన్‌పైట్రంప్ మరింత కఠినవైఖరి అవలంభిస్తున్నారు. హక్కానినెట్‌వర్క్‌లోని ఉన్నతస్థాయి కమాండర్లకు పాకిస్తాన్ ఆశ్రయం కల్పిస్తోందని, ఆఫ్ఘనిస్తాన్‌లో దాడులకు ఈనెట్‌వర్క్ కీలకమని ఆరోపించారు.

పిసిసిలో లుకలుకలు

లేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పాత నల్లగొండ జిల్లాకే చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్, పిసిసి అధ్యక్షుడు ఉత్తం మధ్య ఉన్న అభిప్రాయబేధాలను తుడిచి వేసేందుకు లేదా వారి మధ్య రాజీ కుదిరేలా చర్చలు జరిపేందుకు తెలంగాణకు చెందినే ఒక్క కా ంగ్రెస్ నేత ఇప్పటివరకు కనీస ప్రయత్నం చేయలేదని అంటున్నారు. అయితే కోమటిరెడ్డిబ్రదర్ ్స కూడా అదే పోస్టును ఆశించడం వల్ల రాజీకి అవకాశాలు లేవనిఅందుకే ఈ ప్రయత్నాలు జరగడం లేదని అంటున్నా, ఒకే పార్టీలో ఉంటూ బహిరంగంగానే కలహించుకుంటూ పోతే అవి ఎలాంటి ఫలితాలిస్తాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఉత్తంను విబేధించడానికి కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ప్రత్యేక కారణాలున్నాయి. పైగా ఆయనను ఈ పదవికి ఎంపిక చేసే ముందుగానే వారు ఈ పదవిని ఆశించారు. పైగా ఉత్తం పనితీరు వల్ల పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వారు భావిస్తున్నారు. ఉత్తం ఏ సమావేశానికి కూడా నిర్దిష్ట సమయంలో రావడం లేదని, గాంధీ భవన్‌లో ఎక్కువ సమయం ఉండటం లేదనే వాదనను పలువురు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పార్టీకి ఫుల్‌టైం అధ్యక్షుడు ఉండాలే తప్ప అడపాదడపా గాంధీ భవన్‌కు వచ్చే నేతవల్ల ప్రయోజనం ఏమిటని కూడా మరికొందరు ప్రశ్నిస్తున్నారు. గాంధీభవన్‌లో ఇటీవలి సమావేశాలను ప్రస్తావిస్తూ మధ్యాహ్నం 12 గంటలకు మీటింగ్ అని ఉపాధ్యాయులు వస్తే ఉత్తం రెండు గంటల తర్వాత వచ్చారని అది కూడా కొద్దిసేపు ఉండి, అర్జంట్ పని ఉందని వెళ్లిపోయారని పార్టీ నేత ఒకరు ఆరోపించారు. గాంధీభవన్‌కు వచ్చే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామనే హామీలివ్వడం వల్ల వారికి కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం పెరుగుతుందని ఆయన వివరించారు. ఇక ఉత్తం పిరాయింపులను ప్రోత్సహించడం కూడా వారికి నచ్చడం లేదు. కొత్తగా పార్టీలోకి వస్తున్న వారికి ప్రాధాన్యత పెరగడం, లేదా ఎన్నికల సమయంలో వారికే టికెట్లు రావడం తప్పదని తెలిసీ మరి కొందరు అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం. ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్వయంగా ప్రకటించినందున వెంటనే పిసిసి నేతను మార్చే అవకాశాలు లేవని తెలిసినప్పటికీ ప్రత్యర్థినేతల తమ ఈ ప్రయత్నాలను మానుకోవడం లేదు. పైగా హస్తినకు వెళ్లి ఉత్తం వ్యతిరేక వాదనలు చేయడంతోపాటు తమ అభ్యర్థిత్వాన్ని పెంచుకోవడానికి కూడా ప్రయత్నాలు పెంచుతున్నారు.

లేదంటే టిఆర్ఎస్‌లోకి జంప్ లేదా స్వంత పార్టీ

తెలంగాణలో ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు కాంగ్రెస్‌లోకి వచ్చే అవకాశాలున్నాయి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి చేరిన తర్వాత పలువురు టిడిపి నేతల కాంగ్రెస్ పట్ల మొగ్గు చూపుతున్నారు.అధికార టిఆర్ఎస్‌లోకి కొందరు టిడిపి నేతలు చేరేందుకు ఉత్సాహం చూపుతున్న అధికార పార్టీలో ఇప్పటికే ఎక్కువ మంది నేతలు చేరి,వచ్చే ఎన్నికల్లో టికెట్ లభించడం దాదాపు దుర్లభమని తేలడంతో వారు కాంగ్రెస్ వైపు దృష్టి సారిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూడా కొందరు కాంగ్రెస్‌నేతలు తమకు తగిన ప్రాధాన్యత లభించకపోతే తాము టిఆర్ఎస్‌లో చేరుతామని కూడా కాంగ్రెస్ అధిష్ఠానానిన బెదిరించేందుకు వెనుకాడటం లేదు. ఇక కోమటి రెడ్డిబ్రదర్స్ ఏకంగా ప్రత్యేకంగా ప్రాంతీయ పార్టీనే ప్రారంభిస్తామని కూడా చెబుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ దిశగా వారు ఢిల్లీలో పావులు కదుపుతున్నట్లుగా తెలిసింది. కొత్త పార్టీని ఏర్పాటు చేయకపోయినా కాంగ్రెస్ జాతీయ నేతలపై ఒత్తిడి పెంచి ఉత్తంను అధ్యక్ష స్థానం నుంచి తొలగించాలనే ప్రధాన డిమాండ్‌ను నెరవేర్చుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. ఈ విషయంలో తమకు పిసిసి పీఠం లభించకపోయినా, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన డికె ఆరుణకు ఈ పదవి లభించినా కొంతవరకు అసంతృప్తిని తగ్గించుకునే అవకాశాలున్నాయనే ప్రచారం కూడా ఉంది. అయితే పార్టీ అధిష్టానం తెలంగాణలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు ముందు టికెట్ల పంపిణీ సమయంలో పిసిసినేత మార్పు చేస్తుందని,అందరికీ ఆమోదయోగ్యంగా జానారెడ్డికి అవకాశం ఇచ్చే అవకాశం ఉంటుందని మరికొందరు అంచనా వేస్తున్నారు. జానాకు పిసిసి లభిస్తే శాసనసభా పక్ష నేతగా ఎస్సీ, లేదా బిసి నేతను ఎంపిక చేయవచ్చని వారు ఊహిస్తున్నారు. కానీ ఉత్తం మాత్రం ఎన్నికల వరకు తానే పిసిసి నేతగా ఉంటాననే ధీమాతో ఉన్నారు. ఇందులో భాగంగానే బస్సు యాత్రను కూడా ప్రారంభిస్తున్నారు. దాదాపు అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో బస్సు యాత్ర సాగుతుందని కూడా ఆయన ప్రకటించారు.పార్టీని విజయపథంలో నడిపిస్తే సాధారణ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి ఎంపిక అధిష్ఠాన వర్గం చేసిన పిసిసినేత పేరును కూడా పరిగణలోకి తీసుకునే అవకాశాలుంటాయని ఉత్తం సన్నిహితులు భావిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పాత వాసనలు వదులు కోలేక పదవుల కోసం ఆరాటంలో, గ్రూపు తగాదాలతో తలమునకలవుతుండటంతో మరోసారి పార్టీలో లుకలుకలు వెలుగులోకి వచ్చాయి.

ఎసిబికి చిక్కిన ఎస్ఎస్‌సి బోర్డు ఉద్యోగి

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: నగరంలోని నాంపల్లిలో గల పదవ తరగతి బోర్డు (ఎస్ఎస్‌సి)కు చెందిన ఓ సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. బుధవారం సాయంత్రం బోర్డు కార్యాలయంలో జరిగిన ఈ ఘటన సంచలనం రేకెత్తించింది. దీనికి సంబంధించిన వివ రాలను ఎసిబి డిజి డాక్టర్ జె.పూర్ణచంద్రరావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని మదాదాపూర్‌కు చెందిన వెంకటరమణ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన కుమారుడికి సంబంధించిన పదవ తరగతి సర్టిఫికేట్‌లో పేరు సరిగ్గా రాకపోవడంతో దీనిని సరిచేయాలని బోర్డుకు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఈ దరఖాస్తును సంబంధిత సీ నియర్ అసిస్టెంట్ సాయినాథ్ పెండింగ్‌లో వుంచాడు. దీనిపై వెంకటరమణ సదరు అధికారి సాయినాథ్‌ను వివరణ కోరగా తనకు ఐదు వేల రూపాయలు ఇస్తేనే పని జ రుగుతుందని తెగేసి చెప్పాడు. చివరకు నాలుగున్నర వేల రూపాయలు తీసుకునేందుకు సాయినాథ్ అంగీకరించాడు. అయితే దీనిపై బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం ఎసిబి అధికారులు పక్కా వ్యూహం పన్నారు. ఇందులో భాగంగా సాయంత్రం బాధితుడు వెంకటరమణ నాలుగున్నర వేల రూపాయలను సాయినాథ్‌కు కార్యాలయంలోనే ఇచ్చాడు. ఈ డబ్బులను సాయినాథ్ తీసుకుని జేబులో వేసుకోగా పక్కనే వున్న ఎసిబి అధికారులు దాడిచేసి అతన్ని పట్టుకున్నారు. అనంతరం నిందితుడు సాయినాథ్ జేబులో నుంచి నాలుగున్నర వేల రూపాయల లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. నిందితుడిని వెంటనే ఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:137 DrawDate on:24/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 536052
2nd Prize Rs.7,000/- 08950
3rd Prize Rs.3,500/-
12523 15768 32171 35702 36229
49540 51682 65125 90918 94891
4th Prize Rs.200/-
1401 2121 2539 4996 5222 5952 6422
6917 8371 9210
5th Prize Rs.100/-
0645 0790 3038 3483 5225 6753 7887
8222 8363 9405
6th Prize Rs.50/-
0019 1879 3557 5561 6716 7422 9129
0076 1894 3583 5713 6850 7675 9139
0114 2093 3682 5856 6873 7687 9200
0185 2264 3708 6009 6932 7905 9203
0310 2360 3961 6012 7021 7981 9367
0319 2367 4059 6013 7099 8129 9396
0651 2586 4460 6035 7134 8148 9610
0830 2679 4469 6120 7180 8532 9625
0976 2735 4525 6190 7190 8569 9651
0998 2834 4608 6194 7234 8837 9954
1202 2858 4693 6228 7286 8871
1282 3263 4829 6396 7308 8876
1542 3384 4885 6481 7329 9005
1546 3417 5458 6574 7355 9008
1789 3526 5528 6669 7415 9093

KUIL SERIES
1st Prize Rs.50,000/- 949235
2nd Prize Rs.7,000/- 94417
3rd Prize Rs.3,500/-
06397 13008 17864 25347 27851
52138 56907 57025 88347 96728
4th Prize Rs.200/-
0095 1037 1490 2005 2200 2579 2881
4037 6016 8176
5th Prize Rs.100/-
2683 3017 3448 4981 5100 5578 6072
6525 9196 9565
6th Prize Rs.50/-
0021 2021 3597 5079 6664 8015 9121
0173 2103 3702 5112 6912 8019 9390
0206 2289 3770 5159 7155 8143 9402
0510 2403 3795 5285 7166 8183 9453
0579 2566 3812 5538 7218 8312 9464
0796 2639 3852 5705 7312 8382 9611
0991 2674 4064 5765 7438 8397 9631
1025 2753 4073 5896 7637 8449 9741
1071 2878 4220 6028 7693 8519 9818
1077 3027 4371 6043 7728 8809 9867
1143 3080 4623 6169 7791 8893
1261 3192 4714 6193 7844 8894
1704 3265 4908 6309 7853 8991
1764 3375 4919 6510 7885 9040
1997 3515 5018 6522 7941 9083

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:137 DrawDate on:24/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 249570
2nd Prize Rs.7,000/- 38029
3rd Prize Rs.3,500/-
02360 05355 08951 17813 40855
43021 44065 80753 82047 99878
4th Prize Rs.200/-
1333 1643 3456 6095 6178 6503 7343
7983 8113 8929
5th Prize Rs.100/-
0712 1047 3892 4323 6284 6704 8298
8555 8747 9603
6th Prize Rs.50/-
0066 0652 1980 3996 5602 7145 8597
0074 0653 2097 4292 5617 7202 8674
0142 0725 2297 4587 5699 7278 8835
0200 0850 2298 4677 5767 7352 9009
0247 0894 2315 4719 6112 7354 9168
0249 0942 2451 4929 6163 7373 9212
0307 0973 2781 4936 6176 7696 9254
0377 1336 2811 5132 6188 7778 9489
0383 1364 2975 5273 6195 7794 9758
0469 1534 3226 5281 6428 8100 9961
0488 1613 3305 5306 6550 8201
0530 1640 3680 5310 6639 8209
0543 1680 3712 5399 6726 8259
0546 1740 3813 5449 6825 8360
0560 1978 3819 5555 7123 8474

DEER SERIES
1st Prize Rs.50,000/- 196226
2nd Prize Rs.7,000/- 51043
3rd Prize Rs.3,500/-
02762 18935 32405 44370 54761
61633 77786 78497 96360 99894
4th Prize Rs.200/-
0464 0994 2433 3471 4539 5950 6471
6948 9807 9890
5th Prize Rs.100/-
1493 1763 2316 4648 6839 7089 7510
7567 8147 8516
6th Prize Rs.50/-
0082 1755 3173 4797 6319 7501 8670
0213 1847 3351 4841 6335 7726 8851
0237 2320 3466 4906 6340 7804 8853
0273 2434 3654 4989 6368 7820 9038
0356 2436 3674 5133 6477 7837 9298
0558 2452 3837 5206 6676 7865 9490
0588 2512 3956 5323 6831 7895 9638
0722 2519 4066 5382 6910 7977 9639
0806 2636 4138 5683 6944 8032 9743
0861 2732 4139 5966 7007 8054 9788
0982 2972 4262 6083 7033 8067
1058 2990 4453 6146 7279 8295
1130 3039 4455 6246 7294 8318
1407 3051 4565 6279 7311 8355
1686 3053 4597 6311 7440 8593

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:137 DrawDate on:24/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 991179
2nd Prize Rs.7,000/- 25238
3rd Prize Rs.3,500/-
04186 34504 35861 38823 42382
59575 80462 84970 87144 92806
4th Prize Rs.200/-
0663 0917 1517 1893 5405 6288 6799
8484 9037 9698
5th Prize Rs.100/-
2422 2692 2899 3935 4447 4947 6415
6582 8086 9344
6th Prize Rs.50/-
0008 1180 3045 4877 6168 7379 8970
0125 1297 3197 4941 6351 7530 8975
0143 1839 3437 5034 6434 7532 8990
0284 1961 3568 5432 6457 7644 9077
0313 2082 3605 5564 6681 7961 9375
0369 2186 3625 5654 6750 8179 9467
0437 2207 3673 5696 6818 8190 9558
0552 2435 3858 5737 6937 8342 9592
0599 2445 4121 5841 6996 8385 9889
0792 2505 4299 5844 7095 8426 9902
0836 2663 4327 5858 7120 8436
0910 2703 4416 5867 7152 8574
0952 2792 4448 5922 7229 8801
1000 2823 4631 6089 7280 8870
1123 2853 4763 6154 7281 8896

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 297829
2nd Prize Rs.7,000/- 57265
3rd Prize Rs.3,500/-
28001 42569 46024 47421 51887
84996 87079 88047 93842 98246
4th Prize Rs.200/-
0660 1278 1299 1779 5305 5379 6023
7359 8448 8751
5th Prize Rs.100/-
0108 1235 3440 3698 5044 5104 6884
7175 7968 9852
6th Prize Rs.50/-
0088 1513 4018 5596 7219 8501 9180
0105 1530 4035 5701 7262 8524 9243
0126 1575 4247 5753 7298 8537 9349
0130 1712 4273 5790 7385 8610 9356
0255 1811 4332 5815 7485 8614 9434
0659 2339 4375 5944 7670 8736 9477
0750 2375 4633 5996 7705 8770 9559
0933 2430 4634 6116 7873 8795 9599
1061 2637 4801 6129 8006 8860 9640
1108 2797 4804 6290 8119 8971 9809
1184 2841 4889 6383 8181 9001
1213 3354 5211 6551 8218 9012
1326 3732 5260 6879 8338 9017
1349 3802 5494 7045 8396 9048
1481 3932 5532 7183 8495 9172

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:137 DrawDate on:24/01/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 619473
2nd Prize Rs.7,000/- 25452
3rd Prize Rs.3,500/-
05745 33155 38908 40047 43942
53634 60760 68831 77994 84425
4th Prize Rs.200/-
0340 0702 2198 2408 4031 4182 5134
6143 7785 9560
5th Prize Rs.100/-
1139 2533 3202 3549 4867 6936 8756
8808 9483 9995
6th Prize Rs.50/-
0003 1120 2292 3552 4814 6798 8758
0040 1182 2328 3639 5391 6843 8782
0067 1319 2354 3750 5438 7085 8834
0188 1444 2521 3832 5486 7090 8974
0215 1503 2583 3839 5589 7236 8988
0335 1521 2589 3899 5684 7364 9230
0475 1566 2794 3999 5965 7573 9505
0495 1620 2800 4086 5997 7938 9644
0635 1722 2807 4125 6056 8027 9830
0662 1753 2808 4258 6158 8182 9901
0761 1760 2969 4339 6191 8210
0803 2031 3222 4521 6242 8270
0922 2033 3309 4592 6263 8438
1018 2153 3430 4692 6441 8652
1024 2277 3497 4750 6536 8716

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 644238
2nd Prize Rs.7,000/- 83152
3rd Prize Rs.3,500/-
14831 40786 44657 46604 55873
57213 62623 64582 68910 81664
4th Prize Rs.200/-
1523 2487 3028 3931 4654 6026 6162
6945 7464 8688
5th Prize Rs.100/-
1004 1915 2319 3775 4935 6180 7699
8247 8704 9822
6th Prize Rs.50/-
0016 1224 2974 4160 5553 7037 8669
0029 1313 3146 4423 5723 7077 8711
0030 1502 3187 4446 5915 7156 8769
0038 1697 3215 4615 6276 7594 8946
0090 1713 3217 4672 6328 7615 9126
0124 2028 3296 4980 6356 7680 9179
0158 2146 3341 5084 6435 7894 9192
0322 2190 3541 5164 6509 8107 9339
0363 2272 3672 5277 6564 8139 9340
0472 2355 3825 5311 6649 8254 9432
0597 2500 3853 5416 6653 8266
0925 2538 3881 5490 6757 8271
0981 2657 3885 5520 6760 8302
1041 2700 4095 5534 6801 8381
1212 2775 4117 5551 6938 8529

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ

2019 ఎన్నికల్లో అసెంబ్లీలో విజయం సాధిద్దాం

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ప్రజలతో ఉండి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ 2019 ఎన్నికల్లో అసెంబ్లీలో టిడిపి జెండా ఎగురవేద్దామని టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ పిలుపునిచ్చారు. చివరి ఊపిరి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ జెండాను పట్టుకుని ముందుకెళ్తామని ఆయన ప్రకటించారు. టిడిపి-టిఎస్ 4వ బ్యాచ్ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా రమణ మాట్లాడుతూ అనుభవమున్న నాయకత్వం తెలుగుదేశం పార్టీకి ఉందని..మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్తున్నామన్నారు. బడుగు, బలహీనవర్గాల పార్టీటి టిడిపి

చివరి ఊపిరి ఉన్నంతవరకూ టిడిపి జెండాను పట్టుకుని ముందుకెళ్తాం: రమణ



నడుస్తుందన్నారు. రాజకీయాల్లో హత్యలుండవు.. ఆత్మహత్యలే ఉంటాయని..పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారి పరిస్థితి చూస్తే అర్థమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. టిడిపి పార్టీ ప్రతినిధులంటే ప్రజలు గౌరవింప వరం ఎన్టీఆర్ మనకు ఇచ్చారని, కార్యకర్తల స్థాయి నుంచి నాయకులుగా ఎదిగినవాళ్లమన్నారు. పార్టీ లైన్‌లో ఉండటం వల్లే ఈ స్థాయికి వచ్చామన్నారు. ఈశిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారందరినీ ప్రత్యేక గ్రూపుగా తయారు చేసి వారి సూచనలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఆలోలోచన చేస్తున్నామని రమణ వెల్లడించారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, రమావత్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జనాభా ప్రకారం ఎస్టీలకు 4% నుంచి 6%, ఎస్సీలకు 14% నుంచి 15% మూడు నెలల్లో ఒక జీవోద్వారా రిజర్వేషన్లు పెంచారనీ, కానీ కెసిఆర్ ఎన్నికల్లో గిరిజనులకు 12% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచి మూడున్నరేళ్లు అవుతున్నా ఇంతవరకు రిజర్వేన్లను అమలు చేయలేదని ధ్వజమెత్తారు. ఎస్టీ, ఎస్టీ, బిసిలకోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తాను ఈవేదిక నుంచి మాట్లాడుతున్నానంటే అది తెలుగుదేశం పార్టీ ఘనతేనన్నారు. పల్లెపల్లెకూ తెలుగుదేశం పార్టీద్వారా గిరిజనుల్లో చైతన్యం తేవాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు. శిక్షణా తరగతులకు పరిశీలకులుగా వచ్చిన ఎపి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ 2009 నుంచి 2014 మధ్యలో చాలామంది పార్టీని వీడిపోయారని, ఆసమయంలో పార్టీ అధికారంలోకి రాదని చాలా మంది మాట్లాడారని గుర్తు చేశారు. కానీ.. 2014లో ఎపిలో అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలో 15 సీట్లు గెలుచుకుందని పేర్కొన్నారు. నాయకులు వెళ్లిపోయినా కార్యకర్తలే నాయకులుగా తయారుకావాలన్నారు. తెలంగాణలో టిడిపి బలంగా ఉందని, శిక్షణా తరగతుల్లో నాయకులు చెప్పిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పొత్తుల గురించి మాట్లాడుకోవడం మానుకొని అవసరమైతే మనమే ఇంకో పార్టీకి సీట్లు ఇవ్వగలిగే స్థాయికి రావాలని, ఆదిశగా పనిచేయాలని పార్టీ శ్రేణులను వెంకన్న కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి కొత్తకోట దయాకర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డిలు మాట్లాడగా.. పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బక్కని నర్సింహులు, కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, అధికార ప్రతినిదజ కాశీనాథ్ శిలువేరు, టిఎన్‌టియూసి అధ్యక్షులు బిఎన్.రెడ్డి, బిసిసెల్ ప్రధాన కార్యదర్శులు మ్యాడం రామేశ్వరరావు, పెద్దోజు రవీంద్రాచారి, యోగా గురువులు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'గజల్'కు బెయిల్.. షరతులు వర్తిస్తాయ్!

- చంచల్‌గూడ జైలు నుంచి విడుదల - ఎ2గావున్న పార్వతికి ముందస్తు బెయిలు



హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ ఎట్టకేలకు జైలు నుంచి విడుదలయ్యాడు. తన వద్ద పనిచేసే ఓ మహిళా ఉద్యోగినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో శ్రీనివాస్‌ను ఈ నెల రెండవ తేదీన పంజగుట్ట పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం తెలిసిందే. అప్పటి నుంచి ఇతను జైలులోనే వుండడం విదితమే. గజల్ శ్రీనివాస్ తరపున రెండుసార్లు దాఖలైన బెయిలు పిటిషన్లను కోర్టు తిరస్కరించగా బుధవారం మధ్యాహ్నం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. పది వేల పూచీకత్తుతో పాటు ఇద్దరు వ్యక్తుల జామీనుతో కూడిన బెయిలును కోర్టు మంజూరు చేసింది. ప్రతీవారం బుధ, ఆదివారాల్లో పంజగుట్ట పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని, పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. కాగా ఇదే కేసులో ఎ2 నిందితురాలుగా వున్న శ్రీనివాస్ సహాయకురాలు పార్వతికి నాంపల్లి కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. ఇప్పటి వరకు పార్వతిని ఎందుకు అరెస్టు చేయ లేదని న్యాయమూర్తి పోలీసులను ప్రశ్నించారు. ఆమె పరారీలో వుండడం వల్లే అరెస్టు చేయలేక పోయామని పోలీసులు చెప్పగా దీనిపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిసింది.

నిర్దోషిగా బయటపడతా: శ్రీనివాస్

కోర్టు నుంచి బెయిలపత్రాలు అందిన తరువాత చంచల్‌గూడ జైలు అధికారులు రాత్రి ఏడు గంటల ప్రాంతంలో శ్రీనివాస్‌ను విడుదల చేశారు. ఈ సందర్భం గా మీడియాతో శ్రీనివాస్ మొదట మాట్లాడేందుకు నిరాకరించినా చివరకు మాట్లాడాడు. తనపై నమోదైన కేసు కోర్టు పరిధిలో వున్నందున దీనిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని అతను తెలిపాడు. ఈ కేసు నుంచి తాను కచ్చితంగా నిర్దోషిగా బయట పడతానని తెలిపాడు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా అప్రమత్తంగా ఉండండి

- రాష్ట్రాలను హెచ్చరించిన కేంద్రం
- కొత్త తరహా దాడులకు ఉగ్రవాదుల కుట్ర

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని భద్రత విషయంలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, 24 గంటలపాటు అ ప్రమత్తంగా వుండాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం హెచ్చరించింది. భారత్‌లో దాడులకు పాల్పడేందుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఐఎస్ఐతో పాటు మరికొన్ని ఉ గ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నందున రక్షణ ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని కేంద్రం కోరింది. భారత్‌లో కొత్త తరహా దాడులకు పాల్పడేందుకు ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నాయని, మెటల్ డిటెక్టర్లకు దొరకకుండా వుండేందుకు ఐఈడిలను రూపొందించాయని కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్రాల హోం శాఖలను అప్రమత్తం చేసింది. ఐఈడిలను పెద్ద మైకులు, యాంప్లిఫైర్లలో వాడడం ద్వారా పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాద సంస్థలు కుట్రలు పన్నాయని కేంద్ర హోం శాఖ హెచ్చరించింది. గణతంత్ర దినోత్సవాల సమయంలో ప్రముఖులు పాల్గొనే కార్యక్రమాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది. బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, జన సమ్మర్థం వున్న అన్ని ప్రాంతాలలో ముందస్తు తనిఖీలు చేబట్టాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. గణతం త్ర వేడుకలు ముగిసిన తరువాత కూడా రెండు మూడు రోజుల పాటు భద్రతా ఏర్పాట్లను కొనసాగించాల ని, అపరిచితులను, గతంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగివున్న వారిని ఓ కంట కనిపెట్టాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది.

తెలంగాణ వ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం

ఇదిలావుండగా గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ భద్రతను కట్టుదిట్టం చేసింది. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారిక ంగా జరిగే వేడుకలతో పాటు అన్ని జిల్లాలలో జరిగే ఉత్సవాలు సాఫీగా సాగేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు ముందుగానే భద్రతా చర్యలను చేబట్టారు. గణతంత్ర దినోత్సవాల కోసం జరిగే భద్రతా ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలిస్తున్నారు.

కులభూషణ్ కేసులో లిఖితపూర్వక అభ్యర్థనలకు ఐసిజె ఆదేశం

రెండు దేశాలకు వేర్వేరు తేదీల కేటాయింపు



హేగ్, జనవరి 24: అంతర్జాతీయ న్యాయస్థానంలోని పదిమంది సభ్యులున్న ధర్మాసనం పాకిస్తాన్ ఖైదీగా ఉన్న కులభూషణ్ జాదవ్ కేసులో విచారణకు తేదీలను నిర్ణయించింది. ఏప్రిల్ 17న భారత్‌కు, పాకిస్తాన్ పరంగా జూలై 17ను నిర్ణయించింది. ఈ రెండు దేశాలు కూడా జాదవ్ కేసులో తమ తమ లిఖితపూర్వక అభ్యర్థనలను తెలియజేయాలని ఆదేశించింది. గతేడాది మే 18న అంతర్జాతీయ న్యాయస్థానం జాదవ్ ఉరితీతను తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ నిలిపివేయాలని ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. ఐక్యరాజ్య సమితి ప్రిన్సిపల్ న్యాయవ్యవస్థగా ఉన్న ఐసిజె భారత్ సమాధానాన్ని ధృవీకరించింది. జా దవ్‌కేసులో పాకిస్తాన్‌దాఖలుచేసిన వివరణను కూడా నమోదుచేసింది. కోర్టు ఈఏడాది ఏప్రిల 17వ తేదీ, జూలై 17 తేదీలను రెండుదేశాలకు తమతమ లిఖితపూర్వక వివరణలకు తేదీలుగా నిర్ణయించింది. కేసు పూర్వాపరాలు వాటిలోని స్థితిగతులను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించింది. పాకిస్తాన్ తన పిటిషన్‌లో తమ సెక్యూరిటీ దళాలు జాదవ్‌ను బెలూచిస్తాన్ ప్రాదేశిక ప్రాంతంలో గత ఏడాది మార్చి 3న అరెస్టుచేసి ఇరాన్ నుంచి తరచూ వస్తున్నట్లు ఆరోపించింది. అయితే భారత్‌మాత్రం జాదవ్‌ను ఇరాన్ నుంచి కిడ్నాప్‌చేసి బెలూచిస్తాన్‌కు తెచ్చిందని ఆరోపించింది. భారత్ నేవీలోపనిచేసిన తర్వాత ఆయన ఇరాన్‌లో వ్యాపారంచేసుకుంటున్నట్లు భారత్ ఆరోపించింది. పాకిస్తాన్‌పరంగా భారత్‌చేసిన విజ్ఞప్తిపై ముందు తిరస్కరించింది. జాదవ్ కుటుంబసభ్యులకు దౌత్య సహకారాన్ని నిరాకరించింది. తన గూఢచారి నుంచి భారత్ సేకరించిన సమాచారం తెలుసుకునేందుకు కుప్పిగంతులు వేస్తోందని అన్నారు. తన కౌంటర్ అఫిడవిట్‌లో పాకిస్తాన్ వియన్నా కన్వెన్షన్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం మాత్రమే సహేతుకమైన సందర్శకులకు అనుమతి ఉంటుందని, గూఢచారులకు ఉండదని వాదించింది. అయితే పాకిస్తాన్ జాదవ్ తల్లి భార్యలు కలుసుకునేందుకు గతనెల 25వ తేదీ అనుమతినిచ్చింది. పాకిస్తాన్ జారీచేసిన చిత్రాలను చూస్తే గాజుతెర వెనుకవైపున జాదవ్ ఉన్నారని, ఆయన తల్లి, భార్య ఆవలివైపున ఉండి ఇంటర్‌కామ్‌ద్వారా సంభాషించినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన తర్వాత భారత్ పాకిస్తాన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసి పాక్‌తీరుపట్ల అభ్యంతరాలు వ్యక్తం చేసింది. సంస్కృతి సాంప్రదాయాలను సైతం గౌరవించడంలేదని ఆరోపించింది. సెక్యూరిటీపేరిట మంగళ సూత్రాలు, గాజులు, కుంకుమను కూడా తీసివేయించారని ఆరోపించింది. సమావేశం తర్వాత పాకిస్తాన్ వీడియో సందేశం విడుదలచేస్తూ అందులో జాదవ్ పాకిస్తాన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. తన తల్లి,భార్యతో మాట్లాడే ఏర్పాట్లుచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా ఉంది. అంతకుముందు ఇదే నెలలో పాకిస్తాన్ మరో వీడియోను విడుదల చేస్తూ జాదవ్‌తో బలవంతంగా చెప్పించినట్లుగా ఉంది. తనను కస్టడీలో తనను ఎవ్వరూ హింసించలేదని, ఇస్లామాబాద్ కేవలం ప్రచారం కోసమే ఈ కసరత్తులు చేస్తుందన్న వ్యాఖ్యలను జాదవ్ ఖండించినట్లుగా పేర్కొనడం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది.





వార్త

సాహసవంతులు ఉన్నంతవరకే దేశం స్వతంత్రంగా మనగలుగుతుంది.

-ఇ.డేవిస్

పెరుగుతున్న మానవ అక్రమ రవాణా

అంతకంతకూ పెరిగిపోతున్న మానవ అక్రమరవాణా ఆందోళన కలిగిస్తున్నది. ఈఅరాచకాన్ని నివారించేందుకు చట్టాలు చేస్తున్నా చర్యలు తీసుకుంటున్నా కారకులైనవారిని జైళ్లకు పంపుతున్నా ఏడాదికేడాదిపెరిగిపోతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గడంలేదు. గడచిన పదేళ్లలో భారత్‌దేశంలో మానవ అక్రమ రవాణా దాదాపు 20 రెట్లు పెరిగినట్లు అనేక అధ్యయనాలు వెల్లడించడం ఆందోళన కలిగించే అంశం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారత దేశంలోను ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా ఈ మానవ అక్రమరవాణా విస్తరించిపోతున్నది. దేశవ్యాప్తంగా వెలుగుచూస్తున్న ఈ అక్రమరవాణా కేసుల్లో తెలుగు రాష్ట్రాలు అగ్రభాగంలో ఉన్నాయి. జాతీయనేరనమోదుసంస్థ ఇటీవల వెల్లడించిన గణాంకాలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనే కాదు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే ప్రతి అరనిమిషానికి ఒకరు అక్రమరవాణాకు గురవుతున్నట్లు ఆ నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఏటా ప్రపంచ వ్యాప్తంగా 13 లక్షల మందికిపైగా అక్రమరవాణా అవుతున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన మాదక ద్రవ్యాల నేరాలపై ఏర్పాటయిన యుఎన్‌డీఓసీ నివేదికల్లో అనేక విషయాలు వెలుగుచూసాయి. అంతర్‌రాష్ట్ర, అంతర్జాతీయ ముఠాలు తమసామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ ప్రస్తుతం దాదాపు 24 వేల కోట్ల డాలర్లకుపైగా ఈ అక్రమ రవాణా వ్యాపారం చేస్తున్నట్లు బైటపడింది. మధ్యవయస్కులనుంచి చిన్న పిల్లలదగ్గర్నుంచి యువతులను రకరకాలుగా వలవేసి మాయమాటలతో మభ్యపెట్టి వేశ్యావృత్తిలోనికి దించుతున్నారు. అలా దించిన వారిని ఒకప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి అంచెలంచెలుగా మారుస్తూ వారి శరీరాలతో వ్యాపారం చేస్తున్నారు. భారత్‌దేశంలో ప్రస్తుతం దాదాపు 90 లక్షలమంది కిపైగా ఈ వృత్తిలో మగ్గుతున్నట్లు అనేక నివేదికల్లో స్పష్టం అవుతున్నాయి. జాతీయ కమిషన్ గణాం కాల ప్రకారం ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, హైదరాబాద్, ఢిల్లీ వంటి నగరాల్లో దాదాపు 50వేలమంది ఈ వృత్తిలో కూరుకుపోయారు. అటు బైటికి రాలేక, ఇటు వచ్చినా సమాజంలో ఇమడలేక వారిలో వారు కృంగి కృశించిపోతున్నారు. ఇలా అక్రమరవాణా అవుతున్నవారిలో అధిక శాతం గ్రామీణప్రాంతంనుంచి వచ్చినవారేకావడం గమనించదగ్గ విషయం. మారిన కాలమాన పరిస్థితుల్లో పేదరికం, గ్రామీణ ప్రాంతాల్లో తాండవిస్తున్నది. దీన్ని ఆసరాగా తీసుకుని కొన్ని ముఠాలు ఒక వ్యూహంప్రకారం వలవేసి రకరకాల ఆశలు చూపి ఆ యువతులను తరలిస్తున్నారు. మరికొన్ని చోట్ల కిడ్నాప్‌లకు కూడా వెనుకాడటం లేదు. జాతీయ నేరాల నమోదుసంస్థ గణాంకాలప్రకారం వెలుగుచూస్తున్న మానవ అక్రమరవాణాకేసుల్లో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. దీనికితోడు బాలకార్మికుల రవాణాకూడా ఎక్కువగానే ఉంది. ఇంటిపనుల కోసం, వంటపనులకోసం ఇతర పనులకోసం పేద కుటుంబాల నుంచి బాలబాలి కలను కొనుగోలుచేసి తరలించుకుపోతున్నారు. భారత దేశానికి సంబంధించినంత వరకూ దాదాపు 335 జిల్లాల్లో మహిళల అక్రమరవాణా విస్తరించిందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడిస్తున్నది. ఇది ఇంతగా పెరుగుతున్నా ముఠాలు కిడ్నాప్‌లకు పాల్పడుతున్నా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడంలో పోలీసులు విఫలం అవుతున్నారనే చెప్ప వచ్చు. అందుకు చట్టాల్లో ఉన్న లొసుగులు కూడా కొంత దోహదపడుతున్నాయి. మానవ అక్రమరవాణా బాధ్యతలను రక్షించి వారికి పునరావాసం కల్పించడంలో కూడా పాలకులు ఆశించిన మేరకు చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే కొన్ని సందర్భాల్లో ఇలా ఈ కూపాల్లో చిక్కుకుపోయిన వారిని బైటికి తీసుకువచ్చినా మళ్లీ విధిలేని పరిస్థితిలో మరోదారి కానరాక పాతబాటకే ప్రాధాన్యత ఇస్తున్నవారెందరో ఉన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి లో విస్తరించిన వ్యవస్థీకృత ముఠాలు దళారుల ద్వారా తమ వ్యాపారాన్ని సాగించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఆ వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించిన ప్పుడే ఈ మానవ అక్రమరవాణాకు కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టేందుకు అవకాశాలు ఏర్పడతాయి. అన్నింటికంటే బాలికలను వంచించడం మభ్యపెట్టడం బెదిరించడంతోపాటు వివిధరకాల ప్రలోభాలకు గురిచేస్తున్న వ్యక్తుల సమాచారాన్ని రాబట్టడంలోకూడా నిఘావిభాగాలు అంత శ్రద్ధ చూపడంలేదనే చెప్పొచ్చు. పెరిగిపోతున్న విష సంస్కృతిని అడ్డుకట్టవేసేందుకు కేంద్ర రాష్ట్ర పాలకులు కూడా త్రికరణశుద్ధితో కృషిచేయడం లేదేమోననిపిస్తున్నది. ఈ విషయంలో ఎన్నోసార్లు ఉన్నత న్యాయస్థానాలు కూడా కల్పించుకుని పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అయినా ఆదిశలో అడుగులు పడటం లేదు. అమానుషమైన ఈ పెడధోరణులను అరికట్టాలని ఐక్యరాజ్యసమితి అన్నిదేశాల ప్రభుత్వాలకు పిలుపునిచ్చింది. ప్రపంచ స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. భద్రతాచర్యలను బలోపేతం చేయడానికి విస్తృత కార్యక్రమం చేపట్టింది. మానవ అక్రమరవాణాకు పోరాటమేకాదు బాధితులైన మహిళలు పిల్లలకోసం స్వచ్ఛంద నిధిని కూడా ఐక్యరాజ్యసమితి ఏర్పాటుచేసింది. ఐనా అవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఉన్న చట్టాలనుకూడా త్రికరణశుద్ధిగా అమలుచేయలేకపోతు న్నారు. అందుకే పరిస్థితి చేయిదాటిపోతున్నది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రపాలకులు ఈ విషయంలోప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. రాజకీయాలకు అతీతంగా ఈ విషసంస్కృతిని కూకటివేళ్లతో పెకలించివేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉంది.

వర్ధమాన దేశాల తోడ్పాటు లేకుండా తాము పురోగమించలేమన్న సంగతి పాశ్చాత్యదేశాలు గుర్తించాల్సిన అవసరం ఉంది.



- రఘురామ్‌రాజన్

రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్

మహిళలకు కూడా పురుషులతో సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే భారత ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం అవుతుంది.



- క్రిస్టినా లాగార్డే

ఐఎంఎఫ్ చీఫ్

ప్రజావాక్కు



ప్రయోజనం లేని రేషన్‌కార్డులు

రాష్ట్రంలో ఇంటింటికీ రేషన్‌కార్డులు ఉన్నా అందులో కుటుంబ సభ్యులసంఖ్య సరిగాలేదు. పుట్టిన పిల్లలరికార్డులు వెంట వెంటనే ఎందుకు నమోదు చేయడం లేదో అర్థంకావడం లేదు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత పుట్టిన పిల్లలను రేషన్ కార్డుల్లో చేర్చలేదు. అలాంటప్పుడు రేషన్ కార్డు ఉండీ ప్రయోజనం లేకుండాపోయింది. గతంలో అన్నిటికీ గుర్తింపు కార్డుగా రేషన్ కార్డును అడిగేవారు. ఆధార్ కార్డు వచ్చిన తర్వాత దీనికి ప్రాముఖ్యత తగ్గింది. కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డును వెంటనే జారీ చేయడం లేదు. ఇకనైనా రేషన్ కార్డు సమస్యలన్నింటినీ రెవెన్యూఅధికారులు పరిష్కరించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

హైదరాబాద్ రగడ

తెలంగాణ ముఖ్యమంత్రి తమ రాష్ట్రం నైజాం కాలం నుండి మిగులు బడ్జెట్ రాష్ట్రమనీ, తెలుగు రాష్ట్రాల విలీనంతో హైదరాబాద్ చెరువులనేకం ధ్వంసమైనాయనే వ్యాఖ్యల్లో కొంత నిజముంది. అయితే నాటి నవాబులు నిరంకుశంగా పన్నులు వసూలు చేసి ఖర్చులు రాజధానికే పరిమితం చేయడం నేటి ప్రజా సంక్షేమ పథకాల వూసే లేకపోవడంతోనే మిగులు. నాటి గ్రామీణ సామాన్య, పేదల దుస్థితి పాతతరం వారికి తెలుసు. మన పాలకులు కూడా పరిశ్రమలు పాలన, విద్య, వైద్యంవంటి కనీస అవసరాలు హైదరాబాద్‌లో ఎక్కువ కేంద్రీకరించడం, సీమాంధ్ర శ్రీమంతులు తమ సంపదతో, పేదలు ఉపాధి కోసం రాజధాని బాటపట్టారు. ఫలితంగా ఆదాయంతో పాటు రోజురోజుకి పెరుగుతున్న జనాభాతో చెరువులు, నాలాలు కబ్జాలకు గురైనాయి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరుజిల్లా

దక్షిణలు నిషేధించాలి

ఒక ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ ఆదేశాలను అమలుపరుస్తూ సేవలను ప్రజలకు అందచేస్తూ తన ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ, అందుకుగాను ప్రభుత్వం నుండి కొంత వేతనాన్ని పొందుతుంటాడు. విరుద్ధంగా ప్రజల నుండి అతడు ఏమైనా ధన, వస్తు రూపంలో ఆర్జిస్తే అది లంచంగా పరిగణించబడి నేరంగా గుర్తించబడుతుంది. నేడు దేవాలయాల్లో పూజారులకు కూడా ప్రభుత్వం వేతనాలు ఏర్పాటు చేసి ఉద్యోగులుగా గుర్తించింది. అటువంటప్పుడు పూజారులుకూడా భక్తుల నుండిదక్షిణలను ఆశించరాదన్నమాట.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

చిన్న వయసులో డ్రైవింగ్

నేడు అనేక పట్టణాలలోను, గ్రామాలలోను తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నవయసులోనే డ్రైవింగ్ నేర్పి తప్పుచేస్తున్నారు. చిన్న వయసులోనే బైక్, కార్, ఆటోల డ్రైవింగ్ నేర్పించడం వల్ల ఆ వయసులో ఉండే దుందుడుకు స్వభావంతో అతివేగంగా నడిపి ప్రమాదాలు జరుపుతున్నారు. ఈ ప్రమాదంలో వారు మరణించడమో లేక వారి మూలంగా ఇతర అమాయకులు మరణించడమో జరుగుతుంది. పోలీసులు విస్తృత తనిఖీ ద్వారా చిన్నవయసులో డ్రైవింగ్‌ను అరికట్టాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

పరువు తీస్తున్న పోలీసు బాస్‌లు

నేరాలను నియంత్రించి అసాంఘిక శక్తుల అట కట్టించి శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు ఉన్నతాధికారులే వివాహేతర సంబంధం పెట్టుకొని రెడ్‌హ్యాండెడ్‌గా కుటుంబ సభ్యులకు దొరికిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అత్యున్నత స్థానంలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సిన నాలుగో సింహాలైన పోలీసు అధికారులు ఇలాంటి తప్పులు చేయడం సభ్యసమాజానికే సిగ్గుచేటు.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

కొన్ని గ్రామాలలో అభివృద్ధి అసలు జరగడం లేదు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ అసలు బాగా ఉండటం లేదు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకునిపోతుంది. ఈ చెత్త చెదారంపై పందులు స్వైర విహారం చేస్తూ ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నాయి. ఇలాంటి గ్రామాలలో సిసిరోడ్ల జాడ అనేది కనబడటం లేదు.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

అధికారసాధనే వీరి లక్ష్యం

అధికారదాహం ఉన్నవారు ఓడిపోవడానికి ఇష్టపడరు. వైరి పక్షాలను మట్టికరిపించటం కోసమే పనిచేస్తారు. రకరకాల వ్యూహాలు పన్నుతారు. వైరి పక్షాలను బలహీనపరిచే ప్రయత్నం చేస్తారు. పార్టీలలో చీలికలు తెస్తారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తారు. ఎన్నికలు జరిగే రోజున అనేక అవకతవకలకు అధికార దుర్వినియోగానికిపాల్పడి ఎలాగోలా గెలుపునుసాధిస్తారు. అధికార సాధనే వీరి లక్ష్యం మరి అందుకోసం ఏమైనా చేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సమ్మిళిత వృద్ధి సాధనే తక్షణ లక్ష్యం



దామరపల్లి నర్సింహ్మారెడ్డి

సంపద పరంగానూ, ఆదాయాలపరంగానూ అసమానతలు పెరిగిపోవడానికి కారణం దశాబ్దాలుగా సామాజిక సమగ్రాభివృద్ధికన్నా ఆర్థికాభివృద్ధికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుండడమేనని డబ్లుఇఎఫ్(వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్) పేర్కొంది. దేశ ఆర్థికపనితీరును లెక్కగట్టడానికి ఆర్థికవేత్తలు, విధానకర్తలు ఎక్కువగా స్థూల దేశీయోత్పత్తి గణాంకాలపైనే ఆధారపడుతుండడం కూడా ప్రధాన సమస్యల్లో ఒకటని డబ్లూఈఎఫ్ తెలిపింది. జిడిపి కేవలం వస్తు,సేవల ఉత్పత్తి లెక్కింపునకు మాత్రమే పరిమితమవుతుందే తప్ప అది ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక భద్రత, జీవన ప్రమాణాలు మెరుగుదలకు ఉపయోగపడదని వివరించడం ఆలోచించాల్సిన విషయం. ఆర్థిక అసమానతలను మరింత లోతుగా పరిశీలిస్తే ఎన్నో వాస్తవాలు బయటపడతాయి. సాధారణ కార్మికుని కన్నా సిఇఒలు వేతనం 63 రెట్లు ఎక్కువగానే పొందుతున్నప్పటికీ 14 రెట్లు ఎక్కువగా పొందుతున్నారన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. కానీ వాస్తవానికి భారతదేశంలో సిఇఒలు 483 రెట్లు ఎక్కువగానే వేతనం పొందడం విస్మయం కలిగిస్తోంది. భారత్, ఫిలిప్పైన్స్ వంటి దేశాల్లో దుస్తుల తయారీ పరిశ్రమలో ప్రతి ఇద్దరి కార్మికుల్లో ఒకరు కనీస వేతనం కన్నా తక్కువగానే పొందుతున్నారు. అదే మహిళా కార్మికులయితే 74 శాతం మంది కనీస వేతనం కన్నా చాలా తక్కువ వేతనం పొందుతున్నారు. ఆక్స్‌ఫామ్ సర్వే చేసిన పది దేశాల్లో సర్వేలో పాల్గొన్న వారిలో సగానికి సగం మంది తామెంత రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతున్నా ఏమాత్రం ఎక్కువగా సంపాదించలేకపోతున్నామన్న ఆవేదన వెలిబుచ్చారు. ఆర్థిక అభివృద్ధికి జిడిపి గణాంకాలే కొలమానంగాతీసుకోవడం స్వల్పకాలిక ధోరణులనే చూపుతోందని, అసమానతలకు ఆజ్యం పోస్తోందని వరల్డు ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యుఈఎఫ్)నివేదిక స్పష్టం చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో సమ్మిళిత వృద్ధిసాధన కోసం ప్రపంచదేశాలు మరో కొత్త విధానాన్ని తక్షణం కనుగొనాల్సిన అవసరం ఉందని సూచించింది.

భారతదేశంలో రానురానూ ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. పేద ప్రజలు మరింత నిరుపేదలుగా మారుతుండగా సంపన్నులు ఇంకా అత్యధిక సంపన్నులవుతున్నారని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించడం ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినా, కొన్ని కోట్లు వెచ్చించినా అవి ఏమాత్రం పేద ప్రజలకు అందలేదన్న నిజాల నిగ్గు ఈ నివే దికలో బయటపడింది. ప్రస్తుత ప్రభుత్వ విధానాలు విదేశీ పెట్టుబ డులను రాబట్టుకోడానికి దేశీయ సంస్థల్లో విదేశీ భాగస్వామ్యం పెంపొందించడానికే అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది తప్ప దేశానికి ప్రాణం వంటి వ్యవసాయం, ఉపాధి, చేతివృత్తులు, సంక్షేమం వంటి రంగాలపై దృష్టి పెట్టడంలేదు. అందుకనే పేదరికం రాను రాను పెరుగుతోంది. పారిశ్రామిక,వాణిజ్యసంస్థలు విస్తరిస్తున్నాయి. వీటిపై ఆధారపడే వారికి కూడా సరైన వేతనం లభించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లువిప్పి ఆర్థికఅసమానతలు తొలగించడానికి పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగడం తక్షణ అవసరం. ప్రపంచీకరణ, నూతన ఆర్థిక విధానాల ఫలితాలే ఈ పరిస్థితికి దారి తీసిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దావోస్‌లో మోడీ ప్రసంగానికి కొన్ని గంటలముందు ఈ నివేదిక బయటపడడం ప్రపంచ దేశాల ఆలోచనలు దీనివైపు కేంద్రీకృతమ య్యాయి. కంపెనీల సిఇఒల వేతనం సరాసరిన 40 నుంచి 60 శాతం వరకయినా కోత విధించాలని, అన్ని దేశాల నుంచి ఏకాభిప్రాయం వినిపిస్తోంది. బ్రిటన్, అమెరికా, భారతదేశల స్పందనదారులు సిఇఒల వేతనంలో 60 శాతం వరకు కోత విధించాలని అభిప్రాయపడుతున్నారు. దేశీయంగా గ్రామీణప్రాంతాల్లో కనీస వేతనం అందుకునే సామాన్య ఉద్యోగి ఒక బడా దస్తుల తయారీ సంస్థ సిఇఒ వార్షిక వేతన స్థాయిని అందుకోవాలంటే దాదాపు 941 సంవత్సరాలు పడుతుందని అధ్యయనంఅంచనావేయడం ఆలోచింప చేస్తోంది. అమెరికాలో అయితే సిఇఒ ఒకరోజులో సంపాదించే వేతనం ఒక సామాన్య ఉద్యోగి ఏడాది సంపాదనకు సమానంగా ఉంటోంది. దీనికి కారణం ఆర్థిక విధానాల్లో అపసవ్య ధోరణులే. 2017లో భారత్‌లోని ఒక్క శాతం సంపన్నుల సంపద రూ.20.9 లక్షల కోట్ల వరకు పెరిగింది. ఈ మొత్తం ఒక సంవత్సరం కేంద్ర బడ్జెట్‌తో సమానం. 2017లో భారత్‌లో లక్షాధికారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2010 నుంచి భారత్‌లో బిలియనీర్ల సంపద ఏటా సగటున 13 శాతానికి పెరిగింది. ఇది ఒక్క భారత్‌లోనే కాదు పశ్చిమాసియా బ్రెజిల్ బంగ్లాదేశ్, సోమాలియా, లిబియా, సిరియా, తదితర దేశాల్లోనూ ఇదే విధంగా ఆర్థిక అసమానతలు భారీగా కనిపిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ మానవ వనరుల అవసరం క్రమేపీ తగ్గుముఖం పడుతోంది. సాంకేతిక పరిణామాల వల్లనే కొన్నివేలమంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. టెక్నాలజీ సంస్థలు ఒకవైపు కోట్లకు పడగలెత్తుతుండగా మరో వైపు ఆ సంస్థల ఉద్యోగాలు కోల్పోవడం జరుగుతోంది. 1979లో జనరల్ మోటార్స్ సంస్థ అమెరికాలో8,50,000మంది ఉద్యోగులను నియమించగా ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గూగుల్‌లో 50వేల మంది, ఫేస్‌బుక్‌లో ఐదువేల మంది మాత్రమే పనిచేస్తున్నారు. 2030 నాటికి 40కోట్ల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోవచ్చని మెకెన్స్ గ్లోబల్ ఇనిస్టిట్యూట్ అంచనా వేసింది. విద్య,వైద్యరంగాల్లో ఉపాధి, కార్మికరంగాల్లో ఎన్నో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంది. అలాంటప్పుడు ప్రభుత్వం దీనిపై దృష్టి కేంద్రీకరిస్తే కొత్తగా ఉద్యోగ అవకాశాలకు కొదువ ఉండదు. వ్యవసాయరంగాన్ని పరిరక్షించడం, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చూడడం జరిగితే ఆర్థిక అసమానతలు కొంతవరకైనా తొలగుతాయి. భారతదేశంలో ప్రస్తుతం 70 శాతం మంది ప్రజలు పేదరికంతోనే మగ్గుతున్నారు. రేషన్ ద్వారా నిత్యావసరాలు అసలైన పేదలకు అందడం లేదు. బ్యాంకుల్లో రుణాలు సాధారణ రైతులకు కానీ, బడుగు వర్గాలకు కానీ అందడం లేదు. పెన్షన్ల కోసం కొన్ని రోజులు, నెలలు పడిగాపులు పడవలసి న పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. సాంకేతిక ప్రగతి సాధిస్తు న్నట్టు పైకి కనిపిస్తున్నా పట్టిపీడిస్తున్న సమస్యల మూలాలను పెకలించాలన్న ప్రయత్నం కొరవడడం వల్లనే క్షేత్రస్థాయి పరిస్థితికి ప్రభుత్వ ప్రచార ధోరణికి మధ్య ఎంతో తేడా కనిపిస్తోంది. రైతులు, నిరుద్యోగ యువకులు నిరాశానిస్పృహాలతో కుంగిపోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందుకే ఆర్థిక అసమానతలు తొలగాలంటే ప్రసంగాలు, ప్రచారాల వల్ల ఏదీ సాధ్యంకాదు. క్షేత్రస్థాయిపరిశీలనే తక్షణఅవసరం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే కాబో లు కేంద్రంరానున్న బడ్జెట్‌లో సామాజిక మౌలిక వసతులు, సామా జిక భద్రత, గ్రామీణ ఉపాధిహామీ, ఆహార సబ్సిడీ, బీమా, సంక్షేమ, పెన్షన్ల పథకాలకు ఎక్కువగా నిధులు కేటాయించడానికి యోచిస్తోంది. గ్రామీణ, అర్బన్‌ప్రాంతాల్లో కనీస అవసరాలు మెరుగు పర్చడం, గృహనిర్మాణం, రోడ్లనిర్మాణం, రైల్వే మార్గాల విస్తరణ, ఓడ రేవుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షిస్తోంది.

ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం భావిస్తోంది. ఈ మేరకు 2018-19లో రైతులకు రూ.11లక్షల కోట్ల వరకు రుణాలు అందించే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ లక్ష్యం రూ.10 లక్షల కోట్లు కాగా, మరో లక్ష కోట్లు పెంచడానికి ప్రభుత్వం యోచిస్తోంది. రైతులకు రుణసాయం ఇతోధికంగా అందిస్తేనే దిగుబడులు ఆశించిన మేరకు లభిస్తాయి. ప్రయివేటుగా అత్యధిక వడ్డీలకు రుణాలు చేయడం వల్లనే రైతు చితికిపోతున్నాడు. అందుకనే వ్యవస్థాగత రుణాలను అందించాలని యోచిస్తోంది. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు కావాలన్న లక్ష్యానికి అనుగుణంగా మార్కెటింగ్ సంస్కరణలతోపాటు రైతులకు కనీస మద్దతు ధరకు హామీ వంటివి ఈసారి ముఖ్యాంశాలు కానున్నాయి. గత బడ్జెట్ లోని కీలకాంశాలకు కొనసాగింపుగా నాబార్డు పరిధిలోని నీటిపారుదల మూలనిధి పెంపు, పాడిపరిశ్రమ, సూక్ష్మనీటిపారుదల రంగాలకు నిధి, అంతర్జాల వాణిజ్య విధానంలో మండీలను అనుసంధానం చేస్తూ ఈ-జాతీయ వ్యవసాయ మార్కెటింగ్, ప్రధాన మంత్రి పసల్‌బీమా యోజన, భూసార కార్డుపథకం, మత్స్య,పాడి, ఉద్యా నవన రంగాలకు కేటాయింపులు ఎక్కువచేసే అవకాశంఉంది.

ఓటు నమోదులో యువత బాధ్యత కీలకం

పి.వి.ఆర్.మూర్తి

పద్దెనిమిది, పందొమ్మిది సంవత్సరాల మధ్య వయస్సుగల యువత అంతా ఓటర్లుగా నమోదైతే దేశ రాజకీయ చిత్రమే మారిపోతుంది. ఎన్నికల వ్యూహంలో మార్పులు వస్తాయి. ప్రస్తుతం కులాల ఆధా రంగా సాగుతున్న రాజకీయ వ్యవస్థ వయోజన ఓటర్ల ఆధారిత వ్యవస్థగా మారుతుంది. అయితే దేశంలో ఎన్నికల రంగంలో అవకాశం సన్నగిల్లుతోంది. యువతలో రాజకీయ ఐక్యత లేకపోవడమేకాదు ఓటర్లుగా నమోదవుతున్న వారిసంఖ్య కూడా అంతగా ఉండడం లేదు. 2011 నాటి జనాభా లెక్కల ఆధారంగా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువత ఓటర్లుగా నమోదయిన సంఖ్యను అదే వయసు ఓటర్ల జాబితా 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో విడుదలయినప్పటి నుంచి పోల్చి చూస్తే కేవలం 45శాతం మంది యువత మాత్రమే ఓటర్లుగా నమోదయ్యారు. యువతలో 55శాతం మంది వారిపేర్లు ఓటర్ల జాబితాలో నమోదుకాలేదు. 2014 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నమోదయిన మొత్తం ఓటర్లలో యువ ఓటర్లు దాదాపు 2.6 శాతం మాత్రమే. అయితే అదే వయస్సు యువత జనాభా వయోజనులతో పోల్చి చూస్తే 6.4శాతం కనిపించింది. ఈ అంకెలను పరిశీ లిస్తే యువ ఓటర్ల నమోదులో ఏదో పొరపాటు జరుగు తున్నట్టు సూచిస్తోంది. మొత్తానికి అత్యధిక సంఖ్యలో యు వ భారతీయులు చాలా రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదు కావడం లేదని స్పష్టమవుతోంది.

గతంలో అత్యధిక సంఖ్యలో యువ ఓటర్లు ఓటు వినియోగించుకునే వారు కాదు. కానీ 2014 లోక్‌సభ ఎన్ని కల్లో వారు బిజెపికి ఎక్కువగా ఓటు వేసినట్టు ఇతర వయో జన ఓటర్లతో పోల్చిచూస్తే తేలింది. ముఖ్యంగా నరేంద్ర మోడీపై ఆకర్షణే దీనికి కారణం. యువకులంతా ఓటర్లుగా నమోదయి ఉంటే ఇంకా అఖండమైన విజయం బిజెపికి లభించేది. ఎన్నికల ఓటర్ల జాబితాలు విడుదలయినప్పుడు లెక్కలు సరిగ్గా లేని జాబితాలు ఎక్కువగా వచ్చాయి. గత ఎన్నికల్లో యువత బిజెపికి ప్రాధాన్యం ఇచ్చింది. వచ్చేసారి ఎన్నికల్లో మరో పార్టీకి ఆ అవకాశం లభించవచ్చు. ఏదేమైనా ఓటర్ల నమో దు స్వల్పంగా ఉండడం ఎన్నికల జాబితాలపై ప్రభావం చూపిస్తుంది. ఈ ముఖ్యమయిన అంశంపై అంటే పౌరులు ఓటర్లుగా నమోదు అయ్యే అంశంపై దృష్టి కేంద్రీకరించ వలసిన తరుణం ఇదే. ఓటర్లుగా అర్హత కలిగిన యువతకు, వివిధ రాష్ట్రాల్లో ఓటర్లుగా నమోదవుతున్న యువతకు మధ్య తేడా బాగా కనిపిస్తోంది. ఈ వ్యత్యాసం మొత్తం మీద 55శాతం వరకు ఉంటోంది. 18-19 ఏళ్ల వయస్సు న్న యువతలో కనీసం ప్రతి పదిమంది పేర్లు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి. కానీ ఇలా నమోదవుతున్న పది మందిలో కేవలం నలుగురి పేర్లే జాబితాలో కనిపిస్తున్నాయి. ఆరుగురి పేర్లు గల్లంతవుతున్నాయి. ఢిల్లీ, మహారాష్ట్ర, మణిపూర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, నాగలాండ్, చండీగర్ రాష్ట్రాల్లో యువత ఓటర్ల అర్హులైనవారికి, తగినట్లు నమోదు




నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

అవసరం లేదు. నమోదు చాలా భూయిష్టంగా ఉంటుంది. ఆయా రాష్ట్రాల్లో యువ ఓటర్లు నమోదు చాలా లోపభూయిష్టంగా ఉంటోంది. ఆయా రాష్ట్రాల యువ ఓటర్లు అర్హులైన వారికి తగినట్టు ఓటర్ల నమోదు ఉండడం లేదు. చండీగఢ్ రాష్ట్రంలో కేవలం 15శాతం, హిమాచల్, మహారాష్ట్రల్లో 24శాతం, ఢిల్లీలో 32శాతం, ఉత్తరాఖండ్, హర్యానాలో 35శాతం యువ ఓటర్లు మాత్రమే నమో దయ్యారు. మిగతా రాష్ట్రాల్లో ఓటర్ల నమోదు 50శాతం కన్నా తక్కువగా ఉంటుంది. అయితే ఓటర్ల జాబితా నుంచి యువ ఓటర్ల పేర్లు గల్లంతు కాడానికి కారణాలు ఏమిటో తెలియడం లేదు. అయితే సెంటర్ ఫర్ స్టడీ డెవలపింగ్ సొసైటీస్ అధ్యయనంలో యువజనులు ఎన్నికల్లో పాత్ర, ఎన్నికల్లో పాల్గొనడం విశ్లే షించింది. ఈ యువ ఓటర్లు ఇటీవలి ఎన్నికల్లో పాల్గొన డం, రాజకీయ ప్రాధాన్యత మధ్య అంతరాన్ని ఓటర్ల జాబితాలో సంకేతాలుగా చూపించాయి. ఆ మేరకు ఓటర్ల జాబితాలో తక్కువ నమోదు బయటపడింది. ఇది ఎన్నికల ఫలితాలపై ప్రభావాన్ని చూపించింది.

2014లో జరిగిన అధ్యయనాల బట్టి 18-19 పేర్ల యువ ఓటర్లు అధిక సంఖ్యలో ఓటు వేయడం వైపు మొగ్గు చూపారని తేలింది. కొద్దిగా సరాసరి కన్నా కాస్త స్వల్పశా తం ఓటింగ్‌లో పాల్గొనడం జరిగింది. ఈ యువ ఓటర్లు మిగతా ఓటర్ల కన్నా బిజిపివైపు మొగ్గు చూపారు. బిజెపి సరాసరి ఓటింగ్ శాతం 31 శాతం కాగా ఈ యువ ఓటర్లు 33శాతం బిజెపికే ఓటు వేశారు. ఇది బిజెపి విజయానికి తోడ్పడింది. బిజెపి మిత్రపక్షాలకు కూడా ఆ యువ ఓటర్ల వల్లే మేలు జరిగింది. సామాన్య పౌరులకు ఓటర్ల నమోదు ప్రక్రియ సరళీకరణ చేయడంతోపాటు ఎన్నికల సంస్కరణలో ఎక్కువ దృష్టిని కేంద్రీకరింప చేయగలగాలి. మౌలిక సంస్కరణ తీసుకురాకుంటే మిగతా ప్రయత్నాలు ఎన్నికల సంస్కరణల్లో చేయడం అర్థం లేనిది. వయోజనులందరికీ ఓటుహక్కు కల్పించగలగాలి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల విద్యపైన ఎన్నికల్లో పాల్గొనడం పైన అవగాహన శిబిరాలు నిర్వహించడం పరిస్థితిని పూర్తిగా మార్చి వేసింది. ఎన్నికల జాబితాలు గతంలో కన్నా ఇప్పుడు చాలా కచ్చితంగా ఉంటున్నాయి. జాతీయ రాష్ట్రస్థాయి ఎన్నికల్లో అధిక సంఖ్యలో యువ ఓటర్లు పాల్గొనేలా చేసే కృషికి ఎన్నికల కమిషన్‌కే ఆ కీర్తి దక్కుతుంది. అయినా ఇంకా చేయాల్సింది చాలా ఉంది. ఎన్నికల కమిషన్ ఇటీవల యువత తమంతట తామే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఆసక్తి కనబరిచేలా ఫేస్‌బుక్‌ను ప్రయోగించడం కొంతవరకు సహాయ పడుతుంది. కానీ అనుకున్న ఫలితాలు రాడానికి ఇది ఉపయోగ పడక పోవచ్చు. యువతకు సంబంధించి సిఎస్‌డిఎస్ అధ్యయనంలో ఇప్పటికీ 46 శాతం మంది యువత (18-19 ఏళ్ల వయసున్న వారు) ఫేస్‌బుక్‌ను వినియోగించడం లేదని తేలింది. నగరాల్లో 42 శాతం యువత, గ్రామాల్లో 47 శాతం యువత ఫేస్‌బుక్‌ను వినియోగించడం లేదు. ఓటర్ల నమోదు వైపు యువత మొగ్గు చూపేలా మరో పద్ధతిలో ఫేస్‌బుక్‌ను వినియోగించేలా ఎన్నికల కమిషన్ ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇక ఓటుబ్యాంకుపై ప్రభావం చూపే అంశాలను పరిశీలిస్తే వివిధరకాల వ్యక్తుల మనస్తత్వాలు కొంత, స్థానిక ఓటర్ల ప్రభావం కొంత ఓటు బ్యాంకుపై పనిచేస్తుంటాయి. ధనాన్ని దండిగా పంపిణీ చేయడంపై ఓట్ల బ్యాంకు ఆధారపడి అంటుందన్న వాదం నిరూపణ కాలేదు. 2012 ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విపరీతంగా డబ్బు ఎంత ఖర్చుపెట్టినా ఓటు బ్యాంకుపై ప్రభావం చూపించలేదు.

జలమే మన జీవితాలకు ఇంధనం



జోస్యుల వేణుగోపాల్

ప్రతి సంవత్సరం ఎండా కాలం వచ్చిన తర్వాత నదుల్ని, చెరువులను, కుంటలను, బావులను కాలువలను మంచినీళ్లకోసం వెతుక్కునే మన బతుకులను చూసినప్పుడు కానీ కార్యాచరణ గుర్తురాని ప్రభుత్వాలు మనల్ని పాలిస్తున్నాయి. భవిష్యత్తు మీద సరైన అవగాహన లేకుంటే అభివృద్ధికి అవకాశాలే ఉండవనేది సత్యం. భారతదేశం మొత్తం జలవనరుల మీదనే ఆధారపడి జీవిస్తున్నది. లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రంపాలై సృష్టి జీవన లక్ష్యాలను దెబ్బతీస్తోంది. భూగర్భ జలాలన్నీ వ్యాపారఅవసరాలకు తోడేయకుండా ఆర్థిక వనరులా నిల్వచేసుకోగలిగితేనే భవిష్యత్తు ఉపద్రవాలకు అడ్డుకట్ట వేయగలుగుతాం. వాతావరణం సమతుల్యం కోల్పోయి వర్షాలు సకాలంలో పడకపోవడం, అవసరమైన కాలంలో నీటివసతి లేక పొలాలు బీడువారడంతో కరవు తాండవిస్తోంది. నీటి చలమల కోసం మైళ్లతరబడి నడిచినా దాహం తీరని జనం ఎక్కడో దొరికిన మురికి నీళ్లు తాగి అనారోగ్యం పాలవుతున్నారు. పట్టణాల్లో కార్పొరేట్ సంస్థల్లో విక్రయించే వాటర్ బాటిల్ ఖరీదు పేదవాళ్లకు ఒకరోజుకూలీతో సమానం. నీరే ప్రాణంగా బతికే గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాల్లో నీటిని ఎంతో ఖరీదు పెట్టి కొనుక్కోవడంపై విస్మయం వ్యక్తపరుస్తున్నారు. ప్రపంచీకరణ పదం వల్లెవేస్తూ, అభివృద్ధి మంత్రం అహో రాత్రులు జపిస్తూ అధికారం కోసం పరితపిస్తుంటే రానున్నకాలంలో గంగామాత గగనంలో చుక్కలాకంటికి కనపడకుండాపోతుంది. పరిశ్రమల స్థాపనకు బొట్టుపెట్టిఆహ్వానించి అవసరాల కోసం భూగర్భజలాలను విచ్చలవిడిగా వాడుకునే సౌలభ్యం కల్పించడం వల్ల సామాన్యుడికి నీటిబొట్టు కరువై కన్నీరు తాగాల్సి వస్తోంది. నీటిని వ్యాపార వనరుగా మార్చుకొని విదేశాలకు కూడా తరలిస్తూ వ్యాపారం చేస్తున్న వారికి అడ్డుకట్ట వేసే పరిస్థితి లేదు. పవిత్రమైన జీవనదులు ప్రవహిస్తున్న మనదేశంలో కలుషితనీటివల్ల ప్రతి సంవ త్సరం వందలమంది మృత్యువాత పడుతున్న విషయం అత్యంత హేయనీయం. అసాధారణంగా వర్షాలుపడ్డ పరిస్థితుల్లోనూ నీటి నిల్వల యంత్రాంగం లోపంవల్ల నీరు వినియోగానికి రావడం లేదు. డెబ్భై సంవత్సరాలుగా ఆరిగిపోయిన రికార్డుల్లా వింటున్న నదుల అనుసంధానం మాట అపహాస్యంగా మిగిలింది. నదుల అనుసంధానం వల్ల లక్షల ఎకరాలకు నీరు అదనంగా లభిస్తుందని, తద్వారా పంటలు బాగా పండుతాయని తెలిసినా కార్యాచరణకు కాలహరణం జరుగుతోంది. సంవత్సరాల తరబడి కాలయాపన వల్ల నదులన్నీ వ్యర్థాలతో పూడిపోయి కలుషితమైన పంటలకు కూడా నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఇలాంటి నదులమీదనే దేశవ్యాప్తంగా సుమారు ఐదువేల దాకా భారీ ఆనకట్టలు నిర్మించినా, ఇతరత్రా చిన్న ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు వేలకొలది ఉన్నా నీటి నిల్వలు, పారుదల, లభ్యత, స్వచ్ఛత లేనిదే కాంట్రాక్టర్ల ప్రయోజనాలు నెరవేరుతాయే తప్పప్రజలకు ఉపయోగపడవు. ప్రాజెక్టు ఎత్తుపెంచడం కాదు. నదుల లోతుపెంచడం శాస్త్రీయ పద్ధతి అవుతుంది. కేరళ రాష్ట్రంలో విమానాశ్రయం కోసం ఒక జాతీయ స్థాయి సంస్థ పారుతున్న నదినే పూడ్చివేసిన సంఘటన చాలా మందికి తెలియకపోవచ్చు. అభివృద్ధి ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడడం మంచిదికాదు. తర్వాత ఆ జిల్లాకు చెందిన కలెక్టర్ చొరవతో ఆ వాగు పునరుద్ధరణ జరిగిప్రవహించడం సంతోషించదగ్గ పరిణామం. అన్ని విషయాలకు అనుమతులిచ్చే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి విషయాల్లో కఠినంగా వ్యవహరించాలి. ఒకప్పుడు వర్షాకాలం వచ్చిందంటే వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, దిగుడుబావులు, నయాననందకరంగా ఉండేవి. అవన్నీ నేడుచరిత్ర పాఠాలుగా పుస్తకాలకెక్కుతున్నాయి. నీటి పొదుపును కేవలం ప్రజలు కాదు. ప్రభుత్వాలు, పరిశ్రమలు కూడా పాటించాలి. చాలాసందర్భాల్లో నదుల అనుసంధానానికి రాష్ట్రాల మధ్య విభేదాలు కూడా కారణమ వుతున్నా పెద్దన్న పాత్ర పోషించి చొరవచూపాల్సిన కేంద్రం చోద్యం చూస్తుండడం వల్ల పని ముందుకు సాగడం లేదు. నీటి శుద్ధికి, నీటినిల్వకు, సెలబ్రిటీలతో ప్రచారార్భాటం చేస్తే ఉపయోగంలేదు. ముందుగా నదుల, కాలువగట్ల, అక్రమణలను తొలగించడం, నీటి కాలుష్యాన్ని యుద్ధ ప్రాతిపదికన నివారించడం, భూగర్భజలాలను పెంపొందించేందుకు బృహత్తరమైన ప్రణాళికలను తయారు చేయడంచేయాలి. ముఖ్యంగా పరిశ్రమలకు నీటి వాడకంలో నియం త్రణ పెట్టడం కాకుండా ప్రకృతి ప్రసాదించిన ప్రతివాన చినుకును ఒడిసి పట్టే విధంగా ఇంకుడు గుంతలు ఇళ్లముందు, పంటపొలాల్లోను ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి అవకాశం, ప్రోత్సాహం కల్పించాలి. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవడం, కేంద్ర, రాష్ట్ర జిల్లాల్లోని నీటిశాఖ అధికారుల బాధ్యత. సహజవనరులు కలిగి సక్రమంగా వినియోగించుకోలేకపోతే స్వయంకృతాపరాధమే. నీటి సౌకర్యం లేక, పంటలు పండించే అవకాశం లేక రైతులు ఉన్న కాస్తపొలాన్ని అమ్ముకొని వలసబాటపడుతున్నారు. తాగడానికి, పంటలకు, పరిశుభ్రతకు, స్నానాలకు, వంటలకు, అగ్నిమాపక యంత్రాలకు, భవన నిర్మాణాలకు పారిశ్రామిక అవసరాలకు, వ్యవసాయ అవసరాలకు ఫలవృక్షాలకు, పశువులకు, విద్యుచ్ఛక్తి తయారీకి, జలరవాణాకు, జలప్రయాణానికి ఇలా మానవ జీవితంతో ప్రతి క్షణం ముడిపడి ఉన్న నీటి విషయంలో నిర్లక్ష్యం తగదు.

తెలంగాణ ప్రభుత్వము

రెవెన్యూ (భూ సేకరణ) శాఖ, సిద్దిపేట జిల్లా

ఫారం-సి (నోటిఫికేషన్)

[illegible]

కుర్చీ మార్చిన బాలకృష్ణ

- విస్తుపోయిన మంత్రి దేవినేని, అధికారులు - టిడిపి వర్గాల్లో సర్వత్రా చర్చ

విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుర్చీలో కూర్చొని సమీక్ష నిర్వహించడం సర్వత్రా చర్చకు దారితీసింది. బుధవారం విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాల యంలో లేపాక్షి ఉత్సవాల అంశంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కుర్చీ లో కూర్చొని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఐఏఎస్ అధికారులతో సమీక్ష చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ సీఎం కుర్చీలో కుర్చోవడం ఐఏఎస్ అధికారులు చూసి విస్తుపోయారు. మరోవైపు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మౌనంగా ఉండిపో యారు. యాదృచ్ఛకంగా జరిగిందని కొంతమంది వ్యాఖ్యానించిన, సీఎం కూర్చీపై ఆశతోనే ప్రోటోకాల్‌ను సహితం ప్రక్కనపెట్టి సీఎంకూర్చిలో కూర్చోడం జరిగిం దని మరికొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు ప్రోటోకాల్‌పై టీడీపీలో రసవత్తరంగా చర్చ జరుగు తోంది. పొరబాటును ఎమ్మెల్యే బాలకృష్ణ తెలుసు కుని సీఎం కూర్చీ నుండి ప్రక్క కూర్చీకి మారినట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే.

మార్చిలో జరిగే లేపాక్షి ఉత్సవాలకు హాజరు కానున్న సిఎం, ఉప రాష్ట్రపతి: బాలకృష్ణ

గత సంవత్సరం నిర్వహించిన లేపాక్షి ఉత్సవాలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ సంవత్సరం వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యీ నందమూరి బాలకృష్ణ అధికారులకు సూచించారు. నాటి సాంస్కృతిక కార్యక్రమాలు పునరావృతం కారాదని, కొత్తదనం కనిపిం చాలని ఆకాంక్షించారు. నేను



సిఎం కుర్చీలో కూర్చుని లేపాక్షి ఉత్సవాలపై సమీక్ష నిర్వహిస్తున్న టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ

కళాకారుడిని అందుకే లేపాక్షి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానని, ఈ ఉత్సవాలను మార్చి నెలలో నిర్వహించేందుకు ప్రయత్నిసు‌్తన్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు దావోస్ నుంచి వచ్చిన తర్వాతా మరోసారి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. లేపాక్షిలో ప్రస్తుత అవస రాలకు అనుగుణంగా కనీసం 20గదలకు తక్కువ కాకుండా వసతి గృహాన్ని నిర్మించవలసి ఉందని మీనా దృష్టికి తీసుకురాగా, 2017-18బడ్జెట్‌లో అందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. గతంలో ఫిబ్రవరి 24,25తేదీలలో లేపాక్షి ఉత్సవాలను నిర్వహించగా ఈసారి మార్చి 9,10తేదీలలో నిర్వహిం చనున్నట్లు తెలిపారు. అదే నెలలో హంద్రీనీవా ద్వారా అనంతపురం జిల్లాకు నీళ్ల తీసుకువెళతామని అన్నారు. అది నాన్నగారి కల. మా నియోజకవర్గంలో ఇప్పటి వరకూ నాలుగు విద్యాసంస్థలు ఉన్నాయని అన్నారు. వాళ్లకు ఉద్యోగాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, మా నియోజకవర్గంలో అందరికీ ఫించన్లు ఇవ్వగా, 2వేల ఫించన్లు మిగిలిపోయాయి అన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆమట్లాడుతూ తొలుత జలహారితి కార్యక్రమం చేపడదామని, తరువాత వేడుకలను ప్రారంభిద్దామని ఎమ్మెల్యే బాలకృష్ణకు సూచించగా ఆయన సానుకూలంగా స్పందించారు. టూరిజం కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ సాంప్రదాయ విలువలు పాటిస్తూనే లేపాక్షి ఉత్సవాలను వైవిద్యభరితంగా, వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రెండురోజు పాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి తొలిరోజు హేమమాలిని, రెండోరోజు శివమణి ప్రదాన ఆకర్షణగా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే మహేష్‌బాబు, తమన్నా వంటి తారలను ఆహ్వానించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఇప్పటికే రూ. 2కోట్లు మంజూరు చేసామని, నిధులు సమస్యలేకుండా వేడుకలను దిగ్విజయంగా నిర్వహించనున్నామని తెలిపారు. టూరిజం ఎండి హిమాన్షు శుక్లా మాట్లాడుతూ తొలి రోజు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరు కానున్నారని తెలిపారు. రెండు రోజు ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడుని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్, అనంతపురం జాయింట్ కలెక్టర్ రమామణి తదితర అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో మూడు ఆటోనగర్లు మంజూరు

మార్చి నాటికి మదనపల్లెకు హంద్రీ-నీవా నీళ్లు - మెగా ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యత: మంత్రి అమరనాధ్‌రెడ్డి

మదనపల్లె, జనవరి 24, ప్రభాతవార్త: మూడు ఆటోనగర్‌లు చిత్తూరుజిల్లాకు మంజూరు అయినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి ఎన్.అమరనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మదనపల్లె సమీపంలోని వలసపల్లెవద్ద ఏర్పాటు చేయనున్న ఆటోనగర్‌కు మం త్రి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ రాష్ట్రంలోనే ఏ జిల్లాకు ఇవ్వని ప్రాధాన్యత ముఖ్యమంత్రి పరిశ్రమల స్థాపనలో చిత్తూరుకు ఇచ్చారన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఆటోనగర్ పరిశ్రమలు మదనపల్లె, పలమనేరు, చంద్రగిరి నియో జకవర్గాల్లో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు పరిశ్రమలు అన్నీ హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం నగ రాలకే పరిమితం అయ్యేవన్నారు. ఇప్పుడు రాయ లసీమ ప్రాంతంలో పలు భారీ పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. అనం తపురం జిల్లాలో కియో పరిశ్రమ, చిత్తూరుజిల్లాలో అఫోలాటైర్స్, హీరోమోటార్స్ పరిశ్రమ, నెల్లూరు జిల్లా లో పోర్టులు మంజూరు అయ్యాయన్నారు. ఆటో మొబైల్ క్లస్టర్ అభివృద్ధి ప్రభుత్వం ముందుకు వస్తుందన్నారు. మదనపల్లెలో 30ఏళ్ళ చిరకాల కోరిక´గా మిగిలిన ఆటోనగర్ ఏర్పాటువల్ల సుమారు 500 మంది కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. మొ త్తం 56ఎకరాల్లో ఆటోనగర్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆటో నగర్ ఏర్పాటు వల్ల పెయింటింగ్, లారీ బాడీ బిల్డింగ్ వర్కర్స్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్ వంటి చేతి వృత్తుల వారికి ఉపాధి లభిస్తుందన్నారు. ఇక్కడ పని చేసే వారికి ఇండ్లస్థలాలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అమరనాధ్‌రెడ్డి

కేటాయించి నివాస గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని కూడా తలపెట్టామన్నారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. 2014ముందు విద్యుత్ కోతలు ఎక్కువుగా ఉండడం వల్ల పరిశ్రమలకు ఎక్కువ నష్టాలు వచ్చేవన్నారు. ఇప్పుడు విద్యుత్‌సమస్య లేకుండా నిరం తరంగా పరిశ్రమలు, నివాసగృహాలకు 24గంటలు, వ్యవసాయానికి 7గంటలు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సా హాన్ని కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆటోనగర్ ఏర్పాటు వల్ల మదనపల్లెలో ట్రాఫిక్ సమస్యతో పాటు పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. భారతదేశం లోనే అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు స్థాపించేవారికి ప్రభు త్వం అనేక విధాలుగా సహాయం అందిస్తుందన్నారు. అనంతపురం-చెన్నై జాతీయ రహదారిని నాలుగులైన్ల రోడ్డుగానూ, తిరుపతి-నాయుడుపేట మార్గాన్ని నాలుగులైన్ల రోడ్డుగా మారుతుందన్నారు. హంద్రీ-నీవా కాలువ నీరు మదనపల్లెకు మార్చిలో రానున్నట్లు చెప్పారు. ఇందుకోసం అనంతపురం జిల్లాలో మూడు టిఎంసిల నీరు నిల్వ ఉంచామన్నారు. 250మంది జనాభా ఉన్న గ్రామాలకు లింకురోడ్లు ఏర్పాటు చేస ్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగు నీరు అందించే చర్యలు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పా టు చేస్తున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెఘా ఇం డస్ట్రీస్ స్థాపనకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ముఖ్యంగా టమోటా ఉత్పత్తులో మదనపల్లెకు గుర్తింపు ఉందని ఇక్కడ ఫుట్‌ప్రాసిసింగ్ ఉత్పత్తిని ఏర్పాటు చేసి హబ్‌గా మార్చేలా ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. దేశ వ్యాప్తంగా 5కారిడార్లు మంజూరు అయితే అందులో 2 మన రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కోస్టల్ ఎంప్లాయిమెంట్ జోన్‌గా అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. రూ.5600వేల కోట్లు ఏషియన్ డెవలెప్‌మెంటు కింద నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వీ, మున్సిపల్ ఛైర్మెన్ కొడవలి శివప్రసాద్, వైస్ ఛైర్మెన్ భవాని ప్రసాద్, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ గుర్రప్పనాయుడు, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్, ఎంపిపి సుజన, జడ్పిటిసి భాస్కర్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు బోడిపాటి శ్రీనివాస్, రాందాస్‌చౌదరి, బొమ్మనచెర్వు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పేరూరు డ్యామ్‌కు నీళ్లు తెప్పించడమే రవి చిరకాల వాంఛ: మంత్రి సునీత

రాప్తాడు, జనవరి 24, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరంపాటుపడిన స్వర్గీయ పరిటాలరవి అశయసాధనకు నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. దివంగత పరిటాల రవి 13వ వర్ధంతిని బుధవారం అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల ఘాట్‌లో ఘనంగా నిర్వహించారు. ఉదయం 9గంటలకు ఘాట్‌కు కుటుంబ సభ్యులతో వెళ్లి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర చిరకాల వాంఛ పేరూరు డ్యాంకు నీళ్లు తెప్పించడమేనని, జనవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలో జీఓ జారీ చేస్తామని చెప్పడంతో త్వరలోనే అయన కోరిక నెరవేర నుందన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పేరూరు డ్యాంకు నీళ్లు తెప్పించి రైతుల పొలాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. రాప్తాడు నియోజక వర్గానికి సీఎం చంద్రబాబు అభివృద్ధి పనుల కోసం అడిగినన్ని నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. పేద వారు అర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా కరువు జిల్లా అనంతను దృష్టిలో ఉంచుకొని సామూహిక వివాహాలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు .పేదలకు వైద్య, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు విద్య, వైద్యం అందించేందుకు కృషిచేస్తున్నారు. రూ. 24కోట్లతో గురుకుల పాఠశాలను నిర్మించి సకల మౌలిక సదుపాయాలు కల్పించి పేద విద్యార్థులకు విద్యనందిం చేందుకు శ్రీకారం చుట్టామన్నారు. తమ కుటుంబం లోని నలుగురు పిల్లలు పరిటాల శ్రీరామ్, సిద్ధార్థ, స్నేహలత, కోడలు జ్ఞానలు ప్రజాసేవ చేస్తున్నా రన్నారు. తన కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహం చేసినపుడు తన భర్త రవి లేనిలోటు కనిపించిందని కన్నీటిపర్యంతమైంది. యువనేత పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నాన్న పరిటాల రవి జీవితమంతా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే అంకితం చేసిన మహనీయుడన్నారు. హంద్రీనీవా ద్వారా చెరువులను నింపి రైతన్నల పొలాల్లో పంటలు పండించి సస్యశ్యామలం చేయాలనే దృఢసంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. పరిటాల రవీంద్ర అశయా లను తు.చ.తప్పకుండా కొనసాగించడంతో భవి ష్యత్తులో పేద ప్రజలకోసం ఎన్నో వినూత్న కార్యక్ర మాలు చేపడతామన్నారు. స్వర్గీయ పరిటాల రవీంద్రకు నివాళులర్పించేందుకు వచ్చిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ మాట్లాడుతూ పేదల పెన్నిధి పరిటాల రవన్న మరణాన్ని తలచుకుంటూ ప్రతిఏటా తెలురా ష్ట్రాల్లో ఎంతోమంది అభిమానులు అయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్నారన్నారు. కార్మికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు కలిశా నని, చెప్పిన సమస్యలను తక్షణమే పరిష్కరిం చేవారన్నారు.

ఎపితో కలిసి పనిచేస్తాం: బజాజ్ ఫిన్ సెర్వ్

దావోస్‌లో మంత్రి లోకేష్‌కు సంస్థ ఎండి హామీ



బజాజ్ ఫిన్ సర్వే ఎండి సంజీవ్ బజాజ్‌తో సమాలోచన చేస్తున్న మంత్రి లోకేష్

అమరావతి (విజయవాడ సిటీ), జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక ప్రగతికి చేపట్టిన సంస్కరణలు, కార్యక్రమాలు వినూత్నంగా వున్నాయి. ఏపి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని బజాజ్ ఫిన్ సెర్వ్ మానేజింగ్ డైరెక్టర్ సంజీవ్ బజాజ్ అన్నారు. బుధవారం దావోస్ పర్యటనలో బాగంగా మంత్రి నారా లోకేష్ బజాజ్ ఎండీతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పలు సంస్కరణలు వివరించారు. బ్లాక్‌చైన్, ఫిం టెక్ అభివృద్ధికి పలు చర్యలు తీసుకున్నామన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ల్యాండ్ రికార్డులన్ని ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీకి అనుసంధానించామని, దీంతో రుణాలు కూడా తక్కువ సమయంలో పొందవచ్చన్నారు. విశాఖపట్నంలో ఫింటెక్ వ్యాలీ ఏర్పాటు చేశామని, తద్వారా ఫైనాన్షియల్ టెక్నాలజీ సేవలందించే కంపెనీలన్నీ రాష్ట్రానికి తరలివస్తున్నాయన్నారు. పంటభీమా, రుణాలు రైతులకందించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు.

ఇది తొలి విజయం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో ప్రజలకు ఇబ్బందులు

పార్టీ మారే ప్రసక్తే లేదు : మాజీ కేంద్ర మంత్రి కోట్ల

కోడుమూరు, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్ర విభజన తర్వాత కోడుమూరు ఎంపిపి పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దక్కనున్న విజయాలకు సంకేతమని మాజీ కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎపిలో ఇది తొలి విజయమని, భవిష్యత్ ఎన్నికల్లో మా పార్టీ గెలుపుకు ఇదే నాంది అని ఆయన పేర్కొన్నారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా కోడుమూరులోని శ్రీతుమ్మిళ్ల వెంకట్రామిరెడ్డి తాతార్యుల వారి సన్నిధిలో జరిగిన ఆరాధన మహోత్సవాలకు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సా ్వమి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా పార్టీ ఎంపిటిసి సభ్యుడు ఎంపిపిగా ఎన్నిక కావడం కాంగ్రెస్ పార్టీకి శుభపరిణామమన్నారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజం నింపిందన్నారు. పరిస్థితులు మారిపోయాయని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. డిమానిటైజేషన్, జిఎస్‌టి వంటి విధానాలు వ్యవస్థను భ్రష్టు పట్టించాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నరేంద్రమోదీ ఎన్నో హామీలిచ్చి అధికారంలో కొచ్చిన తర్వాత హామీల అమలును విస మ్మరించారన్నారు. ప్రజలను, కార్మికులను, రైతులను తీవ్రంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు.

ఇసుక అక్రమార్కులదే హవా!



అగ్ని ప్రమాదంలో మంటలు చెలరేగుతున్న దృశ్యం

ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 24 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ఆర్‌టీఓ కార్యాలయంలో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం సమయంలో కార్యాలయ భవనంలోని ఓ అంతస్థులో మంటలు రావడంతో గమనించిన సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్‌ల సాయంతో మంటలు అదుపులోకి తీసు కొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించి ఉంచవచ్చని అధికారులు బావిస్తున్నా రు. ఇది ఇలా ఉండగా గత వారం రోజుల వ్యవ ధిలోనే రెండు సార్లు ఆర్టీఏ కార్యాలయ భవనంలో అగ్నిప్రమాదం సంభ వించింది. అయితే ఈ ప్రమా దంలో ప్రాణ నష్టం జరుగకపోవడంతో పోలీసులు, సిబ్బంది హాయిగాఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమా దంలో పెద్ద మొత్తంలో రికార్డులు తగలబడ్డట్లు సమాచారం.

సోలీపురం రజనికాంత్‌రెడ్డి/ మలక్‌పేట

నగరానికి దొడ్డి దారిన చేరుతున్న ఇసుక

నగర శివారుల్లో పుట్టగొడుగుల్లా ఇసుక అక్రమ డంపింగ్ యార్డులు

పట్టించుకోని అధికారులు

ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఇసుక అక్రమాసురుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. దొడ్డిదారిన నగరానికి చేరుతున్న ఇసుకతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. ఇసుక కొనుగోలులోని గోల్‌మాల్‌ను నియంత్రించడం లక్ష్యంగా వినియోగదారులే నేరుగా ఇసుకను కొనుగోలు చేసేలా ప్రభుత్వమే నేరుగా ఆన్‌లైన్‌లో ఇసుక అమ్మకాలను ప్రారంభించినప్పటికీ అధికారుల వైఫ్యల్యంతో ఇది ఇంకా బాలారిష్టాలను దాటడం లేదు. ప్రభుత్వ పరంగా ఇసుక అమ్మకం కార్యక్రమం నిర్వీర్యం కావడంతో ఇసుక అక్రమాసురులు తమ దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అడిగిన చోటల్లా అధికారులు, నాయకుల చేతులు తడుపుతూ నగరానికి అక్రమంగా ఇసుకను తెస్తున్నారు. దీంతో చట్టబద్ధంగా నిజాయితీగా ప్రభుత్వం పరంగా ఆన్‌లైన్‌లో ఇసుకను కొనుగోలు చేసే వారు తీవ్రంగా నష్టపోతున్నారు. అక్రమంగా నగరానికి తెస్తున్న ఇసుకను రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చే నగర శివారు ప్రాంతాల్లోని అక్రమ డంపింగ్ యార్డ్‌లకు తరలిస్తున్నారు. ఇసుక స్టాక్ పాయింట్‌లను అనుమతి లేకుండా ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధం అయినప్పటికీ అధికారులు మాత్రం చూసి చూనట్లుగా వ్యవహరిస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణ, ఇసుక అక్రమ డంపింగ్ యార్డ్‌ల వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి కోట్లల్లోనే గండి పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా మంత్రి కెటిఆర్ ఆదేశాలు సైతం బేఖాతరు చేస్తూ ఇసుకను అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న స్టాక్ పాయింట్లలో నిల్వ చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. వివరాల్లోకి వెళితే..ఇసుక విక్రయాల్లోని అక్రమాలకు తెరదించడానికి ప్రభుత్వం తెలంగాణా స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్ ద్వారానే ఆన్‌లైన్ పద్ధతిలో ఇసుక విక్రయాలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుంది. ప్రస్తుతం ఈ వెబ్‌సైట్‌లో ఇసుక విక్రయాలకు సంబంధించి 20 వేలకు పైగా లారీ నంబర్‌లు రిజిస్టర్ అయిఉన్నాయి. అయితే ఇసుకకు ఉన్న డిమాండ్‌తో ఒక సారి బుక్ చేసుకున్న లారీకి తిరిగి అయిదు రోజుల తర్వాతనే మరోసారి ఇసుక కొనుగోలుకు అవకాశం లభిస్తుంది. నిబంధనల ప్రకారం 22 టన్నుల ఇసుక లారీకి ప్రభుత్వానికి రూ.9వేలను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి అదనంగా లారీ ఖర్చు కాకుండా మరో రూ.1500లు అదనంగా అక్కడక్కగా చెల్లించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇసుక అక్రమ రవాణా దారులతో ఇసుక క్వారీలు ఉన్న వాగు గుత్తేదారులు, అధికారులు, నాయకులు కుమ్మక్కయి ఎలాంటి బిల్లులు లేకుండా ఇసుకను విక్రయిస్తూ దొడ్డి దారిన నగరానికి చేరుస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లారీలో 22 టన్నులే తరలించాల్సి ఉన్నప్పటికీ అనధికారికంగా 50 టన్నులు రవాణా చేస్తున్నారు. నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో మాత్రమే ప్రభుత్వ ఇసుక స్టాక్ యార్డ్ ఉంది. అయితే అనధికారికంగా బాలాపూర్ నుంచి ఆర్‌సిఐ వెళ్లే దారిలో, లెనిన్‌నగర్‌కు వెళ్లే దారిలో, కర్మన్ ఘాట్ చౌరస్తా సమీపంలో, నాదర్‌గూల్ బడంగ్‌పేట దారిలో, సిరీస్ ఫ్యాక్టరీ స్థలంతో పాటు చాలా చోట్ల ఇసుక డంపిగ్ యార్డ్‌లను నిర్వహిస్తున్నారు. నగరానికి దొడ్డి దారిలో వస్తున్న ఇసుక ఈ అనధికార డంపింగ్ పాయింట్లకు చేరుతుంది. అనధికారికంగా నిర్వహిస్తున్న ఇసుక డంపింగ్ పాయింట్లలో ఇసుకలో దుబ్బ, డస్ట్ నాసిరకం ఇసుకను కలిపి కల్తీ చేస్తూ వినియోగ దారులకు కుచ్చుటోపి పెడుతూ జేబులు నింపుకుంటున్నారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తూ కల్తీ చేస్తున్న వ్యాపారులతో కొంత మంది మేస్త్రీలు కూడా కుమ్మక్కవడంతో ఇసుక కొనుగోలు చేయడానికి వచ్చే వారు వారి మాటలను నమ్మి నిలువునా మోస పోతున్నారు. ఇసుకను అక్రమంగా నిల్వ చేస్తున్న డంపింగ్ యార్డ్‌ల వద్ద డంపింగ్ యార్డ్ నిర్వాహకులే ఏర్పాటు చేసుకున్న కాంటాల్లో కూడా తూకాలలో భారీ మోసాలకు పాల్పడుతున్నారు. చట్ట ప్రకారం జివో నెం.17 ప్రకారం అనుమతి లేకుండా ఇసుక డంపింగ్ యార్డ్‌లను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం అయినప్పటికీ పుట్టగొడుగుల్లా ఏర్పాటవుతున్న ఇసుక అక్రమ డంపింగ్ యార్డ్‌ల పట్ల చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇసుకను దొడ్డి దారిన నగరానికి తరలిస్తూ ఇక్కడి అక్రమ డంపింగ్ యార్డ్‌లకు చేరవేస్తుండడంతో చట్ట బద్ధంగా ఇసుకను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. నిజాయితీగా ఉన్నందుకు తమకు ప్రభుత్వం ఇచ్చే బహుమానం ఇదేనా వారు ప్రశ్నిస్తున్నారు. ఇసుక అక్రమార్కులను ప్రభుత్వం కట్టడి చేయకపోవడంతో తాము రోడ్డున పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరానికి ఎక్కువ శాతం కాళేశ్వరం, పెద్దపల్లి, సిరిసిల్లల నుంచి ఇసుక వస్తుంది. అయితే నల్గొండ వంగమర్తి, సిరిసిల్ల నుంచి చాలా వరకు దొడ్డి దారిలో నగరానికి ఇసుక చేరుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. టెక్నికల్ సమస్య అని చెబుతూ కొన్ని క్వారీలకు ఆన్‌లైన్ బుకింగ్ లభించడం లేదని దీని వల్ల తాము ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని లారీల యజమానులు పేర్కొంటున్నారు. నగరానికి దొడ్డి దారిన చేరుతున్న ఇసుక గురించి మరియు నగర శివారు ప్రాంతాల్లోని ఇసుక అక్రమ డంపింగ్ యార్డ్‌ల గురించి మంత్రులకు, ఆ శాఖ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నగర శివారు ప్రాంతాల్లోని ఇసుక అక్రమ డంపింగ్ యార్డ్ నిర్వాహకులపై చట్ట ప్రకార ం చర్యలు తీసుకోవాలని, నగరానికి దొడ్డి దారిన చేరే ఇసుకకు అడ్డు కట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు

మేడ్చల్‌లో అండర్‌బ్రిడ్జిని నిర్మిస్తాం: దక్షిణ మధ్య రైల్వే జిఎం వినోద్‌కుమార్



మంగళవారం రైల్వే జిఎం వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న స్థానిక నాయకులు

మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త: ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్‌యాదవ్ చెప్పారు .నాందేడ్ నుంచి సికింద్రాబాద్ వరకు చేపట్టిన సాధారణ పరిశీలనలో భాగంగా బుధవారం సాయంత్రం ఆయన మేడ్చల్ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన సీనియర్ సెక్షన్ మేనేజర్ కార్యాలయం, ట్రాక్‌మెన్ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం జిఎం వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు అనువుగా ఉండేందుకు చేపట్టిన బ్రాడ్‌గేజ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఇందులో భాగంగానే ఎంఎంటిఎస్ ట్రైన్లకోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రైల్వేస్టేషన్లలోని అన్నిప్లాట్‌ఫారాలను ఆధునీకరిస్తామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేసి ప్రయాణికులకు వేగవంతంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. కాగా మేడ్చల్‌లో అండర్‌బ్రిడ్జిని నిర్మించడంతోపాటు స్థానిక రైల్వేస్టేషన్‌లో దేవగిరి,కృష్ణ, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేలా చూడాలని కోరుతూ స్థానిక రాజకీయ నాయకులు జిఎంకు ఒక వినతిపత్రం అందించారు. ఇందుకు స్పందించిన వినోద్‌కుమార్ రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతామని హామీ ఇచ్చారు. రైల్వే ఉన్నతాధికారులతోపాటు జడ్‌పిటిసి శైలజ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భాస్క్‌యాదవ్, సర్పంచ్ రాజమల్లారెడ్డి, రైతు సమాఖ్య సభ్యుడు మల్లారెడ్డి, భాగ్యారెడ్డి, శేఖర్‌గౌడ్, వెంకటేష్, మల్లిఖార్జున్‌స్వామి తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు.

వచ్చే ఏడాదికి 119 గురుకుల పాఠశాలలు

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి జోగు రామన్న



అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 24 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మరో 119 గురుకుల పాఠశాలను తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాది ఏర్పాటు చేయనున్నదని, దీంతో పాటు 31జిల్లాల్లో జిల్లాకు రెండు చొప్పున డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం ముందుకు పోతోందని రాష్ట్ర ఆటవీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం రెవెన్యూ పరిధిలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ సంక్షేమ గురుకుల వసతి గృహంలో గురుకుల విద్యార్థులకు నీట్, ఐఐటీలో ప్రత్యేక శిక్షణను ఇచ్చేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి మ ంత్రి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ తెలంగాణలోని 90శాతం ఎస్సీఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ప్రకటనలకే పరిమితం అయితే తెలంగాణ సర్కారు ఆచరణలో పెట్టి విద్యకు పెద్దపీట వేసో ్ందన్నారు. గురుకుల విద్యార్థులకు నీట్, ఐఐటీలో శిక్షణను ఇచ్చేందుకు గాను 19గురుకుల కళాశాలలకు చెందిన 3700మంది విద్యార్థులకు స్క్రీని ంగ్ టెస్టులు నిర్వహించగా అందులో 386మందిని ఎంపిక చేసి వారిని పోటీకి తట్టుకునే విధంగా తీర్చిదిద్ది మెళకువలు అందించనున్నామన్నారు. 2017 విద్యాసంవత్సరంలో 10వ తరగతితో పాటు ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన అధ్యాపకులకు నగదుతో పాటు షీల్డ్‌లతో సత్కరించారు.అదే విధంగా నీట్, ఐఐటీ శిక్షణ కోసం ఎంపికైన విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పోరేషన్ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ అనితరాజేంద్ర, అధికారులు సైదా, అలోక్‌కుమార్, మల్లయ్యభట్టు, వసుందరాదేవిలతో పాటు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మిషన్ భగీరథ పనులను పరిశీలించిన కేంద్రప్రభుత్వ ముఖ్యకార్యదర్శి మిశ్రా



మిషన్ భగీరథ పనులు పరిశీలిస్తున్న మిశ్రా

గజ్వేల్, జనవరి 24 ప్రభాతవార్త: గజ్వేల మండలం కోమటిబండ వద్ద కొనసాగుతున్న మిషన్‌భగీరథ గజ్వేల్ ప్రధాన పనులను బుధవారం కేంద్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి సికె.మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర అధికారులను మిషన్‌భగీరథ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న హరిత హారం. మిషన్‌భగీరథ, కాళేశ్వరం తదితర ప్రాజెక్ట్ పనులను పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. కాగా మిషన్ భగీరథ వల్ల ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరు ఎలా సరఫరా జరుగుతుందో రాష్ట్ర అధికారులు మిశ్రాకు వివరించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ఫోటో చిత్రప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్‌భగీరథ చీఫ్ సురేందర్‌రెడ్డి, ఇరిగేషన్ కార్యదర్శి ఎస్‌కె.జోషి, ఐఎఫ్ఎస్ ప్రిన్సిపాల్ చీఫ్ కన్‌జర్‌వేటర్ ఆఫ్ పారెస్ట్, బికెఝూ, సిద్దిపేట జెసి పద్మాకర్, గడా అధికారి హన్మంతరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ చక్రవర్తి, ఇఇ శ్రీనివాసచారి, ఎంబిఇఇ టి.రాజయ్య, డిఎఫ్‌వో శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పదోతరగతి బాలికల అదృశ్యం

హైదరాబాద్ (చార్మినార్), జనవరి 24 ప్రభాతవార్త: పాతనగరంలో ఇద్దరు పదో తరగతి బాలికలు అదృశ్యమైన సంఘటన కాలాఫత్తర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ రవి కథనం ప్రకారం ...తాడ్‌బన్ ప్రాంతానికి చెందిన షరీ అలీఖాన్ కుమార్తె షాగుప్తా అలియా 15.గ్రీన్ లాండ్ స్కూల్‌లో పదోతరగతి చదువుచున్నది.కాగా అదే ప్రాంతానికి చెందిన షాగుఫ్తా అలియా స్నేహితురాలైన నౌషీన్ బేగం 16 కూడ పదివ తరగతి చదువుచున్నది.ఈ నెల 22వ తేదీన షాగుఫ్తా అలియా పరీక్షలు రాస్తానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరి వెళ్లి ంది.తిరిగి ఇంటికి చేరుకోలేదు.కుటుంబ సభ్యులు అలియా కోసం అన్ని చోట్లవెతికిన ఫలితం లేకపోయంది.దీంతో తన కుమార్తె షాగుఫ్తా అలియా తన స్నేహితురాలైన నౌషీన్ బేగంతో కలిసి వెళ్లిందని అయితే ఇంటికి చేరుకోలేదంటూ షరీ అలీఖాన్ బుధవారం కాలాఫత్తర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు



అదృశ్యమైన బాలికలు

నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన ఇద్దరు బాలికలు హిందీ,ఉర్దూ భాషలు మాట్లాడగలరు.బాలికల సమాచారం ఎవరికైన తెలిస్తే 9441066616 ఫోన్ నెంబర్‌కు తెలియజేయాలని కాలాఫత్తర ఇన్‌స్పెక్టర రవి తెలిపారు.

సంక్షేమ రంగానికి అధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం: మంత్రి జగదీష్‌రెడ్డి

నిథిమ్‌లో ఎస్‌సి నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ప్రారంభం



బుధవారం మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో ఎంఒయు చేసుకుంటున్న నిథిమ్, ఎస్‌సి కార్పొరేషన్

గచ్చిబౌలి, జనవరి 24 ప్రభాతవార్త: సంక్షేమ రంగానికి అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్, ఎస్‌సి డెవలప్‌మెంట్ శాఖమంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం ఆండ్ హాస్పిటాలిటీ మేనేజిమెంట్(నిథిమ్)లో ఎస్‌సి నిరుద్యోగ యువత కోసం వ ృత్తి విద్యా కోర్సుల శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ శిక్షణా తరగతులను ప్రారంభించారు. శిక్షణా తరగతుల్లో మొదటి విడతలో భాగంగా 40 మంది ఎస్‌సి యువతీ, యువకులకు ఎయిర్ హోస్టెస్, ఫ్లైట్ స్టీవార్డ్ శిక్షణతో పాటు పంచకర్మ శిక్షణ అందించనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి అత్యధికంగా ఖర్చు చేస్తుందని, ప్రతి సంవత్సరం దాదాపు 40వేల కోట్ల రూపాయలను ఈ రంగంలో వెచ్చిస్తుందన్నారు. యువతకు అవకాశాలు కల్పించడం కోసం, వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అవకాశమిస్తే ఏది అడ్డురాదని నిరూపించే యువత నేడు మనకు ఉన్నారని, వారికి తగిన ప్రోత్సాహం, సరైన అవకాశాలు, నైపుణ్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. చదువంటే కేవలం ఉద్యోగం కోసమనే భావన మన దేశంలో ఉందని, బ్రిటీష్ వారు వదిలివెళ్లిన చదువుల విధానమే దీనికి కారణమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యా వ్యవస్థను గత ప్రభుత్వాలు మార్చకపోవడం కారణంగా నిరుద్యోగం పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షల మంది, దేశంలో 25కోట్ల మంది నిరుద్యోగులు ఉండడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. నేటి యువతను ఉద్యోగాలు చేసే వ్యక్తులుగా కాకుండా, ఉద్యోగాలు కల్పించే వ్యక్తులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మన మేధస్సును ఉపయోగిస్తే, కష్టపడితే, ప్రభుత్వ తోడ్పాటును సక్రమంగా ఉపయోగించుకుంటే ఏదీ అసాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న అత్యంత ధనికుల్లో ఏ ఒక్కరు కూడా ధనవంతుల కుటుంబం నుంచి రాలేదని, వారికి వారే వారి సామ్రాజ్యాన్ని సృష్టించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎస్‌సి కార్పొరేషన్ అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకొని యువత జీవితంలో స్థిరపడాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో తెలంగాణ ఎస్‌సి కార్పొరేషన్, శాంతిగిరి ఆశ్రమం ప్రతినిధులు నిథిమ్‌తో ఎంఒయులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్‌సి కార్పొరేషన్ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, ఎస్‌సి కార్పొరేషన్ డెవలప్‌మెంట్ ఎండి లచ్చిరాం భూక్యా, శాంతిగిరి ఆశ్రమం ఇంచార్జ్ స్వామి ప్రణవశుదన్ జ్ఞాన తపస్వీ, నిథిమ్ డైరెక్టర్ చిన్నంరెడ్డి, ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోండు తెగను...లంబాడా తెగపై ఉసిగొల్పుతున్నారు: కాంగ్రెస్ మాజీ ఎంపి రవీంద్రనాయక్

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: గోండు లంబాడిల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనికి సంబంధి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ మాజీ ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. అంతేకాకుండా గోండు తెగను, లంబాడి తెగపై ఉసిగొల్పుతున్నారన్నారు. ఎస్టీ కమిషన్ ఛైర్మన్ రాజ్యాంగ పరమైన బాడి ఆనందకుమార్ సాయి తెలంగాణాలో ఉన్న 35లక్షల లంబాడీలను ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీటలోకి వచ్చారని స్టేట్ మెంట్ ఇచ్చారన్నారు. అది కరెక్టు కాదన్నారు. రాజ్యాంగ బద్ధంగానే లంబాడీలను ఎస్టీలుగా చేర్చారని, దీనిపై రాష్ట్రపతికి మెమోరండం ఇస్తామన్నారు.

ప్రతి ఎకరాకు నీరు అందాలి

కొల్లాపూర్ కాలువలను పరిశీలించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నిర్ధేశించిన ఆయకట్టులోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలని అధికారులను పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. తమ పొలాలకు నీరు అందడం లేదంటూ చివరి ఆయకట్టు గ్రామాలకు చెందిన పలువురు రైతులు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి శాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి కొల్లాపూర్ నియోజకవర్గంలోని నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో దాదాపు 33 కిలోమీటర్ల పొడవునా కాలువలను స్వయంగా పరిశీలించారు. పప్పుల, కొడేరు, వీపన గండ్ల, పానుగల్ మండల శివారులోని కాలువల వరకు పర్యటించారు. స్థానిక రైతులతోనూ మాట్లాడారు. ఎక్కడెక్కడ నీరు వృధాగా పోతుందో గుర్తించి, చివరి ఆయకట్టు వరకు నీరందించాలని అధికారులకు దిశానిర్ధేశనం చేశారు. కాలువలను నిత్యం క్షేత్రస్థాయి అధికారులు పర్యవేక్షిస్తూ, చివరి ఆయకట్టు పంటలకు కూడా ఎలాంటి నష్టం వాటి నీరందేలా చర ్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా కాలువలకు మరమత్తులు అవసరమైతే వెంటనే చేపట్టేందుకు వీలుగా జెసిబిలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. కాలువల నిర్వహణలో అలసత్వాన్ని, సాగునీటి సరఫరాలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

విద్యార్థినిని వేధిస్తున్న అధ్యాపకుడి అరెస్ట్

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 24 ప్రభాతవార్త: విద్యార్థిని వేధిస్తున్న అధ్యాపకుడిని హయత్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. హయత్‌నగర్‌లోని ఇక్బాలియా జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుపతి అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా వేధింపులకు గురిచేస్తుండడంతో రాచకొండ సీపీకి విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో సీపీ ఆదేశాల మేరకు హయత్‌నగర్ పోలీసులు అధ్యాపకుడిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి లక్ష్మారెడ్డి

బాన్సువాడ, జనవరి 24, ప్రభాతవార్త: ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రూ.17 కోట్లతో నిర్మించనున్న 100 పడకల మాతా,శిశు ఆరోగ్య కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారనీ, ఆయనకు మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకోవాలనీ, దేశంలో మన రాష్ట్రం తరహా అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను సైతం నెరవేర్చిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. బాన్సువాడకు నవజాత శిశు కేంద్రాన్ని మంజూరు చేస్తామనీ, జుక్కల్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఏడాదిలోపే బాన్సువాడ ఎంసిహెచ్‌ను పూర్తి చేసి ప్రారంభిస్తామనీ స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాన్సువాడలో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం, మాతా శిశు కేంద్రానికి శంకుస్థాపన చేసుకోవడం శుభపరిణామమన్నారు. అత్యవసరమైన డయాలసిస్ కేంద్రాన్ని బాన్సువాడలో ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి డయాలసిస్ బాధితుల సమస్యలు తీరతాయన్నారు. మాతాశిశు వైద్య శాలలలో బాన్సువాడతో పాటు ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్, నారాయణఖేడ్ వంటి నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి మహిళలు, గర్భిణులకు మాతాశిశు ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ, కొందరు ప్రైవేటు వైద్యులు కాసులకు కక్కుర్తి పడి వైద్య శాఖకు చెడ్డపేరు తీసుకొస్తున్నారని విమర్శించారు. మంత్రి లక్ష్మారెడ్డి కామారెడ్డికి50 పడకలు ఇచ్చారనీ, ఇక్కడి సమస్యలు తెలిసిన వైద్యునిగా ఆయన ఈ నియోజకవర్గ ప్రజలకు అప్పునిగా మారారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కిట్ పేరుతో మంచి పథకాన్ని ప్రారంభించారనీ, గర్భిణులకు కేసీఆర్ అందించిన వరం కేసీఆర్ కిట్ పథకం అని చెప్పారు.

పశు ఆరోగ్యంపైనే దృష్టి: ప్రభుత్వ కార్యదర్శి సుల్తానియా

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: పశు ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. మానవులకు పౌష్టికాహారాన్ని అందించడంలో పశు ఉత్పత్తులైన పాలు, గుడ్లు, మాంసం ప్రాధాన్యత ఎంతైనా ఉందని చెప్పారు. హైదరాబాద్‌ని పశు సంవర్ధక శాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం పశు ఆరోగ్యంపై సదస్సు జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ పశు ఆరోగ్య రక్షణలో సూ క్ష్మ క్రిముల నియంత్రణకు యాంటీబయాటిక్ అవసరం మేరకే వినియోగించడం, వీలైనంత వర కూ హెర్బాల్ మందులు వాడడం తదితర అంశాలపై చర్చించాలని సూచించారు. పశు సంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాంటీ బయాటిక్స్ మందులను వాడడం అనేది భవిష్యత్‌లో అత్యంత క్లిష్టమైన సమస్యగా పరిణమించే ప్రమాదం ఉందన్నారు. ఈ సదస్సులో పశు వైద్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ నీరోజిరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కొండలరెడ్డి, పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రంజిత్‌రెడ్డి, శాస్త్రవేత్తలు డాక్టర్ యమ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎబివిపి నూతన కార్యవర్గం ఎన్నిక


హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 24 ప్రభాతవార్త: ఏబీవీపీ (అఖిల భారత విద్యార్థి పరిషత్) తెలంగాణ శాఖకు నూతన కమిటీను నియమించినట్లు కార్యదర్శి అయ్యప్ప తెలిపారు. ఈ మేరకు బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన నూతన కమిటీ వివరాలు వెల్లడించారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ మీసాల ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సౌమ్య, డాక్టర్ కే.బాలరాజు, గిరిబాబు, కత్తుల ప్రమోద్ , రాష్ట్ర కార్యదర్శిగా ఎల్. అయ్యప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా రాకేష్, భరత్‌చంద్ర, శ్రీకాంత్, చింత ఎల్లస్వామి, అంబాల కిరణ్, శ్రావణ్, రాష్ట్ర కోశాధికారిగా లింబాద్రి, సంఘటన కార్యదర్శులుగా మూల రాము, శివ కుమార్, నిరంజన్, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా రాజశేఖర్, రాష్ట్ర కమిటి ప్రత్యేక ఆహ్వానితులుగా చెన్న కృష్ణారెడ్డి, మానరి బాపూరావు, బీజాపుర్ నరేందర్, నరేష్, వేణుగోపాల్, కడియం రాజులను ఎన్నుకున్నట్లు



గురువారంహైదరాబాద్‌లో మీడియా సమావేశంలో నూతన కమిటీ వివరాలు వెల్లడిస్తున్న కార్యదర్శి అయ్యప్ప, తదితరులు

తెలిపారు. ఇటీవల నల్లగొండలో జరిగిన 36వ రాష్ట్ర మహాసభల్లో ఈ కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రవీణ్‌రెడ్డి, అజయ్, శ్రావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అతిచాదస్తమే అసలు రోగం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్ట్

దురదృష్టం కొందరినే వెంటాడుతుందనిపిస్తున్నది. కష్టాలు చుట్టాల్లా ఒకదానివెంట ఒకటి వస్తుందంటారు. తగిలిన చోటే మళ్లీ తగిలినట్లు తయారయింది మా బ్రతుకు. పదేళ్లక్రితం చేతికి అందివచ్చిన కొడుకు ప్రమాదంలో చనిపోయాడు. ఇప్పుడు పెళ్లైన ఆరునెలలకే కూతురు తిరిగి వచ్చేసింది. భర్త జ్యోతిష్యాలు, వాస్తు అంటూ చాదస్తాలు మాట్లాడుతున్నారు. బంధువులు, ఇరుగుపొరుగు సూటిపోటి మాటలతో దెప్పిపొడుస్తున్నారు. సమస్యలమధ్య సతమతమవడం వల్ల రక్తపోటు, మధుమేహం తోడయ్యాయి. 55 ఏళ్ల వయస్సులో ఈ సమస్యలను పరిష్కరించుకోలేక కృంగిపోతున్నాను. బయటపడే మార్గం చెప్పి పుణ్యం గట్టుకోండి. మాది వ్యవసాయ కుటుంబం. నేను, నా భర్త కాయకష్టం చేసి బతుకున్నాం. కడుపు కట్టుకుని బాబు, పాపను పెంచి, పోషించి, బాగా చదివించాం. మా అబ్బాయి ఎం.టెక్ చేసి బెంగుళూరులో స్వంతంగా వ్యాపారం ప్రారంభించాడు. బాగా ఎదిగే దశలో పదేళ్లక్రితం ప్రమాదంలో చనిపోయాడు. దాంతో ఇంటిల్లిపాది కృంగిపోయాం. కొడుకు పోయినా కూతురుందికదా అన్న సానుకూల దృక్పథంతో నెమ్మదిగా కోలుకున్నాం. ఆమెను బి.టెక్ తరువాత ఎం.బి.ఎ చదివించాం. ఆరుమాసాల క్రితం మంచి అబ్బాయికిచ్చి పెళ్లి చేశాం. అయితే ఆమె వారం తిరక్కముందే అబ్బాయి నచ్చలేదంటూ పుట్టింటికి తిరిగి వచ్చేసింది. అబ్బాయిలో ఎలాంటి లోపం కనిపించడం లేదు. కొంత రంగు తక్కువ తప్ప మిగతా అవలక్షణాలు ఏవీ లేవు. అయితే అమ్మాయి మాత్రం అతనిపై ఏవో అర్థం లేని ఆరోపణలు చేస్తున్నది. అతను సరిగా మాట్లాడరని, ప్రేమగా చూడరని, అందంగా లేడంటూ చెబుతున్నది. మా అమ్మాయికి శుభ్రత, భక్తి ఎక్కువ. గంటల తరబడి కడిగిందే కడుగుతుంటుంది. అలాగే గంటపైగా స్నానం చేస్తుంది. మరోగంట పూజ చేస్తుంది. బంధువులు, ఇరుగుపొరుగు ఇంటికి వచ్చి వెళ్లిన వెంటనే తడిగుడ్డ పెట్టి ఇల్లంతా తుడుస్తుంది. మా వారికి జ్యోతిష్యం, వాస్తు మీద మంచి గురివుంది. ఇంట్లో అన్నింటికి వాస్తు ప్రకారం అమర్చాం. ఆయన భోజనం చేసే సమయంలో కూడా వాస్తు ప్రకారం కూర్చుంటారు. ప్రతిపని పంచాంగం చూసి చేస్తుంటారు. ఆయన కూడా చాలా శుభ్రత పాటిస్తారు. నాలుగు బకెట్లనీటితో స్నానం చేస్తారు. రోజుకు పదిసార్లు చేతులు, కాళ్లు, ముఖం కడుగుతారు. ఇంత నిష్ట, నియమాలు పాటిస్తున్న మాపై ఆ దేవుడు ఎందుకు కక్షకట్టాడో అర్థం కావడం లేదు. నా కూతురైనా చక్కగా కాపురం చేసి ఒక మనవన్ని ఇస్తే చాలని కోరుకుంటున్నాం. మనవడితోనే చనిపోయిన కొడుకుని చూసుకుంటూ శేషజీవితాన్ని గడపాలనుకుంటున్నాం. ఈ పరిస్థితుల మధ్య కొట్టుమిట్టాడుతున్న మాకు దారి చూపండి. మా కూతురి సంసారం చక్కబడే మార్గం చెప్పండి.

– తులసమ్మ, అనంతపురం



వ్యథ

అమ్మా, మీది దురదృష్టం కాదు. దేవుని ద్రోహం అంతకంటే కాదు. మీ అమ్మాయి, భర్త ఇద్దరు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. మీ కూతురి ప్రవర్తనను బట్టి ఆమె అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)తో బాధపడుతున్నది. ఈ రుగ్మత వున్నవారు చేసిందే చేయడం, చెప్పిందే చెప్పడం చేస్తుంటారు. మీ అమ్మాయి అతిశుభ్రత, అతిభక్తి ప్రదర్శించడమే ఇందుకు నిదర్శనం. దీంతోపాటు ఆమెలో జడత్వం కూడా వుండే అవకాశం వుంది. అంటే భర్తతో శారీరకంగా కలవాలంటే భయపడే తత్వం అన్నమాట. కొంతమంది భార్యాభర్తల కలయికను పాపకార్యంగా భావిస్తుంటారు. దంపతులు కలిస్తే మలినవుతుందని, ఆ సమయంలో పూజ, పురస్కాలు చేయకూడదని అనుకుంటారు. మరికొందరు సిగ్గు, బిడియం, భయం, ఆందోళనవల్ల భర్తకు దగ్గర కాలేరు. ఇలాంటి వారు ఏవో కుంటిసాకులు చెప్పి భర్తకు దూరంగా వుండాలని చూస్తారు. మీ అమ్మాయిలోను అలాంటి భావాలు వున్నట్టు స్పష్టమవుతున్నది. భర్త వద్ద వుంటే బలవంతంగా అయినా కలవాల్సి వస్తుందని భయపడి ఆమె పుట్టింటికి తిరిగి వచ్చేసి వుంటుంది. దీనికి సాకుగా అతని అందం, ప్రేమ గూర్చి ప్రతికూలంగా మాట్లాడుతున్నది. దీంతోపాటు ఆమెలో స్కిజోఫ్రెనియా లక్షణాలు వుండే అవకాశాలను కాదనలేం. ఈ రుగ్మత వున్నవారు భ్రమలు, భ్రాంతులకు గురవుతుంటారు. భావాలు మారిపోతు వుంటాయి. అసంబద్ధమైన, అర్థం లేని ఆలోచనలు వెంటాడుతుంటాయి. అయితే అనుభవం వున్న క్లినికల్ సైకాలజిస్టు ద్వారా పరీక్షలు చేయిస్తే తప్ప పూర్తి విషయాలు అంచనా వేయలేం. ఇక మీవారి విషయంలో కూడ మానసిక కోణంలో చూడాలి. ఆయనలోను ఓసిడి లక్షణాలు వున్నాయి. ఆయన ఎక్కువసార్లు కాళ్లు, చేతులు కడగడం ప్రతిదానికి పంచాగం చూడటం, వాస్త పాటించడం రుగ్మత లక్షణాలే. ఏదైనా అతిగా చేయడాన్ని ఓసిడిగానే భావించాలి. ఇక మీరు ఇంటి సమస్యల వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. సగటు మనిషి ఎవరైనా మీలాగా బాధపడుతుంటారు.

మానసిక ఒత్తిడివల్లనే మీలో మధుమేహం, రక్తపోటు తలెత్తాయి. కాబట్టి మీరు తక్షణం మంచి మానసిక వైద్యున్ని కలసి మీవారికి, కూతురికి చికిత్స చేయించండి. మీ అమ్మాయికి మాత్రం తప్పని సరిగా వైద్యచికిత్సే శరణ్యం. మానసిక నిపుణుల కౌన్సెలింగ్ సరిపోదు. అవసరమైతే సైకియాట్రిస్టు (డాక్టరు) చికిత్సతో పాటు సైకాలజిస్టు (మానసిక నిపుణుడు) ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే సత్వరఫలితం వుంటుంది. మీవారికి కౌన్సెలింగ్ సరిపోవచ్చు. మీరు కూడా మనసును కుదుట పరచుకుని ఒత్తిడిని తగ్గించుకోండి. రోజు వాకింక్, ధ్యానం సాధన చేయడం మంచిది. అతిశుభ్రత, అతిభక్తే మీ అమ్మాయి అసలు సమస్యగా గుర్తించి చికిత్స చేయిం చండి. ఆమె సమ్మతించకపోతే బలవంతంగా అయినా చికితస చేయించడం మంచిది. ❒



శరీరాకృతిని బట్టి నగలు

మన శరీరంలోని ఏ భాగాల్ని హైలైట్ చేయాలనుకుంటామో, ప్లేడౌన్ చేయాలనుకుంటామో దానిలో జ్యూయలరీ పాత్ర ప్రముఖమైంది. కొనేముందు మన శరీర ఆకృతిని దృష్టిలో ఉంచుకుని నగలు కొనాలి. గుండ్రని ముఖం కలవారు, పొడవాటి డాంగ్లర్స్, చదరపు, దీర్ఘచతురస్రాకారపు ఇయర్‌రింగ్స్ పెట్టుకోవచ్చు. వీరు గుండ్రని చెవిరింగులు ధరిస్తే అంతగా నప్పదు.

పొడుగ్గా ముఖం ఉంటే స్టడ్స్ కానీ, షాండ్లియర్ కానీ గోళాకారం, త్రికోణం షేపులవి చెవికి పెట్టుకోవాలి. అండాకార ముఖం వారు (ఓవల్‌షేపు) ఎలాంటి నగలు, చెవిదిద్దులు పెట్టుకున్నా బాగుంటుంది. మరీ పొడవాటి జుంకీలు బాగుండవు. పొడవు మెడకి చిన్న నెక్లెసు బాగుంటుంది. హార్ట్ షేపు ముఖం ఉండదనుకోండి. కానీ అలా ఉన్నవారు టియర్ డ్రాప్, షాండ్లియర్, గోళాకారం, త్రికోణం ఇయర్‌రింగ్స్ పెట్టాలి. పిరమిడ్ షేప్ చక్కగా నప్పుతాయి. మెళ్లో చిన్న గొలుసు వేసుకోవాలి. నలుచదరం, దీర్ఘచతురస్రాకారపు ముఖం వారు హూప్స్, పొడవాటి టియర్‌డ్రాప్స్, మల్టీ లేయర్డ్ డాంగలర్స్ ధరించాలి. చెవికి. డైమండ్ ఆకారం ముఖం వారు చిన్న వెడల్పు ఇయర్‌రింగ్స్ ధరించాలి. స్టడ్స్ బాగుంటాయి. పెద్ద చెవులుంటే వ్రేలాడే డాంగ్‌లర్స్, టాప్స్ పెట్టాలి. చిన్న చెవులకి జుంకీలు తగిలించాలి. టాప్స్ పెట్టుకోకూడదు. మెడలావుగా ఉన్నవారు అతుకున్నట్లుగా నెక్లెసు ధరించరాదు. పొడుగ్గా ఉన్నవారు చిన్నచిన్న ముత్యాల దండ వేసుకోవాలి. పొడవాటి చేతివ్రేళ్లున్న వారు ఎలాంటి డిజైను ఉన్న ఉంగరం అయినా పెట్టుకోవచ్చు. పెద్దముక్కుకి చిన్న ముక్కెర, చిన్నముక్కుకి పెద్దది పెట్టాలి. పొట్టి స్త్రీలు సన్నని గాజులు, భారీ పొడుగు స్త్రీలు వెడల్పాటి గాజులు వేసుకోవాలి. ❒

స్నాక్స్ స్నాక్స్

సాయంత్రం 6-7గంటల మధ్యన తినటానికి పనికి వచ్చే కొన్ని పదార్థాలు:

మడతపెట్టిన చపాతీలు

లోపల కూర, పనీర్, టోఫూ, చికెన్, చేపలు, ఆమ్లెట్లు ఏవైనా పెట్టుకోవచ్చు. ప్రయాణం చేస్తూ ఉన్నప్పుడు వీటిని తినటం తేలిక. వీటిని ఇంటి నించి తెచ్చుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవచ్చు.

గ్రిల్ చేసిన సాండ్‌విచ్‌లు

హోల్‌వీట్ బ్రెడ్ కోసం అడగండి. వెన్నవద్దు. చీజ్ ఉండనివ్వండి. వీటిని ఎప్పుడూ ఇంకొకళ్లతో పంచుకోండి రెస్టారెంట్లలో ఇవెప్పుడూ అతిపెద్ద సైజులోనే దొరుకుతాయి.

భోజనానికి బదులు పొడులు, వీటిలో కనీసం 20గ్రాములు మాంసకృత్తులు ఉంటాయి. తినటానికి తీరకలేని సూపర్‌డూపర్ వ్యక్తులకోసం వీటిని వాడచ్చు. నీళ్లలోగాని, పాలలోగాని కలిపి, బాగా గిలకొట్టి తాగటమే.

మొలకలు, పెరుగు కలిపి తినండి

ఆఫీసు వదిలే ముందు గాని, ఇంట్లో ఉన్నప్పుడు కాని తినేందుకు పనికి వచ్చే సంపూర్ణాహారం.

ముస్లీ పాలతో లేదా పెరుగుతో తినండి. లేకపోతే పొట్టు తియ్యని రాగులు, బార్లీ, రకరకాల ధాన్యాలు, కోఆపరేటివ్ స్టోర్స్‌లో దొరుకుతాయి. మీరు మానసికంగా అలసిపోయినా, లేక పొద్దుపోయాక వ్యాయామం చేసే పిల్లవాడో, పెద్దవాడో అయినప్పుడు ఇవి మంచివి.



దంపుడు బియ్యం కిచిడీ, పనీర్, కూరలతో, దీన్ని మోతాదు మించకుండా తినండి. ఒక కప్పుపప్పుకూడా తినొచ్చు. మాంసాహారులు ఈ సమయంలో చికెన్‌గానీ, చేపలు గాని తినొచ్చు. ❒

కూరగాయలను ఇలా కడగాలి



❂ పండ్లు కూరగాయలను సాధ్యమైతే ప్రవహించే నీటిలో శుభ్రపరచడం ఉత్తమం. కూరగాయలపై ఉన్న మలినాలను అవసరమైతే బ్రష్‌తో శుభ్రం చేయాలి. పండ్లు, కూరగాయలు ఏ కొంచెం దెబ్బతిన్నా అందులో బ్యాక్టీరియా చేరే అవకాశం ఎక్కువ. అందుకే ఆ భాగాన్ని కోసివేయడం మంచిది.

❂ డిష్ క్లాత్‌లు, టవళ్లు, స్పాంజ్‌లలో ఉండే బ్యాక్టీరియాను తొలగించడానికి బ్లీచింగ్ నీళ్లలో నానవేస్తూ కనీసం వారానికి మూడుసార్లు శుభ్రపరచాలి. ఇవి గాలిలో బాగా ఆరేలా చూడాలి. డిష్ టవల్స్‌ను వాషింగ్ మెషిన్‌లో ఉతకడం ఎక్కువ శ్రేయస్కరం. మాంసం, చేపల్లోంచి వచ్చే ద్రవాలను కాగితపు టవళ్లతో తుడిచి వెంటనే వాటిని చెత్తబుట్టలో వేయాలి. వాటిని వండడానికి వినియోగించిన వస్తువులన్నిటినీ వేడి సబ్బు నీటితో శుభ్రం చేయాలి.

❂ చేపలు కోయడానికి వినియోగించిన ప్రతిసారీ, కత్తిపీటను వేడిగా ఉన్న సబ్బునీటితో బాగా కడగాలి. ఆ తరువాత గాలిలో ఆరబెట్టడమో లేదా కాగితపు టవల్‌తో చుట్టడమో చేయాలి. క్లోరిన్ బ్లీచ్ ద్రావణాన్ని నీటిలో కలిపి శుభ్రం చేస్తే మరింత సురక్షితం. కత్తిపీట బాగా అరిగిపోయి, శుభ్రం చేయడం కష్టమైపోతున్న దశలో కత్తిపీటను మార్చివేయడం ఉత్తమం.

లోపల పడిన ద్రవాలను వెంటనే శుభ్రం చేయాలి. రిఫ్రిజిరేటర్‌లోని భాగాలను వేడిగా ఉన్న సబ్బునీటితో కడగాలి. అందులో నిలువ చేసిన పదార్థాలను వారం తరువాత పారవేయాలి. ఆహారపదార్థాలకు పెంపుడు జంతువులను దూరంగా ఉంచడం శ్రేయస్కరం. ❒

మెనోపాజ్‌లో జాగ్రత్తలు

బిడ్డకు జన్మనిచ్చే వయస్సు మళ్లాక ప్రతి మహిళా తన జీవితంలో 'మెనోపాజ్' దశకు చేరుతుంది. మహిళలందరూ అనుభవించే శారీరక ప్రక్రియ ఇది. ఈ దశ 30వ దశకం నుంచి అరవైలదాకా ఎప్పుడైనా రావచ్చు. ఎన్నాళ్లైనా కొనసాగవచ్చు. మహిళ ఈ దశకు వచ్చేనాటికి ఆమెకింకా మూడోవంతు జీవనం మిగిలి ఉంటుంది. మరెన్నో ఆరోగ్యవంతమైన సంవత్సరాలు హాయిగా గడిపేయాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవల్సిందే. మెనోపాజ్ లక్షణాలేమిటో, ఆ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో తెలుసుకుందాం. ఈ దశలో సహజ సెక్స్ హార్మోన్లు–ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్‌లను ఓవరీలు తక్కువస్థాయిలో ఉత్పత్తినారంభిస్తాయి. ఈస్ట్రోజన్ మహిళ స్తనాలు, గర్భసంచిల సాధారణ అభివృద్ధిని మెరుగుపరుస్తూ, ఓవ్యులేషన్ ప్రక్రియను నియంత్రిస్తూ, మహిళ శారీరక, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్ని ప్రభావితం చేస్తుంది.



ప్రొజెస్టరాన్ ఋతుక్రమాన్ని నియంత్రిస్తూ యుటిరస్ లైనింగ్‌ను అండాన్ని స్వీకరించడానికి సంసిద్ధపరుస్తుంది. ఈ రెండు హార్మోన్ల ఉత్పత్తిస్థాయి తగ్గుతున్నప్పుడు వివిధ ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటారు. అయితే ఇదంతా వయస్సురీత్యా కలిగే ప్రభావాలే కాని, ఆరోగ్య సమస్యలు ఏమేమి ఉంటాయో తెలుసుకుని సరైన పోషకాహారం తీసుకుంటూ వ్యాయామాలు చేస్తుంటే చాలా మంచిది. ఈ 'మార్పు' రకరకాలుగా కనిపిస్తుంది. కొందరికైతే చెప్పుకోదగ్గ లక్షణాలేవీ కనిపించవు లేదా ఏవో చిన్నచిన్న సమస్యలు మాత్రం ఉంటుంటాయి. చాలామందిలో హాట్‌ఫ్లషెస్, మూడ్స్‌లో తేడా వంటివి తలెత్తి దైనందిన జీవితంలో ప్రతికూల ప్రభావం చూపుతాయి. వీటి నుంచి తప్పించుకోవడం కోసం చాలామంది హార్మోన్ థెరపీ తీసుకుంటుంటారు.

అయితే దీర్ఘకాలిక థెరపీల వల్ల ఇతరత్రా సమస్యలు తలెత్తవచ్చు. వేడి ఆవిర్లు, వెజినల్ డ్రైనెస్, నిద్రలేమి మెనోపాజ్ దశలో ఎక్కువమంది మహిళలు ఎదుర్కొనే సమస్యలు. దీర్ఘకాలం హార్మోన్లలేమి ఉంటే ఆస్టియోపోరోసిస్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం లేకపోలేదు. హాట్ ఫ్లషెస్‌తో పాటు కొన్నిసార్లు బాగా చమటలు పట్టేస్తాయి. ఈస్ట్రోజెన్ స్థాయిలు తగ్గుతున్నప్పుడు శరీరం ప్రతిస్పందించే లక్షణమిది. హాట్ ఫ్లషెస్ 30 సెకన్ల నుంచి ఐదు నిమిషాలదాకా ఉండి, ఈ సమయంలో హార్ట్‌బీట్స్ శీఘ్రంగా ఉంటాయి. శారీరక ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఆస్టియో పోరోసిస్ వల్ల ఫ్రాక్చర్ల అవకాశం ఎక్కువ. ❒

చుండుపోవాలంటే...

చర్మకణాలు ఎప్పటికప్పుడు నశించి, కొత్తవి పుట్టుకొస్తాయి. ఈ ప్రక్రియ శరీరంపై మనకి కన్పించదు. నెత్తిమీద చర్మంపై కొన్నిసార్లు కొంతమందిలో పై విషయం కనిపిస్తుంది. దాన్నే చుండ్రు అంటారు. చర్మం పొడిగా ఉండటం వల్ల చుండ్రురాదు. చుండ్రు ఏ వయస్సు వారికైనా రావొచ్చు. చికిత్స ద్వారా మాత్రమే కొన్ని పరిష్కరించగలము. జింక్, అత్యవసర ఫాటీ ఆమ్లాలను కలిగిన గుమ్మడికాయ గింజలు, వేరుశనగలు, కూరగాయ నూనెలు చుండ్రుని తరిమికొడతాయి. తొలగిస్తాయి.



❂ దువ్వెనలను ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా, నీట్‌గా ఉంచుకోండి. వీలయితే మీ దువ్వెన సెపరేట్‌గా ఉంచుకోండి. రెగ్యులర్‌గా హెయిర్‌ను బ్రష్ చేసుకోండి.

❂ రెండు టీ స్పూన్లు వెనిగర్ తీసుకోండి. దాన్ని ఆరు టీస్పూన్ల వాటర్‌లో కలపండి. రాత్రి నిద్రబోయే ముందు తలకి అనగా నెత్తిమీద చర్మానికి రాయండి. ఆపైన తలంతా కవర్ అయ్యేలా కప్పి ఉంచుకోండి. ఉదయాన్నే తలను వాష్ చేసుకోండి. షాంపూతో స్నానం అయ్యాక వెనిగర్ నీళ్లతో మరోసారి వాష్ చేసుకోండి. ఇలా నెలకి నాలుగుసార్లు చేయండి.

❂ ఒక టీస్పూన్ నిమ్మపండు రసాన్ని రెండు టీస్పూన్ల వెనిగర్‌ని కలపండి. దానితో తలని మసాజ్ చేసుకోండి. పది చేతివేళ్లు జుట్టు మధ్యలో నుంచి తలపై నున్న చర్మానికి అంటు కునేలా చేతివేళ్ల చర్మంతో మసాజ్ చేసుకోండి. ఆ తర్వాత ఎగ్‌షాంపూతో తలస్నానం చేయండి. ఆల్మండ్ నూనె టీస్పూన్, సల్ఫర్ పొడి ఒక టీస్పూన్, స్పిరిట్ రెండు టీస్పూన్లు, నాలుగు టీ స్పూన్ల నీరు లేదా రోజ్‌వాటర్ తీసుకుని కలపండి. కలిపిన దానితో తలమీద మసాజ్ చేసుకోండి.

❂ ఆల్మండ్ నూనెతో తలను బాగా మసాజ్ చేసుకుని వేడినీటిలో టవల్‌ను ముంచి, దాన్ని నీరు కాకుండా లైట్‌గా పిండి, టవల్‌ను తలకు చుట్టుకోండి. ఓ అరగంట అలాగే ఉంచండి.

❂ ఆమ్లా, రీత, శీకాకాయ్ వందేసి గ్రాములు తీసుకుని రెండు లీటర్ల నీటిలో కలిపి వేడిచేయండి. దాదాపు సగం నీరు ఆవిరయ్యేం తవరకూ వేడిచేయాలి. షాంపులా దాన్ని ఉపయోగించటం ద్వారా చుండ్రుపోవటమే కాక జుట్టు పట్టులా మారుతుంది. దట్టంగా ఉంటుంది. మెంతిగింజలను ఓ రోజంతా నీటిలో నానబెట్టండి. అలా నానబెట్టిన మెంతి గింజలను పేస్ట్‌లా చేయండి. తలమీద చర్మంపై బాగా మసాజ్ చేసుకోండి. ❒

అంతరార్థ వివరణ


ఒకసారి సాయిబాబా వద్దకు దాసగణు అనే భక్తుడు వచ్చి ఈశావాస్యోపనిషత్తును గూర్చి తెలుపుమని సాయిని కోరాడు. ఈశావ్యాస్యోపనిషత్తును గూర్చి ఒక గ్రంధమును రాయదలచిన దాసగణు తన గురుతుల్యుడైన సాయిబాబాను కోరటం సహజమే. తన వద్దకు చేరిన వ్యక్తుల సందేహాలను తీర్చడం సాయి చేసే పనులలో ఒకటి. సాయిబాబా అప్పుడు దాసగణుతో 'నీవు తొందరపడవద్దు. ఆ విషయంలో ఎట్టికష్టం లేదు. కాకాసాసాహెబ్ దక్షితుని నౌకరుపిల్ల, నీతిగురు ప్రయాణముల నీ సందేహమును విర్లీపార్లేలో తీర్చును' అన్నారు. ఆ సమయంలో అక్కడున్నవారు దాసగణుతో సాయి తమాషాగ మాట్లాడాడని అనుకున్నారు. సాయిబాబాకు అలా తామాషాగా మాట్లాడటం అలవాటే. ఒకసారి ఇట్లాగే సాయిబాబా వద్దకు వేదాంతము అగు ఉపనిషత్తులను, అష్టాదశ పురాణములను చదివిన అనంతరావుపాటలకరు అనే వ్యక్తి వచ్చి తాను అనేక గ్రంధములను చదివానని, శాంతిలేదని, శాంతిని ప్రసాదింపుమని కోరాడు. సాయిబాబా అప్పుడు 'ఒకనాడు ఒక వర్తకుడు అక్కడికి వచ్చాడు. అతని ముందు ఆడగుర్రం లద్దెవేసెను. అది తొమ్మిది ఉండలుగా పడెను. ఆ వర్తకుడు పంచె కొంగుసాచి ఆ తొమ్మిది పాడలను అందులో పెట్టుకొనెను. ఇట్లు అతడు తన మనస్సును కేంద్రీకరించాడు' అన్నాడు. అయినా అనంతరావుకు సాయిమాటలు అర్ధము కాలేదు. తరువాత సాయి మాటలకు దాదాకేల్కర్ సరైన అర్థం చెప్పారు. అలాగే తన చతురపు పలుకులతో సాయి కరుణిస్తాడు. అలాగే సాయి దాసగణును కరుణించాడు. కాకాసాహెబ్ దీక్షితు పనిమనిషి ఈశావాస్యోపనిషత్తు అంతరార్థాన్న తెలిపింది. దాసగణు అది గ్రహించాడు. సాయి దాసగణును విల్లిపార్లేకు పంపకుండ, ఈశావాస్యోపనిషత్తును బోధింపలేడా? బోధింపగలడు. కాని, దాసగణుకు అనుభవము కావలెను. సాయి బోధించగలడుగని, ఆ క్షణమున దాసగణు ఈశావాస్యోపనిషత్తుడులోని అంతరార్థను స్వయంగా అనుభవింపలేడు. అందువలన సాయి దాసగణును విల్లిపార్లేకు పంపి అనుభవము ద్వారా, అంతరార్థాన్ని తెలిపాడు. ఇది సనాతన పద్ధతి. దీనిని సాయి పాటించాడు. ఒకనాడు భృగువుకు 'బ్రహ్మం అంటే ఏమిటి ఎలా ఉంటుంది?' అనే ఆలోచన వచ్చింది.

ఆధ్యాత్మికం

వెంటనే తన తండ్రి గురువు అయిన వరుణుని ప్రశ్నించాడు. వరుణుడు తడుముకోకుండా సమాధానం చెప్పగలడు. కాని చెప్పలేదు.

'ఈ సమస్త సృష్టిదేని నుండి ఉత్పత్తి అయి, ఆధారపడి, మనుగడ చెంది, లయిస్తుందో ఆమూలతత్వమే బ్రహ్మము. ఆమూలతత్వము ఏమిటో విచారించు. విచారించినవే తెలుసుకో' అన్నాడు వరుణుడు తన కుమారుడైన భృగువుతో. తండ్రి ఆజ్ఞ మేరకు ఆ ఉపదేశ వాక్యాన్ని ఊతగా చేసుకుని తపస్సు చేసి, అన్నయే బ్రహ్మమని తెలుసుకున్నాడు. తండ్రి వద్దకు వచ్చి తన అభిప్రాయాన్ని తెలిపాడు. 'తపస్సు చేత బ్రహ్మాన్ని తెలుసుకో' అన్నాడు తండ్రి. భృగువు మరల తండ్రి వాక్యాన్ని విచారించి, విచారణ చేశాడు. ప్రాణమే బ్రహ్మమని తలచాడు. తండ్రి వద్దకు వచ్చి ఈ విషయాన్ని చెప్పాడు. తండ్రి మరల 'తపస్సు చేత బ్రహ్మాన్ని తెలుసుకో. తపస్సే బ్రహ్మము' అన్నాడు. విసుగు చెందని భృగువు మరల విచారణ చేసి, తపస్సు చేసి ప్రాణమే బ్రహ్మమని తలచాడు. తండ్రి వద్దకు వచ్చి ఈ సంగతి చెప్పాడు. తండ్రి మరల 'తపస్సు చేత బ్రహ్మాన్ని తెలుసుకో. తపస్సే బ్రహ్మము' అన్నాడు. విసుగు ఏమాత్రం చెందని భృగువు మరల తపస్సు చేసి బుద్ధి బ్రహ్మమని తెలిసి, తండ్రికీ విషయం చెప్పాడు. తండ్రి మరల పాతపాటే పాడాడు. తన తండ్రి ప్రవర్తను ఏవగించుకోలేదు భృగువు. ఇంకా తన జిజ్ఞాసపట్ల చిన్నచూపు చూపలేదు. మరల విచారణ చేసి, ఆనందమే బ్రహ్మమని గ్రహించాడు.

అంతర్ముఖుడై, ఆనందాన్ని అన్వేషించిన కొద్దీ, అతని బుద్ధి తపోరూప అగ్నిలో సంస్కరింపబడి, శుద్ధి చేయబడి, సర్వానికి మూలతత్వమయిన ఆనందమే బ్రహ్మమని, అది ఆత్మస్వరూపమని అనుభవంలో గోచరించింది. దీనిని తండ్రికి చెప్పగా, తండ్రి అదే సత్యమన్నాడు. ఆధ్యాత్మిక పథంలో, మౌళిక విషయాలను ముఖాముఖిగా బోధన చేయడం కంటే, అనుభవపూర్వకంగా గ్రహించడమే ఉత్తమం. ఇది వేదకాలం నాటి పద్ధతి. సాయి దీనిని ఆచరణలో చూపాడు. **- యం.పి.సాయినాథ్**



చెర్రీ ప్రయోగం ఫలించేలా

స్టార్‌హీరో రామ్ చరణ్ తొలిసారి 'రంగస్థలం' చిత్రం ద్వారా ప్రయోగానికి పూనుకున్నారు.. దీంతో అభిమానులంతా సినిమా ఎలా ఉంటుందో. చరణ్ ఎలా కన్పిస్తారో తెలుసుకోవాలని ఆరాటపడుతున్నారు. వాళ్ల ఎదురుచూపులకి సమాధానంఅనేలా టీజర్ బుధవారం విడుదలైంది.. టీజర్‌లో చరణ్ ఎక్కడా క్లాస్ టచ్ అనేదే లేకుండా పక్కా పల్లెటూరి యువకుడిగా కన్పిస్తున్నారు.. అంతేకాకు ఆయన పాత్రకు పూర్తిస్థాయి వినికిడి లోపం కూడ ఉంది.. ఆ అంశమే సినిమాలో కీలకంగా ఉండి మంచి వినోదాన్నా , ఆసక్తికరమైన కథనాన్ని అందించి కొత్త రామ్‌చరణ్‌ను మనముందు నిలుపుతుందనిపిస్తోంది.

అలనాటి స్టార్ నటీమణి కృష్ణకుమారి కన్నుమూత









ఒకప్పటి స్టార్ హీరోయిన్, నటిగా గుర్తింపు పొందిన కృష్ణకుమారి (85) బుధ వారం ఉద యం బెంగళూరు లోని తన స్వగృ హంలో కన్ను మూశారు.. ఆమె వృద్ధాప్య సంబంధిత సమస్య కారణం గా మృతిచెందారు. 19 33లో జన్మించిన ఆమె 1960, 70 కాలంలో స్టార్ నటీమణిగా వెలుగొందారు. నాటి తరం స్టార్ హీరోలైన ఎన్టీఆర్, ఎఎన్నార్, కాంతారావు, శివాజీగణేశన్, వంటి వారితో ఎన్నో హిట్ సినిమాల్లో నటిం చారు.. నవ్వితే నవరాత్రలు చిత్రంతో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె 'బంగారు పాప', 'పెళ్లికానుక'. భార్యభర్తలు', 'కుల గోత్రాలు', 'ఉమ్మడి కుటుంబం', 'సుడిగుం డాలు', వంటి చిత్రాల్లో నటించారు.. తెలుగు, కన్నడ, తమిళంలో కలిపి సుమారు 160కి పైగా చిత్రాల్లో నటించారు.. ఆమె మృతిపట్ల తెలుగుపరిశ్రమకు చెందిన పలువురు ఘనంగా నివాళుల ర్పించారు. కృష్ణకుమారి రాశికంటే వాసికే ప్రాధాన్యం ఇచ్చే వారని అంటుంటారు.. అందుకే అవిడకు అంత పేరురొచ్చిందనే టాక్ కూడ ఉంది. బ్రాహ్మణ కుటుంబానికి చెంది కృష్ణకుమారి 1933 మార్చి 6న జన్మిం చారు.. 1951లో పాతాళభైరవి సినిమాలో చిన్న వేషం ద్వారా తెరంగేట్రం చేశారు.. అయితే నవ్వితే నవరత్రాలు సినిమాతో హీరోయిన్‌గా కెరీర్‌ను ప్రారంభించారు.. అతి తక్కువ సమయంలోనే అగ్రతారగా అడుగులు వేశారామె.. బెంగళూరుకు చెందిన అజయ్ మోహా న్‌ను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలు తగ్గించు కున్నారు. పూర్తిగా కుటుంబ జీవితానికే అంకితమ య్యారు.. దీప ఈవిడ ఏకైక సంతా నం.. 1969 నుంచే సినిమాలు మానేసిన కృష్ణకుమారి ఆ తర్వాత అడపాదడపా కొన్నిసినిమాలోల అతిథి పాత్రలు పోషించారు. ప్రముఖ నటీమణి షావుకాను జానకి కృష్ణకుమారికి స్వయానా అక్కయ్య.. చిక్కడు దొరకడు, పిచ్చిపుల్లయ్య, అంతస్తులు, డాక్టర్ చక్రవర్తి, కులగోత్రాలు, గుడి గంటలు వంటి మరపురాని ఆణి ముత్యాల్లాంటి చిత్రాలు ఉన్నాయి..



• న్యూఫొటో లుక్: లావణ్యత్రిపాఠి

నేను గర్వంగా చెప్పుకునే సినిమా : సి.కల్యాణ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై వివి వినాయక్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'ఇంటెలిజెంట్'. ఈసినిమా ఫిబ్రవరి 9న విడుదల కానుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఈసినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నామన్నారు.. మా సినిమా దేనికీ పోటీ మాట్లాడుతూ, తేజ్ చాలా బాగా చేశాడని, తను ఎంత ఎదిగినా అన్నయ్యలాగా ఇలాగే ఉండాలన్నారు.. తేజ్ వేసి స్టెప్పులకు చాలా ఆశ్చర్యమేసిందన్నారు. లావణ్య మాచిత్రంలో గ్లామర్‌గా అన్పిస్తుం దన్నారు. తమన్ సంగీతం సినిమాకు హైలెట్ అన్నారు. హీరో సాయిధరమ్‌తేజ్



కాదని అన్నారు. సంక్రాంతికి బాలయ్య జైసింహాతో హిట్ కొట్టామని, ఫిబ్రవరిలో ఈసినిమా వస్తుం దన్నారు. మాస్, ఎంటర్‌టైనర్‌గా ఉంటుం దన్నారు. ఫ్యామిలీలకు కూడ నచ్చుతుందన్నారు. నేను గర్వంగా చెప్పుకునే సినిమా అవుతుందన్నారు. సినిమా బాగా వచ్చిందని, యువతకు వినాయక్ ఫ్యాన్స్‌కి ఇచ్చే సినిమా అవుతుందన్నారు.. వివి వినాయక్ మాట్లాడుతూ, అనుకున్న టైంకు చిత్రం పూర్తయి oదన్నారు. మంచి పాత్ర కుదిరిం దన్నారర.. డబ్బింగ్ కొన్ని సీన్లు చేసి షాకయ్యాయని, నేనేనా చేసింది అని అన్పించిందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ లావణ్య త్రిపాఠి, శివ ఆకుల తదితరులు మాట్లాడారు.

రిలీజ్ డేట్‌లో మార్పులేదు


తెలుగు ప్రేక్షకులుఎంతగానో ఎదురుచూస్తున్నచిత్రాల్లో అల్లు అర్జున్ నటించిన నా పేరు సూర్య' కూడ ఒకటి.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈచిత్రాన్ని ఏప్రిల్27న రిలీజ్ చేస్తామని కొన్ని నెలల క్రితమే ప్రకటించారు నిర్మాతలు. కానీ నిన్న ఏప్రిల్ 27న మహేష్‌బాబు భరత్ అనే నేను ఉండటం వల్ల పోటీలో ఓపెనింగ్స్ దెబ్బతినకూడదనే ఉద్దేశ్యంతో తేదీని ఏప్రిల్ 13కి వాయిదా వేసినట్టు వార్తలొ చ్చాయి.. కానీ ఇపుడు అలాంటిదేమీ లేదని ముందుగా



అనుకున్న ప్రకారమే చిత్రం ఏప్రిల్ 27న విడుదల అవుతుందని చిత్ర సన్నిహిత వర్గాలు వెల్లడించాయి..వక్కంతం వంశీ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రాన్ని లగడపాటి శ్రీధర్ నిర్మాణంలో నాగబాబు సమర్పిస్తున్నారు.. బన్నీకి జోడీగా అను ఇమ్మాన్యుయేల్ నటించగా, విశాల్, శేఖర్ సంగీతం అందించారు.

సెన్సార్ పూర్తిచేసుకున్న 'టచ్ చేసి చూడు'

రవితేజ తాజా సినిమా 'టచ్‌చేసి చూడు' ..రాశీఖన్నా , సీరత్‌కపూర్ కథానాయికలు . విక్రమ్ సిరికొండ దర్శకత్వం వహించిన ఈచిత్రం ఫిబ్రవరి మొదటివారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది.. బుధ వారం ఈచిత్రం సెన్సా ర్ కార్యక్రమాలు పూరి ్తచేసుకుంది.. ఈసినిమాకు యుబైఎ సర్టిఫికెట్ లభించింది.. కాగా గురవారం నేడు ట్రైలర్ విడుదల కానుంది. పోలీస్ ఆఫీసర్‌గా రవితేజ నటన ఈసినిమాకు హైలెట్ కానుంది. బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ప్రీతమ్ అందించిన పాటలు ఇప్పటికే పాపులర్ అయ్యాయి. నల్ల మలుపు శ్రీనివాస్ (బుజ్జి)వల్లభనేని వంశీ మోహాన్ ఈసినిమాను నిర్మించారు..



భాగమతికి అదే బలం



అనుష్క ప్రధాన పాత్రలో రూపొందిన 'భాగమతి' ఈనెల 26న విడుదల కానుంది.. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు జి.అశోక్ మీడియాతో మాట్లాడారు..

అసలు ఈ ప్రాజెక్టు ఎలా వర్కవుట్ అయ్యి ంది?

ముందుగా చిత్ర కథను 2012లో యువి క్రియేషన్స్ వారికి చెప్పాను.. తర్వాత ప్రభాస్‌కు విన్పించాను. .వారి సహాయంతో అనుష్కకు కూడ చెప్పాను.. అందరికీ నచ్చి చేద్దామనుకున్నాం.

అనుష్కకు బహుబలి ముందే కథచెప్పారా?

అవును. బాహుబలి మొదటి పార్ట్ షూటింగ్‌కు వెళ్లకముందే ఆమె ఈ సినిమాకు ఒప్పుకున్నారు.

మరి ఇంత ఆలస్య ఎకు2ఖైంది?

అప్పటికే ఆమె బాహుబలికి కమిట్మెంట్ ఇచ్చి ఉండటం వల్ల ఆగాల్సి వచ్చింది.. మధ్యలో రెండు సార్లు మొదలుపెడదామని చూసినా వీలుకాలేదు.

సినిమా స్టోరీ ఎలా ఉండబోతోంది?

ఇదొక యూనివర్సల్ సబ్జెక్టు.. ఏ నేపథ్యానికైనా సరిపోతుంది.. ఏ పరిశ్రమలో చేసినా హిట్టవు తుంది.. ఇందులో కథ, ప్రతిచోటా జరిగేదే.. అందరికీ పరిచయమైంది.

ఈ కథను అనుష్కతోనే ఎందుకు చేయాలనుకున్నారు?

భాగమతి పాటర్ను క్యారీ చేయాలంటే ఒక స్టేచర్ ఉండాలి . ప్రేక్షకుల్లో ఒక గుర్తింపు ఉండాలి.. అవి అనుష్కలో మాత్రమే కనబడ్డాయి.. అందుకే ఆమె తప్ప ఈ కథకి ఎవరూన్యాయం చేయలేరని భావించి ఆగాను.

సినిమా కోసం ఏవాళెట్ గురించి?

సినిమాలో ఒక బంగళా సెట్ వేశాం.. అది ఒక సెట్ మాత్రమే కాదు. కథలో ఒక క్యారెక్టర్ ..దాని చుట్టూనే కథ తిరుగుతుంది.. ముందు ఒక మాదిరిగా వేద్దామని అనుకున్నాం.. కానీ చాలదని పూర్తిస్థాయిలో భారీగా వేశాం.. 75శాతం సినిమా అందులోనే జరుగుతుంది.

అనుష్క లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చాలా చేశారు.. వాటికి దీనికి తేడా ఏంటి?

ముందుగా చెప్పాల్సి ంది. ఇది లేడీ ఓరియెంటెడ్ సినిమా కాదు. స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ.. ఈ సినిమాకు అదే బలం

సినిమా కోసం అనుష్క ఎలా కష్టపడ్డారు?

ఆమె లేకపోతే ప్రాజెక్టు లేదు.. కష్టమైనసన్నివేశాల కోసం ఆమె ఎంతగానో కష్టపడ్డారు. ఎడమచేతి భుజం గాయం బాధపెడుతున్నా.. డస్ట్ ఎలర్జీ ఉన్నా వేటినీ లెక్కచేయకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు.

మీ తదుపరి చిత్రాలేమైనా ప్లాన్ చేశారా?

లేదు. ప్రస్తుతానికి ఏమీ అనుకోలేదు.. రిలీజ్ తర్వాత ప్రమోషన్స్‌లో పాల్గొనాలి.. అన్నీ పనులు పూర్తయ్యాక ఆలోచిస్తాను.

'ఇట్లు అంజలి' ఫస్ట్‌లుక్

కార్తికేయ, హిమాన్సీ, శభాంగి పంతే జంటగా నటిస్తున్న చిత్రం 'ఇట్లు అంజలి'.. నోమా ప్రొడక్షన్స్ పతాకంపై నవీన్ మన్నేల స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను బుధవారం హైదరాబాద్ సారథి స్టూడియోలో నిర్వహించారు.. సీనియర జర్నలిస్టు పసుపులేటి రామారావు ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. సినిమా టైటిల్ బాగుందన్నారు. హీరో చాలా కాలం నుంచి తెలుసునని, మంచి వ్యక్తి, ఈసినిమాతో హీరోగా పరిచయం కావటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో చిరంజీవి అంత పెద్దస్టార్ కావాలి అన్నారు.. చిత్ర దర్శక, నిర్మాత నవీన్



మన్నేల మాట్లాడుతూ, లవ్ లెటర్ బ్యాక్‌డ్రాప్‌లో కథ సాగుతుందన్నారు. చక్కని ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ అని ప్రతి సన్నివేశాన్నినాచురల్‌గా ఉండేలా తీర్చిదిద్దా మన్నారు. సినిమా చూస్తున్నంత సేపు సరికొత్త అనుభూతి కలుగుతుందన్నారు. మంచి సాహిత్యం, చక్కని సంగీతం కుదిరాయన్నారు.. కార్యక్రమంలో కార్తికేయ, హిమాన్సీ , సంగీత దర్శకుడు కార్తీక్ కొడగండ్ల తదితరులు మాట్లాడారు. త్వరలోనే టీజర్, ట్రైలర్, పాటలు విడుదల చేస్తామన్నారు..

ప్రభుత్వబ్యాంకులకు రూ.88,139 కోట్ల నిధులు

బ్యాంకుల్లో ఆర్థికపరిపుష్టి పెంచేందుకు ఆర్థికశాఖ కసరత్తు



న్యూఢిల్లీ,జనవరి 24: కేంద్రప్రభుత్వం బ్యాంకుల పునఃయూలధన ప్రణాళిక కింద 14 బిలియన్ డాలర్లను సుమారు 20 బ్యాంకులకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే అందించేందుకు నిర్ణయించింది. ఆర్థికవ్యవస్థలో రుణపరపతిని పెంచేందుకు బ్యాంకులు ఎదుర్కొంటున్న రుణభారాలు మొండి బకాయిల సమస్యలను తగ్గించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. మొత్తం 88,139 కోట్లను బ్యాంకులకు అందిస్తోంది. వీటిలో ఐడిబిఐ బ్యాంకు అత్యధికంగా 106.1 బిలియన్‌రూపాయలు అందుకోనున్నది. ఆర్థిక మంత్రిత్వశాఖ బాండ్లజారీద్వారా బ్యాంకులకు 80వేల కోట్ల రూపాయలు సమీకరించేందుకు నిర్ణయించింది. బడ్జెట్ కేటాయింపుల పరంగా రూ.81.4 బిలియన్‌లను కేటాయించినట్లు బ్యాంకింగ్ అధిపతి ఒకరు రాజీవ్‌కుమార్ వెల్లడించారు. మొత్తం మూలధన వనరులుగా లక్ష కోట్ల రూపాయలను అధిగమిస్తుందని అంచనా. బయటి పెట్టుబడిదారులకు వాటాలను విక్రయించడం ద్వారాను, బాండ్లద్వారాను ఈ మూలధన నిధులు సమీకరించాలని నిర్ణయించింది. రెండేళ్లపాటు 2.11 లక్షలకోట్ల రూపాయలను గత ఏడాది అక్టోబరులోనే ప్రకటించింది. ఈ మొత్తంలో 1.35 లక్షలకోట్ల రూపాయలు బాండ్లద్వారా సమీకరిస్తుంది. బ్యాంకులు తమంత తాము 58000కోట్ల రూపాయలను వాటాల విక్రయం ద్వారా సమీకరిస్తాయి. బ్యాంకుల మూలధనీకరణ కింద ఐడిబిఐకు సింహభాగం లభిస్తోంది. 10,610 కోట్ల రూపాయలు సాధిసంచనున్నది. ఇతర బ్యాంకులపరంగా రుణాలు పెరిగిపోయిన వాటిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంకులు 92.32 బిలియన్ రూపాయలు, 65.07 బిలియన్‌రూపాయలు నిధులు పొందుతాయి. బ్యాంకుల్లో దిగ్గజం అయిన భారతీయస్టేట్ బ్యాంకు 8800 కోట్ల రూపాయలు, రెండో అతిపెద్ద బ్యాంకు పంజాబ్‌నేషనల్ బ్యాంకు 5473 కోట్ల రూపాయలు నిధులు పొందగలుగుతాయి. ప్రస్తుతం ఆర్థికసంవత్సరంలో ఎస్‌బిఐ 8800 కోట్లు బ్యాంక్ ఆఫ్ ఇండియా 9232కోట్లు పొందుతాయి. పంజాబ్ నేషనల్‌బ్యాంకు 5473 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా 5375 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 5158 కోట్లు, కెనరాబ్యాంకు 4865 కోట్లు, ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు 4694 కోట్లు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 4524కోట్లు నిధులు రాబట్టుకుంటాయి. ఇక ఓరియంటల్‌బ్యాంక్ ఆఫ్ కామర్స్ 3571 కోట్లు, దేనాబ్యాంకు 3045కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర రూ.3173కోట్లు, యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2634కోట్లు, కార్పొరేషన్‌బ్యాంకు 2187కోట్లు, సిండికేట్ బ్యాంకు 2839 కోట్లు, ఆంధ్రాబ్యాంకు 1890కోట్లు, అలహాబాద్ బ్యాంకు 1500 కోట్లు, పంజాబ్‌సింద్ బ్యాంకు 785 కోట్లు నిధులు పొందగలుగుతాయి. ఇక బ్యాంకుల పనితీరును మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, సంస్థాగతంగా అత్యున్నతస్థాయి ప్రామాణికాలను పాటిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే బ్యాంకులపరంగా మొండిబకాయిల కీలకసమస్యను ఎదుర్కొంటున్నామని, ఈ సమస్య కు పరిష్కారం అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఒక పరిష్కారం సూచించడమేకాకుండా సంస్థపరంగా అంతర్గత యంత్రాంగాన్ని అభివృద్ధిచేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులు నిరర్థక ఆస్తుల పరంగా రానిబాకీలు ఎక్కువ సమస్య లతో సతమతం అవుతున్నాయి. దీనితో ఆర్థిక రంగాన్ని మరింత ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రస్తుతం ఈ మూలధనీకరణ కార్యక్రమంలో రానిబాకీల వసూళ్లపై ఎక్కువ దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకుల పునః మూలధనీకరణ ప్రణాళిక పనితీరు, సంస్కరణలు ఆధారంగా కేటాయింపులు అందుతాయన్నారు. ఏ బ్యాంకులో అయినా 2500 కోట్లకుపై బడిన బకాయిలుంటే ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రభుత్వ రంగంలోని అన్నిబ్యాంకులు తగుమాత్రంలో మూలధనీకరణ జరిగాయని ప్రజలకు మరింత సేవలందిస్తూ సమ్మిళిత వృద్ధికి మద్దతునివ్వాలని ఆయన అన్నారు. మొత్తం బ్యాంకులకు మూల ధననిధులు రూ.లక్ష కోట్లకుపైబడి ఉంటుందని రాజీవ్‌కుమార్ వెల్లడించారు.

ఇండిగో క్యూ3లో లాభాల జోరు

ముంబై, జనవరి 24: ఈ ఏడాది మూడో త్రైమాసికంలో సాధించిన పటిష్ట ఫలితాలు దేశీయ విమానయాన సేవల సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో) కౌంటర్‌ను కిక్‌నిచ్చింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు క్యూ కట్టడంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 6శాతంపైగా పెరిగి రూ.1264వద్దకు చేరింది. మూడవ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఇండిగో నికర లాభం



56శాతం పెరిగి రూ.762కోట్లను తాకగా, మొత్తం ఆదాయం 24శాతం ఎగసి రూ.6178 కోట్లకు చేరింది. ఇబిటా 59శాతం పుంజుకుని రూ.991 కోట్లయింది. ఇబిటా మార్జిర్లు 12.5శాతం నుంచి 16శాతానికి పెరిగింది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డాక్టర్‌రెడ్డీస్	2561.85	1.56
ఇండిగో	1237.90	3.70
బజాజ్‌ఆటో	3335.60	1.25
ఇన్‌ఫ్రాటెల్	343.00	1.11
ఐఒబి	23.50	1.08
హెచ్‌సిఎల్	1018.85	2.55
అపోలోటైర్స్	267.25	1.00
టిసిఎస్	3174.60	2.30
టెక్‌మహీంద్ర	601.35	2.30
ఇన్ఫోసిస్	1185.15	0.85
జెఅండ్‌కెబ్యాంకు	76.65	0.72

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

జెట్‌ఎయిర్‌వేస్	772.85	-2.85
ఐడియా	94.05	-5.38
ఐసిఐసిఐబ్యాంకు	352.65	-2.60
జిందాల్‌స్టీల్	276.65	-4.85
గ్రాసిమ్	1197.20	-2.16
హిండాల్కో	259.45	-2.02
టైటాన్	887.10	-1.85
ఎన్ఎండిసి	145.05	-2.94
సైయింట్	643.00	-3.10
టాటామోటార్స్	403.60	-3.46
నాట్కోఫార్మా	991.20	-2.50

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	80
డ్రెస్డ్	(Dressed)	102
విత్ స్కిన్	(with skin)	148
స్కిన్‌లెస్	(Skinless)	168

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (25 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60		(Retail Price Rs.4.60)
విజయవాడ	412	Vijayawada
గోదావరి	412	Godavari
విశాఖపట్నం	412	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	447	Mumbai
న్యూఢిల్లీ	425	New Delhi
కోల్‌కతా	464	Kolkata
బెంగళూరు	408	Bangalore
నమక్కల్	390	Namakkal

బులియన్ ధరలు

	24 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30690	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28810	28720
వెండి .999 (కేజి)	41977	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30670	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28790	28700
వెండి .999 (కేజి)	41969	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజి)	41985	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30750	30650
22 క్యారెట్లు (10గ్రా)	28870	28770
వెండి (కేజి)	41992	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28730
వెండి .999 (కేజి)	41977	42446
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజి)	41977	42446

ఆరోరోజు రికార్డు లాభాల్లోనే మార్కెట్లు

బ్యాంకింగ్, ఐటిరంగాల మద్దతు

ముంబయి,జనవరి 24: స్టాక్‌మార్కెట్లలో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కూడా భారీ లాభాల్లోనే ముగిసాయి. జనవరి నెల కాంట్రాక్టు డెరివేటివ్స్ ముగింపు కారణంగా కొన్ని స్టాక్స్‌పై అప్రమత్తంగా ఇన్వెస్టర్లు వ్యవహరించినా మొత్తంగా లాభాల్లోనే ముగిసాయి. ఐటిరంగషేర్లు, బ్యాంకింగ్ షేర్లు మద్దతునిచ్చాయి. ప్రభుత్వరంగ బ్యాంకర్లు ప్రభుత్వపరమైన పునఃమూలధనీకరణ కార్యక్రమానికి లాభపడుతుండటంతో షేర్లు అనుకోకుండా పెరిగాయి. 30షేర్ బిఎస్ఇ సెన్సెక్స్ 21.66 పాయింట్లు పెరిగి 36,161.64 పాయింట్లవద్ద ముగిసింది. 50షేర్ ఎన్‌ఎస్‌సి నిఫ్టీ 2.3పాయింట్ల ఎగువన 11,086 పాయింట్లవద్ద ముగిసింది. ఇంట్రాడేలో కూడా సెన్సెక్స్ ఆల్‌టైమ్ రికార్డుస్థాయి 36,268.19 పాయింట్లకు పెరిగితే నిఫ్టీ 11,110.10 పాయింట్లవద్ద స్థిరపడింది. వరుసగా ఆరోరోజు కూడా రికార్డులే స్టాక్ మార్కెట్లు సాధించాయి. బిఎస్ఇ విభాగసూచీల్లో ఐటిసూచి ఎక్కువగా అంటే 1.53శాతం పెరిగింది. ఆ తర్వాత ప్రభుత్వరంగ సంస్థలు 0.13 శాతం, ఎఫ్ఎంసిజి 0.54శాతం, టెక్ 0.49శాతం, పెరిగాయి. ఇతరత్రా వినియోగరంగ ఉత్పత్తులసూచీ 2.08శాతం మెటల్ 1.5శాతం, కేపిటల్‌గూడ్స్ 0.66శాతం, ఆటో 0.65శాతం చొప్పున దిగజారాయి. సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలసంస్థల్లో ఎస్‌బిఐ 3.62శాతం, అదానిపోర్టులు 2.46శాతం, టిసిఎస్ 2.3శాతం, ఐటిసి 1.88శాతం, ఎస్‌బ్యాంకు 1.66శాతం పెరిగితే నష్టాలజాబితాలో భారతి ఎయిర్‌టెల్ 6.51శాతం, టాటామోటార్స్ 3.46శాతం, ఐసిఐసిఐబ్యాంకు 2.6శాతం, టాటాస్టీల్ 2.13శాతం, యాక్సిస్ బ్యాంకు 1.78శాతం దెబ్బతిన్నాయి. అభివృద్ధి ఆధారిత రంగాల్లో వృద్ధి భారీగా ఉంది. ఐటి, ఫార్మారంగాల్లో స్టాక్స్ పెరిగాయి. త్రైమాసిక ఫలితాలపరంగా కొంత స్థిరత్వం నెలకొంది. ఇన్వెస్టర్లు ఐటిరంగంవైపే ఎక్కువ దృష్టిపెట్టినట్లు .జియోజిత్ ఫైనాన్షియల్స్ వినోద్‌నాయర్ వెల్లడించారు. గడచిన పది ట్రేడింగ్‌రోజులు కూడా ఎంతో సానుకూలంగానే ముగిసాయి. బడ్జెట్ ముందు కొంత లాభాలస్వీకరణ కనిపించే అవకాశం ఉందని నాయర్ వెల్లడించారు. నిఫ్టీ ఫార్మాసూచి నాలుగోసారి కూడా పెరిగింది. 0.5శాతానికి మించి పెరిగింది. టెలికాం సేవలసంస్థలు మరింవత దిగజారాయి. రిలయన్స్‌జియో ఇన్ఫోకామ్ ట్యారిఫ్‌లను మరింత తగ్గించింది. బిఎస్ఇ 30షేర్ బారోమీటర్ 54.30 పాయింట్లు క్షీణించి 36,085.68 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు దిగజారాయి. అయితే స్థిరమైన విదేశీ నిధుల రాకతో కొంత సర్దుకోగలిగాయి.



ఎన్‌ఎస్ఇ సూచీ నిఫ్టీ కూడా 26.45 పాయింట్ల పడిపోయి 11,057.25 పాయింట్లకు చేరింది. ఇంట్రాడేలో మాత్రం 11,092.90పాయింట్లకు ఎగబాకింది. ఆసియా మార్కెట్ల పరంగా ఇటీవలిలాభాలు కొంత హరించుకుపోయాయి. అమెరికా డాలర్ మూడేళ్ల కనిష్టస్థాయికి చేరడమే ఇందుకు మూలం. ఆసియా పసిఫిక్ మార్కెట్లు జపాన్ బైట ప్రాంతంలో 0.2శాతంపెరిగాయి. జపాన్ నిక్కీ కూడా 0.6శాతం దిగజారింది. యెన్ బలపడటమే ఇందుకుకీలకం. అమెరికా స్టాక్స్ మంగళవారం ముందుకు సాగాయి. నెట్‌ప్లిక్స్ ఎస్‌అండ్‌పిని పెంచింది. నాస్‌డాక్ కాంపోఎజిట్ డౌ ఇండస్ట్రీ ఇయటల్స్, జాన్సన్ అండ్ జాన్సన్ ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్ షేర్లు సైతం ముందుకు కదిలాయి. డౌజోన్స్ ఇండస్ట్రీయల్ సగటు 3.79పాయింట్లుగా ఉంది. ఎస్‌అండ్‌పి 500 6.17 పాయింట్లు లాభపడింది. నాస్‌డాక్ కాంపోజిట్ 52.26 పాయింట్లు లాభపడినట్లు మార్కెట్‌సూచీలు స్పష్టం చేస్తున్నాయి.

తొలి వాహనం ఎలక్ట్రిక్ కావాలి

దావోస్ సదస్సులో కేంద్రమంత్రి పీయూష్ గోయల్

దావోస్, జనవరి 24: భారత జనాభాలో ఇప్పటికీ 80శాతం మందికి సొంత వాహనాలు లేవని, అలాంటివారికి తొలి వాహనం ఎలక్ట్రిక్ వాహనం కావాలిని తాము కోరుకుంటున్నామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదనుసలో డిజైనింగ్ ఫర్ స్మార్ట్ మొబిలిటీ అంశంపై ఆయన మాట్లాడారు. పాశ్చాత్య దేశాల్లో ప్రతి ఒక్కరికీ సొంత వాహనం ఉంటుంది. భారత్ వంటి దేశాల్లో ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితిలో వృద్ధి కనిపిస్తోంది. భారత జానాభాలో ఇప్పటికీ 80శాతం మందికి సొంత వాహనాలు లేవు. అలాంటివారి తొలి వాహనం ఎలక్ట్రిక్ వాహనం కావాలని కోరుకుంటున్నాం అని గోయల్ తెలిపారు. దేశంలో పునరుత్పాదక విద్యుత్ వినియోగం శరవేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. సౌరవిద్యుత వినియోగంలో గత 3.5ఐదేళ్లలో 6 రెట్ల వృద్ధిని సాధించామని, 2022 నాటికి 10 గిగావాట్ల ఉత్పత్తిని అందుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. దేశంలో ఎల్ఇడిబల్బులను వినియోగంలోకి తెచ్చేందుకు 2015లో పెద్దఎత్తున ప్రచారం చేపట్టామని,



800మిలియన్ బల్బులను వినియోగంలోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రతి కుటుంబానికి ఎల్పీజీ ఉండాలన్న ఉద్దేశంతో గత మూడేళ్లలో 3.5లక్షల కనెక్షన్లను అందుజేశామని తెలిపారు.

ఉపాధికల్పనపైనే బడ్జెట్ ఫోకస్!

న్యూఢిల్లీ, జనవరి 24: సార్వత్రిక ఎన్నికలకు ముందు మోడీ సర్కార్ ప్రవేశపెట్టనున్న చిట్టచివరి పూర్తి స్థాయి బడ్జెట్‌పై అంచనాలు ఊపందుకున్నాయి. బడ్జెట్‌లో అద్భుతాలను ఆవిష్కరించకున్నా యువతకు ఉపాధి అవకాశాలను పెంచే చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని భావిస్తున్నారు. నూతన ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా బడ్జెట్‌ఉంటుందని అంచనాలున్నాయి. ఉపాధి రంగాలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఆయా రంగాలకు ఉత్తేజం కల్పించాలని భారత ఎగుమతుల సంఘాల సమాఖ్య డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ కోరారు. దేశీయ ఎగుమతుల రంగం పెద్దఎత్తునఉపాధి అవకాశాలనుకల్పిస్తున్న క్రమంలో ఈ రంగానికి సర్కార్ ఊతం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. 1999లో3.4కోట్లమందికి ఉపాధి



ని కల్పించిన ఎగుమతుల రంగం ప్రస్తుతం 6.2 కోట్లమందికి ఉద్యోగావకాశాలను కల్పించిందన్నారు.

మార్కెట్ విలువల్లో టిసిఎస్ టాప్

ముంబై, జనవరి 24: భారతీయ అతిపెద్ద ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మరో మైలురాయిని అధిగమించింది. మార్కెట్ క్యాప్‌లో మళ్లీ టాప ప్లేస్‌ను సొంతం చేసుకుంది. మార్కెట్ విలువలో రూ.6లక్షల కోట్ల రూపాయలను క్రాస్ చేసింది. తద్వారా రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తర్వాత ఈ మైలురాయిని తాకిన రెండో కంపెనీగా నిలిచింది. ఉదయం ట్రేడింగ్‌లో టిసిఎస్ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.6,12,696.46కోట్లుగా నమోదైంది. అంతేకాకుండా కంపెనీ విలువలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను వెనక్కి నెట్టి దేశంలో అత్యంత విలువైన సంస్థగా నిలిచింది. టిసిఎస్ షేర్లు 4.88 శాతం పెరిగి రూ.3,254వద్ద 52వారాల గరిష్టాన్ని తాకింది. అయితే ఆర్‌ఐఎల్ షేర్ 1.89శాతం నష్టపోయింది. దీంతో ఆర్‌ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.6,11,096.56 కోట్లుగా నిలిచింది.



65శాతం క్షీణించిన విజయాబ్యాంకు లాభం

న్యూఢిల్లీ,జనవరి 24: ప్రభుత్వ రంగంలోని విజయబ్యాంకు నికర లాభాల్లో 65.45శాతం క్షీణత నమోదుచేసింది. మూడో త్రైమాసికంలో నికరలాభం రూ.79.56 కోట్లు మాత్రమే నమోదుచేసింది. బ్యాంకు అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.230.28 కోట్లు ఆర్జించింది. బ్యాంకుమొత్తం ఆదాయం కూడా 7.09శాతం క్షీణించి 3450.81 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదేకాలంలో 3714.37 కోట్లకు పెరిగిందని స్టాక్ ఎక్ఛేంజిలకు నివేదిక ఇచ్చింది. రానిబాకీల కేటాయింపులు ఇతర పన్నులు తక్షణ ఖర్చులు 62.35 శాతం పెరిగి 676.92 కోట్లకు పెరిగాయి. గత ఏడాది 416.95కోట్లు మాత్రమే ఉన్నాయి. బ్యాంకు నిరర్ధక ఆస్తుల పరంగా చూస్తే 6.17శాతం నమోదయ్యాయి. గతేడాది 6.98 శాతంతో పోలిస్తే కొంతమేర తగ్గుదల నమోదుచేసింది. నికర ఎన్‌పిఎలపరంగా కూడా3.99శాతం ఈత్రైమాసికంలో నమోదయింది. గతఏడాది ఇదేకాలంలో 4.74 శాతంగాఉంది. విజయాబ్యాంకుషేర్లు 0.87 శాతం దిగువన బిఎస్ఇలో 68.45 వద్ద ముగిసాయి.



రూ. 999కే 4జి స్మార్ట్‌ఫోన్లు

ముంబై, జనవరి 24: టెలికాం కంపెనీ వొడాఫోన్ ఇండియా, దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో ఎంట్రీ-లెవల్ స్మార్ట్‌ఫోన్లను అత్యంత తక్కువగా 999రూపాయలకే ఆఫర్ చేయనున్నట్లు ఇరు కంపెనీలు పేర్కొన్నాయి. ఈ స్కీమ్ కొత్త, పాత వొడాఫోన్ ప్రీపెయిడ్ కస్టమర్లకేనని తెలపాయి. 2018 మార్చి 31 వరకు ఈ ఆఫర్ వాలిడ్‌లో ఉండనుంది. ఈ స్పెషల్‌ధరను అందిపుచ్చుకోవడానికి కస్టమర్లు ప్రతి నెలా కనీసం 150 రూపాయల రీఛార్జ్‌ను 36నెలల పాటు చేయించుకోవాలి. ఏ డినామినేషన్‌లో రీఛార్జ్ చేయించుకున్నా, నెల ఆఖరిని కనీసం 150రూపాయలు రీఛార్జ్ అయి ఉండాలి. దీంతో 18 నెలల అనంతరం కస్టమర్లకు 900రూపాయల క్యాష్‌బ్యాక్ లభించనుంది. మరో 18నెలల అనంతరం 1,100రూపాయల క్యాష్ బ్యాక్‌ను కస్టమర్లు పొందనున్నారు. మొత్తంగా 2వేల రూపాయల మేర క్యాష్‌బ్యాక్ లభించనుంది. ఈ క్యాష్‌బ్యాక్ కస్టమర్ల వొడాఫోన్ ఎం-పైసా వాలెట్లలో క్రెడిట్ అవుతాయి. మైక్రోమ్యాక్స్, ఐవోమి, యు మొబైల్స్, ఇంటెక్స్, స్వైప్, ఆల్కాటెల్ వంటి పలు బ్రాండుల స్మార్ట్‌ఫోన్లకు వొడాఫోన్ క్యాష్‌బ్యాక్‌ను ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అందిస్తోంది. రిలయన్స్



జియోను ఎదుర్కోవడానికి వొడాఫోన్ వేసిన ఎత్తుగడలో ఇదీ ఒకటి. కేవలం వొడాఫోన్ మాత్రమే కాక, ఇతర ఇంక్యుబెంట్ ఆపరేటర్లు స్మార్ట్‌ఫోన్లను ఎక్కువ మందికి అందించడానికి హ్యాండ్‌సెట్ తయారీదారులతో భాగస్వామ్యం ఏర్పరచుకుంటున్నాయి. టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ స్మార్ట్‌ఫోన్ తయారీదారుల భాగస్వామ్యంలో ఇదే రకమైన డీల్స్‌ను ఆఫర్ చేస్తోంది. ప్రస్తుతం ఎయిర్‌టెల్ డీల్స్, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో అందుబాటులో లేవు.

యునైటెడ్‌బ్రూవరీస్‌కు హైవే దెబ్బ

ముంబై, జనవరి 24: లిక్కర్ దిగ్గజం యునైటెడ్ స్పిరిట్స్ మూడవ త్రైమాసికంతో నిరాశాజనక ఫలితాలను ప్రకటించింది. డిసెంబరుతో ముగిసిన మూడవ త్రైమాసిక ఫలితాల్లో ఎనలిస్టుల అంచనాలను అందుకోలేక పోయింది. నికర లాభాలు 9శాతం క్షీణించగా ఆదాయం కూడా భారీ క్షీణతను నమోదుచేసింది. దీంతో ఇవాళ్టీ మార్కెట్‌లో యునైటెడ్ స్పిరిట్స్ షేరు భారీగా నష్టపోయింది. 6.7శాతం పతనమై రూ.3,501 ని తాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో యునైటెడ్ స్పిరిట్స్ లాభం 9శాతం క్షీణించి రూ.135 కోట్లనుతాకగా, మొత్తం ఆదాయం 8శాతం తగ్గి రూ.2,263 కోట్లకు పరిమితమైంది.ఇబిటా సైతం 7శాతంనీరసించి రూ.272 కోట్లకు చేరింది. కొన్ని రాష్ట్రాల్లోని మార్కెట్ మార్పులకు అనుగుణంగా ఈ త్రైమాసికంలో తమ నికర విక్రయాలపై ప్రతికూలంగా ప్రభావం కనిపించిందని యునైటెడ్ స్పిరిట్స్ సిఇఒ ఆనంద్ క్రిపాలు వెల్లడించారు. ముఖ్యంగా హైవేలపై మద్య నిషేధం తమ లాభాలను కొంతవరకు దెబ్బతీసిందని చెప్పారు.



టెలికాం షేర్లకు జియో విఘాతం

ముంబై, జనవరి 24: దలాల్ స్ట్రీట్‌లో కొత్త గరిష్టాల హోరు కొనసాగుతూనే ఉంది.తాజాగా నిఫ్టీ 11,100స్థాయిని కూడా దాటేసింది. ఆరంభంలో కన్సాలిడేషన్ బాట పట్టిన మార్కెట్లు లాభాలతో పుంజుకున్నాయి. ఈ క్రమంలో నిఫ్టీ ఈ గరిష్టాన్ని తాకింది. అయితే తీవ్ర ఊగిసలాటల మధ్య మార్కెట్లు మళ్లీ ఫ్లాట్‌గా మారాయి. మరోవైపు గురువారం డెరివేటివ్ కౌంటర్‌కు చివరి రోజు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్ల అప్రమత్తతగా వ్యవహరిస్తున్నట్లు ఎనలిస్టులు పేర్కొంటున్నారు. మెటల్, ఆటో, నష్టపోతుండగా, బ్యాంక్స్, ఐటీలాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో నిఫ్టీ బ్యాంకు కొత్త గరిష్టాన్ని తాకింది. కానీ ప్రాఫిట్‌బుకింగ్ కారణంగా నష్టాల్లోకి మళ్లింది. టిసిఎస్‌షేరు కూడా ఆల్‌టైంని తాకింది. మరోవైపు రిలయన్స్ జియో ప్రకటించిన రిపబ్లిక్ డే ఆఫర్లదెబ్బతో టెలికాం దిగ్గజాల షేర్లు భారీగా నష్టపోతున్నాయి. భారతీఎయిర్‌టెల్ 4శాతం క్షీణించి, ఐడియా 5శాతం పతనమై టాప్ లూజర్స్‌గా ఉన్నాయి. వీటితోపాటు ఆర్‌కాం కూడా 2శాతం నష్టాలతో కొనసాగుతోంది.



జియోకాయిన్‌తో జాగ్రత్త!

ముంబై, జనవరి 24: టెటికాం రంగంలో ప్రగతి పథంలో దూసుకుపోతున్న బిలీనియర్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ జియోకాయిన్ పేరుతో మరో సంచలనానికి తెరతీయబోతున్న సంగతి తెలిసిందే. జియోకాయిన్ పేరుతో సొంతంగా ఈ క్రిప్టోకరెన్సీని సృష్టిస్తున్నట్లు రిపోర్టులు పేర్కొన్నాయి. అయితే రిలయన్స్ జియోకు మార్కెట్‌లో ఉన్న క్రేజ్‌ను బట్టి, జియో కాయిన్ పేరుతో నకిలీ వెబ్‌సైట్ ఒకటి తెరపైకి వచ్చింది. రిలయన్స జియోకాయిన్ డాట్ కామ్ అనే యుఆర్ఎల్‌తో ఈ వెబ్‌సైట్ లిస్ట్ అయింది. అచ్చం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మాదిరిగానే ఈ వెబ్‌సైట్ దర్శనమిస్తోంది. ఐకాన్ కూడా జియో పేరెంట్ కంపెనీదే ఉండటం గమనార్హం. దీనికి ఒక్కో జియో కాయిన్‌ను వంద రూపాయలకు లాంచ్ చేయనున్నట్లు పేర్కొంది. పూర్తి



పేరు, ఇ-మెయిల్ అడ్రస్‌తో రిజిస్టర్ అవ్వాలంటూ ఈనకిలీ వెబ్‌సైట్ యూజర్లను తప్పుదోవపట్టిస్తోంది. దీనిలో సమాచారం రాయడానికి కనీసం వెబ్‌సైట్ ఓపెన్ అవడం లేదని తెలుస్తోంది. దీంతో ఇది నకిలీ వెబ్‌సైట్‌గా వెల్లడౌతోంది. ప్రజలు ఈవెబ్‌సైట్‌తో అప్రమత్తంగాఉండాలని హెచ్చరికలు జారీ అవుతున్నాయి.

ఓఎన్‌జిసికి ఐసిఐసిఐ బ్యాంకు రూ.4వేల కోట్ల రుణం

ఇతర బ్యాంకుల నుంచి రూ.18వేల కోట్లు

హెచ్‌పిసిఎల్ వాటాల కొనుగోలుకే ఈ నిధుల సమీకరణ

న్యూఢిల్లీ,జనవరి 24: ప్రభుత్వ రంగంలోని చమురుసహజ వాయుసంస్థ ఓఎన్‌జిసి ఐసిఐసిఐబ్యాంకు నుంచి నాలుగు వేల కోట్ల రుణాన్ని సేకరించింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ హెచ్‌పిసిఎల్‌లోని ప్రభుత్వ వాటాను మొత్తం కొనుగోలు చేసేందుకు ఈరుణం తీసుకున్నట్లు అంచనా. ఇతర బ్యాంకులనుంచి కూడా ఓఎన్‌జిసి మరో 18 వేల కోట్ల రూపాయల ను తీసుకుంది. హెచ్‌పిసిఎల్ కొనుగోలుకు రూ.36,915కోట్లు సమీకరించాల్సి ఉంటుంది. ఐసిఐసిఐబ్యాంకు తన ఏడాదికాలానికి రుణాన్ని ఓఎన్‌జిసికి అందించేందుకు ముందుకు రావడంతో సంస్త ఈరుణాన్ని సేకరించింది. అంతకు ముందు రోజు పంజాబ్‌నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యాక్సిస్‌బ్యాంకుల నుంచి 18,060 కోట్లు తీసుకునేందుకు ఒప్పందాలు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.10,600 కోట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.4460 కోట్లు, యాక్సిస్‌బ్యాంకు నుంచి రూ.3వేల కోట్లు రుణాన్ని సమీకరించింది. మరింతగా రుణాలకోసం మరికొన్ని బ్యాంకులతో ఓఎన్‌జిసి టైఅప్ చేసుకుంటున్నట్లు సమాచారం. ఓఎన్‌జిసి ఈ ఆర్థికసంవత్సరంలో గుజరాత్ పెట్రోలియంకార్పొరేసన్ వాటాలను 7738 కోట్లతో కొనుగోలుచేసిన తర్వాత హెచ్‌పిసిఎల్ కొనుగోలు ఒక్కటే భారీ స్థాయిలో ఉంటుందని అంచనా. ఓఎన్‌జిసి సిఎండి శశిశంకర్ ఆదివారం మాట్లాడుతూ బోర్డు రూ.25వేల కోట్ల రుణపరపతిని సమీకరించేందుకు నిర్ణయించింది. ఈ మొత్తం రూ.35 వేలకోట్లకు పెంచిందని వెల్లడించారు. అంతర్గతంగా తమకు ఉన్న 12నుంచి 13వేల కోట్లు ఈ కొనుగోలుకు వినియోగిస్తామని అన్నారు. అందు బాటులో వడ్డీరేట్లకు దేశీయంగాను, విదేశీ కరెన్సీల్లో కూడా రూ.50వేల కోట్లు వరకూ రుణాలు తీసుకునేందుకు ఆఫర్లు వచ్చాయని శశిశంకర్ వెల్ల



డించారు. ఇండియన్ ఆయిల్‌లో 13.77శాతం వాటాలు 26వేలకోట్ల విలువైన వాటా లు ఓఎన్‌జిసికి ఉన్నాయి. గెయిల్ ఇండియాలో 4.86శాతం వాటాలు 3800కోట్ల విలువైనవి ఉన్నాయి. జనవరి 20వతేదీ కంపెనీ 51.11శాతం హెచ్‌పిసిఎల్ వాటాలను కొనుగోలు చేస్తామని ప్రకటించింది. మార్కెట్ ధర రూ.473.97గా మొత్తం నగదు రూపంలోనే కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఈ నెలాఖరు కల్లా ఈ డీల్ పూర్తవుతుందని అంచనా.

దాణా కేసులో లాలూకు మళ్లీ ఐదేళ్ల జైలు



బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌ను కోర్టుకు తీసుకువస్తున్న పోలీసులు

రాంచి, జనవరి 24: రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు మరొక దాణా కుంభకోణం కేసులో ఐదేళ్ల జైలుశిక్ష పడింది. రాంచిలోని స్పెషల్ సిబిఐ కోర్టు బుధవారం ఈమేరకు తీర్పు చెప్పింది. ఇటీవలే మరొక కేసులో సిబిఐ కోర్టు లాలూప్రసాద్‌కు మూడున్నరేళ్ల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ జైలు శిక్షలతో 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ పరిస్థితిపై సర్వత్రా కలవరం వ్యక్తం అవుతోంది. బీహార్‌కు చెందిన మరొక మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా కూడా ఐదేళ్ల జైలుశిక్ష విధించారు. అలాగే ఇద్దరు నేతలు కూడా రూ.5 లక్షల చొప్పున జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. బుధవారం నాటి తీర్పు చాయ్‌బసా ట్రెజరీ కేసుకు సంబంధించినది కావడం గమనార్హం. ఆర్‌సి 78(ఎ)/96 గత అ లావాదేవీలో 33.13కోట్ల రూపాయలను అక్రమంగా ట్రెజరీ నుంచి విత్‌డ్రా చేసారని అభియోగాలున్నాయి. వార్షిక కేటాయింపులుగా 1992-93 సంవత్సరంలో రూ.7.10 లక్షలు అయితే అంతకుమించి విత్‌డ్రా జరిగింది. ఆర్‌జెడి అధినేత తనయుడు తేజస్వి యాదవ్ మాట్లాడుతూ ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మరీముఖ్యంగా నితీష్‌కుమార్‌లు లాలూప్రసాద్‌జీకి వ్యతిరేకంగా ఎలా కుట్రలు చేస్తున్నారో గమనిస్తున్నారని, న్యాయంకోసం ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ కేసులో 1996లో ఎఫ్ఐఆర్ రిజిష్టరు చేసారు. మొత్తం కుంభకోణంలో ఉన్న మొత్తం రూ.33.13 లక్షలు. 1992-93 సంవత్సరానికి సంబంధించినది కావడం విశేషం. చాయ్‌బసా ట్రెజరీ, కేసులు నమోదుచేసిన సెక్షన్లు అవినీతి నిరోధక శాఖ పరిధిలోని చట్టంతోపాటు ఐపిసిలోని 409, 420, 467, 468,477(ఎ), 120(బి) 13(2) రెడ్‌విత్ 13(1)(సి)(డి) కింద కేసు నమోదయింది. మొత్తం ఈకేసులో నిందితులు 76 మంది కావడం గమనార్హం. విచారణలో మృతిచెందిన నిందితులు 14 మందివరకూ ఉన్నారు. నిందితుల్లో అప్రూవర్లుగా మారినవారు ముగ్గురున్నారు. తీర్పుకుముందే నేరాంగీకారం తెలిపినవారు ఇద్దరు అయితే మొత్తం 56 మంది ఈ కేసులో విచారణ ఎదుర్కొన్నారు. 2001 డిసెంబరులో సిబిఐ తన ఛార్జిషీటును దాఖలు చేసింది. మొత్తం 203 మంది సాక్షులను ప్రాసిక్యూషన్‌ప్రవేశపెట్టింది. డిఫెన్స్ తరపున 23 మంది సాక్షులు వాంగ్మూలం ఇచ్చారు. లాలూప్రసాద్‌పై వరుసగా ఇది మూడో దాణా కుంభకోణం కేసుకావడం గమనార్హం. లాలూప్రసాద్ ఇప్పటికే రెండు కేసుల్లో ఐదేళ్ళ, మూడున్నరేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు. ప్రసాద్ మరో 15 మందిపై గత ఏడాది డిసెంబరు 23వ తేదీ 89.27 లక్షల రూపాయలు విత్‌డ్రాచేసినందుకుగాను బిర్సా ముండా సెంట్రల్‌జైలులో శిక్షను అనుభవిస్తున్నారు. మొదటి దాణాకుంభకోణం కేసులో ప్రసాద్‌కు శిక్షపడింది. కోర్టు ఆయనకు ఐదేళ్ల జైలుశిక్ష విధించింది. ఆర్‌జెడి ఛీఫ్ 70 రోజులపాటు రాంచి జైలులోనే ఉన్నారు. తర్వాత ఆయనకు బెయిల్ మంజూరయింది. ప్రసాద్‌కు మొదటి కేసులో పడిన శిక్షతో ఆయన పార్లమెంటరీ సభ్యత్వంపై అనర్హత వేటుపడింది. ఎన్నికల్లో పోటీచేయడంపై నిషేధం కూడా విధించారు. ఆర్‌జెడి అధినేత మరో రెండు కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. ఒకకేసులో విచారణ త్వరతిగతిన పూర్తవుతోంది. వచ్చే వారమే తుది విడత వాదనలు జరుగుతాయి. రెండు నెలల్లో తీర్పు వచ్చే అవకాశం ఉంది. రూ.900 కోట్ల దాణా కుంభకోణంక ఏసును సిబిఐ దర్యాప్తు చేసింది. ప్రభుత్వ నిధులను అక్రమంగా ట్రెజరీల నుంచి విత్‌డ్రా చేసారని, దాణా ఇతర ఖర్చులకు సంబంధించి అవకతవకలు చోటుచేసుకున్నట్లు సిబిఐ తన దర్యాప్తులో వివరాలు సేకరించింది.

వాయు కాలుష్యంలో భారత్ అధ్వాన్నం

దావోస్‌లో విడుదలైన ఇపిఐ నివేదిక



ఢిల్లీ మహానగరంలో వాయు కాలుష్యం

న్యూఢిల్లీ, జనవరి 24: వాతావరణ కాలుష్యం అత్యధికంగా ఉన్న దేశాల్లో భారత్ అధ్వాన్న స్థాయిలో ఉంది. 180 దేశాలతో పోలిస్తే 141వ స్థానంలో ఉన్న భారత్ రానురాను గత ఏడాది 177వ స్థానానికి దిగజారింది. యేల్ వర్సిటీ, కొలంబియా వర్సిటీలుసంయుక్తంగాప్రపంచ ఆర్థికవేదిక సదస్సు సందర్భంగా దావోస్‌లో విడుదల చేసాయి. పర్యావరణ పనితీరు సూచీ(ఇపిఐ)ని 24 పారామీటర్ల ఆధారంగా 10 కేటగిరీల్లో అధ్యయనం చేసి సర్వేచేసింది. పర్యావరణ ఆరోగ్యపరంగా భారత్ అధ్వాన్నమైన ర్యాంకులో ఉంది. వాయు నాణ్యతలో 178వ ర్యాంకులో ఉంది. కొత్త నివేదిక అంచనాలను చూస్తే ప్రపంచ దేశాల వాయుకాలుష్యమే అదిపెద్ద ముప్పుగా నివేదిక విశ్లేషించింది. పర్యావరణ ఆరోగ్య సూచీలో మరో రెండు విభాగాలున్నాయి. జలవనరులు, పారిశుధ్యం కూడా ఇందులో ఇమిడి ఉన్నాయి. హెల్త్ ఎఫెక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ అంచనాల ప్రకారం చూస్తే భారత్‌లో వీటిని నివారించేందుకు తగుమాత్రపు చర్యలు తీసుకోవడం లేదని, వాయుకాలుష్యం మరింత ఎక్కువగా ఉందని, ఈ కారణంగా సంభవిస్తున్న మరణాలు మూడురెట్లు పెరిగాయని వెల్లడించింది. దక్షిణాసియా దేశాల్లో భారత్,నేపాల్, బంగ్లాదేశ్‌లు అట్టడుగు స్థాయినుంచి ఐదుదేశాల్లో ఉన్నాయి. అలాగే బురుండి, కాంగో దేశాలు కూడా ఈ సూచీలో అధ్వాన్నంగా ఉన్నాయి. ఇక చైనా మాత్రం 120వ ర్యాంకులో ఉంది. అత్యంత ఉత్తమ దేశాలుగా స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, డెన్మార్క్, మాల్టా, స్వీడెన్‌దేశాలు నిలిస్తే అధ్వాన్న దేశాలుగా భారత్, నేపాల్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, బంగ్లాదేశ్, బురుండి దేశాలు నిలిచాయి.

పద్మావత్ విడుదలకు ముందే పెద్దఎత్తున విధ్వంసం



ముంబయిలో విధ్వంసానికి తెగబడ్డ రాజ్‌పుత్ సంఘాల ఉద్యమకారులు

న్యూఢిల్లీ, జనవరి 24: పద్మావతి చిత్రం విడుదలకుముందే పెద్దఎత్తున నిరసన ఉద్యమాలు మిన్నంటాయి. ప్రజలు స్వయంగా నిషేధం విధించాలంటూ రాజస్థాన్ రాజ్‌పుత్ కర్నిసేన పిలుపునివ్వడంతో రాజ్‌పుత్ సంఘాల ఉద్యమకారులు పెద్దఎత్తున విధ్వంసానికి తెగబడ్డారు. మహారాష్ట్రలోని ముంబయిలో 100 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూడా పెద్దఎత్తున విధ్వంసానికి దిగారు. కర్నిసేన కార్యకర్తలు కొవ్వొత్తులతో మార్చ్‌చేయడంతో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈనెల 25వ తేదీనే బాలివుడ్ వివాదాస్పద చిత్రం పద్మావత్ విడుదలకు సుప్రీం అనుమతించడం, రాజ్‌పుత్ సంఘాలు, ప్రభుత్వాలు విధించిన నిషేధపుటుత్తర్వులపై స్టే జారీచేయడంవంటి వాటితో కర్నిసేన సభ్యులు మరింత తీవ్ర నిరసనకు దిగారు. 150కి పైగా ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. రాత్రి ఎనిమిది గంటల నుంచే మూడు మాళ్లు, మల్టీప్లెక్స్‌లపై గురిపెట్టి గుజరాత్‌లోని పశ్చిమ ప్రాంతంలోని థియేటర్ కాంప్లెక్స్‌పై దాడిచేసారు. మూడు సిటీ మాల్స్ ఆక్రోపోలీస్, అహ్మదాబాద్ వన్, హిమాలయమాల్, సినిమెక్స్‌వంటి థియేటర్ కాంప్లెక్స్‌లపై దాడులకు దిగారు. థియేటర్ యాజమాన్యాలు చిత్రాన్ని ప్రదర్శించడం లేదని చెప్పినా ఆందోళనకారులు నిరసనలను ఆపలేదు. మీరట్‌లోని పివిఎస్ మాల్‌పై రాళ్లురువ్వారు. జైపూర్ పోలీస్ కమిషనర్ సంజయ్ అగర్వాల్ మాట్లాడుతూ జీజైపూర్ సాహిత్య వేడుకలకు భద్రత ఇస్తున్నామని, రాజ్‌పుత్ కర్నిసేన హెచ్చరికల దృష్ట్యా భద్రతపెంచామన్నారు. సిబిఎఫ్‌సి ఛీఫ్ ప్రషూన్ జోషి ఈ వేడుకలో ఉన్నట్లు తెలియడంతో కర్నిసేన ఆయనకు తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. ప్రధాని, రాష్ట్రపతిలు ఈ అంశంలో జోక్యం చేసుకోవాలన్న చివరి ఆశ ఒక్కటే ఉందని, ప్రధానిపై తమకు నమ్మకం ఉందని, సాయంత్రం ఆరు గంటలలోపు కొన్ని విచిత్రాలు జరిగే అవకాశం ఉందని, ప్రధాని మోడీ మాట్లాడే అవకాశం ఉందని బిజెపి నేత సూరజ్‌పాల్ అము వెల్లడించారు. అహ్మదాబాద్‌లో 48 మంది ఆందోళనకారులను అరెస్టు చేసారు. ముంబైలో 100మందికి పైగా కర్నిసేన ఆందోళనకారులను అరెస్టు చేసారు. కర్నిసేన అధినేత లోకేంద్రసింగ్ కల్వి ప్రజలే నిషేధం విధించాలని పిలుపునిచ్చారు. సంజయ్ లీలా బన్సాలి చిత్రం ఎట్టిపరిస్థితుల్లోను ప్రదర్శించనీయకూడదని అన్నారు. ఏదిఏమైనా చిత్రాన్ని మాత్రం ప్రదర్శించనీయమని అన్నారు. గుర్‌గావ్‌లోని ఎస్ఆర్ఎస్ సినిమాస్‌వద్ద భద్రతపెంచారు. మధురలో కూడా భుటేశ్వర్ రైల్వేస్టేషన్‌లో ఆందోళనకారులు రైళ్లను నిలిపివేసారు. లక్నోలోని వేవ్ సినిమాస్ వద్ద కూడా భద్రత కట్టుదిట్టం చేసారు. ఢిల్లీ జైపూర్ హైవేను సైతం కర్నిసేన కార్యకర్తలు స్తంభింపచేసారు. గుర్‌గావ్‌లోని వాజిర్‌పూర్ పటౌడీ రోడ్డులో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు తమ ఆందోళనపై కఠినంగా వ్యవహరిస్తున్నారని, తమను ర్యాలీకూడా తీసుకునేందుకు అనుమతించలేదని కర్నిసేన మీడియా ఇన్‌ఛార్జి రాజ్‌ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు. కర్నిసేన చిత్తూర్ ఘర్ అధ్యక్షుడు గోవింద్‌సింగ్ ఖాన్‌గారత్, ఉపాధ్యక్షుడు కమలేందుసింగ్ సోలంకి ఇళ్లపై దాడులుచేసి వారిని అరెస్టు చేసారు. సంస్థ ప్రధాన నేత దేవేంద్రసింగ్‌నుసైతం అరెస్టుచేసారు. 1900 మందికిపైగా మహిళలు జౌహార్ నిర్వహించేందుకు సిద్ధపడుతుండటంతో రాజ్‌పుత్ కర్నిసేన అధికారప్రతినిధిని అరెస్టుచేసారు. చిత్తూర్‌ఘర్‌లో సినిమా హాళ్లవద్ద భద్రతను పెంచారు. న్యాయవాది ఎంఎల్‌శర్మ దీపక్ మిశ్రా వద్ద తమ అభ్యర్థన ఉందని పద్మావత్‌నుంచి కొన్ని దృశ్యాలను తొలగించాలని విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు అత్యవసర విచారణను వ్యతిరేకించింది. సోమవారం విచారిస్తామని శర్మకు స్పష్టం చేసింది.

వివాదాలు చిక్కుముడులను ఎదుర్కొం టున్న పద్మావత్ చిత్రాన్ని ఢిల్లీలో కొందరు ప్రము ఖులు, జర్నలిస్టులు వీక్షించారు. అయినప్పటికీ కర్నిసేన చిత్రాన్ని నిలిపివేస్తోంది. కనీసం 16 మంది ఆందోలనకారులను హిమాలయ మాల్ విధ్వంస చేయాలని చూసిన వారిని అరెస్టులు చేసా రు. సిసిటివి ఫుటేజీల ఆధారంగా మరికొందరిని అరెస్టులు చేస్తామని పోలీస్‌శాఖ వెల్లడించింది

ఉప ఎన్నికలపరంగా ఎలాంటి ప్రకటన చేయొద్దు

ఎన్నికల సంఘానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ, జనవరి 24: ఉప ఎన్నికలు నిర్వహణకు ఎలాంటిప్రకటనలు చేయవద్దని ఢిల్లీ హైకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 20 మంది ఆప్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడిన దృష్ట్యా ఈ ఖాళీలను భర్తీచేసేందుకు ఎలాంటి ప్రకటన చేయవద్దని ఎన్నికల సంఘానికి స్పష్టంచేసింది. సోమవారం ఆప్ ఎమ్మెల్యేలు దాఖలుచేసిన పిటిషన్లపై సమగ్ర విచారణచేస్తామని వెల్లడించింది.ఎనిమిది మంది ఆప్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. జస్టిస్ విభుబఖ్రూ ఈ ఆదేశాలుజారీచేస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్‌పై స్టే ఉత్తర్వులు జారీచేసేందుకు మాత్రం నిరాకరించారు. ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవద్దని, దీనివల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తతను పెంచుతుందని జడ్జి ఎన్నికల సంఘానికి సూచించారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా తమపై అనర్హత వేటు పడిందని ఆప్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. తమపై వేటు వేయడంలో సహజ న్యాయసూత్రాలనుసైతం ఎన్నికల సంఘం ఉల్లంఘించిందని వెల్లడించారు. తమకు తమ వాదన వినిపించే అవకాశం కూడా ఇవ్వలేదని అన్నారు. అప్పీళ్లపై సమయం ఆదా చేసేందుకు ఈ కేసును ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్‌కు కేటాయించాలని ఎన్నికల సంఘం చేసినఅభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. సాధారణ పరిస్థితుల్లో ఒక సింగిల్ జడ్జి బెంచ్ ఒక ఉత్తర్వును జారీచేస్తే ఆ ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్‌పై సవాలు చేయవచ్చని అన్నారు. అనర్హత పొందిన ఆప్ ఎమ్మెల్యేలు ముందు హైకోర్టులో సోమవారం దాఖలుచేసిన పిటిషన్ ఉపసంహారించుకున్నారు. ఎన్నికల సంఘం సిఫారసులపై వారు హైకోర్టులో సవాల్ చేసారు. అయితే లాభదాయక పోస్టుల్లో కొనసాగుతున్నట్లు ఉన్న అభియోగాలను వారు సవాల్ చేసేందుకు హైకోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహారించుకున్నారు. జనవరి 19న ఎన్నికల సంఘం తన అభిప్రాయాలు, సిఫారసులను రాష్ట్రపతికి పంపించింది. 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సిఫారసు చేయడంతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వెనువెంటనే సిఫారసులను ఆమోదించారు. ఎన్నికల సంఘం సిఫారసులను రాష్ట్రపతి ఆమోదించాల్సి ఉందని, అయితే రాష్ట్రపతికి నేరుగా పిటిషన్ వస్తే వాటిని ఎన్నికల సంఘానికి నివేదిస్తారని రాష్ట్రపతి భవన్ ఆప్ ఎమ్మెల్యేలపరంగా ఎన్నికల సంఘం సిఫారసులను ఆమోదించిందని అభిప్రాయాలు వెలువడ్డాయి. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఢిల్లీ ప్రభుత్వం 2015లో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు తోడుగా పార్లమెంటరీ కార్యదర్శులను నియమించింది. ఎమ్మెల్యేలుగా భత్యాలు పొందుతూనే మరొక పోస్టులో కొనసాగుతూ భత్యాలు పొందుతున్నందున ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ప్రభుత్వంమాత్రం పాలన విధానం సజావుగా సాగేందుకు ఈ నియామకాలు జరిగాయని, ఎలాంటి ప్రతిఫలం భత్యాలు ఉండవని వాదించింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు ఎలాంటి అదనపు భారం ఉండదని వెల్లడించారు.

సర్కారు మద్దతుతోనే మైసూరు, బెంగళూరు బంద్

బిజెపి రాష్ట్ర యూనిట్ ధ్వజం




బెంగళూరు, జనవరి 24: కన్నడ సానుభూతిపరులు గురువారం కర్నాటక బంద్‌కు పిలుపునిచ్చారు. 25వ తేదీ గురువారం నిర్వహించనున్న ఈ బంద్‌పై బిజెపి మాట్లాడుతూ రాజకీయరంగు పులుముకుంటున్నదని ఆరోపించింది. మైసూరు, బెంగళూరుల్లో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఒక ర్యాలీనుద్దేశించి ప్రసంగించనుండటంతో ఈ బంద్‌కు కావాలని పిలుపునిచ్చారని చెపుతున్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే నెల 4వ తేదీ బెంగళూరుకు రానున్నారు. ప్రతిపక్ష బిజెపి ఈ బంద్‌ను రాజకీయంగా కుట్రపూరితంగా లేవనెత్తినదేనని విమర్శించింది. 25వ తేదీతోపాటు ఫిబ్రవరి నాల్గవ తేదీ రెండుసార్లు కన్నట సానుకూల శక్తులు ప్రధాన మంత్రి తక్షణమే జోక్యంచేసుకోవాలని కోరుతూ పిలుపునిచ్చారు. మహాదాయి నదీజలాల వివాదంలో ప్రధాని జోక్యం అత్యవసరమని పేర్కొన్నారు. గోవా ప్రభుత్వంతో మహాదాయి నది వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా, ప్రధానినరేంద్రమోడీ పర్యటించే రోజుల్లోనే ఈ బంద్‌ను నిర్వహించడం వెనుక స్వార్థప్రయోజనాలేనని వెల్లడించింది. ఎన్నికలకు సిద్ధం అవుతున్న కర్నాటకలో బిజెపి నవ్ కర్నాటక పరివర్తన్ యాత్రను నిర్వహిస్తోంది. గురువారం అమిత్‌షా వస్తుండటంతో మైసూరులోను, మోడీ పర్యటనకు వస్తున్న బెంగళూరులో ఫిబ్రవరి 4వ తేదీన ఈ బంద్ నిర్వహిస్తున్నారు. మహాదాయి వివాదానికి సంబంధంలేని మైసూరులో బంద్ దేనికని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బిఎస్ యెడ్యూరప్ప ప్రశ్నించారు. ఈ బంద్‌కు ముఖ్యమంత్రి సిద్దరామయ్య కావాలనే మద్దతునిస్తున్నారని, ముఖ్యమంత్రి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని, బస్సులను నిలిపివేసారని, పాఠశాలలు, కళాశాలలనుసైతం మూసివేస్తున్నారని విమర్శించారు. ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా వ్యవహరించడం ఇప్పటివరకూ చూడలేదన్నారు. మహాదాయి సంఘటనపై పార్టీ రాష్ట్రశ్రేయస్సుకు మద్దతునిస్తుందని అన్నారు. 25న జరిగే కార్యక్రమం అనుకున్నట్లుగానే కొనసాగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకుడు జగదీష్ షెట్టార్ మాట్లాడుతూ బంద్‌కు పిలుపునివ్వాల్సిన కారణాలను ప్రశ్నించారు. 25న రాష్ట్ర వ్యాప్త బంద్, ఫిబ్రవరి నాలుగున బెంగళూరు బంద్‌కు పిలుపునివ్వడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ముఖ్యమంత్రి జోక్యం మద్దతుతోనే ఈ బంద్‌లు జరుగుతున్నాయన్నారు. మోడీ పర్యటనపరంగా కొంత ఆటంకాలు కలిగించే లక్ష్యంతోనే అధికార కాంగ్రెస్, ముఖ్యమంత్రి ఈచర్యలకు పాల్పడుతున్నారన్నారు. బంద్ పిలుపుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. వాటల్‌నటరాజ్ కన్నడ ఒకూటను నిర్వహిస్తున్న సంఘాల నేతగా నాగరాజ్ మాట్లాడుతూ 25న రాష్ట్రవ్యాప్త బంద్ ఉంటుందని, ప్రధాని జోక్యం చేసుకోవాలన్న డిమాండ్‌తోనే బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ఈ ఆరోపణలు నిరాధారమని కొట్టివేసారు. కన్నడ సంఘాలు, వాతల్ నాగరాజ్‌లు ప్రభుత్వం చెపితే వింటారా అని ప్రశ్నించారు. వారిని బంద్ నిర్వహించాలని మేం ఎందుకు కోరతామని, బంద్ నిర్వహిస్తే సమస్య ప్రభుత్వానికి కాదా? అని పేర్కొన్నారు. మహాదాయి నదీజలాల వాటాల్లో కర్నాటక పొరుగుననే ఉన్న గోవాతో వివాదం ఎదుర్కొంటున్నది. 7.56 టిఎంసిల జలాలను కలాసా బాందురినాలా ప్రాజెక్టుకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తోంది. బెలగావి, గదగ్ జిల్లాల్లోని హుబ్బలి, ధార్వాడ్ ప్రాంతాలకు మంచినీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు అధికారపక్షం పేర్కొంటున్నది. కర్నాటక ఈ సమస్యను సున్నితంగా పరిష్కరించుకోవాలని మహాదాయి జలవివాదాల ట్రిబ్యునల్ స్థాయిలోనే పరిష్కరించాలని నిర్ణయిం చింది. ప్రధాని ఈ అంశంలో జోక్యం చేసుకోవా లన్న కర్నాటక ప్రభుత్వ డిమాండ్లు ఇప్పటివరకూ నెరవేరలేదనే చెప్పాలి.

అంతర్జాతీయ ఉగ్రవాదిగా బ్రిటన్ భారతీయుడు

న్యూఢిల్లీ,జనవరి 24: భారతీయసంతతికిచెందిన బ్రిటన్‌నివాసితుడు సిద్దార్థధర్‌ను అమెరికా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ధర్ ఇస్లామంమతాన్ని స్వీకరించి ఐఎస్ఐఎస్ ఉగ్రవాదిగా కార్యకలాపాలుకొనసాగిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది.ఐసిస్ వద్ద బందీలుగా ఉన్న వారిని చంపేందుకుగాను ధర్ జీహాదిజాన్‌గా కొత్త అవతారం ఎత్తినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆయన ఆస్తులు, ఇతర ఆదాయవనరులను మొత్తం స్తంభింపచేసింది. సిద్దార్థ్ ధర్ బ్రిటిష్ హిందూగా ఉన్న వ్యక్తి. తదనంతరం అమూ రుమాయ్‌సాహ్ ఆధ్వర్యంలో ఇస్లామ్‌మతం స్వీకరించాడు. ఆల్ ముహాజిరాన్‌కు సంబంధించి నిషేధి బ్రిటన్ ఉగ్రవాద సంస్థలో పనిచేస్తున్నాడు. 2014లో పోలీస్ బెయిల్‌నుంచి తప్పించుకున్నాడు. ఆతని భార్యతో కలిసి సిరియాకు వెళ్లిపోయాడు. పిల్లలతోసహా ఐసిస్‌లో చేరేందుకు వెళ్లినట్లు సమాచారం. ధర్ ఐసిస్‌లో సీనియర్ కమాండర్‌గా కొనసాగుతున్నాడు. ఐసిస్ శిక్షలు అమలుచేసే కార్యనిర్వాహకుడు మొహ్మద్ ఎమ్‌వాజీస్థానంలో పనిచేస్తున్నట్లు సమాచారం. 2015లో డ్రోన్ దాడుల్లో ఎమ్‌వాజి చనిపోయాడు. దీనితో ధర్‌కు న్యూజీహాదిజాన్‌గా మారేందుకు దోహదంచేసింది. అమెరికా హోంమంత్రిత్వశాఖ ధర్‌పై ప్రకటనచేస్తూ ఈ ముసుగునేత అనేకమంది ఖైదీలను చంపివేస్తున్న వీడియోను జనవరి 2016లో విడుదలచేసింది. ఉగ్రవాద సంస్థ నిందితులుగాభావిస్తూ బ్రిటన్‌కు వేగులుగా పనిచేస్తున్నట్లు వీరిని అనుమానించింది. నీహాద్ బరఖాత్‌అనే యాజిదీ యువతి ఐసిస్‌కు సెక్స్‌బానిసగా పనిచేసిన ఆమెమాట్లాడుతూ ధర్‌తనను కిడ్నాప్‌చేసి మోసుల్ కేంద్రంగా ఐసిస్ ఉగ్రవాదులకు తనను సెక్స్‌బానిసగా అప్పగించాడని ఆరోపించింది. అమెరికా హోంమంత్రిత్వశాఖ ధర్‌తోపాటు బెల్జియంకు చెందినమొరాకో పౌరుడు అబ్దేల్‌లిఫ్ గైయినీని కూడా అంతర్జాతీయ ఉగ్రవాదులుగాప్రకటించి వారిపై ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలవల్ల ఇకపై వీరిద్దరూ కూడాఉగ్రదాడులు చేయకుండా కట్టడిచేసినట్లవుతుందని అమెరికా హోంశాఖ అభిప్రాయపడింది.

లాల్‌బహాదూర్ శాస్త్రి ఆర్ఎస్ఎస్ శత్రువేమీకాదు

ఆర్గనైజర్ వ్యాసంలో ఎల్‌కె అద్వానీ



బిజెపి సీనియర్‌నేత ఎల్‌కె అద్వానీ

న్యూఢిల్లీ, జనవరి 25: దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి ఆర్ఎస్ఎస్‌కు శత్రువేమీ కాదని, ఆయన తరచూ గోల్వాల్కర్‌ను కలిసేవారని బిజెపి వృద్ధనేత లాల్‌కృష్ణ అద్వాని వెల్లడించారు. శాస్త్రి అంకితభావంతో పనిచేసే కాంగ్రెస్ నాయకుడని అద్వాని అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధంగా ఉన్న ఒక వారపత్రిక 70వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన రాసిన వ్యాసంలో ఈ అంశాలను ఉటంకించారు. జవహర్‌లాల్ నెహ్రూవలే కాకుండా లాల్‌బహదూర్ శాస్త్రి సిద్ధాంతపరంగా ఆర్ఎస్ఎస్ శతృవు కాదని తరచూ ఛీఫ్ గురు గోల్‌వాల్కర్‌ను సంప్రదింపులకు ఆహ్వానించేవారని ఆయన ప్రధానిగా ఉన్న కాలంలో కూడా తరచూ చర్చలుజరిగేవని అద్వాని వివరించారు. శాస్త్రి వ్యక్తిగత ఉన్నతమైన లక్షణాలే ఆయనకు దేశవ్యాప్తంగా ప్రతిష్టను పెంచాయన్నారు. నెహ్రూ మాదిరిగా శాస్త్రి ఎప్పుడూ కూడా సిద్ధాంతపరమైన శతృత్వాన్ని పెంచుకోలేదని, ప్రత్యేకించి జనసంఘ్, ఆర్ఎస్ఎస్‌లపట్ల ఆయన వైఖరి భిన్నంగా ఉండేదన్నారు. తరచూ గురూజీని జాతీయస్థాయి అంశాలపై సంప్రదింపులకు ఆహ్వానించే వారన్నారు. 1960లోనే ఆర్గనైజర్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా చేరిన అద్వాని శాస్త్రి వైఖరిపై మాట్లాడుతూ తాను ఈ వారపత్రిక ప్రతినిధిగా శాస్త్రీజీని పలు పర్యాయాలు కలిసానన్నారు. ఆయన స్వల్పకాలిక హయాంలో కూడా ఆయన ఎందో హుందాగా వ్యవహరించేవారని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తాను ధరించే యూనిఫాంను తరచూ మార్చి ధోతిని ధరించేవాడినని వివరించారు. ధోతి కుర్తా అనేవి రాజకీయ నేతలకు దుస్తులుగా కొనసాగేవని జర్నలిస్టులకు ఈ దుస్తులు నప్పేవి కావని నా సహచరులు ఇదే విషయం స్పష్టం చేసారన్నారు. దీనితో తాను తిరిగి ఫాంట్లు ధరించడం ప్రారంభించానన్నారు. రాజకీయ కార్యక్రమాల్లో ఎంతోఆసక్తి ఉన్న తాను చలనచిత్రాలపై ఈ ఆర్గనైజర్‌లో రాసేవాడినని నేత్రా కలంపేరుతో చలనచిత్రాలపై వ్యాఖ్యలు రాసేవాడినన్నారు. 1964 నుంచి 1966 వరకూ ప్రధానిగా కొనసాగిన లాల్‌బహదూర్ శాస్త్రిని ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్‌భగత్ కూడా గత ఏడాది ప్రశంసలతో ముంచెత్తిన అంశాన్ని అద్వాని ఉటంకించారు. భగవత్ శాస్త్రీజీని లోక్‌నేతగా అభివర్ణించారు. అలహాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో లాల్‌బహదూర్ శాస్త్రి ఆయన సతీమణి విగ్రహాలను ఆర్ఎస్ఎస్ అధినేత ఆవిష్కరించారు.

బినామీలదే హవా.. దళారులదే దందా

నగరంలో రైతు బజార్ల నిర్వహణ తీరిది...పాలక మండలి పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యం

ప్రేక్షక పాత్రలో అధికారులు..అక్రమాలపై ఇప్పటికే పలువురు ఫిర్యాదులు..విచారణ జరిపించాలంటున్న బాధితులు



హైదరాబాద్,జనవరి 24 ప్రభాతవార్త: రైతుబజార్ల నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. రైతులకు వినియోగదారులకు మధ్య దళారులు లేకుండా ఉండేందుకు 1994లో రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లు ఏర్పాటు చేసింది. ఇంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుజబార్లు అధికారుల కళ్లముందే పూర్తిగా అవినీతిమయం అయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు ప్రయోజనం కోసం ప్రవేశపెట్టినవి నేడు దళారుకు కాసులు కురిపిస్తున్నాయి. నగరంలో నిర్వహిస్తున్న రైతు బజార్ల పరిస్దితి ప్రస్తుతం ముగ్గురు రైతులు ఆరుగురు బినామీలు, దళారులు అన్న చందంగా ఉంది. నగరంలో 9 రైతు బజార్లు నిర్వహణలో ఉన్నాయి. వాట నిర్వ హణకు ఎస్టేట్స్ అధికారులున్నారు. కానీ స్దానిక రాజకీయ నాయకుల ఒత్తిడితో వారు కూడ చేసేదేమిలేక మౌనంగా ఉండే దుస్దితి నెలకొంది. మార్కెట్ కమిటీ నిబంధనలు ప్రకారం రైతుల కూంగాయలు అమ్మిపెట్టినందుకు గానూ. వారి నుంచి నాలుగు శాతం కమిషన్ మాత్రమే తీసుకోవాలి. కానీ దళారులు అనధికారంగా పదిశాతం కమిషన్ తీసుకుంటున్నట్లు వ్యాపారులు, రైతులు లబోదిబో మంటున్నారు. రైతు బజార్లలో దళారుల అయినా అడిగే నాథుడు లేకపోవడంతో కమిషన్ ఏజెంట్ల ఆట కట్టించాల్సిన మార్కెటింగ్ శాఖ అధికారులు రాజకీయ ఒత్తిడిల కారణంగా నామమాత్రంగా ఐదాగురికి నోటీసులు ఇచ్చి తమకేమి తెలియదన్నట్లూ చేతులు దులుపుకుంటున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన కూరగాయలు, ఉత్పత్తులను నేరుగా విక్రయించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు, ప్రజలకు సరసమైన ధరల్లో లభ్యమవుతాయన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు బజార్ల లక్ష్యం నెరవేరడం లేదు. నగరంలో ఏర్పాటు చేసిన రైతు బజారుల్లో మధ్య దళారీ వ్యవస్థ పెరిగిపోవడంతో రైతులకు ఏమాత్రం ప్రయోజనం కలుగడం లేదు. ఉన్నతాధికారుల అండదండలు తోడవ్వడంతో దళారుల రాజ్యం విచ్చలవిడిగా కొనసాగుతున్నది. రైతుల వద్ద నుంచి దళారులు ఉత్పత్తులను తక్కువ ధరలకు కొనుగోలు చేసి అధికారులతో కుమ్మక్కై వారికి అనుకూలమైన ధరలను నిర్ణయించుకొని ప్రజలను అడ్డంగా దోచేస్తున్నారు. రైతులు నోట్లో మట్టికొట్టి దళారులు పెద్ద ఎత్తున లాభ పడుతున్నారు. రైతులు పండించలేని ఉత్పత్తులను విక్రయించు కు నేందుకు స్వయం సహాయక బృందాలకు అనుమతి ఇచ్చారు. మధ్యదళారులు స్వయం సహాయకసంఘాల పేరుతో ఉన్న వాటిని సైతం ఇతరులకు సబ్ లీజులకు ఇస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నగరంలో రైతు బజార్లను ప్రారంభించగా నేడు హైదరాబాద్, శివారు ప్రాంతాలైన మెహిదీ పట్నం, ఎర్రగడ్డ, కొత్తపేట్, వనస్థలిపురం, ఆల్వాల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ తదితర తొమ్మిది రైతు బజారులు కొనసాగుతున్నాయి. రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ రైతుబజారులలో రైతులకంటే దళారులదే రాజ్యం నడుస్తోంది. రైతు బజారుల పరిస్థితిపై, రైతులపై పాలకమండలి సభ్యులు కానీ, అధికార యంత్రాంగం కానీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో దళారులు చెప్పిన ధరలకే రైతులు అమ్ముకోవాలి, మరో పక్క దళారులు చెప్పిన రేటుకే ప్రజలు కొనుక్కోవాలి. దీంతో రైతు పరిస్థితి, ఇటు వినియోగదారుని పరిస్థితి రెంటికి చెడ్డ రేవడలిలా తయారైంది. రైతులు పండించిన పంటలను తీసుకుని నగరానికి రావడానికి సరైన రవాణా సౌకర్యాలు లేక నిత్యం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అటు వినియోగదారుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటోంది. రైతు బజార్లలో ఏర్పాటు చేసిన బోర్డులపై ఉన్న రేట్ల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే లేదు. దీనికి తోడు రైతు బజారుకు వాహనాలపై వచ్చిన వారి నుంచి పార్కింగ్ ఫీజులను వసూలు చేస్తూ మరో అక్రమ దందా కొనసాగుతోంది. ఇలా ప్రతినిత్యం రైతు బజా రులలో ఇటు ప్రజలకు, అటు రైతులకు సమస్యలు తప్పడంలేదు.

కొత్త రైతు బజార్లు ఊసేలేదు :

నగర ప్రజల అవసరాల కోసం కొత్తరైతు బజారులు ఏర్పాటు చేస్తున్నామని మార్కెటింగ్‌శాఖ అప్పట్లో ఘనంగా ప్రకటించి ఏళ్ల గడుస్తున్నా ఇప్పటి వరకు ఆచరణకు నోచుకోలేదు. దీంతో నగర ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. నిత్యం నగరానికి వచ్చే రైతులతో పాటు ప్రజలకు సమస్యగానే ఉంది. కొత్త రైతు బజార్లను శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే వారికి సమీపంగా ఉండడంతో సులువుగా కూరగాలు, ఉత్పత్తుల రవాణా ఉంటుంది. స్థలం దొరకడం లేదనే నెపంతో కొత్త రైతు బజార్లను ఏర్పాటు చేయడంలేదు. కాలనీలు, పార్కుల సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని తీసుకుని ఆ ప్రాంతాలలో ఏర్పాటు రైతు బజార్లు బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రమాద నివారణలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్

రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: దేశంలో ప్రమాదాలు తగ్గించిన ప్రజారవాణా వ్యవస్థలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కేరాఫ్ అడ్రస్సుగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మ హేంద ర్‌రెడ్డి అన్నారు. నగరంలోని బాగ్ లింగంపల్లిలోనిఆర్టీసి కళాభవన్‌లో 29వ రోడ్డు భద్రతా వారో త్స వాల్లో మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ జివి.రమణరావు, జాయింట్ ట్రాన్స్ పోర్టు కమి షనర్ పాండురంగనాయక్‌తో పాటు గుర్తింపు పొందిన కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ టిఎస్‌ఆర్టీసి గత నాలుగేళ్ళుగా 0.07 ప్రమాద రేటుతో దేశంలో ప్రమాదాలు తగ్గించిన ప్రజా రవాణా వ్యవ స్థలలో నెంబర్-1గా నిలిచి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆర్టీసిలో 20,112 మంది డ్రైవర్ లుండగా సుమారు 5వేల మంది అంటే నాలుగోవంతు ప్రమాదాలను నివారిస్తున్నారని అభినందించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్టీసిని దేశంలోనే గొప్ప సంస్థగా తీర్చిదిద్ది లాభాలబాటలో నడిపేందుకు బడ్జెట్‌క్ష రూ.1000 కోట్లు అందించారన్నారు.

రాష్ట్రంలోని 97 డిపో లలో 21 డిపోలలో వస్తున్న నష్టాలను తగ్గిసు _న్నాయన్నారు. ఆర్టీసి చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసి దేశంలోనే గొప్ప సంస్థగా తీర్చిదిద్దుతామని, కార్మికుల కు టుంబాలకు సంస్థ అండగా నిలుస్తుందన్నారు. ఆర్టీసి ఎండి రమణరావుమాట్లాడుతూ భద్రతకు కార్మికులు పునరంకితమవుదామని, రోజు 36వేల కిలోమీటర్ల గమనాన్ని సాగిస్తున్న ఆర్టీసి ఉద్యో గులను అభినందించారు. ప్రమాదాలు జరిగితే ఆర్టీసికి అదనపు భారం పెంచు తుందన్నారు. జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ పాండు రంగనా యక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ఆర్టీసి అభినందనీయమైన పాత్రను పోషిస్తోందని, ఇందుకు రవాణా శాఖ అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆర్టీసిలో సుదీర్ఘకాలంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లుగా విధులను నిర్వహించి ఇటీవల మరణించిన అమీనుద్దీన్(కరీంనగర్-2 డిపోకు రూ.12వేలు, మహబూబ్‌నగర్-2 డిపోకు చెందిన కేశయ్యలకు రూ.8వేలు, కరీంనగర్-2 డిపోకు చెందిన కృష్ణకు రూ.10వేలు అందించారు. సమావేశంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సత్యనారాయణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బిగ్‌బజార్‌లో సబ్‌సేసస్తా5దిన్



న్యూఢిల్లీ,జనవరి 24: ఫ్యూచర్‌గ్రూప్‌రిటైల్‌చైన్ బిగ్ బజార్ భారత్‌దేశవ్యాప్తంగా అతిపెద్ద షాపింగ్ పండుగను నిర్వహిస్తోంది. 24నుంచి 28వ తేదీ వరకూ సబ్‌సేసస్తా 5దిన్ పేరిట బంపర్ ఆఫర్లు ప్రకటించింది. ఐదు వేల రూపాయలు షాపింగ్‌చేస్తే రూ.1000 క్యాష్‌బ్యాక్‌ప్రకటించింది. రూ.2500 షాపింగ్ చేస్తేరూ.500 క్యాష్‌బ్యాక్‌ను ప్రకటించింది. విభిన్న కేటగిరీల ఉత్పత్తులపై భారీడిస్కౌంట్లు ప్రకటించింది. ఐదు రోజులపాటు బిగ్ బజార్‌లో ఈ డిస్కౌంట్ల జాతా కొనసాగుతుంది. ఫ్యూచర్‌పే వ్యాలెట్‌లో ప్రతి సైనప్‌కు రూ.100 క్రెడిట్ ఇస్తోంది. పేటిఎం మొదటిసారి బిల్లింగ్ అయితే పాస్‌లను కూడా జారీచేస్తోంది. బిగ్‌బజార్ ఈ ఏడాది డబుల్‌ధమాకాను అందిస్తోంది. 12వ వార్షికోత్సవం సందర్భంగా సబ్‌సేసస్తా 5దిన్ నుప్రకటించింది.

ఫ్యాషన్ దుస్తులు, పాదరక్షలు, బొమ్మలు, లగేజ్, కిచెన్‌వేర్, హోమ్‌డెకార్ ఇతర అన్నికేటగిరీలపై డిస్కౌంట్లను ప్రకటించింది. కస్టమర్లు పాప్‌అప్ స్టోర్లను సందర్శించి ఆర్డర్లుఇస్తే వారి ఇంటికే చేరుతుంది. బిగ్‌బజార్ సిఇఒ సదాశివ్ నాయక్ మాట్లాడుతూ సబ్‌సేసస్తా దిన్ భారత్‌లో భారీ షాపింగ్‌ఫెస్టలలో ఒకటని అన్నారు. బైవన్‌గెట్‌వన్‌కింద ఫ్యాషన్ దుస్తులు, దిల్‌ఖుష్ ఐదు కిలోలబియ్యం, పతంజలి ఆవునెయ్యి, మాధు ర్‌క్రిస్టల్ చక్కెర 979కే అందిస్తామని, కోర్యో 3స్టార్ స్ప్లిట్ ఎయిర్‌కండిషనర్, బ్రాండెడ్ సింగిల్ డబుల్ బెడ్ షీట్లు పిలోకవర్‌తోసహా బైవన్ గెట్‌వన్ ఆఫర్‌లో లభిస్తున్నట్లు సదాశివ్‌నాయక్ అన్నారు. ఇక షావ్‌మి 5ఎ 2జిబిర్యామ్‌ఫోను 16జిబి ఐదు అంగుళాల స్క్రీన్ ఫోన్ రూ.5499ధరలో లభిస్తోందన్నారు. బిగ్‌బజార్, ఫ్యాషన్‌బిగ్‌బజార్‌లలో ఆఫర్లతో సందడే సందడిగా ఐదురోజులు కొనసాగుతుందని నాయక్ అన్నారు.

కళాశాలల్లో "అప్రయోగాలు"

-విద్యాప్రమాణాలకు గండి కొడుతున్న

ప్రైవేట్ యాజమాన్యాలు

-పర్సెంటేజీల కోసం ప్రముఖులతో పైరవీలు



ల్యాబ్స్‌లేకపోయినా, ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న వైనం

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: విద్యార్థుల చదువులో అన్నింటి కన్న ముఖ్యమైన స్థాయి టెన్త్, ఇంటర్ తరగతులు. ఈ స్థాయి.. విద్యార్థుల ఉన్నత చదువుకు, వారి భవిష్యత్‌కు ఎంతో కీలకమైనది. కానీ ప్రస్తుత కాలంలో కొన్ని విద్యాసంస్థల్లో ఈ తరగతులపై ప్రమాణాలు పాటించడం లేదు. ముఖ్యంగా ఇంటర్‌లో ఈ పరిస్థితి అధికంగా కన్పిస్తోంది. ఇంటర్ విద్యలో ప్రమాణాలు రోజురోజుకి తగ్గిపోతున్నాయి. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ నిర్వహణ విషయంలో అటు ప్రభుత్వం, ఇటు ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. వాస్తవానికి ప్రతి కళాశాలలో ల్యాబ్, దానికి అవసరమైన రసాయనాలు అందుబాటులో ఉండాలి. కానీ చాలా కళాశాలల్లో ల్యాబ్, ప్రాక్టికల్స్ సంబంధించిన సామాగ్రీ అందుబాటులో లేవు. ప్రతి సంవత్సరం ఈ సమస్యపై గందరగోళ పరిస్థితి తలెత్తుతున్నా, పరిష్కరించే దిశగా యాజమాన్యాలు అడుగులు వేయటం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400పైగా ప్రభుత్వ, 1500 పైగా ప్రైవేట్ తదితర కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో ల్యాబ్‌కు సంబంధించిన పరికరాల కొనుగోలు కోసం ఈ ఏడాది నిధులు కూడా మంజూరయ్యారు. అయినా చాలా తక్కువ సంఖ్య కళాశాలల్లో ప్రాక్టికల్స్ పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారు. మిగిలిన కళాశాలల్లో బోధించడానికి ఉపాధ్యాయులు కూడా లేని దుస్థితి ఏర్పడింది. మరి కొన్ని కళాశాలల్లో తగిన వసతులు కూడా లేవు. ఒక్కొక్క సబ్జెక్టుకు మొత్తం 30 మార్కులు కాగా, ప్రభుత్వ కళాశాలల్లో చదువుకొనే విద్యార్థులకు 15 నుంచి 26 మార్కులు వరకు వేస్తున్నారు. అయితే అనేక జిల్లాల్లో ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో ఎటువంటి ప్రయోగశాలలు లేకపోయినా, అక్కడ చదువుకొనే, పరిక్షలు రాసిన విద్యార్థులకు మాత్రం 30కి 30 మార్కులు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దానికి కారణం సంబంధిత కళాశాలలు తమ సంస్థ పేరును కాపాడుకోనే దిశగా ముందుగానే ఇన్‌విజిలేటర్లను రాజీకు కుదుర్చుతున్నారనే ఆరోపణలు అధికంగా వినబడుతున్నాయి. ఇక ఎంసెట్ పరిక్షల్లో ఇంటర్ మార్కులు 25 శాతం వెయిటేజీ ఉన్న నేపథ్యంలో బైపిసి విద్యార్థులకు ప్రాక్టికల్స్ మార్కులు ఎంతో కీలకం. దాంతో ప్రాక్టికల్స్ లో పైరవీలు అనేక విధాలుగా జరుగుతోందని పలువురు ఉపాధ్యాయులు కూడా వాపోతున్నారు. విద్యార్థులు సైతం కళాశాల యాజమాన్యాలతో ఒప్పందం చేసుకుంటున్నారని కూడా వినికిడి వినిపిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకోని యాజమాన్యాలు వారి విద్యసంస్థల్లో ఎటువంటి ల్యాబ్‌లు లేకపోయినా, పరికరాలు లేకపోయినా మార్కులు వేసేది తామే కదా అని ప్రాక్టికల్స్‌పై నిర్లక్ష్యం వహిస్తున్నారు. దాంతో రాష్ట్రంలో చాలా కాలేజీల్లో అసలు ల్యాబ్‌లు లేవు. కొన్ని కళాశాలల్లో ఉన్నా వాటిలో పరికరాలు, రసాయనాలు లేవు. దాంతో చాలా మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్‌లో మార్కులు అధికంగా వచ్చినా, ఆ సబ్జెక్టుపై పూర్తి స్థాయిలో అవగాహన పరిజ్ఞానాన్ని సాధించలేకపోతున్నారు. ఈ విషయంపై ప్రైవేట్ కళాశాలలు కంటే, ప్రభుత్వ కళాశాలలు కొంత మెరుగు అనే అభిప్రాయం వెల్లడవుతోంది. ఇక్కడ చదివే విద్యార్థులకు అంతో, ఇంతో విషయాలపై అవగాహన సాధిస్తున్నారని చాలా మంది ఉపాధ్యాయులు చెబుతున్నారు. అనేక ప్రవేట్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు కనీసం ల్యాబ్‌లలో ఉండే పరికరాలు పేర్లు కూడా తెలియకపోవడం గమనార్హం. ఫిబ్రవరి 1 తేది నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో జరగనున్నాయి. ప్రశ్న పత్రాలను తెరవడం దగ్గర నుంచి విద్యార్థులకు ఇచ్చి, వారు ప్రయోగశాలల్లో ప్రయోగం పూర్తి చేసే వరకు అన్ని సిసి కెమెరాలు నిఘాలోనే జరుగుతాయి. ఇప్పటికే రాష్ట్రంలో ప్రయోగ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకొంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా, ప్రైవేట్ కళాశాలల్లో కొంత కాపీయింగ్ జరిగే ఆస్కారం ఉందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటికే ఇంటర్ బోర్డ్‌కు ఈ విషయాలపై నివేధిక అందడంతో, తప్పుడు ప్రాక్టికల్స్ నిర్వహించే కళాశాలపై బోర్డ్ అధికారులు ప్రత్యేక నిఘా వేశారని విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగా ప్రైవేట్ కళాశాలల్లో ప్రయోగాలు జరిగే సమయంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్‌తో పాటు, అనుభవం ఉన్న అధ్యాపకులను పర్యవేక్షకులుగా నియమించనున్నారు. వీరితో పాటు ఆయా జిల్లాల పరీక్షల నిర్వహణ కమిటి సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర టీంలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఏళ్ల తరబడి విద్యావేత్తలు, మేధావులు కోరుతున్నా, ప్రభుత్వాలు మాత్రం స్పందించడం లేదని అనేక మంది నిపుణులు వాపోతున్నారు. వాస్తవానికి జంబ్లింగ్ విధానంలో ప్రయోగాలు నిర్వహిస్తే, సబ్జెక్టుపై అవగాహన ఉన్న విద్యార్థులను సులభంగా గుర్తించవచ్చని మేధావులు భావిస్తున్నారు. దాంతో నైపుణ్యం ఉన్న విద్యార్థులను మాత్రమే వెలికితీయవచ్చని, దాంతో ఉన్నత రంగాలకు అవకాశాలు, వివిధ రంగాల్లో కూడా ప్రమాణాలు పెరుగుతాయని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇంకోవైపు ప్రవేట్ కళాశాలల్లో జరిగే అక్రమ ప్రాక్టికల్స్‌ను అరికట్టవచ్చని అనేక మంది విద్యావంతులు పేర్కొంటున్నారు. గతంలో ఈ విధమైన ప్రపోజల్ ఉన్నప్పటికి అనేక మంది కార్పోరేట్ విద్యాసంస్థల అధినేతలు ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి, జంబ్లింగ్ విధానం అమల్లోకి రాకుండా అడ్డుకుంటున్నారని సర్వత్రం విమర్శలు వెల్లువెత్తిన్నాయి. అయితే ఈ ఏడాదైనా జంబ్లింగ్ విధానం అమల్లోకి వస్తుందని భావించిన మేధావులకు, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని, చర్యలు తీసుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

అసౌకర్యానికి చింతిస్తున్నాం

మీరు చెల్లించిన పన్నులతో పనులు జరుగుతున్నాయి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త హైదరాబాద్ నగరంలో జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో జరుగుతున్న పలు ఇంజనీరింగ్ పనుల వద్ద ప్రదర్శించే బోర్డులు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. మీరు చెల్లించిన పన్నులతో పనులు జరుగుతున్నాయి. అసౌకర్యానికి మన్నించగలరు. అనే బోర్డులను నగరంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, మరమత్తులు, ఎస్‌ఆర్‌డిపి, డ్రైనేజీ మరమత్తుల పనులు వద్ద జిహెచ్‌ఎంసి అధికారులు ప్రదర్శిస్తున్నారు. గతంలో మాదిరిగా కాకుండా మన పన్నులతోనే పనులు చేపడుతున్న బోర్డులు కన్విన్సింగ్‌గా ఉనాన్నయని నగర వాసులు అంటున్నారు.

త్రిపురఅసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్

న్యూఢిల్లీ,జనవరి 24: కేంద్ర ఎన్నికల సంఘం త్రిపుర రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఫిబ్రవరి 18వ తేదీ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌నిర్వహిస్తామని వెల్లడించింది. ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ నిర్వహిస్తామని, మొత్తం ఎన్నికల ప్రక్రియ మార్చి 5వ తేదీతో ముగుస్తుందని వెలడించింది. ఎలక్ట్రానిక్ వోటింగ్‌మెషిన్లు, ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్‌ట్రయల్(వివిపాట్)లను కూడా అన్ని పోలింగ్‌స్టేషన్లలో ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి మార్చి 14వ తేదీతో ముగుస్తుంది. మొత్తం 60స్థానాల్లో పది నియోజకవర్గాలు ఎస్‌ఇలకు రిజర్వు అయితే ఎస్‌టిలకు 20 నియోజకవర్గాలు రిజర్వు అయ్యాయి. మొత్తం 3214 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేసామని, గత ఎన్నికలతో పోలిస్తే 5.6 శాతం పోలింగ్‌కేంద్రాలు పెరిగాయన్నారు. వోటరు స్లిప్‌లలో ఓటర్ల ఫోటోలు కూడా ఉంటాయి. పోలింగ్‌కు ముందు కనీసం ఏడురోజులముందుగా పంపిణీ అవుతాయి. ఫోటో గుర్తింపు కార్డులతో రాష్ట్రంనూరుశాతం ఓటరుకార్డులను జారీచేసింది. మొత్తం 25,69,216 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అదనపు ముఖ్య ఎన్నికల అధికారి తపస్‌రేమాట్లాడుతూ ఎన్నికలకు 19 మంది వ్యయపరిశీలకులు రాష్ట్రా నికివచ్చారని, రాజకీయ పార్టీలు ఎన్నికల్లో చేసిన ఖర్చుయపై వారు పరిశీలించి నివేదిక ఇస్తారాన్నరు. మొత్తం 300 కంపెనీల సెక్యూరిటీ దళాలు త్రిపుర ఎన్నికలకు నియామకం జరిగింది. వీరితోపాటు 7500 మంది సాయుధ సిబ్బంది కూడా త్రిపురలో వివిధప్రాంతాలకు ఎన్ని కలకోసం నియమితులయ్యారు. మేజిస్ట్రేట్, పోలీస్ అధికారి, ఒక ఆదాయపు పన్ను అధికారి, లేదా ఎక్సైజ్ కస్టమ్స్ శాఖ అధికారులు ప్రతినియోజకవర్గంలో పరిశీలనచేస్తున్నారు. ఎన్నికల్లో మద్యం, నగదు ఇతర అక్రమ కార్యకలాపాలు లేకుండా చూసేందుకు కట్టుదిట్టమైనచర్యలు తీసుకున్నట్లుఅదనపు ఎన్నికల అధికారి వెల్లడించారు.

పోలీసు శాఖలో కట్టుతప్పుతున్న క్రమశిక్షణ

అడ్డగోలు పోకడలతో పోలీసు విభాగం పరువు తీస్తున్న కొందరు అధికారులు

ఐపిఎస్‌ల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ఇదే తీరు

ఉన్నతాధికారుల అజమాయిషీ లేదంటున్న నిపుణులు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: పోలీసు శాఖలో క్రమశిక్షణ కట్టుతప్పుతోంది. ఇతర సర్కారీ విభాగాలతో పోలిస్తే క్రమశిక్షణ కలిగిన శాఖగా పేరొందిన పోలీ సు విభాగం కొందరు అధికారులు, ఇతర సిబ్బంది అనైతిక చర్యలు, అడ్డగోలు పోకడలతో పరువు మంటగలుస్తోంది. తాజాగా వెలుగు చూసిన ఎసిబి అదనపు ఎస్పీ సునితా రెడ్డి, సిఐ మల్లిఖార్జున్ రెడ్డిల వివాహేతర సంబంధం తాలుకు రచ్చ పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చగా ఈ వ్యవహారం సర్కారును కూడా అప్రతిష్ట పాలు చేసి oదని చెప్పాలి. ఈ వ్యవహారంలో ఇద్దరిపై సర్కారు వేటు వేసినా ఇలాంటి వ్యవహారాలు భవిష్యత్తులో జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై వుందని నిపుణులు అంటున్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులపై ఉన్నతాధికారుల అజమాయిషీ లేక పోవడం వల్లే ఈ తరహా ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయని వారంటున్నారు. ఒక్క సునితా రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డిల వ్యవహారమే కాదు గతంలో అనేక మంది ఐపిఎస్, నాన్ ఐపిఎస్ అధికారులు కూడా ఇలాంటి అనైతిక చర్యల కు పాల్పడి సర్కారును ఇరకాటంలో పెట్టిన ఉదంతాలున్నాయి.

సమాజంలో పోలీసు విభాగానికి వున్న గుర్తింపు అందరికి తెలిసిందే. ఇదే సమయంలో పోలీసు శాఖలో పనిచేసే ఏ స్థాయి అధికారి లేదా సిబ్బంది అయినా ప్రజ ల్లో ప్రత్యేకంగా గుర్తింపు పొందుతున్నారనేది విదితమే. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతలో అహర్నిషలు శ్రమిస్తూ, నిద్రాహారా లు మాని, కుటుంబాలకు దూరంగా వుంటూ, వ్యక్తి గత జీవితాలను త్యాగం చేస్తున్నందుకు పోలీసులకు ఈ గుర్తింపు వచ్చిందని చెప్పాలి. ఈ క్రమంలోనే పోలీసు శా ఖ ప్రతిష్టను ఉన్నతస్థాయికి తీసుకు వెళ్లడం కోసం కొందరు అధికారులు, సిబ్బంది సంఘ విద్రోహక శక్తులతో పోరాడుతూ తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన ఉదంతాలు అనేకం వున్నాయి. అయితే ఇదంతా నాణానికి ఒకవైపుగా కనిపిస్తున్న అంశాలు. రెండవ వైపు వున్న అంశాలు కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అసభ్య వ్యవహారాలు, అనైతిక చర్యలు, అడ్డగోలు పోకడల కారణంగా పోలీసు శాఖ పరువు, ప్రతిష్ట కొంత కాలంగా దిగజారుతూ వస్తోంది. ఇలా ఎందుకు జరుగుతుందనే దానిపై ఉన్నతాధికారులు ఏనాడు దృష్టి సారించక పోవడంతో ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతూ ఓవైపు పోలీసు శాఖపై ప్రజల్లో చులకన భావం ఏర్పడుతుండగా మరోవైపు ప్రభుత్వ పేరు ప్రతిష్టలు మూసీనది పాలవుతోంది. అనైతిక చర్యలకు పాల్పడుతున్న పోలీసు అధికారుల వ్యవహారం ఈ నాటిది కాదు. ఉమ్మడి ఎపి కేడర్‌కు చెందిన 1970 దశకం ఐపిఎస్ అధికారి ఒకరు సిఆర్‌పిఎఫ్‌లో డిప్యూటేషన్‌లో వుండగా పశ్చిమ బెంగాల్ ప్రాంతంలో నిధుల దుర్వినియోగంతో పాటు ఓ మహిళతో అ క్రమ సంబంధం నేరవేర్చారని అభియోగాలు వచ్చాయి. ఈ అధికారిపై ఉమ్మడి ఎపి హయాంలో అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. అయితే పశ్చిమ బెంగాల్‌లో వెలుగు చూసిన స్కాం నేపథ్యంలో ఆయన్ను కేంద్ర ప్రభుత్వం డిస్మిస్ చేసింది. దీని తరువాత విజయవాడ కమిషనర్‌గా పనిచేసిన ఉమ్మడి ఎపి కేడర్ ఐపిఎస్ అధికారి తనకు పరిచయం వున్న ఓ మహిళకు అసభ్యకర మెసేజ్‌లు పంపి వివాదంలో ఇరుక్కున్నారు. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారడంతో పాటు రాజకీయ నాయకులు రంగంలో దిగి సదరు కమిషనర్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో ఆయన్ను సర్కారు హఠాత్తుగా బదిలీ చేయడంతో సరిపుచ్చింది. ఆయన్ను సస్పెం డ్ చేయాలని, కేసు నమోదు చేయాలని రాజకీయ నాయకులు ఆందోళన చేసినా అప్పటి సర్కారు పట్టించుకోలేదు. ఇక ఉమ్మడి ఎపి హయాంలో గ్రూప్ వన్ అధికారిగా నియమితులై ఐజి స్థాయి వరకు వెళ్లిన మరో ఐపిఎస్ అధికారి మహిళా హోంగార్డులపై వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఎపిలోని కృష్ణా జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో మహిళా హోంగార్డులను హైదరాబాద్‌లోని తన అత్తగారి బట్టల దుకాణంలో వారిచేత వెట్టిచాకిరి చేయించినట్లు అభియోగాలు వచ్చాయి. నగర పోలీసు విభాగంలోని కీలక జోన్‌లో అదనపు డిసిపిగా పనిచేసిన ఓ అధికారి మరో మహిళతో అక్రమ సంబంధం కలిగివున్నట్లు ఏకంగా ఆయన భార్యనే ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. ఇక డిజిపి కార్యాలయంలో పనిచేసిన కొందరు అధికారులపై కొందరు మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు సంబంధించి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఉదంతాలు వున్నాయి. సికింద్రాబాద్ రైల్వే ఎస్‌పిగా పనిచేసిన ఓ అధికారిపై అక్కడ పనిచేసిన మహిళా ఉద్యోగి లైంగికంగా వేధిస్తున్నట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా ఈ ఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. దీంతో సదరు ఎస్‌పిని సర్కారు ఉన్న పళంగా బదిలీ చేసింది. ఇక హైదరాబాద్ పోలీ సు కమిషనర్‌గా పనిచేసిన మరో సీనియర్ ఐపిఎస్ అధికారిపైనా మహిళలపై వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో సదరు కమిషనర్ రాసలీలలు అంటూ కొందరు ఏరంగా కరపత్రాలనే ముద్రించి కమిషనర్ కార్యాలయంలో పంచిపెట్టి సంచలనం రేపారు. ఉమ్మడి ఎపి హాయంలో సిఐడి బాస్‌గా పనిచేసిన మరో సీ నియర్ ఐపిఎస్ అధికారిపై కూడా కొందరు మహిళా అధికారులు ఉన్నతాధికారులకు మౌఖికంగా ఫిర్యాదు చేయడం అప్పట్లో సంచలనం రేపాయి. అంతకు ముందు ఉ మ్మడి ఎపిలో గాయకుడుగా పేరొందిన మరో సీనియర్ ఐపిఎస్ అధికారి కూడా ఇలాంటి ఆరోపణలను ఎదుర్కొన్నారు. ఆఖరుకు ఆయన వద్ద గన్‌మెన్‌గా పనిచేసిన ఓ కానిస్టేబుల్ అయితే ఏకంగా ఓ బ్యాంకు మేనేజర్ భార్యను లేవదీసుకు పోవడం అప్పట్లో సంచలనంగా మారింది. దీనిపై సదరు బ్యాంకు మేనేజర్ తన భార్యను తనకు ఇప్పించమంటూ పోలీసు బాస్‌ల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే ఈ కేసులో సదరు ఐపిఎస్ అధికారి తన గన్‌మెన్ తప్పేమి చేయలేదని, ఇదంతా వారిద్దరి వ్యక్తిగత వ్యవహారమని బ్యాంకు మేనేజర్‌ను బెదిరించి పంపించేశారు. ఇక ఇదంతా ఒక ఎత్తయితే ఏడాది క్రితం హైదరాబాద్‌లో బందోబస్తు కోసం వ చ్చిన కరీంనగర్‌కు చెందిన ఓ సిఐ, మహిళా ఎస్‌ఐ ఒక లాడ్జిలో అభ్యంతరకరంగా ఏకాంతంగా వుండగా మహిళా ఎస్‌ఐ భర్త స్థానికుల సమక్షంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం మరో సంచలన ఘటనగా నిలిచింది. ఈ ఘటనలో సిఐని కొందరు చెప్పులతో కొట్టగా అతను లుంగీతో రోడ్డుపై పారిపోతూ కనిపించింది. ఈ ఘటనలో సి ఐతో పాటు మహిళా ఎస్‌ఐపై సర్కారు వేటు వేసింది. ఆ తరువాత ఈ కేసులో ఏం జరిగిందనేది ఎవరికి తెలియదు. దీని తరువాత కరీంనగర్‌కు చెందిన యువ ఎస్‌ఐ సంజీవరెడ్డి నగర్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ భార్యతో అతని ఇంట్లోనే అభ్యంతరంగా వుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ రెండు ఘటనలు పోలీసు శాఖ పరువు తీసిందని చెప్పాలి.

ఇంటి తాళాలు పగులగొట్టి దోపిడీకి పాల్పడే ముఠా సభ్యులు అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న సైబరాబాద్ క్రైం డిసిపి జానకీ షర్మిల

రూ.6.11.000 విలువైన అభరణాలు స్వాధీనం

మలేషియన్‌టౌన్‌షిప్, జనవరి 24, ప్రభాతవార్త : ఇంటి తాళాలు పగులగొట్టి దోపిడికి పాల్పడే నలుగురు మూఠా సభ్యులతో పాటు ఓ మైనర్‌ను అరెస్టు చేసిన సంఘటన కేపిహెచ్‌బీకాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బుధవారం కెపిహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ క్రైం డిసిపి జానకీ షర్మిల వివరాలను వెల్లడించారు. ఆల్విన కాలనీకి చెందిన కప్ప శ్రీనివాస్ అలియాస్ సత్య (23) ఆటోడ్రైవర్, తన్నీరు మహేందర్ (19) గుంతలు తీసే పని, అంజయ్యనగర్‌కు చెందిన కత్తి సాయికిరణ్ (19) కూలి పని, బీమనపల్లి శ్రీకాంత్ (16) మైనర్ క్యాటరింగ్ వర్క్స్ వీరు చిన్నా నాటి నుంచి స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఒక జట్టుగా ఏర్పడి తాళలు వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుని రాత్రి వేళ్లలో దోపిడికి పాల్పడుతున్నారు. మంగళవారం సాయంత్రం నిజాంపేట చౌరస్తాలో నిర్వహించిన వాహనాల తనిఖీలలో అనుమానాస్పందంగా ఉన్న వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా పలు నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వీరి నుంచి 13 తులాల బంగారు అభరణాలు, అరకిలో వెండి, 3 ల్యాప్‌ట్యాప్‌లు, 1 కెమెరా, 1 టివి, 1 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.6.11.000 ఉంటుందని, వీరిపై కేపిహెచ్‌బీ స్టేషన్‌లో రెండు, జగద్గిరిగుట్టలో ఆరు, కూకట్‌పల్లిలో ఒక కేసు నమోదైనట్లు పేర్కొన్నారు

అదనపు సాయం నిల్

పెరిగిన పెట్టుబడులు-నష్టాల్లో రైతాంగం

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త మద్దతు ధరలు గిట్టుబాటు కాని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాలు అందించాల్సిన అదనపు ఆర్థిక సాయం చేయక పోవడంతో రైతులు నష్టాలను చవిచూడాల్సిన దుస్థితి ఏర్పాడింది. వ్యవసాయ ఉత్పత్తులకు గిటుబాటు ధరలను కల్పించ లేకపోవడంతో రైతాంగానికి పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏఏటకాయేడు పెట్టుబడులు పెరిగి పోవ డంతో పాటు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడులు తగ్గిపోగా, వాటికి సైతం కనీస మద్దతు ధరలను కల్పించడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నాయి. ఫలితంగా వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం తెచ్చిన అప్పులను చెల్లించే పరిస్థితి లేకపోవడంతో రైతన్నలు అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారు. అంతంత మాత్రంగా వచ్చిన దిగుబడులకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో పలువురు రైతులు ఆర్థికంగా నష్టాలను చవిచూస్తున్నారు. పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని మద్దతు ధరలను ప్రకటించాల్సిన కేంద్రం దాన్ని విస్మరిస్తోంది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు గిట్టుబాటు కాని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు దానికి అదనంగా ఎటువంటి ధరలను ఇవ్వకపోవడంతో రెండు రాష్ట్రాల రైతులు ఎడాపెడా భారీ నష్టాలను చవిచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇతర రాష్ట్రాలు మాత్రం కేంద్రం మద్దతు ధరలతోపాటు, రైతులకు అదనపు ధరలను ఇస్తున్నా తెలుగు రాష్ట్రాలు మాత్రం అందుకు విరుద్దంగా వ్యవహరిస్తున్నాయి. ఆర్థికంగా లోటులో ఉన్న ఇతర రాష్ట్రాలో సైతం రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకే ప్రాధా న్యతనిస్తుండగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం రైతుల గూర్చి పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కర్నాటక, తమిళనాడు, చతీస్‌ఘడ్, బెంగాల్, కేరళ తదితర రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలతోపాటు 100 రూపాయల నుండి 400 రూపాయల వరకూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాగా రైతులకు అదనపు ధరలను చెల్లిస్తున్నాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మాత్రం ఆ దిశగా ఆదుకునే ప్రయత్నాలు చేయకపోవడంతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. కేంద్రం ఆధీనంలోని ధరల నిర్ణయాక కమిటీ ప్రతీ ఏటా పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని వివిధ పంటలకు మద్దతు ధరలను ప్రకటిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో పెట్టుబడులు తక్కువగా ఉన్న నేపథ్యంలో వాటిని ఆధారంగా చేసుకుని కేంద్రం వ్యవసాయ ఉత్పత్తులకు మద్ధతు ధరలను ప్రకటిస్తుండడం వివాదాస్పదమవుతోంది. ఎక్కువ పెట్టుబడులు అవుతున్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకోకుండా తక్కువ ఖర్చు అవుతున్న రాష్ట్రాలను లెక్కలోకి తీసుకోవడం వల్ల మద్దతు ధరలను నిర్ణయించడంతో రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య తీవ్ర వ్యత్యాసం ఉంటుందని అంటున్నారు. ఇందువల్ల ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల రైతులు భారీగా నష్టాల పాలవుతున్నారు.

ప్రధానంగా ధాన్యం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు రైతులను నష్టాలపాల్చేస్తున్నాయి. ఖరీఫ్ సీజనులో వరి ధాన్యానికి మద్దతు ధరలను 50 శాతం పెంచుతామని కేంద్రం హామీ ఇచ్చినా కేవలం 3.8 శాతం మాత్రమే పెంచడంతో కనీస పెట్టుబడులు రాక రైతులకు భారీ నష్టాలు మిగులుతున్నాయి. కనీస మద్దతు ధరల కింద గ్రేడ్ వన్ ధాన్యం క్వింటాకు 1,590 రూపాయలు, సాధారణ రకానికి 1,550 రూపాయలుగా కేంద్రం ప్రకటించింది. దీని ప్రకారం 75 కిలోల బస్తా మొదటి రకం ధాన్యానికి 1,192 రూపాయలు, సాధారణ రకానికి 1,162 రూపాయలు అవుతుంది. అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ వరి ధాన్యానికి క్వింటాకు దాదాపు 2,000 రూపాయలకు పైగా రైతులు పెట్టుబడులు పెడుతున్నారు. కేంద్రం మాత్రం గ్రేడ్ వన్ రకం ధాన్యానికి 1,590 రూపాయలుగా నిర్ణయించింది. దీంతో రైతులు క్వింటాకు సుమారు 400 రూపాయల వరకూ నష్టపోతున్నారు. మరోవైపు ఈ వ్యత్యాసాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు భరించే స్తోమత ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో రైతాంగానికి భారీ నష్టాలు మిగులుతున్నాయి. ఇతర రా ష్ట్రాల్లో మద్దతు ధరలు తక్కువగా ఉండి, రైతులు నష్టపోతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాగా దాదాపు 400 రూపాయల వరకూ అదనంగా రైతులకు చెల్లిస్తుండగా, తెలుగు రాష్ట్రాల్లో మాత్రం అందుకు ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. రైతుల్ని అన్ని విధాలుగాను ఆదుకుంటామని చెబుతున్న రెండు రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరలు గిట్టుబాటు కాక, పెట్టుబడులను సైతం కోల్పోతున్నా వాటిని పట్టించుకోవడం లేదన అ భ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తగి నట్లుగా కేంద్ర ప్రభుత్వం లెవీ సేకరణను 75 నుండి 25 శాతానికి తగ్గించడంతో దాని ప్రభావం ధాన్యం కొనుగోళ్లపై పడిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క ప్రస్తుత ఖరీఫ్ సీజ న్‌లో కౌలుతోపాటు, ఎకరానికి సుమారు 34 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టి సాగు చేస్తే అవికూడా రావడం లేదని ఆందోళన చెందు తున్నారు.

వర్షాభావ పరిస్థితులకు తోడు, దోమలు, తెగుళ్లు, సాగు నీటి సరఫరా లేకపోవడం వంటి కారణాలతో ఎకరానికి కేవలం 25 నుండి 28 బస్తాలు వరకూ దిగుబడి తగ్గిపోయింది. దీంతో ఎకరానికి దాదాపు ఎనిమిది వేల రూపాయలకు పైగా పెట్టుబడిని రైతులు నష్టపోతున్నట్లు పలు వురు రైతులు వాపోతున్నారు. ఆహార, వాణిజ్య పంటల విషయంలో భారీగా నష్టాలను చవి చూ స్తున్న రైతులను ఆదుకోవడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఘోరంగా విఫలమవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



పులులు తిరిగిన ఆనవాళ్లను పరిశీలిస్తున్న అధికారులు

తెలంగాణ అడవుల్లో పెరుగుతున్న పులుల సంఖ్య

గత ఏడాదితో పోలిస్తే మెరుగైన జంతు సంపద

27 నుంచి శాఖాహార జంతువులు, వృక్ష జాతుల లెక్కింపు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో జంతు సంపద గణనీయంగా పెరుగుతోంది. గతంతో పోలిస్తే రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలలో పులులు, మాంసాహార జంతువుల కదలికలు అటవీ అధికారులు గుర్తించారు. 2014 ఉమ్మడి రాష్ట్రంలో భాగంగా జరిగిన జంతు గణనతో పోలిస్తే తెలంగాణ అడవుల్లో మంచి స్థాయిలో వన్య మృగాలు, మాంసాహార జంతువులు నమోదు అవుతున్నాయని అధికారులు వెల్లడించారు. వారం రోజుల పాటు జరిగే జంతు గణ నలో మొదటి మూడు రోజుల్లో అడవుల్లోని పలు బీట్లలో పులి, చిరుత, ఎలుగుబంటి, నక్కలు, రేసు కుక్కలు వంటి మాంసాహార జంతువుల ఆనవాళ్లను పెద్ద సంఖ్యలో గుర్తించారు. పూర్తి శాస్త్రీయ పద్ధతులలో జంతువుల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్నదని అటవీ శాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. జంతువుల కాలి గుర్తులు, పెంటికలు, విసర్జితాలు, కళేబరాలు, చెట్లపై కాలి గుర్తుల ఆధారంగా ఏఏ జంతువులు ఏ అటవీ ప్రాంతాలలో సంచరిస్తు న్నాయో నమోదుచేశారు. పులుల సంరక్షణ ప్రాంతాలైన కవ్వాల్, అమ్రా బాద్‌లో జంతువుల ఆనవాళ్లు ఆశించిన స్థాయిలో ఉన్నట్లు అక్కడి ఫీల్డ్ డైరెక్టర్లు వెల్లడించారు. కవ్వా ల్, అమ్రాబాద్ అభయారణ్యాల్లో పులుల అ డుగులతో పాటు వాటి అవాసంగా ఉన్న ప్రాంతా లను కూడా గుర్తించారు. కాగజ్‌నగర్ అటవీ ప్రాంతాల్లో బెజ్జూరు, పెంచికల్‌పేట, పోతపల్లి, బొంబాయి గూడ బీట్లలో పులి పంజా గుర్తులను సిర్పూర్ రేంజ్‌లో చిరుత అడుగులను గుర్తించారు. ఇదే ప్రాంతంలోని ఏడు బీట్లలో ఎలుగుబంటి ఆనవాళ్లను అధికారులు నమోదు చేశారు. కదంబ అటవీ ప్రాంతంలో ఆర్టీసీ బస్ వెళుతున్న మార్గంలో పులి కనిపించినట్లు వెంటనే పులి రోడ్డు దాటి అడవిలోకి వెళ్లే దాకా డ్రైవర్ బస్సును ఆపారని అటవీ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 14 బీట్లలో చిరుతల సంచారం స్పష్టంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ అడ వులలో పెద్ద సంఖ్యలో అడవి దున్నలు కూడా సర్వే చేస్తున్న సిబ్బంది కంటపడ్డాయి. 22 నుంచి మొదలైన ఈ సర్వేలో అటవీ శాఖ మంత్రి జోగు రామన్న స్వయంగా పాల్గొన్నారు. కవ్వాల్ అభ యారణ్యం పరిధిలో ఉట్నూరు సమీపంలోని కొలంగూడ రేంజ్‌లో ఆయన పర్యటించారు. మరో వైపు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న జంతువుల జన గణనను అరణ్య భవన్ నుంచి ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట రేంజ్‌లో రఘువీర్, కాగజ్‌నగర్ ప్రాంతంలో అదనపు అటవీ సంరక్షణ అధికారి మునీంద్ర, కవ్వాల్ ప్రాంతంలో సునీల్ కుమార్ గుప్తా, ఖమ్మం జిల్లాలో జరిగిన సర్వేలో ఎం.పృథ్వీరాజ్, పలు జిల్లాలలో జంతు జన గణన తీరును కలెక్టర్లు పర్యవేక్షించారు. కొందరు కలెక్టర్లు స్వయంగా అటవీ ప్రాంతానికి వెళ్లి సర్వేలో పాల్గొన్నారు.

అతివేగంతో గాలిలో కలిసిపోతున్న ప్రాణాలు



వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో వాహనాలను చెక్‌చేస్తు హెల్మెట్ తొడిగిస్తున్న ఎస్ఐ సురేష్ (ఫైల్‌ఫోటో)

పోలీసులు జరిమాన వేసినా, హెల్మెట్ కొని ఇచ్చినా మారని ప్రయాణికులు

ప్రమాదం జరిగాక బాధపడుతున్న బంధువులు

ముందుజాగ్రత్త చర్యలు తీసుకోకుంటే అనేక ప్రమాదాలు

వికారాబాద్ టౌన్, జనవరి 24 ,ప్రభాతవార్త : అతివేగమే ప్రమాధాలకు కారణమని వాహనాలు నడిపేముందు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా వామనాలు నడుపుతు ఇతరులకు ఇబ్బంది కలిస్తు ప్రమాధం జరిగిన తర్వాత బాదపడడం సహజ సిద్దంగా మారిపోయింది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిగ్నల్‌వ్యవస్థ తీసుకొన్ని నాలుగైదు నెలలు గడుస్తున్నా ఇంత వరకు కొంత మంది వ్యక్తులు దాన్ని పాటించడం లేదు. పోలీసులు అతి వేగంగా వెల్లిన, త్రిబుల్‌రైడ్ చేసిన, తాగివాహనం నడిపిన ఫైన్లు వేసిన, వాహనాలకు సీజ్ చేసిన కూడా కొంత మంది ఇప్పటికీ మారడం లేదు. తకు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ అతివేగంగా వెలితే విలువైన ప్రాణాలను కాపా డుకోలేకపోతున్నారు. సాయంత్రం సమయంలో పోలీసులు చెకింగ్ నిర్వహించి హెల్మెట్‌లేనివారికి హెల్మెట్‌కొని తెచ్చి ఇచ్చిన డ్రైవింగ్ చేసే సమ యంలో జాగ్రలు పాటించకపోవడం ద్వారానే అనేక ప్రమాధాలు జరుగుతున్నాయని పోలీసులు చెబు తున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా ఎస్పీ అన్నపూర్ణ ప్రత్యేంగా వాహనాలను చెక్ చేయించడం, అతివేగంగా వెల్లిన వారిపై కఠిన నిర్ణ యాలు తీసుకోవడం జరుగుతున్న కొంత మంది వాటిని పాటించడం లేదు. వికారాబాద్‌లోని ప్రధా న కూడళ్ల వద్ద ఎన్టీఆర్ చౌరస్తా, బీజేఆర్ చౌరస్తాలలో సిగ్నలింగ్ ఏర్పాటు చేసిన కొంత మంది వాహనదారులు దాన్ని పాటించకుండానే సిగ్నల్ పడకముందే వాహనాలను అతివేగంగా తీసుకోవడం ద్వారా ఇతరులు ఇబ్బంది పడి ప్రమాధాల భారిన పడుతున్నారు. సిగ్నల్ పడేంత వరకు వెల్లవద్దని పోలీసులు లైన్‌దాటకుండా చర్యలు తీసుకున్నా సందుల్లోంచి నేరుగా వచేస్తున్నారు. పట్టణ ప్రజలు సిగ్నల్ వ్యవస్తను గమనించి పట్టణంలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్‌ను పాటించి ఇతర ప్రయాణికులకు తోడ్పడాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఆర్టీఏ కార్యాలయ భవనం అగ్నిప్రమాదంపై మంత్రి ఆరా!

రూ.10 లక్షలతో భవనం మరమ్మతులు-మంత్రి మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త హైదరాబాద్ ఖైరతబాద్‌లోని ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో పాత భవనం బుధవారం అగ్నిప్రమాదానికి గురైన ఘటనపై రవాణా శాఖమంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి ఆరా తీశారు. సంఘటన జరిగిన అనంతరం ఆయన సదరు భవనాన్ని పరిశీ లించారు. అగ్ని ప్రమాదానికి కూలిన భవనంలోని విద్యుత్ తీగలు కారణమని జేటిసి పాండు రంగ నా యక్ మంత్రికి వివరించారు.

పాత కాలిన రికార్డుల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. 40 ఏళ్ల రికార్డుల్లో కొంత కాలిపోయిందన్నారు. అయితే రికార్డులన్నింటిని కంప్యూటరైజ్ చేయించాలని అధికారులు మంత్రికి తెలిపారు. ఘ టన కారణాలపై జేటిసి రమేష్ చేత విచారణ చేయిస్తామని మంత్రి తెలిపారు. అలాగే భవనం మరమత్తులకు రూ.10 లక్షలు వెంటనే విడుదల చేసు_న్నట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. భవనం పాతదైనా భద్రతా చర్యలు తీసుకున్న అంశాలను ఆయన తెలుసుకున్నారు. అయితే రికార్డుల విషయంలో జాగ్రత్త వహించాలని జేటసిలు పాండు రంగనాయక్, రమేష్‌లకు మంత్రి ఆదేశించారు. టిఅండ్ఆర్‌బి ప్రిన్సిపల్ సెక్రెటరీ సునీల్‌శర్మ కూడా ఈ ఘటనపై మంత్రికి వివరించారు.

తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం

కేంద్ర అటవీ శాఖ కార్యదర్శి

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమం బాగుందని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శి సీకే మిశ్రా కితాబునిచ్చారు. ఇక్కడి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రా లకు ఆదర్శమని పేర్కొన్నారు. బుధవారం సిద్ది పేట జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఆయన మాట్లాడుతూ కోమటిబండ సమీపంలో ఉన్న అవెన్యూ ప్లాంటేషన్ చాలా బాగుందని ప్రశంసించారు. అటవీ శాఖ చేస్తున్న బ్లాక్ ప్లాంటేషన్ వల్ల అటవీ విస్తీర్ణం పెరు గుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసు కుంటున్న పర్యావరణ రక్షణ చర్యలు బాగు న్నాయని పేర్కొన్నారు. అటవీ విస్తీర్ణం పెరగడం వల్ల వర్షాలు విస్తారంగా పడతాయనీ, దాని వల్ల చాలా వరకు సమస్యలు పరిష్కారమవు తాయన్నారు. తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న హరితహారం కార్య క్రమంలో భాగంగా ఔషధ మొక్కలు సైతం పెంచ డం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలకు అటవీ విస్తీర్ణాన్ని పెంచా లని సూచిస్తున్నదనీ, దీనిని అమలు చేసిన రా ష్ట్రాలకు ప్రత్యేక నిధులను సైతం అమలు చేస్తున్న దని చెప్పారు.

మూడు జిల్లాలకు కొత్త అధ్యక్షుల నియామకం: రమణ

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త తెలుగుదేశం కేంద్ర పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మూడు జిల్లాలకు కొత్త అధ్య క్షులను నియమించినట్లు టిడిపి-టిఎస్ రాష్ట్ర ఎల్. రమణ ప్రకటించారు.

జనగామ జిల్లా అధ్యక్షునిగా బొట్ల శ్రీనివాస్‌ను, మహబూబ్‌నగర్ జిల్లా అధ్య క్షునిగా కొండపల్లి రామచంద్రరావును, భూపాలపల్లి జిల్లా అడహాక్ కమిటీ సభ్యులుగా చాడా రఘునాథ్‌రెడ్డి, యానాల అనంత్‌రెడ్డి, గడపర్తి నరసింహామూర్తి, అరి కేల ప్రమోద్‌లను నియ మించినట్లు ఆయన వెల్లడించారు.

బైపాస్‌కు మరింత ఆలస్యం

కొనసాగుతున్న టెండర్ల ప్రక్రియ

రెండు దరఖాస్తులు దాఖలు : ఆర్‌అండ్‌బి

రైతుల పరిహారం చెల్లింపునకు రెవెన్యూశాఖ సిద్ధం



బైపాస్ రోడ్డు నమూనా

తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త : తాండూరు బైపాస్ రహదారి నిర్మాణ పనులకు మరింత గడువు పట్టనున్నది. ఈపాటికే పనులు ప్రారంభించాలని మంత్రి పి.మహేందర్‌రెడ్డి ఆదేశించారు. అయితే, పలు సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరిగింది. రూ.80 కోట్ల వ్యయంతో గౌతాపూర్ శివార్ల నుంచి అంతారం, ఖాంజాపూర్ గడ్డ, కోకట్ శివార్ల మీదుగా రసూలపురా వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. యేడాది కాలం పాటు సర్వే, భూసేకరణ ప్రక్రియ చేపట్టారు. అయితే, రైతులకు నష్టపరిహారం చెల్లింపుపై కొంత కాలం పాటు తర్జన భర్జన జరిగింది. ఇటీవల ప్రభు త్వానికీ, రైతులకు మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా మూడింతలు రెట్టింపు ధర చెల్లించనున్నారు. కోకట్, రసూల్‌పురా, రాజీవ్‌గృహకల్ప ప్రాంతాలలో భూముల ధరలు అధికంగా ఉన్నందున రైతులు ససేమిరా అనడంతో జాప్యం జరిగిన విషయం తెలిసిందే. వారం లేదా 10 రోజుల్లో రైతులకు చెల్లింపులు చేపట్టవచ్చని సమాచారం. భూసేకరణకు రూ.30 కోట్లను కేటాయించారు. ఇలా ఉండగా బైపాస్ రహదారి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 2 దరఖాస్తులు వచ్చాయని రోడ్లు భవనాల శాఖ అధికారులు తెలిపారు. టెండర్లను ఇంకా తెరువలేదు. కాగ్నా నదిపై వంతెన నిర్మిస్తున్న సంస్థ కూగీ దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

దాదాపు ఇదే సంస్థకు పనులు దక్కవచ్చని భావిస్తున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయ్యేందుకు మరో నెల రోజుల పాటు గడువు పట్టవచ్చని అంచనా. ఆర్థిక సంవత్సరం ముగించే నాటికి పనులు ప్రారంభించవచ్చని భావిస్తున్నారు. మార్చి 31 కల్లా లెక్కలు పూర్తి కానున్నందున కాంట్రాక్టర్లు పాత బకాయిలు పొందేందుకు వీలవుతుంది. ప్రభుత్వం పాత బకాయిల చెల్లింపులు జరిపిన తర్వాత కొత్త పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తుంది. ప్రారంభించిన తర్వాత కనీసం యేడాదిన్నర పాటు బైపాస్ రహదారి పనులు కొనసాగవచ్చని అంచనా. 2019 ఎన్నికల నాటికి పూర్తి చేయాలని మంత్రి మహేందర్‌రెడ్డి యోచిస్తున్నా అనివార్య కారణాల ఏర్పడి కొంత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. బైపాస్ నిర్మాణం పూర్తయితే భారీ వాహనాలు తాండూరు పట్టణ పరిధిలోకి ప్రవేశం తగ్గుముఖం పడుతుంది. లారీ పార్కింగ్‌ను పట్టణ శివార్లకు తరలించనున్నందున ప్రమాదాలు కూడా తగ్గుతాయి. సిమెంట్ కర్మాగారాలు, నాపరాయి గనులకు వెళ్లే వాహనాలు బైపాస్ మీదుగా రవాణా చేస్తారు. చించోలి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర మార్గాలను కలుపుతూ బైపాస్ నిర్మాణం చేపట్టనున్నారు.

ఆర్థిక అరాచకాలకు పాల్పడుతున్న ప్రభుత్వం

సిపిఐ కార్యదర్శి వెంకటరెడ్డి

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక అరాచకాలకు పాల్ప డుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ వెంకటరెడ్డి విమర్శించారు. సీఎం రాచరిక పాలన చేస్తున్నారని వ్యాఖ్యానించారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు సాగించేందుకు లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులతో విశాల వేదికను ఏర్పాటు చేసి పోరాటాలు సాగిస్తామని వెల్లడించారు. రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను గూర్చి పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామ్య విశాల వేదికకు త్వరలో అంకురార్పణ చేసి ప్రత్యామ్నాయ శక్తిగా అవిష్కరిస్తామని ఆయన తెలిపారు. పంచాయితీరాజ్ చట్టానికి సవరణలు తేవడాన్ని తప్పుపట్టారు. ముందస్తు లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు, నియోజకవర్గాల పునర్విభజన తదితర అంశాలపై లోతుగా చర్చించామన్నారు. మతపరమైన విభజన, మత విద్వేషాలకు హిందుత్వ ఫాసిస్టు శక్తులు చేస్తున్న తీరోగమన పాలనకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో ఉద్యమాలు చేస్తామని చెప్పారు. పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తులతో మోదీ సర్కార్ దా సోహం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రా జ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉ త్సవ విగ్రహాలుగా మారిపోయారని పేర్కొన్నారు. బిజెపి అరాచకత్వ పాలన వల్లనే ఆర్థిక వృద్ధిరేటు పడిపోయిందని తప్పుపట్టారు. పవన్‌కళ్యాణ్ ఎప్పు డొస్తారో, ఏంచేస్తారో, ఏం మాట్లాడతారో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. కేసీఆర్‌తో దోస్తీకి పవన్‌కళ్యాణ్ సుముఖంగా ఉన్నారని, రెండు రాష్ట్రాలను ఏరకంగా ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని అకృత్యాలకు పాల్పడిన గ్యాంగ్‌స్టర్ నయిం డైరీని, అందులోని వివరాలను బయటపెట్టి, బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయాలని వివిధ రంగా లకు చెందిన పలువురు ప్రముఖులు డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లా డుతూ నయిం కేసును సిబిఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న బాధితులతో ముఖాముఖజ సదస్సు ను హైదరాబాద్‌లో నిర్వహించాలని సమావేశం నిర్ణ యించింది.

అన్ని పార్టీలు, పౌర, మాన వహక్కుల సంస్థలతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలని తీర్మానించింది.

మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 90 మందిని హతమార్చి 1100 ఎకరాల భూమి, 10 వేల కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించారని ఆరోపించారు. నయిం బాధితులకు న్యాయం చేసేలా రాష్ట్రపతి, గవర్నర్, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్, అమెస్టీ ఇంటర్నేషనల్‌కు ఫిర్యాదు చేయాలని పలువురు కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మానవహక్కుల వేదిక నాయకులు జీవన్‌కుమార్, పౌరహక్కుల సంఘం నేత నారాయణరావు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రవిచంద్ర, సిపిఎంఎల్ న్యూడెమాక్రసీ నేత గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు భూతం వీరన్న, తెలంగాణ అడ్వకేట్ జెఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రమాదకరంగా పెరుగుతున్న సీవోపీడీ కేసులు

ఆందోళన వ్యక్తం చేసిన డబ్ల్యుహెచ్‌వో

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త దేశంలో క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిజార్డర్ (సీఓపీడీ) కేసులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయి. మలేరియా, క్షయ వంటి వ్యాధుల కంటే ఎక్కువగా ఉందనీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) వెల్లడించిన వివరాల ప్రకారం...దేశంలో 2016లో 22 మిలియన్లకు పైగా ప్రజలు సీవోపీడీతో బాధపడుతున్నారు. దశాబ్ద ం క్రితం సీవోపీడీ మరణానికి ఐదవ ప్రధాన మరణంగా ఉండి. సీవోపీడీ కేసుల సంఖ్య ఎక్కువగా పెరుగుతుండటంతో డబ్ల్యుహెచ్‌వో ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాదకరమైన వ్యాధి గురించి వైద్య నిపుణులతో పాటు ప్రజలలో సైతం చైతన్యాన్ని కలిగించాలని కోరుతోంది. సీవోపీడీ కోసం ప్రభావవంతమైన వైద్య సహాయం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడంతో పాటు అత్యవసర అవసరాన్ని గ్రహించి (అబ్‌స్ట్రక్టివ్ ఎయిర్‌వే డిసీజ్ (ఓఏడీ) నుంచి బాధపడే రోగులను ప్రోత్సహించి అవగాహన కల్పించడానికి సిప్లా మాస్ మీడియా ప్రాచారం బెరోక్ జిందగీని ప్రారంభించింది. ఇన్‌హేలర్స్ గురించి ఉన్న తప్పుడు అభిప్రాయాన్ని తొలగించడానికి, అనారోగ్యంతో పోరాడటానికి తెలిపైన ఎంపికగా ఇన్‌హేలేషన్ థెరపీపై చైతన్యాన్ని కలిగించడంపై దృష్టి సారించింది. సీవోపీడీ సమస్యలకు సరైన విధంగా అనుసరణ లేక పోవడం, సంరక్షణ ప్రమాణాల్లో తేడాల గురించి ద చెస్ట్ క్లినిక్ గాయత్రి నర్సింగ్ హోం ఎండి డా.బాలరాజు మాట్లాడుతూ ఈ అత్యధిక స్థాయిలో వ్యాపించడం నుంచి ఈ వ్యాధిని అడ్డుకోవడానికి సంబంధిస్తే ప్రమాదకరమన సమయం ఆసన్నమైందన్నారు. సరైన సమయానికి వైద్య చికిత్స తీసుకోకపోతే లక్షణాల్ని నియంత్రించడం కష్టమని పేర్కొన్నారు. రోగుల ఫలితాలను మెరుగు పర్చడానికి రోగిపరమైన డేటా ఉపయోగించడం వంటి సురక్షితమైన చికిత్సా విధానాలు ఉపయోగించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రమాదకర స్థాయికి చేరుకున్న ఊబకాయం సమస్య

పురుషులతో పోలిస్తే మహిళల్లోనే ఎక్కువ

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త : ఆహారపు అలవాట్లు, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహి స్తున్న కారణంగా ఊబకాయం మహిళలకు పెద్ద సమస్యగా తయారైంది. 2016 నాటికి 650 మిలియన్ల మంది ఊబకాయం సమస్యతో బాధ పడుతున్నారు. ముఖ్యంగా భారతదేశం ఊబకాయ రోగులలో మూడో స్థానంలో నిలచింది. పౌష్టికాహారంతో కూడిన భోజనం బరువును నియంత్రించడంలో కీలకంగా మారుతుందని విశేషకులు పేర్కొంటున్నారు. వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్ వెల్లడించిన నివేదిక భారత దేశంలో ఊబకాయం టైంబాంబు మాదిరిగా తయారైందని పేర్కొంది. 2025 నాటికి మన దేశంలో ఊబకాయులు 48.3 కోట్ల మంది ఉంటారని అంచనా. 2005-06 నుంచి గత దశాబ్ద కాలంలో పురుషులతో పోలిస్తే ఊబకాయంతో బాధపడుతున్న మహిళల సంఖ్య 13 శాతం నుంచి 21 శాతానికి చేరుకుంది. ఇది జీవన విధానంలో రుగ్మతలకు దారి తీసు_ందనీ, ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని నిర్ధారణైందని పేర్కొంది. దీనిపై ముంబైకి చెందిన ప్రముఖ పౌష్టికాహార నిపుణుడు జిగ్నా సేథ్ స్పందిస్తూ దేశంలో ఊబకాయం సమస్య ఆందోళనకర స్థాయికి చేరు కుందన్నారు. పౌష్టికాహారాన్ని స్వీకరిస్తున్న ప్పటికీ ప్రజారోగ్య చర్యల అమలులో ఉన్నా మహిళలు, ఇతర రంగాల వారు ఊబకాల సమస్యతో సతమతం అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలనీ, తద్వారా ఊబకాయం సమస్య నుంచి తప్పించుకోవాలని సూచించారు. మహిళల్లో ఊబకాయం రావడానికి పలు కారణాలు ఉన్నాయనీ, గుండె సంబంధిత వ్యాధుల నుంచి గర్భస్త సమస్యల వరకు పలు సమస్యలు ఊబకాయానికి దారితీశాయన్నారు. వినాళ గ్రంథిలో వైద్య పరిస్థితులు, శక్తిలో అంతరాయం, జన్యుపరమైన సమస్యలు ఊబకాయం పెరు గుదలకు దారి తీస్తాయని చెప్పారు. ఈ క్రమంలో సరైన సమయంలో భోజనం చేస్తూ చురుగ్గా ఉంటే ఆరోగ్యకరంగా ఉంటారని వైద్యనిపుణులు తెలిపారు. ప్రజలు సకాలంలో పౌష్టికాహార నిపుణుడిని సంప్రదిస్తే సత్ఫలితాలు ఉంటాయని జిగ్నా సేథ్ తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు శారీరక శ్రమను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

అలనాటి నటికృష్ణకుమారి కన్నుమూత



పర్వతరెడ్డి శ్రీనివాసులు రెడ్డి / తడ

వెండితెర అందాల రాకుమారిగా తెలుగు సినిమా స్వర్ణయుగ చరిత్రలో కృష్ణకుమారి నిలిచిపోయింది. జానపద చిత్రాలు రాజ్యమేలుతున్న 60వ దశకంలో అందాల రాకుమారి పాత్రలకు కృష్ణకుమారి చిరునామాగా మారింది. ఒకవైపు సావిత్రి, మరోవైపు జమున తెలుగు సినీ సామ్రాజ్యాన్ని ఏలుతున్న సమయంలో కృష్ణకుమారి వీరికి గట్టి పోటీగా నిలిచింది. బుధవారం రథసప్తమి పుణ్యదినం రోజున కృష్ణకుమారి దివంగతులయ్యారు. ఆమె సినీ జీవితంలో ఎన్నో భక్తిరసాత్మక చిత్రాలు, పౌరాణిక సినిమాలు, జానపద కళారత్నాలు మణిమకుటాయమానంగా నిలిచాయి. ఆమె మరణం కూడా ఇటువంటి పుణ్య తిథిన జరగడం దైవనిర్ణయమే.

కనకదుర్గ పూజామహిమ, వరలక్ష్మీ వ్రతం, సింహాచలక్షేత్ర మహిమ, శ్రీతిరుపతమ్మ కథ...ఇలా ఆమె ఎన్నో భక్తి చిత్రాల్లో నటించారు. తెలుగు, కన్నడ భాషల్లో శ్రీశైల మహత్యంలో ఆమె శ్రీభ్రమరాంబికాదేవిగా అలరించారు. సతీసుమతి సినిమాలో గెస్ట్‌గా శ్రీలక్ష్మీదేవి పాత్రలో రాణించారు.

జానపద 'నాయిక': తెలుగు సినిమా బతికి ఉన్నంతవరకు జానపద కథానాయికగా కృష్ణకుమారి పేరు నిలిచిపోతుంది. జానపద సినిమాలలో అందాల కథానాయకులుగా ఎన్టీఆర్, కత్తి కాంతారావుగా నిలిచిన పిఎల్ కాంతారావుల సరసన ఎన్నో చిత్రాల్లో ఆమె కథానాయిక. బందిపోటు, మర్మయోగి, అగ్గిపిడుగు వంటి సూపర్‌హిట్ సినిమాలలో ఎన్టీఆర్ సరసన అద్భుతమైన నటన కనబరిచారు. గురువుని మించిన శిష్యుడు, జ్వాలాద్వీప రహస్యం, చిక్కడు దొరకడు వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో కాంతారావు సరసన ఆమె వెన్నెలొలికే నటనను చిందించారు. సాంఘిక సినిమాలలోను కృష్ణకుమారి ఎన్నో విజయవంతమైన చిత్రాల కథానాయిక. అక్కినేని నాగేశ్వరరావుతో పెళ్లికానుక, భార్యాభర్తలు, కులగోత్రాలు వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో ఆమె ఉత్తమ నటన కనబరిచారు. కృష్ణకుమారి అంటే అప్పట్లో యువతరానికి కలల రాకుమారి. వెండితెరపై వెన్నెల విరబూసినట్లుగా చెప్పుకునేవారు.

కృష్ణకుమారి పౌరాణిక వైభవం

పౌరాణిక చిత్రాల్లో కృష్ణకుమారిది ఒక వైభవం. ఎన్నో విజయవంతమైన పౌరాణిక చిత్రాల కథానాయిక ఆమె. శ్రీకృష్ణుని అష్ట సఖులలో నలుగురి పాత్రలు ధరించిన ఘనత కృష్ణకుమారికే చెందుతుంది. వినాయక చవితి (1957), దీపావళి (1960) చిత్రాలలో రుక్మిణీదేవిగా, విష్ణుమాయ (1963)లో సత్యభామగా, శ్రీకృష్ణ తులాభారం (1966)లో జాంబవతిగా, శ్రీకృష్ణావతారం (1966)లో లక్షణాదేవిగా ఆమె నటించారు. ప్రారంభంలో పెద్ద తరహా పాత్రలు, అనంతర కాలంలో చిలిపి పాత్రలు, పూర్తిస్థాయి కథానాయిక పాత్రలు ధరించిన ఘనత కృష్ణకుమారికే దక్కుతుంది. పెళ్లికానుక వంటి చిత్రాలలో కథానాయికకు అక్కగా గంభీరమైన పాత్ర పోషించిన కృష్ణకుమారి అనంతరం ఐదారేళ్ల తర్వాత ఉమ్మడి కుటుంబంలో కథానాయికలకు చెల్లెలి వరుస పాత్రల్లో నటించారు.

1936లో జననం: 1936 మార్చి 6న కృష్ణకుమారి ఒక సత్‌బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆమె తండ్రి వెంకాజీ, తల్లి సచీదేవి. వీరికి ఆరుగురు సంతానం. ఇద్దరు మగపిల్లలు కాగా, మరో నలుగురు అమ్మాయిలు. వీరిలో తెలుగు, తమిళ భాషల్లో అగ్ర కథానాయికగా వెలిగిన షావుకారు జానకి ఒకరు. జానకి, కృష్ణకుమారి ఇద్దరూ తెలుగు సినీ వినీలాకాశాన్ని చిరకాలం ఏలిన నటీమణులు కావడం విశేషం. అక్కాచెల్లెళ్లు ఇద్దరూ సినీ రంగాన అదృష్టవంతులుగా ఇంతింతై అన్నట్లు ఎదిగారు. వీరి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని సీతంపేట. అయితే ఉద్యోగరీత్యా వెంకాజీ కుటుంబం బెంగాల్‌లో ఉన్నప్పుడు కృష్ణకుమారి జన్మించారు. అనంతరం ఆయన అప్పటి మద్రాసుకు బదిలీ అయి వచ్చిన సమయంలో అక్కడే నృత్య దర్శకులు విజె శర్మ, జగన్నాథశర్మ వంటివారి వద్ద కూచిపూడి, భరతనాట్యం అభ్యసించారు. అనంతర పరిణామాలలో ఎంతో విద్యావంతులైన కృష్ణకుమారి నవ్వితే నవరత్నాలు చిత్రం ద్వారా సినిమా రంగంలోకి ప్రవేశించారు. అంతకుముందే జానకి షావుకారు చిత్రం ద్వారా కథానాయికగా స్థిరపడ్డారు. తెలుగు సినీ రంగంలో మొదటిదశలో కొన్ని ఆటుపోట్లకు గురైన కృష్ణకుమారి అనంతరం అదృష్టదేవతగా మారింది. ఎన్నో సినిమాలతో సూపర్ డూపర్ హిట్లు సాధించి నిర్మాతల పాలిట కొంగుబంగారంగా నిలిచిపోయారు. ఆమె సినిమా చివరి దశలలో కూడా మానవుడు-దానవుడు, యశోదకృష్ణ, పాడిపంటలు వంటి సూపర్‌హిట్ చిత్రాల్లో నటించారు. చివరికి వృద్ధ పాత్రలలోను బంగారుభూమి (1982) వంటి చిత్రాల్లోను నటించారు. 2002లో ప్రముఖ దర్శకులు దాసరి నారాయణరావు కోరిక మేరకు ఫూల్స్ అనే చిత్రంలో ఒక ప్రధానపాత్ర పోషించారు. తెలుగు, తమిళ, కన్నడ రంగాల్లో 110 చిత్రాల దాకా నటించి ఒక ఘనమైన కీర్తిని సాధించి కృష్ణకుమారి దివంగతులయ్యారు. ఎన్టీఆర్, ఎఎన్ఆర్, కాంతారావులతో పాటు తమిళ రంగాన్ని ఏలిన ఎంజిఆర్, శివాజీగణేశన్, కన్నడ రంగాన్ని ఏలిన రాజకుమార్, ఉదయ్‌కుమార్ వంటివారి సరసన హిట్‌పెయిర్‌గా ఆమె నిలిచిపోయారు. పార్వతీ కల్యాణం, అంతస్తులు, డాక్టర్ చక్రవర్తి, చదువుకున్న అమ్మాయిలు, లక్షాధికారి, గుడిగంటలు, ఆడపడుచు, వరకట్నం, రహస్యం, పునర్జన్మ, నేరము-శిక్ష వంటి సినిమాలలో కృష్ణకుమారి నటను అప్పటి తరంవారు మరచిపోలేరు.

ఆద్యంతం భక్తకోటికి పరమానందం

తిరుమల,జనవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: మాఘమాసంలో విశేషపర్వదినమైన సూర్యజయంతి రోజు శ్రీనివాసుడి సప్తవాహనాలను వీక్షించి తమ కన్నులను చెలువమాని తిరుమలకు చేరుకున్న లక్షలాదిమంది భక్తులకు టిటిడి చేపట్టిన ఏర్పాట్లు,సౌకర్యాలు ఆద్యంతం భక్తకోటికి పరమానందం కలిగించాయి. సాధారణంగా తిరుమలలో ఏడాదికోసారి జరిగే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల తరువాత అంతటిప్రాధాన్యత వున్న ఒకేరోజు ఏడువాహనాలపై ఊరేగే రథసప్తమికి అంతటివిశేషత వుంది. దీన్ని దృష్టిలో వుంచుకుని తిరుమలకు చేరుకున్న అశేషభక్తులకు టిటిడి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇఓ కెఎస్ శ్రీనివాసరాజు, సివిఎస్ఓ ఆకేరవికృష్ణ ,అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి ఇతర అధికారులు ఆద్యంతం శ్రీవారి సేవకులుగా భక్తులసేవలో తరించారు. దాదాపు 3వేలమంది శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులు,అధికారులు, ఇతర సిబ్బంది పూర్తిగా శ్రీవారి భక్తులకు ఆలయమాడవీధుల్లో గ్యాలరీల్లో వున్న భక్తులకు అన్నిరకాల సేవలందించడం నిజంగా స్వామివారిసేవకులుగా తరించారు. సూర్యజయంతిని తిరుమలకు చేరుకున్న అశేషభక్తులు ఏమాత్రం చలికి లెక్కచేయకుండా మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వుండటం,వారందరికీ స్వయంగా టిటిడి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇఓ కెఎస్ శ్రీనివాసరాజు, శ్రీవారిసేవకులు అన్నప్రసాదాలు,టీనీరు,పాలు,మజ్జిగ అందించారు. విశేషమేవందించారు. టిటిడి హిందూధర్మప్రచారపరిషత్ ముద్రించిన రథసప్తమి, గోవిందనామాలు, సుప్రభాతం, లలితాసహస్ర నామం, విష్ణుసహస్రనామం పుస్తకప్రసాదాలను శ్రీవారి సేవకులద్వారా భక్తులకు అందజేశారు.

రథసప్తమిన నిండిన తిరుమల కొండ

తిరుమల,జనవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: మాఘమాసం సూర్యజయంతి రథసప్తమివర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలగిరులు భక్తజనసంద్రంగా మారిపోయాయి. బుధవారం సాయంత్రం 5గంటలకు సర్వదర్శనానికి భక్తులు వైకుంఠం-2లో 30కంపార్ట్‌మెంట్లలో వేచివుండి 10గంటలు సమయం దర్శనానికి పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు 43వేలమంది భక్తులకు దర్శనకల్పించారు

రథసప్తమిన సప్తవాహనాలపై సప్తగిరీశుడు కటాక్షం

తిరుమలలో వైభవంగా సూర్యజయంతి వేడుకలు

తిరుమల,జనవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: సూర్యజయంతిని రథసప్తమిని కూడా పిలవడంతో బుధవారం మాఘశుద్ధసప్తమిరోజు ఉదయం నుంచి రాత్రివరకు సప్తగిరీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఏడువాహనాలపై అధిరోహించి భక్తులను కటాక్షించారు. సూర్యజయంతిరోజు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారు తనకెంతో ప్రీతిపాత్రమైన వాహనాలను అధిరోహించి కటాక్షించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలైన వాహనసేవలు చిన్నశేషవాహనం, గరుడవాహనం, హనుమంత వాహనం, చక్రస్నానం, కల్పవృక్ష వాహనం, అశ్వవాహనం, చంద్రప్రభ వాహనాలతో వైభవంగా ముగిశాయి. ఒక్కో వాహనంలో ఒక్కో అలంకరణలో,అవతారంలో అర్చకులు శ్రీవారిని అలంకరించడంతో భక్తులు అత్యానందపరవశులయ్యారు. తిరుమలలో వాహనమండపంనుంచి మొదలైన వాహనసేవలు ఆలయంముందు తూర్పుమాఢవీధి, దక్షిణమాఢవీధి, పడమర మాఢవీధిమీదుగా ఉత్తరమాఢవీధితో వాహనాలు తిరిగి వాహన మండపం చేరాయి. ఆలయంలో తెల్లవారుజామున నిత్యకైంకర్యాలన్నీ ముగించిన అర్చకులు స్వామివారిని విశేషంగా అలంకరించి సూర్యప్రభవాహనంపై అధిరోహింపజేశారు. ఇక్కడ స్వామివారికి మంగళవాయిద్యాల నడుమ కర్పూర హారతులు సమర్పించి ఊరేగింపు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇఓ కెఎస్ శ్రీనివాసరాజు దంపతులు, సుప్రీం,హైకోర్టు న్యాయ మూర్తులు, అనంతపురం రేంజ్ డిఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు, మాజీ జెఇఓ వెంకటరామిరెడ్డి, మాజీ టిటిడి ఛైర్మన్ కనుమూరిబాపిరాజు దంపతులు పాల్గొన్నారు. మధ్యాహ్నం జరిగిన గరుడవాహనం అవతారం, చక్రస్నానంలో శ్రీవారి భక్తులు మరింత పునీతులయ్యారు.

ఫిబ్రవరి రెండో వారంలో టిపిసిసి బస్సు యాత్ర

ఒక్క రోజులో మూడు నియోజకవర్గాల్లు చుట్టేలా ప్రణాళిక: పిసిసి చీఫ్ ఉత్తమ్ వెల్లడి



సభలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త: టిపిసిసి చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈసందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఫిబ్రవరి రెండో వారం నుంచి కాంగ్రెస్ పార్టీ బస్సు యాత్ర ఉంటుందన్నారు. ఒకే రోజు మూడు సెగ్మెంట్లను చుట్టేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. బడ్జెట్ సమావేశాలకు ముందే రాష్ట్రంలో సాధ్యమైనన్ని నియోజకవర్గాలు చుట్టేలా నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. బస్సు యాత్ర ప్రణాళికను హైకమాండ్ ఆమోదానికి పంపామన్నారు. బస్సు యాత్రలో భాగంగా ఒకట్రెండు చోట్ల సభలకు ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ రానున్నట్లు చెప్పారు. జూన్ 2న రైతు సభ నిర్వహిస్తామన్నారు. డిసెంబర్‌లోనే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టులు,మిషన్ భగీరథ పథకాలు చేపట్టారని చెప్పారు. రాష్ట్రంలో 50శాతం మహిళలున్నా రాష్ట్ర కేబినెట్‌లో చోటు లేకపోవడం విచారకరమన్నారు. బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తానన్న కెసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా రైతుల ఊసెత్తని కెసిఆర్ ఇటీవల ఎన్నికల ఎత్తుగడగా ఎకరాకు రూ.8వేలు పంట పెట్టుబడి ఇస్తాననడం విడ్డూరమన్నారు. దళితులకు, గిరిజనులకు మూడెకరాల భూమి ఇస్తామన్న కెసిఆర్ మాట తప్పాడన్నారు. ఎస్‌సి వర్గాల వారిని ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ తాను ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. పంటకు గిట్టుబాట ధర కల్పిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులు చెల్లించడమే కాకుండా అదనంగా మరో గది మంజూరు చేస్తామన్నారు. నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు ఇస్తామన్నాం

చత్తీష్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

నలుగురు జవాన్ల మృతి, మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ నారాయణపూర్ జిల్లా ఇరపనార్ అటవీ ప్రాంతంలో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీస్‌లు ఎదురుపడడంతో వీరి మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో నలుగురుజవాన్లు మృతిచెందగా, మరో ఎనిమిది మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రత్యేక హెలికాప్టర్‌లో రాయ్‌పూర్, జగదల్‌పూర్ ఆసుపత్రులకు తరలిం చారు. ఇదిలా ఉండగా ఎదురుకాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్‌కౌంటర్‌పై నారాయణ్‌పూర్ ఎస్పీ జితేందర్ శుక్లా స్పందిస్తు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నా రన్న సమాచారంతో స్పెషల్‌పార్టీ కూంబింగ్ చేపట్టిందని తెలిపారు. మావోయిస్టులు అత్యంత సమీపం నుంచి బెటాలియన్‌పై దాడికి దిగారని పోలీసులు ప్రతిఘటించేలోపే తీవ్ర నష్టం జరిగిపోయిందన్నారు. తదుపరి పరిస్థితిపై సమీక్షిస్తున్నట్టు ఎస్పీ జితేందర్‌శుక్లా స్పష్టం చేశారు.

జాతీయ సమగ్రతను చాటాలి

26న నెక్లెస్‌రోడ్డులో 'భరతమాత మహాహారతి' కార్యక్రమం: ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: జాతీయ సమగ్రతను చాటే విధంగా దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని బిజెపి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 'భరతమాత మహాహారతి' అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం భరతమాత విగ్రహాన్ని నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 2000 మంది విద్యార్థినిలు భరతమాత వేషధారణతో నెక్లెస్‌రోడ్డులో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భరతమాత విగ్రహాల ఆవిష్కరణ రాజకీయాలకు అతీతంగా జరగాలన్నారు. దేశ ఔన్నత్యం గురించి యువతీ, యువకులకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పరదేశీయుల కబంధ హస్తాల నుంచి విముక్తి కల్పించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుల చిత్ర పటాలు శుక్రవారం జరగబోయే కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దాదాపు 20 అడుగుల ఎత్తు ఉన్న భరతమాత విగ్రహాన్ని ట్యాంక్‌బండ్ మీదుగా ఊరేగింపుగా తరలించి నెక్లెస్‌రోడ్డులోని పీపుల్స్‌ప్లాజాలో ప్రతిష్ఠించారు. రేపు జరగబోయే ఈ కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల పోలీసు అధికారులకు కేంద్ర ప్రభుత్వ పురస్కారాలు

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: విధి నిర్వహణలో ప్రతిభ, ధైర్య సాహసాలు కనబరచిన పోలీసు అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులు ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి 30 మందికి దక్కాయి. ఇందులో తెలంగాణ నుంచి 14 మందికి ఎపి నుంచి 16 మందికి దక్కాయి. తెలంగాణ నుంచి పోలీసు అకాడమి డైరక్టర్‌గా వున్న జితేందర్, డిజిపి కార్యాలయంలో డిఎస్‌పిగా వున్న నరేందర్ నారాయణ రావు చుంగికి ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం లభించాయి. కాగా ఎపి నుంచి రాయలసీమ ఐజిగా వున్న షేక్ ఇక్బాల్‌తో పాటు ఎపిఎస్‌పి కమాండంట్ కోటేశ్వరరావుకు రాష్ట్రపతి పోలీసు పతకం దక్కాయి. కాగా పోలీసు మెరిటోరియల్ అవార్డు తెలంగాణ నుంచి డిజిపి కార్యాలయంలో ఎఐజిగా వున్న మస్తీపురం రమేష్‌తో పాటు మరో 11 మందికి దక్కగా ఎపి నుంచి ఈ అవార్డులు 14 మందికి దక్కాయి. కాగా దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, పారా మిలటరీ బలగాల నుంచి రాష్ట్రపతి పోలీసు పతకాలు అందుకున్న పోలీసు అధికారులు 72 మంది వుండగా మెరిటోరియస్ అవార్డులు 613 మందికి దక్కాయి.

గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణకు అధునాత ఇసిజి పరికరం

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ప్రాథమిక స్థాయిలో గుండె సంబంధిత వ్యాధులను గుర్తించి అవసరమైన చికిత్సను అందించడానికి అధునాతన ఈసీజీ పరికరాన్ని వైద్య శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ప్రస్తుతం మన దేశంలో తీవ్రమైన గుండె పోటుతో మరణాలు సంభవిస్తున్న విషయం తెలిసిందే. ఈ అకాల మరణాలను నివారించడానికి వీలుగా గుండె జబ్బులను గుర్తించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రిమోట్ ఈసీజీ పరికరాలను ప్రెస్ బరీ సొల్యూషన్స్ సంస్థ మార్కెట్లో ప్రవేశ పెట్టింది.

నిజామ్ పాలిత తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషావ్యాప్తికి సేవలందించిన వ్యక్తి మాడపాటి: బిసి కమిషన్ సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 24 ప్రభాతవార్త: రాజకీయవేత్తగా, కవి, రచయితగా, గ్రంథాల యోద్యమకారుడిగా, మాతృభాషా ప్రచారకుడిగా అనేక రంగాలలో సవ్యసాచిగా, నిస్వార్థంగా అవిరళ కృషి చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాడపాటి హన్మంతరావు అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. బుధవారం స్వర్గీయ మాడపాటి హన్మంతరావు 133వ జయంతి సందర్భంగా త్యాగరాయ గానసభ నిర్వహణలో కళాలలిత కళావేదికలో జరిగిన కార్యక్రమంలో హన్మంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణమోహన్‌రావు మాట్లాడారు. సమాజ హితం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని, తాను ఎంచుకున్న లక్ష్యం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. హైదరాబాద్ నగర తొలి మేయర్‌గా, ఎపి శాసనమండలి తొలి చైర్మన్‌గా బాధ్యతలను నిర్వహించి అరుదైన గౌరవం పొందగలిగారన్నారు. నిజామ్ పాలిత తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాషా వ్యాప్తికి మాడపాటి సేవలు ఎనలేనివన్నారు. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం, హనుమకొండలో రాజరాజనరేంద్ర ఆంధ్ర గ్రంథాలయాలను కూడా మాడపాటి అభివృద్ధి చేశారన్నారు. నాటి రోజుల్లో హైదరాబాద్ సందర్శనకు వచ్చిన విద్యావంతులు, విద్యార్థులు ఇక్కడ ఆంధ్ర కుటీరంలో నివసించే మాడపాటిని దర్శించుకుని వెళ్లేవారని గుర్తు చేశారు. పరిపాలనాదక్షుడిగా, ప్రజాసేవకుడిగా అజాతశత్రువు మాడపాటి సేవలు చరిత్రలో చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, చరణ్, ఎస్వీ.ఎలివేటర్స్ అధినేత గోమాత నవీన్, గాయకులు బాపిరాజు, రేవతి, రాఘవాచార్య తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఖమ్మంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

వ్యూహాలు నాకూ తెలుసు

- మెత్తగా మాట్లాడుతున్నానని అనుకోకండి
- మాకంటూ ఓ వ్యూహం ఉంది
- రాజకీయాల్లో కులాల ప్రభావాన్ని కాదనలేం
- బాధ్యత గల రాజకీయాలే జనసేన లక్ష్యం
- వి.హెచ్ కాంగ్రెస్ సిఎం అభ్యర్థి అయితే

ఆయనతో కలిసి తిరుగుతా: జనసేన అధినేత పవన్ కల్యాణ్

ప్రభాతవార్త / ఖమ్మం

ప్రతి రాజకీయ పార్టీకి ఓ వ్యూహం ఉంటుందని అలాగే తమకు కూడా వ్యూహాలు తెలుసని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వ్యూహాత్మకంగానే కాస్త మెతకగా వ్యవహరిస్తున్నామని ఈ విషయంలో ఎటువంటి అపోహలు అవసరం లేదని అన్నారు. మూడు రోజుల ప్రజా రాజకీయ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ బుధవారం ఖమ్మంలోని ఎం.బి. గార్డెన్‌లో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల సమన్వయ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉద్విగ్నభరితంగా సాగిన ఆయన ప్రసంగం ఆద్యంతం కార్యకర్తలను ఉత్తేజపరిచే విధంగా సాగింది. జై తెలంగాణ అంటే సామాజిక అంశాన్ని గుర్తు తెచ్చే విధంగా ఉంటుందని మన యాస, బాషను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంబేద్కర్, జ్యోతిరావుపూలే, కాన్షీరాం వంటి మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ అంటే తనకు వ్యక్తిగతంగా ద్వేషం గాని, కోపం గాని లేదని రాజకీయంగా విభేదిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఏం చేయాలో, ఏం కావాలో కార్యకర్తలే నిర్ధేశించాలని ఆయన పిలుపునిచ్చారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ స్థితిగతులను, స్థానిక సమస్యలను ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల అంశాలను అధ్యయనం చేసి తనకు నివేదిక ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఓటు బ్యాంకు అంటే రాజకీయం కాదని మానవత్వంతో కూడిన రాజకీయాలు జనసేనకు అవసరమన్నారు. ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడం మంచి పరిణామం కాదని ప్రాంతీయతను విస్మరించి జాతీయవాదాన్ని ప్రతి ఒక్కరు ఎంచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

పవన్‌కళ్యాణ్‌పై చెప్పులు విసిరిన ఆగంతకుడు

ఖమ్మం జిల్లా తల్లాడలో సంఘటన

తల్లాడ,ప్రభాతవార్త,జనవరి24: జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కారుపై ఓ అజ్ఞాత వ్యక్తి చెప్పు విసిరాడు. బుధవారం కొత్తగూడెం నుండి భారీ కాన్వాయితో ఖమ్మం వెళుతుండగా తల్లాడ రింగు రోడ్డు సమీపంలోకి రాగానే పవన్‌కళ్యాణ్ అభిమానులకు అభివాదం చేసుకుంటూ వస్తుండగా, అంతలోనే ఓ ఆగంతకుడు చెప్పు విసరడంతో ఆయన కారు పైనే పడింది. ఏపిజివిబి ఎదురుగా ఈ సంఘటన జరగడంతో సిబ్బంది కంగుతినగా చర్చానీయాంశంగా మారింది. యువకులు పెద్ద సంఖ్యలో రాగా చెప్పు విసిరిన సంఘటన తెలియలేదు. అయితే రింగు రోడ్డు సెంటర్‌లో పవన్ మాట్లాడతారని అభిమానులు ఎదురుచూడగా నిరాశే మిగిలింది. కారులో అభివాదం చేసుకుంటూ వెళ్లిపోగా అభిమానుల్లో నిరాశ, నిస్పృహలు నెలకొన్నాయి. గతంలో పవన్‌కళ్యాణ్ సోదరుడు చిరంజీవి తల్లాడ పర్యటనకు వచ్చినప్పుడు జనాన్ని, పవన్‌కళ్యాణ్ పర్యటనకు వచ్చిన ప్రజలను చూస్తే చిరంజీవికి వచ్చిన జనాల్లో 20% మంది కూడా హాజరుకాలేదు.

యూనివర్సిటీల్లో వెయ్యి పోస్టుల భర్తీకి కొత్త మార్గదర్శకాలు!

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణలోని యూనివర్సిటీల్లో బోధన సిబ్బంది నియామకానికి కొత్త మార్గదర్శకాలకు తాజాగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని పది యూనివర్సిటీల్లో త్వరలో భర్తీ చేయనున్న సుమారు 1000 ప్రొపెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇతర బోధన సిబ్బంది ఉద్యోగాల భర్తీకి మార్గదర్శకాల రూపకల్పనకు నియమించిన ఉన్నతాధికారుల కమిటీ తన నివేదికను ఉన్నత విద్యా మండలికి అందజేసింది. దీనిని బుధవారం ఆమోదిస్తూ మండలి ఛైర్మన్ ప్రొపెసర్ తుమ్మల పాపిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఇక త్వరలో ఆయా కేటగిరి పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నోటిఫికేషన్ జారీ చేసి..భర్తీ చేయనున్నారు.

రోడ్డు భద్రతకు టిఎస్‌ఆర్టీసి మారుపేరు

ప్రమాదాలు రేటు గణనీయంగా తగ్గుముఖం

ఆర్టీసీ భద్రతా వారోత్సవాల్లో ఉత్తమ డ్రైవర్లకు మంత్రి మహేందర్‌రెడ్డిచే అవార్డుల ప్రధానం: హాజరైన ఛైర్మన్ సోమారపు, ఎండి. రమణారావు

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: రోడ్డు భద్రతకు టిఎస్‌ఆర్టీసీ మారుపేరని..గతంలతో పోలిస్తే సంస్థలో రోడ్డు ప్రమాదాల రేటు గణనీయంగా తగ్గుముఖం పట్టిందని..సంస్థ అధికారులు రోడ్డు భద్రతపై తీసుకుంటున్న చర్యలతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగ పాల్గొని ప్రమాద రహిత డ్రైవర్లకు అవార్డులను..నగదు బహుహతి, ప్రశాంసపత్రాలను బహుకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రాధాన్యతను వివరించారు. సురక్షిత ప్రయాణంకు ఆర్టీసీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందన్నారు. గత కొన్నేళ్లుగా ప్రమాదాల రేటు తగ్గింపులో దేశంలోనే సంస్థ ప్రత్యేక గుర్తింపు పొందిందని చెప్పారు. రాష్ట్ర సిఎం ప్రత్యేక చొరవతో బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించారని చెబుతూ పలు డిపోలు లాభాల బాటలోకి రావడం శుభపరిణామన్నారు. క్షేత్రస్థాయిలో డిపో మేనేజర్లు, డివిఎంలు, ఆర్ఎంలు ప్రజల్లో ఆర్టీసీ ప్రయాణం వల్ల అవగాహన పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో తమ పిల్లల కోం ఉచిత, రాయితీ బస్‌పాస్‌లు తీసుకుంటున్న తల్లిదండ్రులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీలో ప్రయాణీంచే దిశగా వారిని చైతన్య పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. టిఎస్‌ఆర్టీసీకి ప్రజల్లో నుంచి స్థానం ఉందని రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత వహించిన డ్రైవర్లే గుర్తింపు పొందుతారన్నారు. ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర ముఖ్య భూమిక అంటూ వారని మంత్రి ప్రశంసించారు.

ప్రమాదాల నివారణకు సంస్థలో ప్రత్యేక చర్యలు:ఛైర్మన్, ఎండి

రోడ్డు ప్రమాదాల నివారణ వల్ల సంస్థకు ఎంతో లాభం చేకూరుతుందనే విషయాన్ని సిబ్బంది మరకూడదని టిఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. డ్రైవర్లకు ప్రశాంతత చాలా అవసరమని, ఇందుకోసం వారికి ప్రత్యేకంగా సంస్థలో రిఫ్రెష్ ట్రైనింగ్ ఇవ్వడంతోపాటు, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సంస్థలోని డ్రైవర్లకు టాన్స్‌పోర్టు అకాడమీ, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాలలో నిరంతరంగా ప్రత్యేక శిక్షణా తరగతులు తీసుకోవడం జరుగుతోందన్నారు. సురక్షితంగా డ్రైవింగ్ చేయడంలో డ్రైవర్‌లను కుటుంబసభ్యుల సహకారం కూడా చాలా అవసరమన్నారు. రోడ్డు భద్రతకు సంస్థ అత్యంత ప్రాధాన్యనిస్తోందని, ఈ క్రమంలో అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవింగ్ చేసిన సిబ్బంది, డిపో, రీజియన్, జోన్ల స్థాయిలో ముగ్గురిని, రాష్ట్రస్థాయిలో ముగ్గురిని ఎంపిక చేసి, వారికి ప్రోత్సాహక నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తుందని ఛైర్మన్ చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. రమణారావు మాట్లాడుతూ సంస్థలో ప్రమాద రేటు గణనీయంగా తగ్గడం గర్వించదగ్గ విషయమన్నారు. 2018 సంవత్సరంలో జీరో యాక్సిడెంట్ రేటు సాధించే దిశలో ఓ ఆశయంతో పని చేయాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతి ఏడాది సురక్షిత డ్రైవింగ్‌పై అవగాహన కల్పించే దిశలో అన్ని ఆర్టీసీ డిపోలలో బ్యానర్లు, పోస్టర్లతోపాటు కరపత్రాలను ముద్రించి పంచడమే కాక సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రహదారుల ప్రమాదాల నివారణే ధ్యేయంగా డ్రైవర్లు తమ విధి నిర్వహణ బాధ్యతల్ని పాటించాలని రమణరావు సూచించారు. ఈ సందర్భంగా ప్రమాద రహిత డ్రైవర్లక ప్రోత్సాహక నగదు బహుమతుల్ని మంత్రి, ఛైర్మన్, ఎండిలు అందజేసి వారిని అభినందించారు.

మురుగు నీటి శుద్ధికి ఇక్రిసాట్ కొత్త ప్రక్రియ

ఈ ప్రక్రియలోమురుగు నీటిని ఈ తేమ భూముల్లోకి ప్రవహింప చేస్తారు. ఇక్కడ శుద్ధి అయిన తరువాతనే ఆ మురుగు నీటిని చెరువులోకి , నదిలోకి, పంపిస్తారు.ఇసుక, కంకర, గులకరాళ్లు, మొక్కలు, ఇవన్నీ జహజంగానే మురు గునీటిలోని కాలువలను వడ బోస్తాయి.ఈ ప్రక్రియ జరగడానికి మూడు రోజులు పడుతుంది. ప్రక్షాళన పూర్తయిన తరువాత తేమ భూముల (వెట్ల్యాండ్) నుంచి శుద్ధి అయిన మురుగు నీటిని బయటకు పంపిస్తారు.

అధికజనాభాతో పాటు నగరీకరణ విస్తరించడంతో నీటి వనరులు చెత్తచెదారంతో నిండి మానవ వినియోగానికి పనికిరానివిగా తయారవు తున్నాయి. చెరువులు నదులు చెత్తకుప్పలు, మురి కినీటితో నిండి డంపింగ్ యార్డులుగా రూపుదాల్చు తున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఇం టర్నేషనల్ క్రాప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు చెందిన ఆరు తడి భూముల విభాగం (ఇక్రిసాట్) తేమభూ ముల నిర్మాణం (కనస్ట్రక్టడ్ వెట్ లాండ్స్) అనే నూతన ప్రకియకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రకియలో కొంత విస్తీర్ణంలో భూమిని తవ్వి అందులో కంకర, ఇసుక, మట్టి పొరలు పొరలుగా పేర్చుతారు. వీటి పై మొక్కలను నాటుతారు. కాలుష్యాలను గ్రహించ గలిగే మొక్కల జాతులనే దీని కోసం ఎంపిక చేస్తారు. ఈ ప్రక్రియలోమురుగు నీటిని ఈ తేమ భూముల్లోకి ప్రవహింప చేస్తారు. ఇక్కడ శుద్ధి అయిన తరువాతనే ఆ మురుగు నీటిని చెరువులోకి , నదిలోకి, పంపిస్తారు.ఇసుక, కంకర, గులకరాళ్లు, మొక్కలు, ఇవన్నీ జహజంగానే మురు గునీటిలోని కాలువలను వడ బోస్తాయి.ఈ ప్రక్రియ జరగడానికి మూడు రోజులు పడుతుంది. ప్రక్షాళన పూర్తయిన తరువాత తేమ భూముల (వెట్ల్యాండ్) నుంచి శుద్ధి అయిన మురుగు నీటిని బయటకు పంపిస్తారు. ఈ విధానం వల్ల చెరువులు, నదుల్లోని నీటి నాణ్యత అభివృద్ధిచెందుతుందని ప్రాజెక్టు పరిశోధకులు వెల్లడించారు, హైదరాబాద్ నగరంలోనే రోజూ 1450 మిలియన్ లీటర్ల మురుగు నీరు విడుదల అవుతోంది అయితే సూయెజ్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్ల వల్ల సగానికి సగం మాత్రమే శుద్ధి జరుగుతోంది. ఎలాంటి శుద్ధి జరగని మురుగు నీరు చాలా వరకు చెరువుల, నదుల్లోని ముఖ్యంగా మూసీ నదిలోకి మళ్లుతోంది. రాష్ట్ర రాజధాని కన్న మిగతా ప్రాంతాల్లో ఈ పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్రం



లోని 72 అర్బన్ నగరాల్లో, 8600 కన్నా ఎక్కువ గ్రామ పంచాతీల్లో సూయేజ్ ట్రిట్‌మెంట్ ప్లాంట్లు లేవు. దీని వల్ల మురుగు నీరు మంచినీటి వనరులను కలుషితం చేస్తోంది. ఫలితంగా నేల మీద భూగర్భ జలవనరులు, జలచరాలు కాలుష్యం బారిన పడుతున్నాయి. ఇప్పుడు ఇండియా, ఐరోపా యూనియన్ ప్రాజెక్టులో భాగంగా మురుగునీటిని శుద్ధిచేయడం కొసం 30 తేమ భూములను (కనస్రక్టెడ్ వెట్‌లాండ్) దేశ వ్యాప్తంగా నిర్మించింది. ఇందులో 3 తెలంగాణలో నిర్మాణమయ్యాయి. ఈ తేమ భూములను సరైన అనువైన ఆ కృతిలో నిర్మిస్తే కలుషిత పదార్థాల వడపోత చక్కగా జరుగుతుంది. ప్రస్తుతం వ్యర్థజలాల ను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. అది చాలా ప్రమాదకరం ఈ తేమ భూములను ఆరు బయలు ప్రాంతల్లో చెరువుల దగ్గర నిర్మి ంచ వచ్చునని ఇక్రిసాట్ ఆసియా రీసెర్చి ప్రోగ్రాం డైక్టర్ సుహస్ పి. వణి పేర్కొన్నారు. ఎక్కడయితే అక్రమంగా మురుగు నీటి చెరువుల్లోకి విడిచి పెడుతున్నారో అక్కడ నీటిని నిర్మిస్తే ఫలితం ఉంటుంది. ఇప్పుడు వెట లాండ్ నిర్మాణానికి ఒక మీటరు లోతు ,20 మీటర్ల పొడవు ,వెడల్పున గుంతను తవ్వాలి. ఇవే కొలతలతో చెరువులను నిర్మిస్తే శుద్ధి అయిన మురుగు నీటిని నిల్వ చేయవచ్చు.

మురికి కూపంగా మూసీనది.

వ్యర్థాలు, పారిశ్రమిక కలుషిత జలాలతో మూసీనది మురికి కూపంగా వర్ధిల్లుతోంది. గుజరాత్ లోని సబర్మతి నది తరహాలో.మూసీని ప్రక్షాళన చేస్తామని రాష్ట్రప్రభుత్వం చేసిర ప్రకటన ఆచరణ రూప ందాల్చడం లేదు. మూసీ వంటి జలవనరుల ప్రక్షాళన కోసం రూ. 1200కోట్లలో ప్రణాళిక తయారైంది. అలాగే తీరప్రాంత అభివృద్ధి, సుందరీకరణ కోసం రూ. 3 వేల కోట్లతో ప్రణాళిక తయారైంది. ఈ ప్రణాళికలు అలాగే కాగితాల పై ఉంటున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంటు కార్పొరేషన్ ను ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ఈ నది వెంబడి కూరగాయలు, ఆకుకూరలు, మూసీ కలుషిత నీటితోనే పండిస్తున్నారు.ఈ కూరగాయలను తింటే ఎలాంటి వ్యాధులు దాపురిస్తాయో అందరికే తెలిసిందే నగరంలో మూసీనది ప్రవేశించే లంగర్ హౌజ్ బాపూఘాట్, ప్రాంతం నుంచి పురానా పూల్, ముస్లీం జంగ్ బ్రిడ్జి, నయాపూల్, చాదర్ ఘాట్ వరకు డంపింగ్ యార్డుగా మూసీనది కనిపిస్తోంది. దేశంలోని అత్యంత కలుషిత నదుల్లో మూసీ నాలుగోస్థానంలో ఉండడం గమనార్హం. హైదరాబాద్ పరిధిలో నదిలో టీ డి ఎస్ (టోటల్ డిసాల్వ్‌డ్ సాలిడ్స్), బీఒడి (బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్)లు ప్రమాదకర స్థాయిలో చేరుతున్నాయి. వ్యర్థ రసాయనాలు అత్యధిక శాతం కలియడంతో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (సీఒ డి) కూడా బాగా పెరిగి పోయింది. మూసీ నదిలో కాలుష్య స్థాయి ప్రమాదకరంగా పెరిగిందని కాలుష్య నియంత్రణ మండలి (పి సి బి) ఇటీవలి నికేదిక వెల్లడించింది. మూసీ నది కలుషిత జలాల కారణంగానే 2005 నుంచి కూరగాయల సాగు తగ్గుతూ వస్తోంది మిగిలిన స్వల్ప పరిమితిలో ఆ వ్యర్థ జలాలతోనే కూరగాయలు సాగుచేస్తున్నారు. మూసీ నది ఒడ్డున పీర్జాదిగూడ, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో పంటలు సాగవుతున్నాయి. అయితే నీటివనరులు రానురాను అదృశ్యం కావడంతో వర్షాధార వ్యవసాయ భూముల్లో వ్యవసాయం దెబ్బతింటోంది. ఇటువంటి వర్షాధార వ్యవసాయ భుములు 2005లో 72.817 హెక్టార్ల వరకు ఉండగా ఇప్పుడు సగానికి సగం అంటే 37.908 హెక్టార్లకు తగ్గాయి. అంటే దశాబ్దకాలంలో 52శాతం దిగజారడం విపరీత పరిణామం.

-వార్త రీసెర్చ్ డెస్క్

ఈ నెల 27న అఖిలపక్ష సమావేశం: మందకృష్ణమాదిగ

ఎస్సీవర్గీకరణపై భవిష్యత్తు కార్యాచరణ

అడ్డగుట్ట,జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్,మంత్రులు కేటీఆర్, హరిశ్‌రావులపై గతంలో నాన్‌బేయిలబుల్ కేసులు నమోదు అయ్యాయి. వారిపై డుమ్మీ కేసులు, తగలబెట్టిన కేసులు, విధ్వంశం కేసులు, హత్య కేసులు నమోదు చేశారు. వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్తాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ ప్రభుత్వాన్ని ప్రశించారు. బుధవారం సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన సందర్బంగా ఏరా ్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జేఏసి చైర్మన్ కోదండరామ్‌లాంటి వారికి, తనకు రాష్ట్రంలో పర్యటన చేసే స్వేచ్ఛ ప్రభుత్వం ఇవ్వడం లేదు. కానీ పవన్ కళా ్యన్ రాష్ట్రంలో తిరిగేందుకు అనుమతి ఇచా ్చరు. తమ కార్యకలాపాలను అపేందుకు, అడ్డుకునేందుకు పోలీసులను పెట్టారు. కానీ పవన్ కళ్యాన్ తిరిగేందుకు పోలీసులు రక్షణ ఇవ్వడం సరైంది కాదన్నారు. తెలంగాణలో కేసీఆర్ పునాదులు కదులు తున్నాయని, ఆ పునాదులను కాపాడుకునేం దుకు తెలంగాణలో పవన్ కళ్యాన్‌ను తిప్పుతు న్నారన్నారు. తెలంగాణలో కేసిఆర్ పాలన, ఆంధ్రలో చంద్రబాబు పాలన భాగుందని, పవన్ కళ్యాన్ చేసిన ప్రకటనలు హాస్యస్పందంగా ఉన్నాయన్నారు. పవన్ కళ్యాన్ సినిమా యాక్టర్ అని, ప్రజలు చూడడానికి వస్తున్నారు ఏమో కానీ ఓటు వేయడానికి కాదన్నారు. పిచ్చోళ్ల సంఘానికి పవన్ కళ్యాన్ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చట్టం అనేది ఒకరికి చుట్టంగా, మరొకరికి



బుధవారం సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నమందకృష్ణమాదిగ

అణిచివేసే విధంగా ఉండకూడదన్నారు. చట్టం అనేది అందరికి సమానంగా ఉండాలన్నారు. ఈ విషయంపై గవర్నర్ నర్సింహ్మాన్ నిస్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. తెలంగాణ కోసం కేసిఆర్ గతంలో 10 రోజులు అమరణ నిరాహారదీక్ష చేసినప్పుడు ఆయనపై ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. తాను ఎస్సీ వర్గీకరణ కోసం 48 గంటల దీక్ష అని ప్రకటించి 48 సెకండ్లు కాక ముందే తనపై 307 డుమ్మీ కేసు, తగులబెట్టిన కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. గతంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన మిలియన్ మార్చ్ ఘటనలో అత్యంత విధ్వంశం జరిగింది. ఆ సమయంలో ఐపిఎస్ అధికారి అకూన్ సబర్‌వాల్ విధ్వంశం సృష్టించిన తెలంగాణ జేఏసి నేతలపై, టిఆర్ఎస్ నేతలపై, కేసిఆర్‌ల్లపై కుట్ర డుమ్మీ, దౌర్జన్యం కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన ్న వాళ్లకు పోలీసు వ ్యవస్థ కొమ్ముకాస్తూ ఇతరులపై కక్ష్య తీర్చుకునే విధంగా మారద్దన్నారు. ప్రజా ఉద్యమాన్ని అణిచివేయాలని సిఎం కేసిఆర్ ప్రయత్నిస్తున్నాడన్నారు. తమకో న్యాయం, దొరలకో న్యాయం, దళితులకు మరొక న్యాయంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టవల్సి న కార్యచరణపై ఈనెల 27లోపు అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలతో భాగస్వామ్యం చేసి కార్యచరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమా ్మర్పీఎస్ నేతలు, ప్రముఖ నాయకులు, ప్రముఖ న్యాయవాధులు, మంద క్రిష్ణ మాదిగ అభిమానులు పాల్గొన్నారు.



బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దేవిప్రసాదరావు

ఉద్యోగులు ఇల్ల స్థలాల కోసం పోరాటం చేయాలి-దేవి ప్రసాదరావు పిలుపు

సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ఎపి ఎన్‌జివొలోని కొందరి నాయకత్వ లోపం వల్లనే గోపన్నపల్లెలో ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు రాలేదని తెలంగాణ రాష్ట్ర బెవరేజిస్ కార్పోరేషన్ చైర్మన్ జి.దేవిప్రసాదరావు ఆరోపించారు. ఉద్యోగులకు ఇళ్ళస్థలాల కోసం ప్రభుత్వం భూమిని కేటాయించినా పంచుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రూపొందించిన నూతన సంవత్స రం క్యాలెండర్‌ను బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. ఇళ్ళ స్థలాల కోసం ఉద్యోగులు, పెన్షనర్స్ ఐక్యంగా నిరంతరం పోరాటం చేయాలని, సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ ద ృష్టికి తీసుకువెళితే న్యాయం చేస్తారని ఆయన స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇక్కడ ఇళ్ళ స్థలాలు రావని, రెండు చోట్ల ఇవ్వడం సాధ్యంకాదని కాదన్నారు. తొలత హౌసింగ్ సోసైటిలో ఉన్న కోట్లాది రూపాయలకు రక్షణ కల్పించుకోవాలని, ఇళ్ళ స్థలాల కోసం ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం కోమరెల్లి మాట్లాడుతూ ఎపి ఎన్‌జివొ సభ్యులు, సంఘం నాయకుల మధ్య స్వార్థపూరిత విభేదాలు రావడం వల్ల రెండు దశాబ్దాలుగా స్థలాలు పంచుకోలేదని, జివొ నెంబరు 633 ప్రకారం ఉద్యోగ పదవీ కాలాన్ని బట్టి తిరిగి స్థలాలను పంపిణి చేయాలని, సీనియర్లకు (నేటి పెన్షనర్ల)కు స్థలాలు రాకపోవడం వల్ల అన్యాయానికి గురైనారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఎం జనార్ధన్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, నవనీతరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణంతో పునరావాసం

-మల్లన్న సాగర్ ముంపు నిర్వాసితులకు ముట్రాజ్‌పల్లిలో

-కొండపోచమ్మ నిర్వాసితులకు తున్కి బొల్లారంలో

-రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా సిద్దిపేట జిల్లాలో నూతన ఒరవడికి శ్రీకారం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సిద్దిపేట జిల్లాతో పాటు సరిహద్దులో ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నిర్మిస్తున్న అనంతగిరి, మల్లన్నసాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్లలో ముంపుకు గురువుతున్న నిర్వాసితుల కోసం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణాలతో రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతగిరిలో నిర్మిస్తున్న 3 టిఎంసిల అనం తగిరి రిజర్వాయర్‌లో సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం కొచ్చగుట్టపల్లి ముంపుకు గురువుతున్న విషయం తెలిసిందే!. ఈ క్రమంలో నిర్వాసితులకు సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి శివారు మెట్టుబండల వద్ద ఆర్అండ్ఆం (రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్)కాలనీ పేరిట డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు బుధవారం ఆయన శ ంకుస్థాపన చేశారు. 772 సర్వే నంబరులోని 12 ఎకరాల స్థలంలో 151 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 250 గజాల స్థలంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నారు. ముంపు గ్రామంలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయో అంతకంటే మెరుగైన వసతులతో కూడిన ఆర్ఆండ్ఆర్ కాలనీ నిర్మించనున్నారు. ఆర్ఆండ్ఆర్ కాలనీలో గుడి, బడి, రేషన్‌షాప్, ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్ వాడీ కేంద్రాలు, తాగునీరు, బస్సు సౌకర్యాలతో పాటు అందమైన సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో ముంపుకు గురువుతున్న ఏటిగడ్డ కిష్టాపూర్, వేములఘట్, కిష్టాపూర్, లక్ష్మాపూర్, తుర్క బంజేరుపల్లి, బ్రాహ్మణ బంజేరుపల్లి, మొగుళ్ల చెరువు తాండా, రాంపూర్ గ్రామాల నిర్వాసితులకు గజ్వేల్ నియోజకవర్గం ముట్రాజ్‌పల్లిలోని 330 ఎకరాల్లో పాత గ్రామాల్లాగానే ఆర్అండ్ఆర్ కాలనీల నిర్మాణాలకు త్వరలోనే శ్రీకారం చుట్టను



బుధవారం ముంపు గ్రామస్తుల కోసం నిర్మిస్తున్న ఆర్అండ్ఆర్ కాలనీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

న్నారు. అలాగే కొండపోచమ్మ రిజర్వాయర్‌లో ముంపుకు గురువుతున్న మామిడాల, బైలంపూర్, తానేదార్‌పల్లి, గ్రామాల నిర్వాసితులకు తునికి బొల్లారం సమీపంలో 200 ఎకరాల్లో ఆర్ఆండ్ఆర్ కాలనీలు నిర్మించడానికి మంత్రి హరీష్‌రావు తగు చర్యలు తీసుకుంటున్నారు. ముంపునిర్వాసితులకు ఆయా గ్రామాల్లో ఇంటి నష్టపరిహారం చెల్లించడంతోపాటు అదనంగా ఆర్ అండ్ ఆర్ కాలనీల పేరిట డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను నిర్మించి ఇస్తున్నారు. చట్టం ప్రకారం ముంపు నిర్వాసితులకు ఐఏవై కింద ఇల్లు మంజూరు చేయాల్సి వుంటుంది.

కానీ సర్కారు బాధితులకు న్యాయం చేయడానికి రూ.5.4 లక్షల తో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఆర్ ఆర్ కాలనీ పేరిట నిర్మించి ఇస్తుంది. మొత్తం మీద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాల్లో ముంపుకు గురువుతున్న నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీలు నిర్మించడానికి చర్యలు చేపట్టడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

29న వేలాది మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులతో రాష్ట్ర స్థాయి సదస్సు: ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 24 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండు లక్షల 20 వేల మంది ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న నగరంలో వేలాది మందితో రాష్ట్ర స్థాయి సదస్సు ను నిర్వహిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.క ృష్ణయ్య తెలిపారు. ఔట్‌సోర్సి ంగ్ విధానాన్ని కాంట్రాక్ట్ విధానంగా మార్చాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి న్యాయపరమైన విధానాలు అడ్డువస్తున్నందున అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. బుధవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ క ృష్ణ తదితరులతో కలిసి ఆర్.క ృష్ణయ్య మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని, అసలు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ అనే పదం ఉండదని కెసిఆర్ ఇచ్చిన హామీ ఇచ్చిన ప్రకారం హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సి ంగ్ విధానం ద్వారా థర్డ్‌పార్టీ కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, పైగా వారికి వచ్చే తక్కువ వేతనంలో కోత విధించి వారి శ్రమశక్తిని దోచుకుంటున్నారని, కొంత మంది నిరుద్యోగుల వద్ద డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇస్తున్నారని, వారికి వచ్చిన జీతంలో అడ్డు అదుపు లేకుండా దోపిడి చేస్తున్నారని, ఉద్యోగుల పొట్టలు కొట్టి కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు కోట్లాది రూపాయలు దండుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. దీంతో ఉద్యోగులు తమ కుటుంబాలను పోషించు కోలేక అర్థాకలితో పస్తులు పడుకోబెడుతున్నారని ఆర్.కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటకైనా ప్రభుత్వం ఔట్‌సోర్సి ంగ్ విధానాన్ని రద్దు చేసి జిహెచ్‌ఎంసి ద్వారా డైరెక్ట్‌గా వీరిని కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకుంటే కొంత మేరకు వీరి కష్టాలు తీరుతాయని, థర్డ్‌పార్టీ వీరి కష్టాన్ని దోచుకోకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులతోపాటు డైలీవేజ్, పార్ట్ టైం, ఎన్ఎంఆర్, కాంటిన్‌జెన్స్ తదితర ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేవంలో సంఘం నాయకులు జిల్లపల్లి అంజి, ఎస్.రామలింగం, భూపేష్‌సాగర్, ఎంఎల్ భార్గవ్, తిరుమలగిరి అశోక్, మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డేంజరస్ సెల్ఫీ

వేగంగా వస్తున్న రైలు ముందు సెల్ఫీకి యత్నం

హైదరాబాద్,జనవరి 24, ప్రభాతవార్త:యువతకు సెల్ఫీ పిచ్చి ముదిరి పాకానపడింది. సెల్ఫీకోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్నారు. తాజాగా నగరంలో ఓ యువకుడు వేగంగా వస్తున్నా.. ఎంఎంటీఎస్ రైలు ముందు సెల్ఫీ వీడియో తీసుకునేందుకు ప్రయత్నించాడు. అత్యంత వేగంగా వస్తున్నా రైలు ముందుసెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించాడు, ఈ క్రమంలో రైలు అతని తలను డీకోంది. దీంతో ఆ యువకుడు అమాంతం తాన మోబైల్‌ఫోన్‌తో పాటు అతను ఎగిరిపడ్డాడు. ఈ ఘటనలో ఆయువకుడి తలకు, చేతికీ తీవ్రగాయాలయ్యాయి. కాగా అతను ప్రస్తుతం లింగంపల్లిలోని ఓ హాస్పటల్‌లో చికిత్స పోందుతున్నాడు. సోషల్‌మీడియాలో లైకులు, కామెంట్ల కోసం, అత్యంత ప్రమాదకరమైన రీతిలో సెల్ఫీలు తీసుకోవడానికి యువత వెనుకాడటం లేదు. ఎతైన గుట్టలు,వేగంగా వస్తున్న రైళ్ల ముందు సైతం సెల్ఫీ లు దిగుతు ప్రమాదాల బారిన పడుతున్నారు. కోన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం పోగోట్టు కుం టు న్నారు. ఆయిన యువతలో మార్పురావడం లేదు.

నకిలీ ధ్రువపత్రాలు సృష్టిస్తున్న ముఠా అరెస్టు

హైదరాబాద్,జనవరి 24, ప్రభాతవార్త:నగరంలో నకిలీ జనన, మరణ ధ్రువపత్రాలను సృష్టిస్తున్నా 13మంది సబ్యుల ముఠాను అరెస్టు చేసినట్లు రాచకొండ సిపి మహేష్‌బగవత్ మీడియాకు తెలిపారు. అరెస్టు అయిన వారిలో సబ్‌రిజిస్ట్రార్లు, జీహేచ్‌ఎంసీ సిబ్బంది,హెల్త్‌అసిస్టెంట్స్,మీసేవ నిర్వాహకులు,డేటాఎంట్రీ ఆపరేటర్లు,ఎజేంట్లు ఉన్నారని పేర్కోన్నారు. పరారీలో ఉన్న మరో 14 మంది ఏజేంట్ల కోసం గాలింపు కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. అంతే కాకుండా నకిలీ ధృవపత్రాలు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

ఈ ముఠా నకి లీ ధృవపత్రాలు కావల్సిన వారిని టార్గెట్ చేసుకో ని, ఎజేంట్లతో ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తువి క్రయిస్తున్నారు. ప్రవేటు ఆస్పత్రిలో పుట్టకపో యినా..అక్కడే జన్మించినట్లు నకిలీ సర్టిఫికెట్లను సృష్టించారు.

ప్రధాని మోడీ ప్రసంగాన్ని స్వాగతించిన చైనా

చైనా మీడియాలో మోడీకి అత్యధిక ప్రాధాన్యం



న్యూఢిల్లీ,జనవరి 24: ప్రపంచ ఆర్థికవేదిక ప్లీనరీ సదస్సు లో ప్రధానమంత్రినరేంద్రమోడీ చేసినప్రసంగాన్ని చైనా స్వాగతించింది. ఉగ్రవాదం, పరిరక్షణ విధానం రెండింటినీ సమాంతరంగా ప్రస్తావించారని కొనియాడింది. ఈ రెండు కూడాప్రస్తుతం ప్రపంచ దేశాలకు ప్రమాదకరమని చైనా అభివర్ణి ఇంచింది. దావోస్ ప్రసంగంలోమోడీ మాట్లాడుతూ ఉగ్రవాదం, పరిరక్షణ తత్వం రెండూ కూడా ప్రమాదకరమైనవేనని వెల్లడించినసంగతి తెలిసిందే. అంతర్జాతీయకరణలో భారత్ ఇతర దేశాలతో పరస్పర సహకారం అందించుకునేందుకు పూర్తి సహకారం ఇస్తుందని, భారత్ ఆసక్తి ఉందని మోడ ప్రసంగం స్పష్టంచేసింది. ఈరెండుఅంశాలు కూడా ఉగ్రవాదం,లేదా వాతావరణ మార్పులకంటే తక్కువ ప్రమాదకరమైనవి ఏమీకాదని అన్నారు. చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి హువా చున్‌యింగ్ మోడీ ప్రసంగాన్ని ప్రస్తుతించారు. అంతేకాకుండా చైనా భారత్‌తో ను ఇతర దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధమేనని, అంతర్జాతీయకరణ విధానాన్నిమరింత పటిష్టంచేస్తే అన్ని దేశాలయు లబ్ధిచేకూరుతుందని హువా అన్నారు. చైనా అధికార మీడియా మోడీప్రసంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిన దరిమిలా హువా తన అభిప్రాయాలను వెల్లడించారు. గ్లోబల్‌టైమ్స్ వంటి విశేష ప్రాచుర్యం కలిగిన పత్రికలు కూడా ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు లో మోడీ ప్రసంగిస్తున్న ఫోటోను సైతం ప్రసంగించింది. చైనాభారత్‌లకు అనేక అంశాల్లో పోలిక ఉన్నదని హువా అన్నారు. భారత్ తోపాటు ఇతర అన్నిదేశాలతోను చైనా కలిసి పని చేస్తుందని అన్నారు. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే అంతర్జాతీయకరణ పటిష్టతకు చైనా పరస్పర సహకారానికి ముందుంటుందన్నారు. చైనాభారత్ లమధ్య ఉన్న అభిప్రాయబేధాలను పరస్పరం పరిష్కరించుకునేందుకు చర్చలు జరుపుతూ ద్వైపాక్షిక బంధాలను అభివృద్ధిచేసుకోవాలని అన్నారు. మోడీ తనప్రసంగంలోమూడు ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూప్రపంచీకరణ కుచించుకుపోవడం, ఉగ్రవాద,వాతావరణ అంశాలను ప్రస్తావించారు.

తెలంగాణ రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నిరుద్యోగం: ప్రొఫెసర్ కాశీం

విద్యార్థుల విరోచిత పోరాటం వల్లే తెలంగాణ వచ్చింది

చిక్కడపల్లి, జనవరి 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నిరుద్యోగం ఉందని ప్రొఫెసర్ కాశీం ఆందోళన వ్యక్తం చేశారు. బుధ వారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ యువజన సమాఖ్య ప్రథమ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాశీం మాట్లాడారు. తెలంగాణలోని విద్యార్థి యువజన సకల జనుల విరోచిత పోరాటం ఫలితంగా దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని, కానీ నాలుగున్నరకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల్లో ఉద్యమం పోసుకుందని, తెలంగాణ వస్తే మననీళ్ళు నిధులు వస్తాయని విద్యార్థులు తమ ప్రాణాలను తెగించి కొట్లాడి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. కానీ నేడు తెలంగాణలో కరువు, నిరుద్యోగం, వెక్కిరిస్తూనే ఉన్నాయని విమర్శించారు. మూతపడ్డ పరిశ్రమలను తెరిపించి ఉపాధి కల్పిత్తారనుకున్న ఆశలు ఆడియాశలే అని అన్నారు. నేటికి స్వరాష్ట్రంలో ఆకలిచావులు, రైతు ఆత్మహత్యలు ఆగిపోలేదని, ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కులవివక్ష, నిర్బందం, పోలీసు కేసులు నిత్యకృత్యమైనాయని, ఇది కెసిఆర్‌కు బంగారు తెలంగాణ లాగానే కనిపిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజ, నలమాస కృష్ణ, వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దావోస్‌లోనూ అన్నదాత ఆలోచనే

-కరువు నియంత్రణ, ఎరువుల ఆదా ఉత్పత్తులపై దృష్టి..

-ఉత్పత్తులకు ప్రయోగశాల ఏర్పాటు..

-యూపిఎల్ గ్లోబల్ సిఇఒతో ఏపి సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి24 ప్రభాతవార్త: రైతన్నకు ఉపకరించే ఉత్పత్తులు, ఉపకరణాల తయారీ సంస్థలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన దావోస్ పర్యటనలో దృష్టి పెట్టారు. భూమిలో నీటిని గ్రహించి ఆ నీటిని కరువు సమయంలో తిరిగి విడుదల చేసే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఎకరం విస్తీర్ణంలో 2వేల లీటర్ల నీటిని గ్రహించే సామర్థ్యం గల ఈ తరహా ఉత్పత్తులను యూపీఎల్ లిమిటెడ్ సంస్థ తయారు చేస్తోంది. ఇది సాగునీటి వినియోగంలో సరికొత్త విప్లవాన్ని తీసుకురావనుంది. కరువును నియంత్రించేందుకు దోహదం చేయడమే కాకుండా, 30శాతం నుంచి 40శాతం వరకు ఉత్పాదకత పెంచగలదని అంచనా. అలాగే భారీ వర్షాల సమయంలో భూమిపై జల్లిన ఎరువులు కొట్టుకుపోయి వృధా కాకుండా సంరక్షించే మరో ఉత్పత్తిని సైతం యూపీఎల్ సంస్థ రూపొందించింది. దీంతో 30శాతం ఎరువుల వినియోగం తగ్గుతుందని తయారీ సంస్థ చెబుతోంది. వ్యవసాయ ఉపకరణాలు, ఉత్పత్తులకు పేరుగాంచిన యూపీఎల్ సంస్థ గ్లోబల్ సీఈవో జై షరోఫ్‌తో బుధవారం ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, సమర్థ నీటి నిర్వహణ చేపట్టడం, వ్యవసాయ వ్యయ భారాన్ని నియంత్రించడం, ఉత్పాదకత పెంచడం తమ సంస్థ లక్ష్యాలని ఈ సందర్భంగా జై షరోఫ్ ముఖ్యమంత్రికి వివరించారు. తైవాన్ సైనిక సహకారంతో డ్రోన్ టెక్నాలజీని అభివృద్ధి కార్యక్రమాలను యూపీఎల్ సంస్థ ప్రతినిధులకు తెలిపిన ముఖ్యమంత్రి ఏపీని ఒక పర్యాయం సందర్శించాలని, తమ ఉత్పత్తులకు ప్రయోగశాల చేసుకోవాలని సూచించారు.

అక్కడ స్మార్ట్ క్యాంపస్.. ఇక్కడ స్మార్ట్ ఏపీ..

నవ్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ సుబ్రా సురేష్‌తోనూ ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. సింగపూర్‌లోని తమ వర్శిటీ క్యాంపస్‌ను స్మార్ట్ క్యాంపస్‌గా తీర్చిదిద్దుతామన్నాని ముఖ్యమంత్రికి వివరించిన సుబ్రా సురేష్. ఇప్పటికే 60శాతం ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. వర్శిటీలో అంతర్గత రవాణా యావత్తూ ఎలక్ట్రికల్ వాహనాలేనని, 35శాతం ఇంధనం ఆదా అవుతోందని సుబ్రా సురేష్ వెల్లడించారు. తమ క్యాంపస్ ప్రపంచంలోనే అత్యుత్తమ ఎకో ఫ్రెండ్లీ క్యాంపస్‌గా అభివర్ణించారు. తమ బెస్ట్ ప్రాక్టిసెస్‌ను పరిశీలించడానికి ఈసారి సింగపూర్ పర్యటనలో ఒకసారి నవ్యాంగ్ క్యాంపస్‌ను సందర్శించాలని ముఖ్యమంత్రిని సుబ్రా సురేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్ మొత్తాన్ని స్మార్ట్ రాష్ట్రంగా మార్చాలని భావిస్తున్నట్టు సుబ్రా సురేష్‌కు ముఖ్యమంత్రి చెప్పారు. ఇ ప్రగతి, రియల్ టైమ్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు, ఆరు వేలకు పైగా వర్చువల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు, డ్రోన్ల వినియోగం, క్లౌడ్ హబ్ పాలసీ, 20వేలకు పైగా సీసీ కెమెరాల వినియోగం గురి ంచి ముఖ్యమంత్రి చెప్పారు.



యుపిఎల్ గ్లోబల్ సిఇఒతో ముఖ్యమంత్రి చంద్రబాబు

బ్లాక్ చైన్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటుకు కృషి..

బ్లాక్‌చైన్ టెక్నాలజీకి చెందని ఎథేరియం వ్యవస్థాపకుడు జో లుబిన్ ముఖ్యమంత్రిని కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా విశ్వవిద్యాలయంలో బ్లాక్ చైన్ టెక్నాలజీ సంస్థను ఎథేరియం రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నెలకొల్పితే బావుంటుందని జో లుబిన్‌కు ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. భారతదేశంలో ఎక్కడా కూడా బ్లాక్ చైన్ టెక్నాలజీ కోర్సు లేదని, రాష్ట్రంలో ఏదైనా విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకుని మూడు నెలల కోర్సు ప్రారంభించవచ్చని చెప్పారు. ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ వచ్చే వారం న్యూయార్క్‌లో పర్యటించినప్పుడు ఎథేరియం కార్యాలయాన్ని సందర్శిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

-హెచ్‌పీ త్రీడీ ప్రింటింగ్ హెడ్‌తో భేటీ

అలాగే హెచ్‌పీ త్రీడీ ప్రింటింగ్ హెడ్ స్టీఫెన్ నిగ్రోతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. సంస్థ ప్రతినిధులు మెటల్ గేర్ వీల్ తయారీ, త్రీడీ ప్రింటింగ్ విధానంపై ముఖ్యమంత్రికి ప్రదర్శన ఇచ్చారు. ఇప్పటికే వైజాగ్ మెడ్‌టెక్ జోన్‌లో నూతన తరం త్రీడీ ప్రింటింగ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. హెచ్‌సీ సంస్థ తమ సెంటర్లను ఏపీలో విరివిగా ఏర్పాటు చేసి ప్రజలకు త్రీడీ ప్రింటింగ్ అనుభూతిని తెలియజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు రెండు నెలల్లో తన భారత పర్యటనలో భాగంగా అమరావతి వస్తానని వెల్లడించిన స్టీఫెన్, ఏపీలో త్రీడీ ప్రింటింగ్‌సెంటర్ ఏర్పాటు విషయమై హెచ్‌సీ భారత్ సీఈవోతో సంప్రదిస్తానని మాటిచ్చారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి బృందంలో ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, సీఎం ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో జాస్తి కృష్ణకిషోర్, పరిశ్రమలశాఖ కార్యదర్శి సాల్మన్ అరోకియా రాజ్, వ్యవసాయ సలహాదారు టి.విజయ్‌కుమార్ ఉన్నారు.



బుధవారం సిఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలయ్య

బాబు కుర్చీలో బాలయ్య

హిందూపురంలో పరిశ్రమల అభివృద్ధిపై..

అమరావతిలో ఉన్నతాధికారులతో బాలయ్య సమీక్ష

హిందూపురం, జనవరి 24 ప్రభాతవార్త: హిందూపురం ప్రాంతాన్ని రాబోయే ఆరు నెలల్లో పారిశ్రామికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఇటీవల నియోజకవర్గ పర్యటనలో ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ ప్రకటించిన నేపథ్యంలో బుధవారం రాజధాని అమరావతిలో ఆయన ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సిఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పరిశ్రమలశాఖ రాష్ట్ర కమిషనర్ సిద్ధార్థజైన్, ఎపిఐఐసి ఛైర్మన్ కృష్ణయ్య, స్కిల్ డెవలప్‌మెంట్ సిఇఒ మొదలగువారు హాజరయ్యారు. బాలకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి ఎన్‌టిఆర్ హిందూపురం ఎంఎల్‌ఎగా ప్రాతినిథ్యం వహించిన తొలినాళ్లలోనే తూమకుంటలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిశ్రమల రాక మందగించిందని ఇప్పుడు నీటి సదుపాయం కల్పించేందుకు గొల్లపల్లి నుంచి ప్రత్యేక పైపులైన్‌తో అనుసంధానం చేయనున్నామని చెప్పారు. బెంగళూరు విమానాశ్రయం వందకిలోమీటర్ల లోపు దూరం ఉండడం, జాతీయ రహదారి దగ్గరగా ఉండడం పరిశ్రమల అభివృద్ధికి చక్కటి అవకాశం అని స్పష్టం చేశారు. యువతకు ఉపాధి కల్పన పెద్దఎత్తున చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణతో మెరుగుపరుస్తామన్నారు. ఇందుకు అవసరమైన సహకారం అధికారులు అందివ్వాలని ఆయన కోరారు.

బాబు కుర్చీలో బాలయ్య: రాష్ట్ర రాజధానిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నందు ఉన్నతాధికారులు, మంత్రులతో చంద్రబాబునాయుడు తరచూ సమీక్షలు నిర్వహించే చోట హిందూపురం ఎంఎల్‌ఎ, సిఎం బావమరిది నందమూరి బాలకృష్ణ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం హాట్‌టాపిక్‌గా మారింది. సిఎం దావోస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఎం ఆశీనులయ్యే కుర్చీలో బాలయ్య కూర్చుని సమావేశం జరపడం విశేషం.

ఉత్తమ విధానాల అధ్యయన బాటలో బల్దియా అధికారులు

హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: దేశంలోని పలు మునిసిపల్ కార్పోరేషన్లు, మున్సిపాలిటీల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసేందుకు జిహెచ్‌ఎంసి అధికారులు వివిధ నగరాల్లో పర్యటిస్తున్నారు. ఆయా నగరాల్లో వ్యర్థపదార్థాల నిర్వహణ, పరిపాలన సంస్కరణలు, స్వచ్ఛ కార్యక్రమాలలో చేపట్టిన వినూత్న విధానాలను స్వయంగా విధానాలను స్వయంగా తెలుసుకోవడానికి కింది స్థాయి సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ కమిషనర్, మేయర్ వరకు దేశంలోని వివిద నగరాలను సందర్శించే విధానం గత ఆరు నెలల నుంచి జోరుగా సాగుతుంది. మున్సిపల్ పరిపాలన, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై జరిగిన సదస్సులకు కూడా విధిగా జిహెచ్‌ఎంసి అధికారులు హాజరవుతున్నార. అయితే గతంలో కేవలం కమిషనర్, అదనపు స్థాయి అధికారులు మాత్రమే హాజరయ్యేవారు. దీనికి భిన్నంగా ఎస్‌ఎఫ్‌ఏ, ఏఇల స్థాయి నుంచి మెడికల్ అధికారుల, డిప్యూటీ కమిషనలను కూడా వివిధ నగరాలకు అధ్యయనానికి పంపించే విధానాన్ని కమిషనర్ ప్రవేశపెట్టారు. కేవలం స్వచ్ఛ్ భారత్ మిషన్ స్వచ్ఛత సంబంధిత అంశాలపై నిర్వహించే సదస్సులు, అధ్యయనానికి గత సెప్టెంబర్ 29 నుంచి జనవరి 23వ తేది వరకు 40 మందికిపైగా అధికారులు దేశంలోని పలు నగరాలను సందర్శించారు.

తాజాగా అదనపు కమిషనర్ మనోహర్, జోనల్ కమిషనర్ భారతి హోలికేరి, హరిచందన, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరుల బృందం జనవరి 23వ తేది నుంచి ఇండోర్ నగరంలో పర్యటించారు. 2017 స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో దేశంలోని పరిశుభ్ర నగరంగా ఇండోర్ నగరాన్ని స్వచ్ఛ్ సర్వేక్షణ్ ప్రకటించింది. అత్యంత పరిశుభ్రనగరంగా ఎంపికవ అవడానికి ఇండోర్ మున్సిపాలిటీ చేపట్టిన కార్యక్రమాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ, స్వచ్ఛ్ ఇండోర్‌లో ఇండోర్ నగర పౌరుల భాగస్వామ్యం తదితర అంశాలను ఈ అధికారుల బృందం స్వయంగా పరిశీలించడంతో పాటు స్థానికుల అభిప్రాయాలను నేరుగా స్వీకరించడం, ఇండోర్ మున్సిపల్ అధికారులతో సమావేశమై విజయానికి చేపట్టిన వ్యూహాలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. స్వచ్ఛ కార్యక్రమలపై అందే ఫిర్యాదుల పరిష్కారంతో అగ్రస్థానంలో ఉన్న వడోదర నగరం, గార్బేజ్ తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేయడంలో ఆదర్శంకగా నిలిచిన మైసూర్‌నగరం, స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాలపై జరిగిన వర్క్‌షాప్‌లకు హాజరు కావడానికి న్యూఢిల్లీకి, భవన నిర్మాణ వ్యర్థాల నుంచి ఇటుకలు, ఫీవర్ బ్లాక్‌లు, ఇసుక తయారు చేసి సి అండ్ డి ప్లాంట్ ఉన్న నాగ్‌పూర్, న్యూఢిల్లీలోనూ, కల్లకత్త, ముంబాయి తదితర మున్సిపల్ కార్పోరేషన్‌లలో ఎల్‌ఇడి లైటింగ్‌లపై న్యూఢిల్లీ, విశాఖపట్టణంలోనూ అమృత్‌సర్ ప్రాజెక్టు అధ్యయనం చేయడానికి స్వర్ణ దేవాలయంలో అధికారులు పర్యటించారు.

ఆయా నగరాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలను అధ్యయనం చేసి వాటి కంటే మరింత మెరుగైన విధానాలను జిహెచ్‌ఎంసిలో అమలు చేయడంలో సఫలీకృతమవుతున్నారు. ముఖ్యంగా వ్యర్థపదార్థాల నిర్వహణ, స్వచ్ ్ఛ కార్యక్రమాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం, ఒక్క రూపాయి భారంలేకుండా గ్రేటర్‌లో ఎల్‌ఇడి లైట్‌ల ప్రాజెక్టు నిర ్వహణ, భవన నిర్మాణ వ్యర్థాల ప్లాంట్ల ఏర్పాటు. బస్తీ దవాఖానాల ఏర్పాటు, కార్పోరేట్ సోషల్ రెస్పాని ్సబులిటిలో భాగంగా షీ టాయిలెట్ల ఏర్పాటు ఇలా ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి సమర్థవంతంగా అమలు చేయడంలో జిహెచ్‌ఎంసి విజయం సాధించింది. అయితే బల్దియా చేపట్టి అమలు చేస్తున్న ఎన్నో కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ్ భారత్ మిషన్ దేశ వ్యాప్తంగా అమలు చేయాలని అని మున్సిపల్ సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. దీనితో పాటు జిహెచ్‌ఎంసి స్వచ్ఛత, పన్ను వసూళ్లు, డస్ట్‌బిన్‌ల పంపిణీ, స్వచ్ఛ్ ఆటోట్రాలీల నిర్వహణ, ఓపెన్ గార్బేజ్ పాయింట్ల ఎత్తివేత, రంగోలి ఏర్పాటు, స్వచ్ఛ్‌దూత్, మస్కిటో యాప్‌లు, తడి, పొడి చెత్త వేర్వేరు చేసే వారికి లక్ష రూపాయల నగదు బహుమతి, నగరంలో హరితహారం, రూ.5లక్షల భోజనం తదితర కార్యక్రమాలను అధ ్యయనం చేయడానికి ప్రతి వారం జిహెచ్‌ఎంసి దేశంలోని ఏదో ఒక నగరం నుంచి అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం సందర్శింస్తుంది. ప్రధానంగా గ్రేటర్‌లో విజయవంతంగా నడుస్తున్న డ్రై రిసోర్స్ కేంద్రాలను కూడా దేశంలోని ఇతర మున్సిపాలిటీలకు అధ్యయన అంశంగా మారింది.

వైఎస్సార్సీ 'మంత్రులు' వైదొలగాలి

ఫిరాయించినవారికి పదవులు తగదు, టిడిపి తీరును తప్పపట్టిన బిజెపి

అమరావతి, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: తమ పార్టీ తరపున విజయం సాధించి, తెలుగుదేశం పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యులకు ఏకంగా రాష్ట్ర మంత్రివర్గంలో చోటుకల్పించడం దారుణమంటూ వాపోతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న భారతీయ జనతా పార్టీ నుంచి ఊహించని మద్ధతు లభించింది. బిజెపి, వైసీపీ దగ్గరవుతున్నాయన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలోనే జరిగిన ఈ సంఘటన ఆసక్తికరంగా మారింది. బుధవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో ప్రతిపక్షనేత ఛాంబర్లో శాసనసభ ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌తోపాటుగా ఆ సంఘంలో సభ్యులైన బిజెపి శాసనసభాపక్ష నేత పెన్మత్స విష్ణుకుమార్‌రాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గంలో ప్రతిపక్షపార్టీ నుంచి గెలిపొందినవారు కూడా ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రి పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి చెబితే ఆశపడి అధికార పార్టీలోకి కొందరు ఎమ్మెల్యేలు ఫిరాయిస్తే ఫిరాయించారుగాని, వారు మంత్రి వర్గంలో కొనసాగడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యేలు ఫిరాయించారంటే అది వేరే విషయమని, ఫరాయించినవారిని మంత్రులుగా చేయడం తగదని, వారు కూడా ఆ పదవుల్లో కొనసాగడం సరైందికాదని విష్ణుకుమార్‌రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంత్రులుగా ఉన్నవారు తమకు ఆ పదవులు కావాలంటే, రాజీనామా చేసి, ఎన్నికల్లో పోటీచేసి గెలుపొందాలని సూచించారు. ఎన్నికల సమయంలో వారు మాకు ప్రతిపక్షంగా పోటీచేసి, ఇప్పుడు ఏకంగా అధికార పార్టీతో కలసి ఏకంగా మంత్రులు కావడం ఏంటన్నారు. మంత్రి వర్గంలో అన్ని పార్టీలు వారు ఉండాలన్న అభిలాష ముఖ్యమంత్రికి ఉంటే, మంత్రివర్గంలో అధికార పార్టీయే కాదు, అన్ని పార్టీలకు చెందిన వారిని చేర్చుకోవచ్చునట్లు కొత్త చట్టం చేయాలని విష్ణుకుమార్‌రాజు సూచించారు. ఆ విధంగా చట్టం చేస్తే ఆంధ్రప్రదేశ్ ఒక ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి తెలుగుదేశం పార్టీలోకి 22 మంది శాసనసభ్యులు చేరగా, వారిలో నలుగురికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. రాజకీయంగా విమర్శలు వస్తున్నా అధికార పార్టీ తెలుగుదేశం వెనక్కు తగ్గలేదు. అయితే, ఈ విషయమై ఇన్నాళ్లు ఏమీ మాట్లాడని బిజెపి నాయకులు తాజాగా గొంతెత్తడం చర్చనీయాంశంగా మారింది.

రుణాంధ్రప్రదేశ్‌గా మారుతోంది



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్, చిత్రంలో సభ్యులు విష్ణుకుమార్‌రాజు, ఆదిమూలపు సురేష్

-వృథా ఖర్చులు ఎక్కువయ్యాయి, ప్రజలపై రుణ భారం పెరిగింది

ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలి: పిఎసి ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్

అమరావతి, జనవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా లేదని, ప్రజలపై అప్పుల భారం పెరిగిపోతోందని, ప్రభుత్వం చేస్తున్న వృథా ఖర్చులు కూడా ఎక్కువయ్యాయని రాష్ట్ర శాసననసభ ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ చెప్పారు. బుధవారం సాయంత్రం శాసనసభ భవన ప్రాంగణంలో కమిటీ సభ్యులు పి.విష్ణుకుమార్‌రాజు, ఆదిమూలపు సురేష్‌తో కలసి పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసే ఖర్చు ప్రయోజనకరంగా ఉండాలని, రాష్ట్ర ఆదాయ, వ్యయాలను చూసుకుని, మన స్తోమతకు తగ్గట్లు ఖర్చులు చేస్తూ, ప్రజల సొమ్ముకు మరింత జవాబుదారిగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఆదాయం కంటే ఖర్చులు భారీగా చేస్తోందని, అందులోనూ రవాణా, హోటళ్లు, ఇతరాత్ర అవసరాల కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం శాశ్విత ప్రయోజనాల కోసం చేస్తున్న ఖర్చులు చాలా తక్కువన్నారు. రాష్ట్ర విభజన జరిగేనాటికి రాష్ట్ర అప్పులు రూ.97 వేల కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.2.17 లక్షల కోట్లకు చేరిందని, ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది మార్చి చివరకు రాష్ట్ర అప్పులు రూ.2.30 కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజల తలసరి అప్పు పెరిగిపోయిందని, అప్పులు, వాటిపై వడ్డీ మొత్తం ప్రజలే చెల్లించాల్సి ఉంటుందని పీఏసీ ఛైర్మన్ బుగ్గన అన్నారు. రెండు రోజులుగా నీటిపారుదల, ఆర్థిక వ్యవస్థలపై సమీక్ష నిర్వహించామన్నారు. పెద్ద ఎత్తున అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఆ డబ్బును ఏం చేసిందో అర్థం కావడం లేదన్నారు. పరిపాలన చేసే వాళ్లు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో వృథా ఖర్చుల గురించి ఉదహరిస్తూ, తమ కమిటీ రాజస్థాన్‌లో పర్యటించినపుడు అక్కడ అమలవుతున్న జలవనరుల రక్షణ, ప్రజలకు సాగు, తాగునీటి సౌకర్యాలు పెంపొందించేందుకు 'ముఖ్యమంత్రి జల్ స్వావలంబన్ అభియాన్' అనే కార్యక్రమాన్ని పరిశీలించడమైందని, ఈ పథకం ద్వారా ఆ ప్రభుత్వం అత్యంత తక్కువ ఖర్చుతో భారీ ప్రయోజకరంగా కార్యక్రమాలు చేసిందని చెప్పారు. కేవలం రూ.1300 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన పనుల వలన 13 వేల గ్రామాలకు తాగునీటి సౌకర్యం, 44 వేల ఎకరాలకు సాగునీటి వసతి కలిగిందన్నారు. అదే మన రాష్ట్ర ప్రభుత్వం నీటి ప్రాజెక్ట్‌ల కోసం ఇప్పటికే 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, ఇందులో 3 వేల కోట్ల రూపాయలు పుష్కరాల పేరుతో వృథా చేసిందని పీఏసీ ఛైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ ఆక్షేపించారు. మూడేళ్ళలో ప్రభుత్వం చేసిన ఖర్చులో కనిపిస్తుంది తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక పట్టిసీమ మాత్రమేనన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి అవసరమైనదానికంటే అదనంగా రూ.400 కోట్లు ఖర్చు చేశారన్నారు. పట్టిసీమ కోసం ప్రభుత్వం రూ.1100 కోట్లు అంచనా వేసి, దానిపై అదనంగా 25 శాతం చెల్లించిందన్నారు. సాధారణంగా ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువులను వినియోగిస్తామని, పట్టిసీమకు మాత్రం చైనా మోటార్లు వాడారన్నాని, ఈ పథకంలో నిధులు దుర్వినియోగం, దారిమళ్లడం జరిగిందని పీఏసీ ఛైర్మన్ బుగ్గన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాత్కాలిక పథకమైన పట్టిసీమ కోసం భారీగా ఖర్చుచేయడమేగాక, ప్రతి ఏటా ఈ పథకానికి విద్యుత్ బిల్లు ప్రభుత్వం రూ.100 కోట్లు భరించాల్సి వస్తుందని, ఇదంతా వృధా అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే పట్టిసీమ వృధానేని. ఇటువంటి తాత్కాలిక పథకాలకు ప్రజా ధనాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చుచేసిందన్నారు. ప్రస్తుతం నిర్మించిన తాత్కాలి సచివాలయం కూడా, పూర్తి స్థాయి సచివాలయం, అసెంబ్లీ భవనాలు నిర్మిస్తే వృధాగా మారతా యంటూ, ప్రభుత్వం శాశ్విత ప్రయోజనం కలిగే పనిచేయకపోవడం వల్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. ప్రభుత్వ ఆదాయ, వ్యయాలు, ప్రయోజన కార్యక్రమాలపై లోపాలను కాగ్ ఎత్తిచూపిన విషయాన్ని పిఏసీ ఛైర్మన్ ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, ఆ నివేదకలపై చర్చించడం తో పాటు, లోపాలను ఎలా సరిదిద్దుకోవాలి అనే అంశాలపైనా ప్రభుత్వానికి తమ కమిటీ సూచనలు కూడా చేస్తుందని చెప్పారు.

ఇక్కడ చంద్రబాబు కెటిఆర్ తిట్టుకుంటారు

విదేశాల్లో చంద్రబాబుతో ఫోటోలు దిగుతున్నారు, ఇదేం పద్ధతి: విహెచ్



హైదరాబాద్, జనవరి 24 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి కెటిఆర్‌లు ఇద్దరు తిట్టుకుంటారు, విదేశాల్లో మాత్రం కలిసి ఫోటోలు దిగుతున్నారు ఇదేం పద్ధతి అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తామన్న పవన్‌కళ్యాన్, వాటి మీద మాట్లాడటం లేదు ఎందుకని అంటూ ప్రశ్నించారు. అంబేద్కర్ ప్రాణహితను పేరుమార్చి రూ.50కోట్లు అక్రమాలకు పాల్పడ్డారని, ఇది కనిపించడం లేదా అన్నారు. మాదిగ రిజర్వేషన్‌లపై మంద కృష్ణ మాదిక దీక్ష చేస్తే అరెస్టు చేశారని, ఇది అక్రమం కాదా అన్నారు. అదేవిధంగా కోదండరాంను తిరగేనమని చెప్పింది అక్రమం కాదా అంటూ ప్రశ్నలు కురిపించారు. వీటన్నింటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నువ్వు పెళ్లి మీద పెళ్లి చేసుకున్నావు, ఇదేనా హిందూ సంస్కృతి అన్నారు. సంస్కృతిని కాపడని వ్యక్తి సమాజాని ్న కాపాడలేదన్నారు. సంస్కృతి గురించి మాట్లాడే పవన్ మూడు పెళ్ళిలు చేసుకోవచ్చునన్నారు. పవన్ కళ్యాన్ తన రెండో పెళ్లాన్ని మరో పెళ్లి చేసుకోవద్దని, తన అభిమానులతో బెదిరించింది. నిజం కాదా అన్నారు. పవన్ తను ఫాలో అవుతున్న సంస్కృతిపై వచ్చిన ఆరోపణలు ఎందుకు స్పందించడం లదేన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.38వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. కెసిఆర్ రాసి ఇచ్చిన స్పీచ్‌ను చదువుతున్నాడని, వాస్తవాలు తెలుసుకుని కెసిఆర్‌కు పవన్ భజన చేయడం మానేయ్యాలన్నారు. చంద్రబాబు, కెసిఆర్‌లకు రాజకీయ పావుగా మారాడాన్నరు. కెసిఆర్ కులాల మధ్య చిచ్చుపెడుతున్న సంగతి పవన్‌కళ్యాన్‌కు తెలియదా అన్నారు. ఎవరితో ఎన్ని భజనలు చేయించుకున్నా కెసిఆర్‌కు టైం దగ్గర పడిందన్నారు.

వాణిజ్య పన్నుల చెల్లింపుకు బట్టల వ్యాపారుల దొంగదారులు

గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో కమర్షియల్ ట్యాక్స్ అధికారుల తనిఖీలు

గుంతకల్లు, అనంతపురం జిల్లా జనవరి 24, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన జిఎస్‌టితో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ముమ్మరంగా అక్రమ వ్యాపారులపై ముప్పేట దాడులకు దిగడంతో జీర్ణించుకోలేని వ్యాపారులు తమ జీరో వ్యాపారాలు అడ్డదారుల్లో రైల్వే రవాణాను వాడుకుంటున్న విషయం బట్టబయలైంది. నెలరోజుల క్రితం విజయవాడ రైల్వే జంక్షన్‌లో కమర్షియల్ ట్యాక్స్ అధికారులు జరిపిన మెరుపుదాడుల్లో కోల్‌కతాలో తయారైన వివిధ ప్రాంతాలకు రైళ్లలో తరలిపోతున్న నాన్‌ట్యాక్స్ పెయిడ్ దుస్తుల గుట్టు రట్టయిన విషయం తెలిసిందే. ఈ దాడులతో అప్రమత్తమైన జిల్లా కమర్షియల్ ట్యాక్స్ అధికారులు గుంతకల్లు రైల్వే జంక్షన్‌పై కూడా గట్టి నిఘా పెట్టారు. అందిన పక్కా సమాచారంతో జిల్లా కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ కల్పన బుధవారం జిల్లా సహాయ కమీషనర్ శేషాద్రిని రంగంలోకి దించారు. పైఅధికారి ఆదేశాల మేరకు సహాయ కమీషనర్ తెల్లవారు జామునే ఇక్కడికి చేరుకున్నారు. స్థానిక కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ కేదారేశ్వరరావు, డిసిటిఓ బి.సుదర్శన్, స్పెషల్ ఎసిటివో బషీర్ అహమ్మద్, ఎసిటివో గోపీమాస్టర్, ఇతర సిబ్బందితో రైల్వే జంక్షన్‌కు చేరుకున్నారు. అమరావతి రైలుకోసం స్టేషన్‌కు చేరుకుని కాపు కాశారు. బెంగాల్ రాష్ట్రం కోల్‌కతానుండి ప్రతిరోజూ గుంతకల్లు జంక్షన్‌మీదుగా నడిచే అమరావతి ఎక్స్‌ప్రెస్ రైల్లో కంటైనర్ నిండుగా అక్రమ రవాణా అవుతున్న రెడీమేడ్ దుస్తులు ప్యాక్ చేసిన 198 బోరాలను పట్టుకున్నారు. వీటిని కోల్‌కతాకు చెందిన కేజీఎన్ కార్గో, డబ్ల్యూటీ కార్గో పార్శిల్ సర్వీస్‌నుండి బుక్ చేసిన ఈ భారీస్థాయి దుస్తుల బోరాలను ప్లాట్‌ఫాం 3పై రైల్వే లగేజ్ పోర్టర్లు కిందకు దింపిన 198 బోరాలను పరిశీలించగా వాటినిండుగా రెడీమేడ్ దుస్తులున్నట్లు గుర్తించారు. వెంటనే రైల్వే డివిజినల్ కమర్షియల్ మేనేజర్‌ను కలిసి బోరాలను తనిఖీ చేసేందుకు అనుమతి కోరారు. డిసిఎం అనుమతితో రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అధికారులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారులకు, లిఃతపూర్వకంగా లేఖ వ్రాసి వారిసమక్షంలో పంచనామా నిర్వహించి బోరాలను పూర్తిగా తెరవడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. కాగా ఈ దుస్తులను పైరెండు కార్గోపార్శిల్ సర్వీసు సంస్థలు అనంతపురము, ఆదోని, రాజంపేట, రాయచోటి, గుంతకల్లు, డోన్, నంద్యాల, కడప, గుంటూరు, హుబ్లీ, గదగ్, హోస్పేట్, బళ్లారి, విసినగర్, హావేరీ పట్టణాల్లోని పలువురు గార్మెంట్ వ్యాపారుల పేర్లతో బుకింగ్ చేశారు. ఈ వ్యాపారులతో పాటు కోల్‌కతాలోని దుస్తుల తయారీ వ్యాపారులు జిఎస్‌టి చెల్లించారా ? బిల్లులు వున్నాయా అన్న వివరాలను పరిశీలిస్తున్నామని జిల్లా సహాయ కమీషనర్ శేషాద్రి రైల్వే పార్శిల్ కార్యాలయంలో తనను కలిసిన ప్రభాతవార్తకు తెలిపారు. రికార్డులన్నింటినీ పరిశీలించాక పన్ను చెల్లించని పక్షంలో పెనాల్టీ వసూలు చేస్తామని అన్నారు. సంక్రాంతి పండుగముందు గుంతకల్లు సిఎస్‌టి కేదారేశ్వర్‌రావ్ సిబ్బందితో జరిపిన దాడుల్లో రికార్డుస్థాయిలో రూ.10 లక్షలు పెనాల్టీ వసూలు చేశారని ఆయన తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా కమర్షియల్ ట్యాక్స్ అధికారులు మరో 5 లక్షల 16వేల రూపాయలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు వివరించారు. అలాగే గుంతకల్లులో జీరో వ్యాపారులు 59పై కేసులు నమోదు చేసి 39 కేసుల్లో పెనాల్టీ వసూలు చేశారని మరో 19 పరిశీలనలో వున్నాయని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా నెలరోజుల క్రితం రాష్ట్రవాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ సిబ్బందితో విజయవాడ రైల్వే జంక్షన్‌లో ఇదే తరహా కోల్‌కతా రెడీమేడ్ దుస్తుల అక్రమ రవాణాపై దాడులు జరిపి పన్నులు చెల్లించకుండా రవాణా చేసిన బోరా ఒక్కొక్కదానిపై రూ.6000 అపరాధ రుసుము వసూలు చేసిన విషయం తెలిసిందే. ఈలెక్కన గుంతకల్లు జంక్షన్‌లో అధికారులు పట్టుకున్న 198 బోరాల దుస్తులు జీరో వ్యాపారమని తేలితే రూ.11 లక్షల 88 వేల రూపాయలు అపరాధ రుసుము వసూలు చేసే అవకాశం వుందని తెలిసింది.

Dwaraka

కివీస్‌పై హాకీ ఇండియా విజయం



హామిల్టన్, జనవరి 24: జర్మడ జరుగుతున్న నాలుగు దేశాల ఆహ్వానిత హాకీ రెండో అంచ లీగ్ మ్యాచ్‌లో న్యూజి లాండ్‌పై హాకీ ఇండియా 2-3 గోల్స్‌తో విజయం సాధించి శుభారంభం చేసింది. తొలి అంచ నాలుగు దేశాల హాకీ చాంపియన్‌షిప్ ఫైనల్లో బెల్జియం చేతిలో 1-2 గోల్స్‌తో ఓటమి చెందిన భారత్ రెండో అంచ తొలి మ్యాచ్‌లో ఆతిథ్య కివీస్‌పై పెమటోడ్చి నెగ్గింది. బుధవారం కివీస్‌తో జరిగిన ఆరంభ మ్యాచ్‌లో భారత్ అన్ని రంగాల్లో అద్భుతంగా రాణించింది. ఆట 7వ నిమిషంలో ఉపాధ్యాయ్ తొలిగోల్ చేసి భారత్‌కు 1-0 ఆధిక్యాన్నిచ్చాడు. ఆనేవ థ్యంలో పుంజుకున్న భారత ఫార్వర్డ్లు పదేపదే ప్రత్యర్థి గోల్‌పోస్టుపై దాడికి దిగి పలు అవకాశాలను రాబట్టుకున్నారు. అయితే అందివచ్చిన అవకాశాలను గోల్‌గా మలచడంలో విఫలమయ్యారు. న్యూజిలాండ్ గోల్ కీపర్ డెవిన్ మాన్‌చెస్టర్ చాకచక్యంగా వ్యవహరించి భారత్ దాడులను తిప్పికొట్టి ఆదిపత్యాన్ని నిలువరించాడు. క్రమంగా పుంజుకున్న కివీస్ ఆటగాళ్లు భారత్‌పై ఎదురు దాడికి పూను కోవడంతో ఉత్తరార్ధంలో పద్దారు. దీంతో భారత డిఫెండర్లు కవనికలై ఆటపై పట్టు సడలడంతో ఆట 23వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను కివీస్ గోల్‌గా మలచి స్కోరును 1-1గా సమం చేసి భారత్‌పై ఒత్తిడి పెంచింది. ప్రథమార్థం ముగిసేసరికి ఇరు జట్లు సమవుజ్జీలుగా నిలిచాయి. అయితే ద్వితీయార్థంలో భారత ఫార్వర్డ్‌ను ప్రత్యర్థి రక్షణ శ్రేణిని బురిడీ కొట్టించి పెనాల్టీ కార్నర్‌ను రాబట్ట గలిగారు. అంది వచ్చిన అవకాశాన్ని హర్మీత్‌సింగ్ గోల్‌గా మలచి భారత్‌ను 2-1 గోల్స్ ఆధి క్యంలో నిలిపాడు. ఈ నేపథ్యంలో మరో అవకాశాన్ని అంది పుచ్చుకున్న భారత్ నిమిషాల వ్యవధిలోనే మరో పెనాల్టీ కార్నర్‌ను సాధించింది. దీన్ని రూపిందర్ పాలసింగ్ గోల్‌గా మలచడంతో భారత ఆధిక్యం 3-1కి చేరుకుంది. కాగా, కివీస్ ఫార్వర్డ్లు పుంజుకుని ఆఖరు నిమిషాల్లో గోల్ సాధించి భారత్ ఆధిక్యాన్ని 2-3కు తగ్గించినప్పటికీ ఓటమి నుంచి గట్టెక్క లేకపోయారు.

ఆసియా టీమ్ ఛాంపియన్ షిప్‌లో సైనా ఆడేనా?



న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ నుంచి తప్పుకోవాలని భావిస్తోంది. దీలమడ గాయంనుంచి కోలుకున్న ఆమె ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లాండ్ చాంపియన్‌షిప్‌కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలనే ఉద్దేశ్యంతో ఉంది. దీంతో వచ్చే నెలలో జరిగే ఆసియా టీమ్ ఈవెంట్‌కు దూరం కావాలనుకుంటోంది. అ యితే భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) మాత్రం సైనా లాంటి మేటి క్రీడాకారిణి ఆ టీమ్ ఈవెంట్‌లో ఆడాలని పట్టుబడుతోంది. ఉబెర్‌కప్‌కు అర్హతటోర్నీ అయినఆసియా ఈవెంట్‌లో ఆమె ఆడితేనే భారత్‌కు అవకాశాలు మెరుగవుతాయని 'బాయ్' భావిస్తోంది. 'థామస్ కప్', ఉబెర్ కప్‌కు ఆసియా టోర్నీ క్వాలిఫయింగ్ ఈవెంట్ కావ డం తో ఇప్పుడు ఈ టోర్నీ కీలకమైంది. ఒకవేళ ఉబెర్‌కప్‌కు అర్హత సాధించలేకపోతే ప్రపంచగ్రూప్‌లో ఆడే అవకాశాన్ని కోల్పోతాం. అందువల్లే మేటి జట్టును ఆసియా టోర్నీకి పంపాల నుకుంటున్నామని 'బాయ్' కార్యదర్శి అనూప్ నారంగ్ తెలి పాడు. ఆసియాటీమ్ చాంపియన్ షిప్ మలేషియాలో వచ్చే నెల 6నుంచి 11వరకు జరగనుంది. ఆల్ ఇంగ్లాండ్ టోర్నీ మార్చి 14-18 మధ్య జరగనుంది. ఈ పరిస్థితుల్లో సైనా ఈ చాంపియన్ షిప్‌లో ఆడేనా లేదో వేచి చూడాలి మరి.

అండర్ 19 ప్రపంచకప్‌లో సెమీస్‌కు చేరిన పాకిస్తాన్
సెమీఫైనల్‌లో పాక్ ప్రత్యర్థి బంగ్లాదేశ్? భారత్?






ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: అండర్ 19 ప్రపంచకప్‌లో పాకిస్తాన్ కుర్రాళ్ల జట్టు విజయం సాధించి సెమీఫైనల్లో అడుగుపెట్టారు. బుధవారం న్యూజిలాండ్‌లోని క్రిస్ట్ చర్చ్ వేదికగా జరిగిన మ్యాచ్ పాకిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికా జట్టుతో తలపడింది. ఈ పోటీలో పాక్ కుర్రాళ్లు విజే తలుగా నిలిచి సెమీఫైనల్లో అడుగుపెట్టారు. దక్షిణాఫ్రికాతో జరిగిన క్వార్టర్ ఫైనల్లో మూడు వికెట్ల తేడాతో దాయాది జట్టు గెలుపొందింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఫీల్డింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ సౌతాఫ్రికా 189/9కే పరిమితం చేసింది. పాక్ ఆటగాళ్లైన మహమ్మద్ మూసా 3వికెట్లు తీయగా, షామిన్ అఫ్రిది రెండు వికెట్లు పడగొట్టారు. స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకోవడానికి సఫారీ కుర్రాళ్లు తీవ్రంగా ప్రయత్నించి పరాజితులయ్యారు. 74 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన అలీ జర్యాబ్ పాక్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. టాప్ ఆర్డర్ విఫలమైనప్పటికీ పాక్ మూడు వికెట్ల తేడాతో గెలుపొందింది. అంతకుముందు శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లోనూ అలీ జర్యాబ్ అర్ధ సెంచరీతో జట్టును గెలిపించాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అవార్డు సొంతం చేసుకున్నాడు. ఈ విజయంతో పాకిస్తాన్ సెమీఫైనల్ చేరుకుంది. ఇప్పటికే ఆస్ట్రేలియా జట్టు సెమీస్‌కు అడుగుపెట్టింది. జనవరి 25న జరగనున్న క్వార్టర్ ఫైనల్లో న్యూజిలాండ్, ఆఫ్ఘన్ జట్టు తలపడనున్నాయి. భారత్ జట్టు 26న క్వార్టర్ ఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

సచిన్ సినిమాకు అవార్డులు



న్యూఢిల్లీ: మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా 'సచిన్: ఎ బిలియన్ డ్రీమ్స్' గత ఏడాది విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఈ సినిమా రెండు అవార్డులను కైవసం చేసుకుంది. 11వ బెర్రిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫిస్టివల్ ఫెస్టివల్ -2018లో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఫిల్మ్ అవార్డును ఈ సినిమా దక్కించుకుంది. క్రీడలకు సంబంధించిన సినిమాలకు మాత్రమే ఈ ఫెస్టివల్‌లో అవార్డులు ప్రకటిస్తారు. జనవరి 16 నుంచి 18 వరకు ఈఫెస్టివల్ నిర్వహించారు. ఎటా క్రీడలు, క్రీడాకారుల జీవిత చరిత్రల ఆధారంగా తెరకెక్కిన సినిమా లను ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ, యునెస్కో క్రీడల విభాగం పర్యవేక్షణలో ఇరాన్ ప్రభుత్వం అవార్డులు ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ అవార్డు దక్కడం గౌరవంగా భావిస్తున్నా. భారత క్రికెట్ దిగ్గజం జీవిత చరిత్రను తెప్పడంలో చేసిన పడిన శ్రమకు ఫలితం దక్కింది. ఈ చి త్రానికి అంతర్జాతీయ వేదికపై ఎన్నో ప్రశంసలు దక్కాయి. మాస్టర్‌తో సంబంధించిన భావోద్వేగాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు ఈ చిత్రం ద్వారా చేరడం నాకు ఆనందంగా ఉంది అని ఉత్తమ దర్శకుడి అవార్డు స్వీకరించిన ఆంతోనీ ఆరం 'హెల్మర్ జేమ్స్' తెలిపాడు. 'సచిన్' సినిమా కోసం తన వ్యక్తిగత జీవితంలో సచిన్ చెప్పిన విషయాల గురించి మాట్లాడాను. అతని కుటుంబ సభ్యులను, సహచర ఆటగాళ్లతో మాట్లాడాను. అలాగే ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లతోనూ సచిన్ గురించి చర్చించానని ఆయన తెలిపారు. బెస్ట్ డైరెక్టర్ అవార్డుతో పాటు ఎరిక్సన్, బెస్ట్ ఫిల్మ్ అవార్డును నిర్మాత రవి భాగ్ చంద్క అందుకున్నారు. సచిన్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం సచిన్: ఎ బిలియన్ డ్రీమ్స్‌కు రెండు అవార్డులు దక్కాయి. ఇరాన్‌లోని తెహ్రాన్‌లో జరిగిన అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్ట్‌లో ఈ చిత్ర దర్శకుడు హెల్మర్ జేమ్స్‌కు ఉత్తమ దర్శకుడు అవార్డు దక్కగా, నిర్మాత రవి భాగ్ చంద్కాకు ఉత్తమ చిత్ర విభాగంలో ప్రత్యేక అవార్డు దక్కింది.

బంగ్లా బ్యాట్స్‌మెన్ తమీమ్ ఇక్బాల్ అరుదైన రికార్డు



ఢాకా: బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ తమీమ్ ఇక్బాల్ అరుదైన ఘనత సాధించాడు. వన్డేల్లో 6వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన బంగ్లా తొలి బ్యాట్స్‌మెన్‌గా చరిత్ర సృష్టించాడు. 2007 వన్డే ప్రపంచ కప్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. దీంతో వన్డేల్లో బంగ్లాదేశ్ తరుపున వన్డేల్లో ప్రాతినిధ్యం వహించిన 83వ ఆటగాడిగా నిలి చాడు. సరిగ్గా ఏడాది తర్వాత 2008లో తమీమ్ ఇక్బాల్ తొలి సెంచరీ సాధించాడు. శ్రీలంక, జింబాబ్వేలతో జరు గుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో తమీమ్ ఇక్బాల్ ఈ మైలురాయిని అందుకున్నాడు. 11ఏళ్లుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న తమీమ్ ఇప్పటివరకు బంగ్లాదేశ్ తరుపున 177మ్యాచ్‌లో 35.65 సగటుతో 6010 పరుగులు చేశాడు. ఇందులో 9సెంచరీలు, 41 అర్ధసెంచరీలు ఉన్నాయి. వన్డేల్లో తమీమ్ ఇక్బాల్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 154. షకీబ్ అల్‌హసన్ 5235 పరుగులతో ఈ జాబితాలో తమీమ్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. వన్డేల్లో ఒక వేదికపై అత్యధిక పరుగులు సాధించిన రికార్డు కూడా తమీమ్ పేరిటే ఉంది. శ్రీలంకలోని ప్రేమదాస స్టేడియంలో అత్యధిక పరుగులు సాధించాడు. సనత్ జయసూర్య (2514) పేరిట ఉన్న రికార్డును తమీమ్ బ్రేక్ చేస్తూ అధిగమించాడు.

స్పిన్నర్ లేకుండా టీమిండియా మూడో టెస్టు బరిలో: 28 ఏళ్లలో భారత్ ఇలా మూడో సారి

జోహెన్నెస్‌బర్గ్: అంతర్జాతీయ క్రికెట్‌లోనే భారత్‌కు ఇది మూడో సారి. దక్షిణాఫ్రికాతో బుధవారం ప్రారంభమైన మూ డో టెస్టులో భారత జట్టులో ఒక స్పిన్నర్ కూడా లేదు. ఇలా జరగడం ఇది మొదటిసారికాదు. మూడోసారి. దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న మూడో టెస్టులో టాస్ గెలిచిన భారత జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి రెం డు టెస్టుల్లోనూ టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకున్న సంగతి తెలిసిందే. భారత్ జట్టులో రోహిత్ శర్మను తప్పించి వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌ను కూడా తుది జట్టులో చోటు కల్పించారు. అశ్విన్ స్థానంలో భువనేశ్వర్ కుమార్‌కు అవకాశం ఇచ్చారు. దక్షిణాఫ్రికా కూడా స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో ఒక్క స్పిన్నర్ కూడా లేకుండానే టీమిండియా బరిలోకి దిగడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

1992లో సిడ్నీ టెస్టులో ఆస్ట్రే లియాపై భారత్ నలుగురు పేసర్లతో ఆడింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా తరుపున శ్రీనాథ్, బెనర్జీ, కపిల్, ప్రభాకర్ బరిలో దిగారు. 2012 వాకాలో జరిగిన మ్యాచ్ లోనూ భారత్ పేస్ బౌలింగ్‌నే నమ్ముకుంది. ఇషాంత్ శర్మ, జహీర్, ఉమేశ్, వినయ్ కుమార్‌లు ఆ టెస్టులో బౌలింగ్ చేశారు.

మారని భారత్ బ్యాట్స్‌మెన్ ఆటతీరు

మూడో టెస్టులో తొలి రోజు టీమిండియా 187కే ఆలౌట్



97 వద్ద విరాట్ కోహ్లీని ఔట్ చేసి భారత్‌కి ఎంగిడి షాకివ్వగా...రోహిత్ శర్మ స్థానంలో

జోహెన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా పర్యటనలో భారత బ్యాట్స్‌మెన్ ఆటతీరు మూడో టెస్టులోనూ మారలేదు. జోహానెస్‌బర్గ్ వేదికగా బుధవారం ఆరంభమైన ఈ టెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 187 పరుగులకే పేలవ రీతిలో కుప్పకూలిపోయింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ (106 బంతుల్లో 9ఫోర్లతో 54 పరుగులు), ఛతేశ్వర పుజారా (179 బంతుల్లో 8ఫోర్లతో 50 పరుగులు) అర్ధశతకాలతో పర్వాలేదనిపించగా చివర్లో టెయిలెండర్ భువనేశ్వర్ (49 బంతుల్లో 4ఫోర్లతో 30 పరుగులు) హిట్టింగ్‌తో మెప్పించాడు. సఫారీ బౌలర్లలో కగిసో రబాడ మూడు వికెట్లు తీయగా...మోర్నీ మోర్కెల్, ఫిలాండర్, ఆండిల్ తలో రెండు వికెట్లు, ఎంగిడి ఒక వికెట్ తీశాడు. ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలిరోజు తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ నష్టపోయి 6 పరుగులు చేసింది. డీన్ ఎల్గర్ (4), రబాడా (0)తో క్రీజులో ఉన్నారు.

టాస్ గెలిచిన విరాట్ కోహ్లీ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సిరీస్‌లో పేలవ ఆటతీరుని ప్రదర్శిస్తున్న ఓపెనర్లు కెఎల్ రాహుల్ (0), మురళీ విజయ్ (8) మరోసారి విఫలమవగా...కెప్టెన్ కోహ్లీ, ఛతేశ్వర్ పుజారా భారత ఇన్నింగ్స్‌ని తొలి సెషన్‌లో నడిపించారు. కానీ...జట్టు స్కోరు విమర్శకుల మద్దతుతో జట్టులోకి వచ్చిన అజింక్యా రహానే (27 బంతుల్లో ఒక ఫోర్‌తో 9 పరుగులు) పేలవ రీతిలో బౌల్డై నిరా శపరిచాడు. అయితే...ఒక ఎండ్‌లో క్రీజులో పాతుకుపోయిన పుజారా...వికెట్ల వేటకి అడ్డుకట్ట వేసేందుకు శక్తివంచనా ప్రయత్నించాడు. టెస్టుల్లో రికార్డు స్థాయిలో 54వ బంతికి తన పరుగు ఖాతా తెరిచిన పుజారా...సఫారీ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు.

ఈ క్రమంలోనే అర్ధశతకం పూర్తి చేసుకున్న ఈ మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ జట్టు స్కోరు 144 వద్ద ఔటవ్వగా ...భారత బ్యాటింగ్ ఆర్డర్ గాడి తప్పింది. వరుస ఓవర్లలో పుజారాతో పాటు పార్థివ్ పటేల్ (2), హార్దిక్ పాండ్యా (0) వెనుదిరగగా...మహ్మద్ షమీ (8), ఇషాంత్ శర్మ (0) ఇలావ్చి ఇలా వెళ్లి పోయారు. చివర్లో జస్‌ప్రీత్ బుమ్రా (7బం తుల్లో 0 నాటౌట్) సాయంతో భువనేశ్వర్ హిట్టింగ్ చేయడంతో భారత కనీసం 187 పరుగులైనా చేయగలిగింది. జట్టుకు అవస రమైన విలువైన పరుగులు సాధించిన భువనేశ్వర్ కుమార్‌ను 76.4వ బంతికి రబాడ పెవిలియన్‌కు పంపించాడు. ఉన్నంతసేపు సఫారీ బౌలర్ల కూటమి విసిరిన చురకత్తుల్లాంటి బంతులను భువి చక్కగా కాచుకోవడం విశేషం.

రాజీవ్ క్రికెట్ విజేత తమిళనాడు: పోరాడి ఓడిన సిఎఫ్ఐ జట్టు



రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన తమిళనాడు జట్టుతో మాజీ భారత కెప్టెన్ అజారుద్దీన్, మాజీ క్రికెటర్ వెంకటపతి రాజు, మాజీ రాజ్య సభ సభ్యులు వి.హన్మంతరావు

ఫతేమైదాన్, జనవరి 24 ప్రభాతవార్త: క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 4 రోజుల నుంచి నగరంలో జరుగుతున్న 5వ రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌లో తమిళనాడు జట్టు విజేతగా నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన సిఎఫ్ఐ జట్టు పోరాటి ఓడి 2వ స్థానం సంపాదించింది. తమిళనాడు జట్టు కేవలం 3 పరుగుల తేడాతో సిఎఫ్ఐ జట్టు మీద అతి కష్టం మీద విజయం సాధించింది. బుధవారం నాడు ఎల్బీస్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు విజయం అం దుకున్నది. మొదట బ్యాటింగ్ చేసిన తమిళ నాడు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 129 పరుగులు సాధించింది. ఈ జట్టులో కార్తిక్ 32 పరుగులు, సుధాన్ 25 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో సిఎఫ్ఐ జట్టు క్రీడాకారుడు 27పరుగులు ఇచ్చి 3వికెట్లు కూల్చాడు. అనంతరం బ్యాటింగ్ దిగిన సిఎఫ్ఐ హైదరాబాద్ జట్టు నిర్ణీత ఓవర్లల్లో 8 వికెట్లు కోల్పోయి 126 పరుగులు మాత్రమే సాధించింది. ఈ జట్టులో అత్యధిక సాధించిన క్రీడాకారులుగా ఆలీ నిలిచాడు. మిగిత బ్యాట్స్‌మెన్స్ ఎవరు కూడా ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలుపకపోవడంతో సిఎఫ్ఐ జట్టు ఓటమి చెందింది. బౌలింగ్‌లో తమిళ నాడు కు చెందిన ది 24 బంతుల్లో 4 వికెట్లు తీసి తమిళనాడు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇతనికి తోడుగా వినోద్ కూడా 2 వికెట్లు రాబట్టి ఆ జట్టును విజయపథంలో నడిపించాడు. అంతకు ముందు జరిగిన సెమీ ఫైనల్ రాజస్థాన్‌పై తమి ళనాడు జట్టు గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 108 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ దిగిన రాజ స్థాన్ జట్టు 19.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 125 పరుగులు మాత్రమే సాధిం చింది. 2వ సెమీఫైనల్‌లో హైదరాబాద్ జట్టు సిఎఫ్ఐ జట్టు గెలుపు, మొదటి బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 19.5 ఓవర్లలో 124 పరుగులు సాధించి ఆలౌట్ అయింది. ఈ జట్టులో సుమిత్ రెడ్డి 25, ఆతీష్ 25 పరుగులు సాధించారు. బౌలింగ్‌లో ఆయన్ గౌస్ 21వరుగులు ఇచ్చి 6 వికెట్లు కూల్చాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సిఎఫ్ఐ జట్టు 16 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 126 పరుగులు సాధించింది. ఈ జట్టులో వంశీ 72 పరుగులు, సాగర్36 పరుగులు సాధించాడు. అనంతరం జరిగిన బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహ్మద్ అజారుద్దీన్ విచ్చేసి బహుమతులు అందజేశారు. వీరితో పాటు భారత మాజీ క్రికెటర్, స్పిన్నర్ వెంకటపతి రాజు, రాజీవ్‌గాంధీఆల్ ఇండియా టోర్నమెంట్ నిర్వాహకులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు, హైదరాబాద్ క్రికెట్ సంఘం కార్యదర్శి శేషు నారాయణ, టోర్నమెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐపిఎల్ వేలానికి సర్వం సిద్ధం

27, 28 తేదీలలో బెంగుళూరులో ఆటగాళ్ల వేలం -ఐపిఎల్ 2018లో పాల్గొనే 8 జట్ల విశేషాలు

పోతుగంటి వెంకట రమణ/స్పోర్ట్స్ ప్రతినిధి: టీ20 క్రికెట్ టోర్నీ ప్రపంచ క్రికెట్ ముఖ చిత్రాన్ని మార్చేసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 10 సీజన్లను పూర్తి చేసుకుని 11వ సీజన్‌లో అడుగుపెట్టింది. ఐపిఎల్ 11వ సీజన్ కోసం జనవరి 27, 28 తేదీల్లో బెంగళూరు వేదికగా వేలం నిర్వహించనున్నారు. ఐపిఎల్ 11వ సీజన్ వేలం కోసం సర్వం సిద్ధమైంది. ఇప్పటికే వేలానికి 578 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ వేలంలో 8 జట్లు పాల్గొని తమకు నచ్చిన ఆటగాళ్లను కొనుగోలు చేయనున్నాయి. ఈ వేలం బెంగళూరులోని ఐటిసి గార్డెనియా హోటల్‌లో జరగనుంది. దీంతో ఐపిఎల్ 2018లో పాల్గొనే ఎనిమిది జట్లకు సంబంధించిన ప్రొఫైల్ పాఠకుల కోసం ప్రభాతవార్త అందిస్తుంది. ఆ వివరాలు ఇలా.





ముంబయి ఇండియన్స్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదేళ్ల సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ముంబై ఇండియన్స్ నిలిచింది. రోహిత్ శర్మ కెప్టెన్‌గా ఉన్న ముంబై ఇండియన్స్ జట్టు మూడు సార్లు ఐపిఎల్ విజేతగా అవతరించింది. రోహిత్ శర్మకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించిన తర్వాత ఆ జట్టు అద్భుత ప్రదర్శన చేసొంది. ఐపిఎల్ తొలి నాళ్లలో సచిన్ టెండూల్కర్, సనత్ జయసూర్య లాంటి క్రికెట్ దిగ్గజాలు ఈ జట్టు తరుపున ఆడారు. తొలి నాలుగు సీజన్లలో ముంబై ఇండియన్స్ విజేతగా నిలవడంలో విఫలమైంది. 2011లో రోహిత్ శర్మ ముంబై ఇం డియన్స్ జట్టులో చేరిన తర్వాత కొత్త ఉత్సాహం జట్టులో చేరింది. 2013లో కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న రోహిత్ శర్మ 2015, 2017లో ముంబై ఇండియన్స్ ఐపిఎల్ విజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు.



రాజస్తాన్ రాయల్స్: రాజస్థాన్ రాయల్స్ జట్టు రెండేళ్ల పాటు నిషేధాన్ని ఎదుర్కొని కొత్తగా ఐపిఎల్2018లో అడుగుపెడుతోంది. ప్లేయర్ రిటెన్షన్ ప్రాసెస్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ స్టీవ్ స్మిత్‌ను రాజస్థాన్ రాయల్స్ అట్టిపెట్టుకుంది. 2008లో ఐపిఎల్ తొలి సీజన్ విజేతగానిలిచిన రాజస్థాన్ రాయల్స్ ఆతర్వాత సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేయలేకపోయింది. 27, 28 తేదీల్లో జరిగే వేలంలో కొత్త టాలెంట్‌ను జట్టులో చేర్చాలని ప్రాంఛైజీ భావిస్తోంది.

చెన్నై సూపర్ కింగ్స్: ఐపిఎల్‌లో అన్ని జట్లలోకెల్లా ఎక్కు వ పేరు సంపాదించిన జట్టు ఏదైనా ఉందంటే అది చెన్నై సూపర్ కింగ్స్ మాత్రమే. రెండేళ్ల పాటు నిషేధానికి గురైనా తాజాగా 11వ సీజన్‌లో అడుగుపెడుతోంది. చెన్నై జట్టుకు ఇంత ఫాలోయింగ్ రావడానికి కారణం టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని. కాగా, జనవరి 4న ప్లేయర్ రిటెన్షన్ పద్దతిలో ఆ జట్టు స్టార్ ఆటగాళ్లు అయిన మహేంద్ర సింగ్ ధోని, రవీంద్ర జడేజా, సురేశ్ రైనాలను అట్టిపెట్టుకుంది. ఈ సీజన్‌లో చెన్నై ఎక్స్‌కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు: జనవరి 4న జరిగిన ఐపిఎల్ ప్లేయర్ రిటెన్షన్ పద్దతిలో విరాట్ కోహ్లీకి రూ.17కోట్లు వెచ్చించి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు అట్టిపెట్టుకుంది. తద్వారా ఐపిఎల్ 2018లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఐపిఎల్‌లో అత్యంత ప్రజాదరణ కలిగిన జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఒకటి. అయితే ఒక్కసారి కూడా విజేతగా నిలవలేదు.



కోల్‌కతా నైట్ రైడర్స్: ఐపిఎల్ తొలి నాళ్లలో జట్టు కాస్త ఇబ్బంది పడినప్పటికీ, రెండు సార్లు ఐపిఎల్ విజేతగా నిలిచింది. టీమిండియా వెటరన్ క్రికెటర్ గౌతం గంభీర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పిన తర్వాత జట్టుని సరైన దిశలో నడిపించాడు. అయితే ఐపిఎల్ 2018లో గంభీర్‌ను వేలానికి వదిలేసింది. దీంతో ఐపిఎల్ 11వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు కొత్త కెప్టెన్ రాబోతున్నాడు.



సన్‌రైజర్స్ హైదరాబాద్: డెక్కన్ ఛార్జర్స్‌ను తొలగించిన తర్వాత 2013లో ఐపిఎల్‌లోకి సన్‌రైజర్స్ హైదరాబాద్ వచ్చి చేరింది. 2016లో జరిగిన ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఓడించి ఐపిఎల్ విజేతగా నిలిచింది. జనవరి 4న జరిగిన ఐపిఎల్ ప్లేయర్ రిటెన్షన్ పద్దతిలో కెప్టెన్ డేవిడ్ వార్నర్‌తో పాటు పేసర్ భువనేశ్వర్ కుమార్‌ని సన్ రైజర్స్ హైదరాబాద్ అట్టిపెట్టుకుంది. గతేడాది వేలంలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అద్భుత ప్రదర్శన చేశాడు. దీంతో ఈ వేలంలో ఆ జట్టు ఆటగాళ్లు అయిన శిఖర్ ధావన్, రషీద్ ఖాన్‌లను తిరిగి దక్కించుకునేందుకు రైట్ టు మ్యాచ్ కార్డులను ఉపయోగించొచ్చు.

కింగ్స్ ఎలెవన్ పంజాబ్: ఐపిఎల్ ఆరంభ సీజన్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు తరుపున యువరాజ్ సింగ్, బ్రెట్ లీ, శ్రీశాంత్ ఆటగాళ్లు ఆడారు. దీంతో టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచింది. అయితే జట్టుగా సమిష్టి ప్రదర్శన చేయడంలో పంజాబ్ జట్టు విఫలమైంది. అయితే 2014లో ఆ జట్టు సారథ్య బాధ్యతలను ఆస్ట్రేలియా జట్టు ఆటగాడు జార్జి బెయిలీకి అప్పగించిన తర్వాత అద్భుత ప్రదర్శన చేసింది. ఆ ఏడాది



ఫైనల్‌కు కూడా చేరుకుంది. అయితే ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమి పాలై రన్నరప్‌గా నిలిచింది. ఆ తర్వాత జరిగిన సీజన్లలో పంజాబ్ జట్టు 8వ స్థానానికే పరిమితమైంది.

ఢిల్లీ డేర్ డెవిల్స్: ఈ జట్టులో టీ20 గతిని మార్చగలిగే ఆటగాళ్లు ఉన్నప్పటికీ అదృష్టం కలిసిరాదు. ఐపిఎల్ ప్రారంభ సీజన్‌లో



వీరేంద్ర సెహ్వాగ్, గౌతం గంభీర్, డేవిడ్ వార్నర్ లాంటి విధ్వంసకర ఆటగాళ్లు ఢిల్లీ తరుపునే ఆడారు. అయితే జట్టుగా ఆడటంలో ఢిల్లీ ఎప్పుడూ విఫలమవుతూనే ఉంటుంది. అభిమానుల అంచనాలను కూడా అందుకోలేకపోతుంది. పదేళ్ల ఐపిఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్ ఒకే ఒక్కసారి మాత్రమే ఫైనల్‌కు చేరింది. 2012లో జరిగిన ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓటమి పాలైంది. కాగా, ఐపిఎల్ 2018 సీజన్‌లో ఢిల్లీ జట్టు శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, క్రిస్ మోరిస్‌లను అట్టిపెట్టుకుంది. ఢిల్లీ డేర్ డెవిల్స్ బ్యాటింగ్ కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ రికీ పాంటింగ్‌ను ఎంచుకుంది.

స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌కు సవరణ

'వార్త' క్రీడాప్రతినిధి- తిరుపతి: స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ జీవోకు రాష్ట్ర ప్రభుత్వం మూడు సవరణలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడాకారులకు వివిధ శాఖల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ కింద 2 శాతం ఉద్యోగా వకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం గతంలో జీవో జారీ చేసింది. అయితే అర్హులైన క్రీడాకారులు లేని సందర్భంలో పోస్టులు భర్తీ కాక ఖాళీగా వుండి పోతున్నాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వ సర్వీసెస్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తాజా ఉత్తర్వులను జారీ చేశారు. మెరిట్ క్రీడాకారులకు ఖచ్చితంగా 2శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఆదేశించారు. రెండు రోస్టర్ పాయింట్లు తగ్గి అర్హులైన క్రీడాకారులులేని పక్షంలో ఓపెన్ కేటగిరీలో భర్తీ చేయాలని సూచించారు.

స్పోర్ట్స్ కోటా నామ మాత్రమే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ల నామమాత్రంగానే అమలవుతున్నాయి. స్పోర్ట్స్ కోటా కేవలం ఒక్క పోలీసు శాఖలో మాత్రమే అరకొరగా అమలవుతోంది. మిగిలిన శాఖలు ఎప్పుడో స్పోర్ట్స్ కోటాకు టాటా చెప్పారు. దీంతో క్రీడాకారులు సైతం స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను మరచి పోయారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.